RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

తెలంగాణ తల్లి

Epaper.Telanganapatrika.in

ఎడిటర్ : బూర్ల వెంకన్న కరీంనగర్ సంపుటి :17 సంచిక :111 బుధవారం , ఆగష్టు 06, 2025, పేజీలు -20 వెల :5/-



# బిఆర్ఎస్ అవినీతికి కాళేశ్వరం పెద్ద ఉదాహరణ

**అన్ని విషయాలు అసెంబ్లీలో పెట్టి చర్చిస్తాం** | **బుకాయింపు రాజకీయాలు చేస్తే ప్రజలు ఊరుకోరు**

ఖమ్మం,ఆగస్టు 5 : కాళేశ్వరం ప్రాజెక్టుకు గత కేబినెట్ అనుమతులు ఉన్నాయనడం అవాస్తవం అని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. అవినీతికి ఈ ప్రాజెక్ట్ పెద్ద ఉదాహరణ అని అన్నారు. బిఆర్ఎస్ నేతలు ఇంకెంతకాలం ప్రజలను మభ్య పెడతారని అన్నారు. ఈ సందర్భంగా పొంగులేటి మాట్లాడుతూ.. మాజీ సిఎం కెసిఆర్, మాజీ మంత్రి హరీష్ రావు ఏం చేశారన్నది కమిషన్ నివేదికలో స్పష్టంగా ఉందని తెలియజేశారు. బిఆర్ఎస్ నేతలు కంగారుపడొద్దని అన్ని వివరాలు అసెంబ్లీ ముందు ఉంచుతామని చెప్పారు. కమిషన్ నివేదికపై అసెంబ్లీలో చర్చ తర్వాత నిర్ణయం తీసుకుంటామని సూచించారు. కాళేశ్వరం పేరుతో కెసిఆర్ డబ్బు దోచుకున్నారని ముందే చెప్పామని అన్నారు. పిసి ఘోష్ నివేదికలో అన్నీ వివరంగా ఉన్నాయని, దోచుకున్న డబ్బుతో మళ్లీ బిఆర్ఎస్ నేతలు జనంలోకి వస్తారని పేర్కొన్నారు. డబ్బు తీసుకుని బిఆర్ఎస్ చెంపలు చెళ్లుమనిపించాలని పొంగులేటి స్పష్టం చేశారు.కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా గత ప్రభుత్వం ఎంత అవినీతికి పాల్పడిందో జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నివేదిక ద్వారా తెలిసిందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ఇటీవల కాళేశ్వరం కమిషన్ తమ నివేదికను ప్రభుత్వానికి సమర్పించిన నేపథ్యంలో మంత్రి స్పందించారు. మంగళవారం ఖమ్మం జిల్లా తిరుమలాయ పాలెం మండలంలో మంత్రి పర్యటించారు. పలు అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులు, కల్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పొంగులేటి మాట్లాడుతూ.. ఇందిరమ్మ ప్రభుత్వం అంటేనే పేదల ప్రభుత్వమన్నారు. పార్టీలకతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇల్లు ఇస్తున్నామని తెలిపారు. ఇప్పటివరకు రాష్ట్రంలో 5 లక్షల కొత్త రేషన్ కార్డులు పంపిణీ చేశామన్నారు. రాబోయే ఏ ఎన్నికల్లో అయినా ఇందిరమ్మ ప్రభుత్వానికి అండగా ఉండాలని ప్రజలను కోరారు. ఇందిరమ్మ ప్రభుత్వంలో పేదవాడి కోసం అన్ని సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తున్నామని మంత్రి పేర్కొన్నారు.

- మిగతా2లో



మంత్రి పొంగులేటి ఘాటు హెచ్చరిక

## ఇదంతా కుట్రల నివేదిక అని కొట్టి పారేసిన హరీష్ రావు

- కాళేశ్వరం కక్షసాధింపు కమిషన్
- కెసిఆర్‌ను ఇబ్బంది పెట్టే లక్ష్యంతో విచారణ
- అసెంబ్లీలో చర్చకు పెడితే ప్రభుత్వాన్ని చీల్చి చెండాడుతాం
- తుమ్మడిహట్టి వద్ద నీళ్లు లేవని కేంద్రమే చెప్పింది
- తెలంగాణ భవన్‌లో హరీష్ రావు ప్రజెంటేషన్ వివరాలు2లో



## తెలంగాణ స్థానికతపై సుప్రీంలో విచారణ

- రెండేళ్లు బయట ఉన్నంత మాత్రాన స్థానికేతరుడా?
- ప్రభుత్వ తీరును ప్రశ్నించిన చీఫ్ జస్టిస్ట్ గవాయ్
- తీర్పును రిజర్వ్ చేసిన ధర్మాసనం

వివరాలు2లో



# ఇచ్చిన హామీలు అమలుచేస్తున్నాం చేతల ప్రభుత్వమని చేసి చూపుతున్నాం



-ఐటీ, పురపాలక శాఖ మంత్రి శ్రీధర్‌బాబు

మేడ్చల్,ఆగస్టు 5: అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందేలా చూస్తామని తెలంగాణ ఐటీ–, పురపాలక శాఖ మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నామని, మాటలతో కాకుండా పనుల చేసి తమది చేతల ప్రభుత్వమని చెబుతున్నామని అన్నారు. మేడ్చల్ పట్టణంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో నియోజకవర్గంలోని ఐదు మండలాల లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులు, కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను మండలి చీఫ్ విప్ మహేందర్ రెడ్డి, కలెక్టర్ మనుచౌదరితో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. తమది మాటల ప్రభుత్వం కాదని.. చేతల ప్రభుత్వమని చెప్పారు. పేదవాడు ఆత్మగౌరవంతో బతికేలా రేషన్ కార్డుల ద్వారా సన్న బియ్యం అందజేస్తున్నామన్నారు. మేడ్చల్ అసెంబ్లీ నియోజకవర్గంలో 40 వేల రేషన్ కార్డులు అందించామని.. మరో 60 వేల దరఖాస్తుల పరిశీలన పూర్తికాగానే అందజేస్తామన్నారు. భారత రాష్ట్ర సమితి హయాంలో 'మీ సేవ' కేంద్రాల చుట్టూ చెప్పులు అరిగేలా తిరిగినా రేషన్ కార్డులు ఇవ్వలేదని విమర్శించారు. ఎన్నికల్లో కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారంటీ– హామీలను నెరవేర్చడంలో సఫలీకృతమయ్యామని పేర్కొన్నారు. పార్టీలకు అతీతంగా అందరికీ సంక్షేమ పథకాలు అందజేస్తున్నామన్నారు. విద్యార్థుల కోసం స్కిల్ యూనివర్సిటీ–లు ఏర్పాటు– చేసి వారికి సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన విద్యను అందించేందుకు కృషి చేస్తున్నట్లు– తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి వజ్రేష్ యాదవ్, పార్టీ నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

# ప్రజలు మెచ్చిన ప్రజలు నచ్చిన ప్రజా ప్రభుత్వం ఇది

**-సంగీతం శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ప్రతి మాటను నిలబెట్టుకుంటాం**

(తెలంగాణ పత్రిక)ప్రతినిధి



తెలంగాణ రాష్ట్రంలో గూడు లేని ప్రతి నిరుపేదకు ఇంటి కలను నిజం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం. ఇందిరమ్మ ఇండ్ల పథకంతో ఇప్పటికే వేలాది నిరుపేద కుటుంబాలకు అనుమతులు ఇచ్చి ఇంటి నిర్మాణాలు వేగవంతంగా కొనసాగుతున్నాయి తనకు స్వంత గూడు వచ్చిన ఆనందంలో తెలంగాణ ప్రజలు సంబరాలలో మునిగిపోయారు. ఇల్లు లేని నిరుపేదల కోసం పది సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న అవసరాన్ని గుర్తించి, రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం మెరుగైన నిర్ణయం తీసుకుంది. ప్రజల ఆశలకంటే ఎక్కువగా చేసి చూపిస్తున్న ఈ పథకం పట్ల రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ ప్రభుత్వం పై ప్రశంసల జల్లు కురిపిస్తున్న ప్రజలు ఇది కేవలం ఇల్లు కాదు ఇది ప్రతీ పేద కుటుంబానికి భద్రత, గౌరవం, గౌరవ జీవితం. అందుకే ప్రజలు గట్టిగా చెబుతున్నారు ఈ ప్రభుత్వం మాకిష్టం మాకెంతో అవసరం ప్రభుత్వంపై ప్రశంసలు కురిపిస్తున్నారు.

# ఇవిఎంలపై విశ్వసనీయత పోయింది

- బ్యాలెట్ పేపర్ ద్వారానే ఎన్నికలు జరపండి
- కేంద్ర ఎన్నికల సంఘంతో భేటీలో బిఆర్ఎస్ డిమాండ్
- కార్ గుర్తును పోలి ఉన్న గుర్తులను తక్షణమే తొలగించాలి
- ఏ ఒక్క అర్హుడు కూడా ఓటు– కోల్పోవద్దు వివరాలు2లో



## మరిన్ని సుంకాలు పెంచుతాం భారత్‌కు ట్రంప్ హెచ్చరికలు



వాషింగ్టన్,ఆగస్టు 5 :అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి కీలక వ్యాఖ్యలు చేశారు. ఆగస్టు 1వ తేదీ నుంచి ట్రంప్ విధించిన 25 శాతం సుంకాల నిర్ణయం అమలులోకి వచ్చింది. 6వ తేదీ నుంచి భారతీయ సరుకులపై ఈ సుంకాల వసూళ్లు ఆరంభం అవుతాయి. అయితే మరోసారి ట్రంప్ సుంకాల పెంపు విషయంలో మరోసారి కఠిన నిర్ణయం తీసుకున్నారు. రానున్న 24 గంటల్లో భారత్‌పై సుంకాలను గణనీయంగా పెంచుతామని ఓ అంతర్జాతీయ వార్తా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ట్రంప్ తెలిపారు. ఆమెరికాకు భారత్ మంచి వాణిజ్య భాగస్వామి కాదని అన్నారు. అమెరికాతో భారత్ పెద్ద ఎత్తున వ్యాపారం నిర్వహిస్తుంది.. కానీ, అమెరికా మాత్రం భారత్‌తో వ్యాపారం చేయదని స్పష్టం చేశారు. రష్యా నుంచి భారత్ చమురు కొనుగోలు చేస్తోందని.. తద్వారా ఉక్రెయిన్ యుద్ధానికి ఆజ్యం పోస్తోందని ఆక్రోశాన్ని వెళ్లగక్కారు.

## మణిపూర్‌లో రాష్ట్రపతి పాలన పొడిగింపు

-తీర్మానాన్ని ఆమోదించిన రాజ్యసభ

-వివరాలు2లో

## వ్యక్తి ఇంట్లో బుల్లెట్, గంజాయి స్వాధీనం



హైదరాబాద్,ఆగస్టు 5: మీర్‌పేట్‌లోని ఓ ఇంట్లో తుపాకీ బుల్లెట్ కలకలం సృష్టించింది. ఓ యువకుడి దగ్గర బుల్లెట్లతో పాటు గంజాయి ప్యాకెట్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. మీర్‌పేట్‌లోని ఎస్ఎల్ఎన్ ఎస్ కాలనీలో చంద్రశేఖర్ అనే వ్యక్తి రెండేళ్లుగా అద్దెకు ఉంటున్నాడు. హైదరాబాద్ లోని పలు ప్రాంతాలలో దొంగతనం చేసి అద్దె ఇంట్లో తలదాచుకుంటున్నాడు. పోలీసులు చంద్రశేఖర్ అరెస్ట్ చేసి బుల్లెట్‌తో పాటు గంజాయిని స్వాధీనం చేసుకున్నారు.

## కాళేశ్వరంపై సిబిఐ విచారణను పట్టించుకోని కాంగ్రెస్



-బిజెపి తెలంగాణ అధ్యక్షుడు రాంచందర్ రావు
-కాళేశ్వరం నివేదిక ప్రభుత్వానిదా..కాంగ్రెస్‌దా

2లో

## రాజ్యసభలో సిఐఎస్ఎఫ్ సిబ్బంది రాక



-అధికార పార్టీ తీరుపై మండిపడ్డ సభ్యులు
-గందరగోళం మధ్య తొలుత వాయిదా
-అమిత్ షా కనుసన్నల్లో నడుస్తోందన్న ఖర్గే

2లో

## నగరంలో మరోమారు భారీ వర్షం

-బంజారాహిల్స్, కూకట్‌పల్లిలో కుంగిన రోడ్లు-

వివరాలు2లో

## కాశ్మీర్ మాజీ గవర్నర్ సత్యపాల్ మాలిక్ కన్నుమూత



-ఆగస్టు 23, 2018 నుంచి అక్టోబర్ 30, 2019 వరకు జమ్మూకశ్మీర్ గవర్నర్‌గా సత్యపాల్ మాలిక్ పనిచేశారు వివరాలు2లో

## కాశ్మీర్ మాజీ గవర్నర్ సత్యపాల్ మాలిక్ కన్నుమూత

-మొదటిపేజీ తరువాయి

న్యూఢిల్లీ,ఆగస్టు5 (ఆర్ఎన్ఎ):

జమ్మూకశ్మీర్ (మాజీ గవర్నర్ సత్యపాల్ మాలిక్ కన్నుమూశారు. అనారోగ్యం కారణంగా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ఆయన మంగళవారం మృతి చెందినట్లు- సన్నిహిత వర్గాలు పేర్కొన్నాయి. ఇటీవల ఆయన నివాసాల్లో సోదాలు జరిపి, సీబీఐ ఛార్జ్‌షీట్ దాఖలు చేసిన సంగతి తెలిసిందే. ఆ సమయంలో అస్వస్థతకు గురైన సత్యపాల్ మాలిక్ ఆస్పత్రిలో చేరినట్లు తెలుస్తోంది. ఆగస్టు 23, 2018 నుంచి అక్టోబర్ 30, 2019 వరకు జమ్మూకశ్మీర్ గవర్నర్‌గా సత్యపాల్ మాలిక్ పనిచేశారు. ఆ సమయంలో ఓ పవర్ ప్రాజెక్ట్ టెండర్ల ప్రక్రియలో అవినీతి జరిగిందని ఆరోపణలు వచ్చిన విషయం తెలిసిందే. ఈ కేసులో మాజీ గవర్నర్ సత్యపాల్ మాలిక్‌పై సీబీఐ ఛార్జిషీటు దాఖలు చేసింది. ఈ కేసులో తాజాగా ఆయన నివాసాల్లో సోదాలు జరిపిన సీబీఐ.. ఆయనతోపాటు మరో ఐదుగురి పేర్లను ఛార్జిషీటులో పేర్కొంది. దీనిపై 'ఎక్స్' వేదికగా స్పందించిన ఆయన.. ప్రస్తుతం తాను ఆసుపత్రిలో ఉన్నానని, ఎవరితో మాట్లాడే పరిస్థితిలో లేనన్నారు. అనేకమంది శ్రేయోభిలాషుల నుంచి ఫోన్లు వస్తున్నాయని, వాళ్లతో మాట్లాడలేకపోతున్నానని పేర్కొన్నారు.

## తెలంగాణ స్థానికతపై సుప్రీంలో విచారణ

-మొదటిపేజీ తరువాయి

న్యూఢిల్లీ,ఆగస్టు5 (ఆర్ఎన్ఎ):

తెలంగాణ స్థానికత వ్యవహారంపై సుప్రీంకోర్టులో విచారణ ముగిసంది. దీనిపై తీర్పును ధర్మాసనం రిజర్వ్ చేసింది. పదో తరగతి తర్వాత రెండేళ్లు బయట ఉంటే స్థానికత వర్తించదన్న రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులపై పలువురు విద్యార్థులు హైకోర్టును ఆశ్రయించారు. విద్యార్థుల పిటిషన్‌పై విచారించి.. తగిన నిబంధనలు రూపొందించాలని హైకోర్టు తీర్పు ఇచ్చింది. స్థానికత అంటే ఏమిటి? ఎవరు దీని పరిధిలోకి వస్తారు? అందుకు ఉన్న పరిమితులపై మార్గదర్శకాలు జారీ చేయాలని హైకోర్టు తీర్పులో పేర్కొంది. దీంతో హైకోర్టు తీర్పును విద్యార్థులు సుప్రీంలో సవాల్ చేశారు. ఈ పిటిషన్లపై సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్ నేతృత్వంలోని ధర్మాసనం విచారణ చేపట్టింది.రాష్ట్ర ప్రభుత్వం తరపున సీనియర్ న్యాయవాది అభిషేక్ సింఘ్వీ వాదనలు వినిపించారు. రెండేళ్లు బయట ప్రాంతంలో చదువుకోవడానికి వెళితే తప్పేంటని విచారణ సందర్భంగా సీజేఐ ప్రశ్నించారు. పదేళ్లు స్థానికంగా ఉండి.. రెండేళ్లు బయటకు వెళితే స్థానికత ఎలా కోల్పోతారని ప్రశ్నించారు. 2014లో నిబంధనలు తీసుకొచ్చారు.. అప్పుడు ఈ రెండు, నాలుగేళ్ల సమయం గురించి అందులో ప్రస్తావించారా అని ధర్మాసనం ప్రశ్నించింది. 2024లో తీసుకొచ్చిన నిబంధనను 2028కి వర్తింపజేస్తే సరిపోతుందని సీజేఐ ధర్మాసనం అభిప్రాయపడింది. స్థానికత నిబంధనల కారణంగా తెలంగాణ విద్యార్థుల హక్కులకు అన్యాయం జరగకూడదని వాదనల సందర్భంగా సీజేఐ అభిప్రాయం వ్యక్తం చేశారు. కోటా, దుబాయ్ లాంటి ప్రాంతాలకు చదువుకోవడానికి వెళ్లిన విద్యార్థులకు స్థానికత వర్తించదంటే ఎలా? ఒక విద్యార్థి తెలంగాణలో పుట్టి పెరిగి.. రెండేళ్లు బయట చదువుకున్నంత మాత్రాన కోటా వర్తించదంటే ఎలా? ప్రతి విద్యార్థి 371డి అధికరణం గురించి తెలుసు కోవాలన్నట్టుగా మీ వాదనలు ఉన్నాయి. నిరక్ష రాస్యులైన తల్లిదండ్రులు ఉంటే.. 8వ తరగతిలోనే రాజ్యాంగం గురించి తెలుసుకోవాలన్న విధంగా మీ వాదనలు ఉన్నాయని ధర్మాసనం వ్యాఖ్యానించింది. పలు రాష్ట్రాల్లోస్థానిక వ్యవహారం పలు విధాలుగా ఉందని రాష్ట్రప్రభుత్వం తరపు సీనియర్ న్యాయవాది అభిషేక్ సింఘ్వీ అన్నారు. పలు రాష్ట్రాల్లో స్థానికత వ్యవహారం పలు విధాలుగా ఉందన్న రాష్ట్ర ప్రభుత్వం తరపు సీనియర్ న్యాయవాది అభిషేక్ సింఘ్వీ. అస్సాంలో 7 సంవత్సరాల నిబంధన ఉందని గుర్తు చేశారు. ఈ మొత్తం వ్యవహారంలో పేద, మధ్యతరగతి వాళ్లకు జరుగుతున్న ఉపయోగాన్ని విస్తృత కోణం నుంచి చూడాలని, అందుకు తగిన విధంగా నిర్ణయం తీసుకోవాలని సింఘ్వీ కోరారు. వాదనల అనంతరం తీర్పు రిజర్వు చేస్తున్నట్టు సీజేఐ జస్టిస్ గవాయ్ ధర్మాసనం తెలిపింది.ఐ

## బిఆర్ఎస్ అవినీతికి కాళేశ్వరం పెద్ద ఉదాహరణ

-మొదటిపేజీ తరువాయి

ఖమ్మం,ఆగస్టు 5 :

తిరుమలాయపాలెం మండలానికి ఒక ఐటీఐ కళాశాల మంజూరు చేశామని, ప్రభుత్వ ఆసుపత్రికి ఆధునికీకరణ చేస్తున్నామని వెల్లడించారు. మండల అభివృద్ధికి రూ.75 కోట్లు కేటాయించామన్నారు. పేదవాడి ఆకలి తీర్చే ఉద్దేశంతో సన్నబియ్యం పంపిణీ చేస్తున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందని పేర్కొన్నారు. ధరణి పోర్టల్‌ను రద్దు చేశామని.. పేద రైతుల కోసం భూభారతి తీసుకొచ్చామన్నారు. ఏదులాపురం జిల్లా పరిషత్ హైస్కూల్ ఆవరణలో ఖమ్మం రూరల్ మండలం, ఏదులాపురం మున్సిపాలిటీ-, 1, 59, 60వ డివిజన్లకు చెందిన 8వ తరగతి బాలికలకు మంత్రి సైకిళ్లు పంపిణీ చేశారు. పీఎస్ఆర్ ఛారిటబుల్ ట్రస్ట్ తరుపున మంగళవారం సైకిళ్లను పంపిణీ చేశారు. వచ్చే ఏడాది నుంచి స్కూల్ విద్యార్థులతో పాటు- జూనియర్ కాలేజీ విద్యార్థులకు కూడా సైకిళ్లు ఇవ్వబోతున్నట్లు చెప్పారు.

## మణిపూర్‌లో రాష్ట్రపతి పాలన పొడిగింపు

-మొదటిపేజీ తరువాయి

న్యూఢిల్లీ,ఆగస్టు 5:




ఈశాన్య రాష్ట్రం మణిపూర్‌లో రాష్ట్రపతి పాలనను మరో ఆరు నెలలు పొడిగించేందుకు మార్గం సుగమం అయింది. మంగళవారం రాజ్యసభ ఈ తీర్మానాన్ని ఆమోదించింది. ఉదయం, ప్రతిపక్షాల తీవ్ర నినాదాల మధ్య కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి నిత్యానంద్ రాయ్ తీర్మానాన్ని ఎగువ సభలో ప్రవేశపెట్టారు. ఫిబ్రవరి 13న రాష్ట్రపతి రాజ్యాంగంలోని ఆర్టికల్ 356 కింద జారీ చేసిన మణిపూర్‌కు సంబంధించి ప్రకటన అమలులో కొనసాగింపు కింద అనే చట్టబద్ధమైన తీర్మానాన్ని సభ ఆమోదించింది. ఇప్పటికే జూలై 30న, మణిపూర్‌లో రాష్ట్రపతి పాలనను పొడిగించేందుకు లోక్‌సభ తీర్మానాన్ని ఆమోదించిన సంగతి తెలిసిందే. ఎన్ బిరేన్ సింగ్ ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేసిన కొన్ని రోజుల తర్వాత, ఫిబ్రవరి 13న మణిపూర్‌లో రాష్ట్రపతి పాలన విధించారు. దాదాపు రెండు నెలలుగా రాష్ట్రాన్ని పీడిస్తున్న హింస, రాజకీయ అస్థిరత మధ్య సింగ్ రాజీనామా చేశారు. దీంతో రాజ్యాంగంలోని ఆర్టికల్ 356 కింద అమలులోకి వచ్చే ఈ నిర్ణయం ప్రకారం.. రాష్ట్రపతి పాలన పొడగించారు. కేంద్ర హోం మంత్రిత్వ శాఖ జారీ చేసిన భారత గెజిట్‌లో ప్రచురించబడిన ఈ ప్రకటన, మణిపూర్ శాసనసభ అధికారాలను పార్లమెంటుకు బదిలీ చేస్తుందని, రాష్ట్ర ప్రభుత్వ అధికారాన్ని సమర్థవంతంగా నిలిపి వేస్తుందని పేర్కొంది. ఈ ఉత్తర్వు ప్రకారం, గవర్నర్ అధికారాలను ఇప్పుడు రాష్ట్రపతి ఉపయోగిస్తారు. రాష్ట్ర శాసనసభ అధికారాన్ని పార్లమెంటు- స్వీకరిస్తుంది. రాజ్యాంగ నిబంధనలకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేయలేనప్పుడు సాధారణంగా రాష్ట్రపతి పాలన విధిస్తారు. రాష్ట్రపతి పాలన విధించడం పార్లమెంటరీ ఆమోదానికి లోబడి ఆరు నెలల వరకు ఉంటుంది. ఈ కాలంలో, కేంద్ర ప్రభుత్వం పాలనను పర్యవేక్షిస్తుంది. కొత్త అసెంబ్లీని ఎన్నుకోవడానికి కొత్తగా ఎన్నికలు జరగవచ్చు. మణిపూర్‌లో జరిగిన అశాంతిలో ప్రధానంగా మెజారిటీ- మెయిటీ- కమ్యూనిటీ-, మైనారిటీ- కుకి-జోమి తెగల మధ్య ఘర్షణలు జరిగాయి. ఆర్థిక ప్రయోజనాలు, ఉద్యోగ కోటాలు ఇంకా భూమి హక్కులకు సంబంధించిన వివాదాలపై ఉద్రిక్తతలు పెరిగాయి. ఈ హింస వందలాది మంది మరణానికి దారితీసింది. సుమారు 60,000 మంది నిరాశ్రయులయ్యారు. ఈ క్రమంలో అక్కడ శాంతిభద్రతలను కాపాడేందుకు కేంద్రం రాష్ట్రపతి పాలనకు మొగ్గుచూపింది.

# ఇదంతా కుట్రల నివేదిక అని కొట్టి పారేసిన హరీష్ రావు

-మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్,ఆగస్టు5 :

కాళేశ్వరం ప్రాజెక్టుపై వచ్చిన తాజా నివేదికను మాజీ మంత్రి హరీష్ రావు తీవ్రంగా ఖండించారు. గత 20 నెలలుగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనను గాలికి వదిలేసి రాజకీయ కక్షలు సాధించేందుకే కమిషన్‌లను ఏర్పాటు చేస్తున్నారని ఆయన ఆరోపించారు. డబ్బులు దంచుకోవడానికీ, ప్రతిపక్షాలపై కేసులు పెట్టడానికీ ఈ కమిషన్‌లు సాధనంగా మారాయని అన్నారు. తెలంగాణ భవన్‌లో కాళేశ్వరంపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చిన సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతూ, పార్లమెంట్ ఎన్నికల ముందు ఒక రిపోర్ట్, బీఆర్ఎస్ రజతోత్సవ సభ ముందు ఒక రిపోర్ట్, స్థానిక సంస్థల ఎన్నికల ముందు ఇంకో రిపోర్ట్.. ఇవన్నీ కుట్రలో భాగం. మాకు నోటీసులు రాకముందే మీడియాకు లీకులు ఇచ్చారు. 60 పేజీల రిపోర్ట్ కుట్రతో బయట పెట్టారు. అసలు 650 పేజీల రిపోర్ట్‌ను అసెంబ్లీలో పెట్టండి, చీల్చి చెండాడుతాం అని అన్నారు. కమిషన్ ఇచ్చిన నివేదికలో కేంద్ర ప్రభుత్వాన్నే తప్పు పట్టినట్లు ఉందని హరీష్ విమర్శించారు. కమిషన్ ఒకవైపే విని ఇచ్చిన రిపోర్ట్ ఇది. ఇది ట్రాష్, బేస్‌లెస్. గతంలో ఇందిరా గాంధీ, చంద్రబాబు మీద వచ్చిన రిపోర్టులు న్యాయస్థానాల్లో నిలబడలేదు. ఇవి కూడా నిలబడవని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు తెలంగాణకు వరప్రదాయని అని హరీష్ స్పష్టం చేశారు. కేసీఆర్‌ను వ్యక్తిగతంగా ఇబ్బంది పెట్టేందుకే ఈ చర్యలు తీసుకుంటున్నారు. కానీ నిజం ఏమిటంటే, సర్ ఆర్థర్ కాటన్‌ను ఎలా పూజిస్తారో, భవిష్యత్తులో కేసీఆర్‌ను కూడా అలాగే పూజిస్తారు. సీఎం రేవంత్‌కీ ఇది తెలుసు. అందుకే మొన్న గంధమల్ల ప్రాజెక్టుకు కొబ్బరికాయ కొట్టాడని అన్నారు. తమ్మిడిహట్టి దగ్గర ప్రాజెక్టు పెట్టడమే కాంగ్రెస్ చేసిన పెద్ద తప్పు అని హరీష్ ఆరోపించారు. ఆ నిర్ణయాన్ని మార్చి మెడిగడ్డకు తీసుకెళ్లిన విషయాన్ని సీడబ్ల్యూసీ కూడా ఆమోదించింది. కాళేశ్వరం డిపిఆర్‌లో అన్నీ క్లియర్‌గా చెప్పాం. నీళ్లు లేక మార్పులు చేయాల్సి వస్తుందని బహిరంగంగానే ప్రకటించాం. కేబినెట్ నిర్ణయం ప్రకారమే



ఇది జరిగింది. 2016 జూన్ 3న కేబినెట్ ఆమోదించిందని గుర్తు చేశారు. అసెంబ్లీలో ఈ అంశంపై పూర్తి వివరణ ఇస్తామని హరీష్ సవాల్ విసిరారు. మీకు దమ్ముంటే మైక్ కట్ చేయకుండా మాట్లాడనివ్వాలి. ఆధారాలతోనే చర్చిస్తాం. ఇవాళ కోడిగుడ్డు మీద ఈకలు పీకుతున్నట్లుగా ఆరోపణలు చేస్తున్నారు. తెలిస్తే ఇంకా ఆధారాలు సేకరించేవాళ్లం అని వ్యాఖ్యానించారు. ఈ నివేదికలు వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికే, రాజకీయ కక్షలు తీర్చుకోవడానికేనని హరీష్ తేల్చి చెప్పారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై మాజీ మంత్రి హరీశ్‌రావు తెలంగాణ భవన్‌లో ప్రజెంటేషన్ కార్యక్రమాన్ని పార్టీ జిల్లా కార్యాలయాల్లో కార్యకర్తలు చూసేలా ఎల్ఈడీ తెరలు ఏర్పాటు- చేశారు. ఈ సందర్భంగా కేసీఆర్‌ను హింసించడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పాలన సాగిస్తోందని విమర్శించారు. మహారాష్ట్రతో చారిత్రక ఒప్పందం చేసుకుని కాళేశ్వరం నిర్మించాం. ఈ రెండేళ్లలో కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్క ప్రాజెక్టు అయినా నిర్మించిందా..?. ధవళేశ్వరం ప్రాజెక్టు కట్టిన కాటన్ మీద కూడా ఆనాడు బ్రిటిష్ ప్రభుత్వం కమిషన్ వేసింది. కాళేశ్వరం ప్రాజెక్టు కట్టిన కేసీఆర్‌ను కూడా భవిష్యత్ తరాలు దేవుడిగా కొలుస్తాయి. కాళేశ్వరం కమిషన్ పేరుతో వండి వార్చిన నివేదికను బయట పెట్టారు. మొత్తం నివేదికను బయటపెట్టలేదు. వాస్తవాలు బయటపెట్టాలన్నదే మా ఉద్దేశం. సీఎం రేవంత్‌రెడ్డి పాలన గాలికి వదిలేసి రాజకీయ కక్షసాధింపులకు పాల్పడుతున్నారు.

డబ్బులు దండుకునేందుకు కమీషన్లు, ప్రతిపక్షాల మీద కక్ష సాధింపు కోసం రాజకీయ కమీషన్లు. రాష్ట్ర మంతా కమీషన్లమయం చేశారు. కాంగ్రెస్, భాజపా కలిసి కక్షసాధింపు చర్యలకు పాల్పడుతున్నాయి. పోలవరం ప్రాజెక్టు మూడు సార్లు దెబ్బతిన్నా అక్కడకు ఎన్డీఎస్ఏ వెళ్లలేదు. స్థానిక సంస్థల ఎన్నికలు వస్తున్నాయని కాళేశ్వరం కమిషన్ నివేదిక బయటపెట్టారు. కేసీఆర్, హరీశ్ రావును కమిషన్ పిలవదు అని మొదట అన్నారు..ఆ తర్వాత రాత్రికి రాత్రే కమిషన్ గడువు పెంచారు. పూర్తి నివేదిక బయటపెట్టి అసెంబ్లీలో చర్చ పెడితే... చీల్చి చెండాడుతాం. నచ్చిన పేరాలు లీకులు... నచ్చని నాయకుల్ని బాధ్యులు చేసినట్లు- ఉంది. కాళేశ్వరం ప్రాజెక్టుకు కేంద్రం అనుమతులు ఇచ్చింది, నివేదిక నిజమైతే కేంద్ర ప్రభుత్వాన్ని, అధికారుల్ని తప్పుపట్టినట్లే. ఒక వైపే చూసి, ఒక వైపే విని, ఒక వైపే నిల్చుని ఇచ్చిన నివేదికలా కనిపిస్తోంది. నివేదిక ఒక ట్రాష్.. ఆధారాలు లేని ఆరోపణలు. ప్రాజెక్టుపై ఒక సీఎం సమీక్ష చేయడం ఆయన బాధ్యత.. రాజకీయ జోక్యం ఎలా అవుతుంది? చరిత్రలో ఇలాంటి కమిషన్లు చాలా వచ్చాయి.. రాజకీయ దురుద్దేశంతో ఇచ్చే నివేదికలు న్యాయస్థానాలు, ప్రజా క్షేత్రంలో నిలబడవు. రైతుల ప్రయోజనాలు ఫణంగా పెట్టి కేసీఆర్‌ను ఇబ్బంది పెట్టాలని చూస్తున్నారు. తుమ్మిడి హట్టిని కాంగ్రెస్ ఏ ప్రాతిపదికన చేపట్టిందని ప్రశ్నించారు. తుమ్మిడిహట్టి వద్ద 152 మీటర్లకు ఒప్పందం చేసుకొని ఉంటే రాజీనామా చేస్తానని ఉత్తమ్ కుమార్ రెడ్డికి కేసీఆర్ సవాల్ చేశారు. రెండేళ్లలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏం చేసింది? ఒక్క ఎకరాకు అయినా నీళ్లు ఇచ్చారా? రెండేళ్లలో దిల్లీకి కమిషన్లు మోశారు.. ప్రతిపక్షాలపై కేసులు, కమిషన్లు తప్ప ఏమీ చేయలేదు. వచ్చే మూడేళ్లు కూడా ఈ ప్రభుత్వం చేసేది ఇదే. కాళేశ్వరంను పడావు పెట్టి బనకచర్లకు నీరు పోవాలన్నది సీఎం రేవంత్ రెడ్డి ఆలోచన. ముమ్మాటికీ తెలంగాణకు వరప్రదాయని కాళేశ్వరం ప్రాజెక్టు...ఈ విషయం రేవంత్ రెడ్డికి కూడా తెలుసు. కాళేశ్వరం కూలిందని ఓ వైపు అంటారు..మరోవైపు మూసీకి గోదావరి జలాలు తీసుకొస్తామని ఎలా చెబుతారని హరీశ్‌రావు ప్రశ్నించారు.

## వివిఎంలపై విశ్వసనీయత పోయింది

-మొదటిపేజీ తరువాయి

న్యూఢిల్లీ, ఆగస్ట్5 :

భారతదేశంలో ఇకపైన జరిగే ప్రతి ఎన్నిక బ్యాలెట్ పేపర్ విధానంలోనే జరగాలని బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్ చేశారు . బ్యాలెట్ విధానాన్ని బీహార్ అసెంబ్లీ ఎన్నికల నుంచే ప్రవేశపెట్టాలని కేంద్ర ఎన్నికల సంఘాన్ని కేటీఆర్ కోరారు. ఢిల్లీలో కేంద్ర ఎన్నికల సంఘం ఆహ్వానం మేరకు బిఆర్ఎస్ నేతల బృందం కేటీఆర్ నేతృత్వంలో ఈసీ అధికారులతో సమావేశం అయింది. దేశంలో ఎన్నికల వ్యవస్థ, నూతన సంస్కరణలు, ఎన్నికల నియమావళి వంటి అంశాలపై కేంద్ర ఎన్నికల సంఘం దేశంలోని అన్ని రాజకీయ పార్టీలతో సమావేశాలు నిర్వహిస్తుంది. అందులో భాగంగానే టిఆర్ఎస్ పార్టీని సమావేశానికి ఆహ్వానించింది. కేంద్ర ఎన్నికల సంఘంతో జరిగిన సమావేశంలో బిఆర్ఎస్ బృందం పలు కీలక అంశాలను ప్రస్తావించింది. ముఖ్యంగా ప్రపంచ వ్యాప్తంగా ఎన్నో దేశాలు బ్యాలెట్ ద్వారా ఎన్నికలు నిర్వహిస్తున్నాయని గుర్తుచేసింది.. భారత్ లో ఈవీఎంల ద్వారా జరుగుతున్న ఎన్నికల పట్ల అనుమానాలు వ్యక్తమవుతున్న పరిస్థితుల్లో, ఈవీఎంలను పక్కనపెట్టి బ్యాలెట్ విధానాన్ని తీసుకురావాలని కోరారు. నవంబర్ లో జరిగే బీహార్ అసెంబ్లీ ఎన్నికల నుంచే బ్యాలెట్ విధానాన్ని ప్రవేశపెట్టాలని కేంద్ర ఎన్నికల సంఘాన్ని కోరినట్లు- కేటీ-ఆర్ తెలిపారు. అంతేకాదు ఎన్నికలు వస్తే చాలు రాజకీయ పార్టీలు అడ్డగోలు వాగ్దానాలు చేస్తున్నాయని, వాటిని అధికారంలోకి వచ్చాక అమలు చేయకపోతే చర్యలు కూడా తీసుకోవాలని ఎన్నికల సంఘాన్ని బిఆర్ఎస్ కోరింది. మరోపక్క బీహార్ లో జరిగిన ఓట్ల జాబితా సమగ్ర సర్వేపై కూడా కేంద్ర ఎన్నికల సంఘాన్ని ప్రశ్నించినట్టు- తెలిపారు. ముఖ్యంగా ఓట్లు- తొలగించేటటువంటి పక్రియను బూత్ స్థాయి నుంచి అన్ని రాజకీయ పార్టీలను అఖిలపక్షంగా ఏర్పాటు- చేసి పారదర్శకంగా నిర్వహించాలన్నారు. అనర్హుడికి ఒక ఓటు- వచ్చినా సరే, ఏ ఒక్క అర్హుడు కూడా ఓటు- కోల్పో వద్దన్నారు కేటీ-ఆర్. ఎన్నికల గుర్తులు నుంచి తమ పార్టీ సింబల్ అయిన కార్ గుర్తును పోలి ఉన్న గుర్తులను తక్షణమే తొలగించాలని.. గతంలో జరిగిన పలు ఎన్నికల్లో పోలివున్న గుర్తులవల్ల తమ పార్టీ అభ్యర్థులు నష్టపోయారని కేటీఆర్ గుర్తు చేశారు..

## నగరంలో మరోమారు భారీ వర్షం

-మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్,ఆగస్టు5 :

హైదరాబాద్ నగరంలో పలు చోట్ల మరోమారు భారీ వర్షం కురిసింది. బంజారాహిల్స్ లో రోడ్డు కుంగింది. అకస్మాత్తుగా రోడ్డు కుంగడంతో అటుగా వస్తున్న నీటి ట్యాంకర్ అందులో పడిపోయింది. ఈ ఘటనలో ట్యాంకర్ డ్రైవర్‌తోపాటు- క్లీనర్‌కు తీవ్రగాయాలయ్యాయి. వారిని సమీప ఆస్పత్రికి తరలించారు. వెంటనే ఘటనాస్థలికి చేరుకున్న జీహెచ్ఎంసీ అధికారులు, ట్రాఫిక్ పోలీసులు సహాయక చర్యలు చేపట్టారు. భారీ వర్షం కారణంగానే రోడ్డు కుంగినట్లు అధికారులు చెబుతున్నారు. కుంగిన చోట రోడ్డు కింద నాలా పైప్‌లైన్ ఉన్నట్లు- గుర్తించారు. రహదారి కుంగడంతో ఆ మార్గంలో ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. వాహనాన్ని తొలగించేందుకు ట్రాఫిక్ పోలీసులు చర్యలు చేపట్టారు. సోమవారం కురిసిన భారీ వర్షానికి కూకట్‌పల్లి జాతీయ రహదారిపై ముస్లిం గ్రేవ్ యార్డ్ వద్ద ఉన్న మ్యాన్‌హోల్‌తో పాటు రోడ్డు కుంగింది. దీంతో రహదారిపై రాకపోకలకు వాహనదారులు ఇబ్బందులు పడ్డారు. ఉదయం నుంచి ట్రాఫిక్ జామ్ ఏర్పడుతోంది. అదే రహదారిపై ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ముందు డ్రైనేజీ పొంగి పొర్లుతోంది. ఫలితంగా స్టేషన్ నుంచి వై జంక్షన్ వరకు మురుగు నీరు ప్రవహిస్తోంది.

## కాళేశ్వరంపై సిబిఐ విచారణను పట్టించుకోని కాంగ్రెస్

-మొదటిపేజీ తరువాయి

కాళేశ్వరం నివేదిక లీకులను పట్టించుకోమని బిజెపి తెలంగాణ అధ్యక్షుడు రాంచందర్ రావు తెలిపారు. అసెంబ్లీలో కాళేశ్వరం నివేదిక పెట్టిన తర్వాతే స్పందిస్తామని, కాళేశ్వరం నివేదిక ప్రభుత్వానిదా..కాంగ్రెస్‌దా అని చెప్పాలని డిమాండ్ చేశారు. మంగళవారం రాంచందర్ రావు మీడియాతో మాట్లాడారు. మొదటి నుంచి కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతి జరిగిందని బిజెపి చెబుతుందన్నారు. సిబిఐ విచారణ చేపట్టాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. కానీ దీనిపై కాంగ్రెస్ వెనకడుగు వేసిందన్నారు. నిజాయితీగా,చిత్తశుద్ధితో విచారణ జరగాలన్న ఆలోచన కాంగ్రెస్ పార్టీకి లేదన్నారు.బిసి రిజర్వేషన్లపై కాంగ్రెస్‌కు చిత్తశుద్ధి లేదని, బిసి జాబితాలో ముస్లింలను కలపొద్దని కాంగ్రెస్ ను కోరారు. కాంగ్రెస్ కు బిసిలపై ప్రేమ ఉంటే మహేశ్వర్ గౌడ్ ముఖ్యమంత్రిని చేయాలని రాంచందర్ రావు పలుమార్లు డిమాండ్ చేసిన విషయం తెలిసిందే.

## రాజ్యసభలో సిఐఎస్ఎఫ్ సిబ్బంది రాక

-మొదటిపేజీ తరువాయి

న్యూఢిల్లీ,ఆగస్టు 5:



రాజ్యసభ జరుగుతున్న తీరుపై విపక్ష నేత మల్లికార్జున ఖర్గే ఆగ్రహం వ్యక్తం చేశారు. కేవలం అమిత్ షా కనుసన్నల్లో సభను నడుపుతున్నారని మండిపడ్డారు. మల్లికార్జున ఖర్గే కేంద్ర ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. పార్లమెంట్ ఉభయసభల్లోనూ ప్రభుత్వ కార్యకలాపాలను నిర్వహిస్తుండడం, ప్రతిపక్షాల గొంతులను అణచివేయడంపై ఆయన ఆగ్రహం వ్యక్తంచేశారు. ఇంతకు ముందు ఛైర్మన్ స్థానంలో ఉన్నవారు ప్రతిపక్షాలు ప్రశ్నలు అడగడం కూడా సమావేశాల్లో భాగమే అని భావించేవారన్నారు. కానీ ప్రస్తుతం సభల్లో మాట్లాడడానికి కూడా అవకాశం ఇవ్వకుండా తమ ప్రజాస్వామ్య హక్కులను హరిస్తున్నారంటూ మండిపడ్డారు. హోంమంత్రి అమిత్‌షా సూచనల ప్రకారం సభలో నడుచుకుంటున్నారని.. అసలు సభను నడిపిస్తున్నది మీరా లేక అమిత్ షా నా? అని డిప్యూటీ- ఛైర్మన్ హరివంశ్ నారాయణ్ సింగ్‌ను ఖర్గే ప్రశ్నించారు. ఖర్గే వ్యాఖ్యలపై హరివంశ్ నారాయణ్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ అధ్యక్షుడు తప్పుడు వ్యాఖ్యలు చేస్తున్నారని ఆరోపించారు. మరోవైపు సీఐఎస్ఎఫ్ సిబ్బందిని సభలోకి తీసుకువచ్చారని.. వారు ప్రతిపక్ష నేతలను తమ ప్రజాస్వామ్య హక్కులు వినియోగించుకోకుండా నిరోధిస్తున్నారని ఆరోపిస్తూ ప్రతిపక్ష నేతలు రాజ్యసభలో గందరగోళం సృష్టించారు. వారి వాదనను హరివంశ్, పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరెన్ రిజిజు తోసిపుచ్చారు. ప్రతిపక్ష నేతలు సభను తప్పుదారి పట్టించడానికి ప్రయత్నిస్తున్నారని రిజిజు ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో రాజ్యసభ మధ్యాహ్నం 2 గంటలకు వాయిదా పడింది. రాజ్యసభలో సీఐఎస్ఎఫ్ సిబ్బందిని మోహరించారని ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణలపై కేంద్రమంత్రి జేపీ నడ్డా తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేశారు. పార్లమెంట్ సమావేశాల్లో ప్రతిపక్షాలు ఎలా వ్యవహరించాలనే విషయాన్ని తాను చాలాసార్లు ఈ వ్యక్తులకు చెప్పినప్పటికీ వారు తమ తీరు మార్చుకోవట్లేదని మండిపడ్డారు. తాను దాదాపు 40 ఏళ్లకు పైగా ప్రతిపక్షంలో ఉన్నానని.. ప్రతిపక్ష స్థానాల్లో ఉన్న నేతలు ఎలా ప్రవర్తించాలో నేర్చుకోవాలంటే తన దగ్గర ట్యూషన్ చెప్పించుకోవాలని విపక్ష నేతలను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. ఎందుకంటే వారు ఆ స్థానంలో కేవలం పదేళ్లు మాత్రమే ఉన్నారని మరో 40 ఏళ్లు అక్కడే ఉండాలి కాబట్టి ఇటువంటి విషయాలు నేర్చుకోవాలని చురకలు అంటించారు.

## పత్రికలు సమాజానికి దర్పణం లాంటివి

-మనం మాట్లాడే భాష హుందాగా ఉండాలి

-'విలీనం-విభజన' పుస్తకావిష్కరణలో వెంకయ్యనాయుడు

హైదరాబాద్,ఆగస్టు 5:

పత్రికలు సమాజానికి దర్పణం లాంటివని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు అన్నారు. బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో 'విలీనం-విభజన' పుస్తకావిష్కరణ కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. సమాజంలోని అవినీతిని ప్రజలకు జర్నలిస్టులు వివరించాలి. నిజాన్ని తెలియజేసి తీర్పును ప్రజలకే వదిలేయాలి. మనం మాట్లాడే భాష హుందాగా ఉండాలి. గతంలో బూతులు మాట్లాడిన నేతలు ఎవరూ గెలవలేదు. అలాంటి వారిని నిలువరించాలని ఓ మహిళ నాతో అన్నారు. పోలింగ్‌బూత్‌ల ద్వారా బూతు నేతల నోరు మూయించాలని ఆమెకు చెప్పానని వెంకయ్యనాయుడు అన్నారు. భాష విషయంలో నాయకుల తీరు మారాలని వెంకయ్యనాయుడు సూచించారు. సీనియర్ సంపాదకులు ఐ.వెంకట్రావు రాసిన విలీనం-విభజన మన ముఖ్యమంత్రులు పుస్తకావిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి వెంకయ్యనాయుడు ముఖ్య అతిథిగా పాల్గొని పుస్తకావిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో మీడియా అకాడమీ ఛైర్మన్ కె. శ్రీనివాస్‌రెడ్డి, పుస్తక రచయిత ఇనగంటి వెంకట్రావు, సీనియర్ జర్నలిస్టులు కట్టా శేఖర్ రెడ్డి, బండారు శ్రీనివాస్ రావు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వెంకయ్యనాయుడు మీడియాతో మాట్లాడారు. విలీనం - విభజన మన ముఖ్యమంత్రులు పుస్తకాన్ని నేటితరం యువత తప్పనిసరిగా చదవాలని సూచించారు. ఈ పుస్తకం చదివితే నాయకుల పరిపాలన, విజ్ఞానం, వారి గురించి అన్ని విషయాలు తెలుస్తాయని చెప్పుకొచ్చారు. పత్రికా సమాజానికి దర్పణం లాంటిదని... ఈ సమాజంలో ఏం జరుగుతుందో ప్రజలకు చెప్పాలని ఆకాంక్షించారు. మనం వ్యూస్ కోసం న్యూస్ చేయకూడదని.. దానికోసమే కాలమ్స్ ఉన్నాయని, రాసుకోవడానికి అందులో వాళ్ల అభిప్రాయాలు చెప్పొచ్చని పేర్కొన్నారు. భాష విషయంలో రాజకీయ నాయకులు చాలా హుందాగా ప్రవర్తించాలని సూచించారు. చాలా మంది జర్నలిస్టులు కొత్తగా యూట్యూబ్‌లో ఇష్టం వచ్చినట్లుగా మాట్లాడుతున్నారని.. పాత్రికేయంలో భాష చాలా ముఖ్యమని ఉద్ఘాటించారు వెంకయ్యనాయుడు. తన జీవితంలో రెండు సార్లు కంటతడి పెట్టానని గుర్తుచేసుకున్నారు. ఒకటి తన అమ్మ గుర్తుకు వచ్చినప్పుడు... తాను తన అమ్మను చూడలేదని భావోద్వేగానికి గురయ్యారు. రెండోది పార్లమెంటరీ పార్టీ సమావేశానికి పిలిచి తనను ఉప రాష్ట్రపతిగా చేసినప్పుడు...తనకు రాజకీయాల్లో నుంచి వైదొలగడం ఇష్టం లేదని తెలిపారు. ఆ రోజు నుంచి ఈ రోజు వరకు తాను బీజేపీ ఆఫీస్‌కు పోలేదని వెల్లడించారు. తాను ఉప రాష్ట్రపతిగా దిగిపోయిన నాటి నుంచి ఇప్పటి వరకు బీజేపీ ఆఫీస్ గుమ్మం తొక్కలేదని చెప్పుకొచ్చారు. ఉప రాష్ట్రపతిగా రిటైర్డ్ అయ్యాక యువత కోసం రాజకీయాల గురించి మాట్లాడుతున్నానని వెంకయ్యనాయుడు పేర్కొన్నారు.

# నానో యూరియాతో రైతులకు మేలు

**- మండల వ్యవసాయ అధికారి గిరిరాజ్**

**- డ్రోన్ల ద్వారా పిచికారి చేసే విధానం పై రైతులకు అవగాహన**

**నిర్మల్ జిల్లా లోకేశ్వరం ఆగస్టు 5 (తెలంగాణ పత్రిక):**

నానో యూరియా వాడకం వల్ల రైతులకు పెట్టుబడి భారం తగ్గి ఎంతో మేలు చేకూరుతుందని మండల వ్యవసాయ అధికారి గిరిరాజ్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆవరణలో సమావేశం ఏర్పాటు చేసి రైతులకు నానో యూరియా వాడకం వల్ల కలిగే ఉపయోగాలను, వాడే విధానాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 500 ఎంఎల్ నానో యూరియా బాటిల్ ఒక 45 కిలోల యూరియా బస్తాకి సమానమని, పనిచేసే సామర్థ్యం కూడా నానో యూరియాకు ఎక్కువగా ఉంటుందని పేర్కొన్నారు. ఇది చాలా సులువుగా చాలా రకాల పురుగుమందులు, నానో డీఏపీ, నానో యూరియా, నానో



జింక్ తో కలిపి పిచికారి చేసుకోవచ్చని తెలియజేశారు. రైతులు పంట వేసిన 30 రోజుల తర్వాత నానో యూరియాను వాడుకోవచ్చని తెలిపారు. అనంతరం చాలా సులభంగా డ్రోన్ల ద్వారా కూడా నానో యూరియాను పిచికారీ చేసే విధానం పై కూడా రైతులకు అవగాహన కల్పించారు. ధర కూడా యూరియా బస్తా కంటే తక్కువగానే ఉంటుందని ఖర్చు కూడా ఆదా అవుతుందని తెలిపారు. అదేవిధంగా భూమి, వాయు



కాలుష్యం కాకుండా కాపడుతుందని అన్నారు. యూరియా యొక్క పనితనం 2-5 రోజులు కాగా నానో యూరియా యొక్క పనితనం 5-15 రోజులుగా ఉంటుందని తెలియజేసారు. ఈ విషయాలను దృష్టిలో ఉంచుకుని రైతులు నానో యూరియా వాడకంపై దృష్టి సారించి లాభాలు గడించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# గంగారెడ్డి "పల్లె" బాట

**-బోధన్ నియోజక వర్గంలో ఇంటింటికీ బీజేపీలో పాల్గొన్న జాతీయ పసుపు బోర్డు చైర్మన్**

**-హనుమాన్ వ్యాయామ శాలకుభూమి పూజ, జనాలకు పార్టీ విధానాల వివరణ**

**నిజామాబాద్ బ్యూరో, ఆగస్టు 5, తెలంగాణ పత్రిక**

జాతీయ పసుపు బోర్డు చైర్మన్ పల్లె గంగారెడ్డి పల్లెబాట పట్టారు.. స్థానిక సంస్థల ఎన్నికలకు పార్టీలు సమాయత్తం అవుతున్న క్రమంలో ఇంటింటికీ బీజేపీ కార్యక్రమం చేపట్టింది బీజేపీ.. ఇందులో భాగంగా పలు పల్లెల్లో పల్లె గంగారెడ్డి పర్యటించారు.. రెంజల్ మండలంలోని నీల గ్రామంలో బీజేపీ ఎంపీ ధర్మపురి అరవింద్ మంజూరు చేసిన నిధులతో హనుమాన్ వ్యాయామశాల నిర్మిస్తున్నారు.. ఈ వ్యాయామ శాలతో పాటు ఎం ఆర్ పి ఎఫ్ భవనానికి సంబంధించిన ప్రహరీ గోడ నిర్మాణ పనులకు జాతీయ పసుపు బోర్డు చైర్మన్



పల్లె గంగారెడ్డి భూమి పూజ చేశారు.. అనంతరం 'ఇంటింటికి బీజేపీ' కార్యక్రమంలో పాల్గొన్నారు. నీల గ్రామస్తులకు బీజేపీ విధానాలు, అభివృద్ధి కార్యక్రమాల గురించి వివరించారు.. ప్రధాని మోడీ ఆధ్వర్యంలో జరుగుతున్న అభివృద్ధి బీజేపీ



పాలనా విధానాలు దేశం కోసం జనాల కోసం చేపడుతున్న కార్యక్రమాలు వివరించారు.. ఇటు నవీపేట మండలం అబ్బాపూర్ లో కూడా పర్యటించారు పల్లె గంగారెడ్డి.. అక్కడ కూడా కార్యకర్తలతో కలిసి పార్టీ స్టిక్కర్ లు ఇళ్లకు స్వయంగా అతికించారు.. బీజేపీ నియోజక వర్గ నాయకులు కార్యకర్తలు ఇందులో పాల్గొన్నారు..

# ఇందిరమ్మ ఇళ్ల రుణంలో తెలంగాణలోనే నిజామాబాద్ టాప్

**-మహిళా సంఘాల ద్వారా ఇందిరమ్మ ఇళ్లకు రుణాలు**

**-జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి వెల్లడి**

**-కుర్నాపల్లిలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు**

**-ఫ్రై డే - డ్రైడే అన్ని గ్రామాల్లో పక్కాగా అమలు చేయాలని ఆదేశాలు**

**నిజామాబాద్ బ్యూరో, ఆగస్టు 05, తెలంగాణ పత్రిక**

ఇందిరమ్మ ఇళ్ల రుణంలో తెలంగాణలోనే నిజామాబాద్ టాప్ లో నిలిచిందని జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి వెల్లడించారు. మహిళా సంఘాల ద్వారా ఇందిరమ్మ ఇళ్లకు రుణాలు ఇస్తున్నారని తెలిపారు.. ఎడపల్లి మండలం కుర్నాపల్లి గ్రామంలో కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి మంగళవారం ఆకస్మిక తనిఖీలు జరిపారు. స్థానికంగా గల పల్లె దవాఖానాను, సహకార సంఘం ఎరువుల గోడౌన్ ను సందర్శించారు. ముందుగా పల్లె దవాఖానాను కలెక్టర్ తనిఖీ చేసి, నిర్వహణ తీరును పరిశీలించారు. సిబ్బంది హాజరు, అవుట్ పేషంట్ల రిజిస్టర్లను తనిఖీ చేశారు. టీ.బీ ముక్త్ భారత్ అభియాన్ అమలుతో పాటు సీజనల్ వ్యాధుల నియంత్రణకు చేపడుతున్న చర్యల గురించి ఆరా తీశారు. గ్రామంలో ఇతర ప్రాంతం నుండి వచ్చిన ఒకరికి డెంగ్యూ వచ్చిందని ఆరోగ్య కార్యకర్త శైలజ కలెక్టర్ దృష్టికి తెచ్చారు. దీంతో దోమల నియంత్రణ కోసం చేపడుతున్న చర్యల గురించి సమీక్షించిన సందర్భంగా, స్ప్రే, ఫాగింగ్ చేయించడం లేదని వెల్లడి కావడంతో గ్రామ కార్యదర్శి సురేష్ పై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. గడిచిన నెలన్నర రోజుల నుండి పదేపదే చెబుతున్నప్పటికీ, ఇంతవరకు స్ప్రే ఎందుకు చేయించలేదని నిలదీశారు. అక్కడినుండే జిల్లా పంచాయతీ అధికారికి ఫోన్ చేసి, అన్ని జీ.పీలలో పక్కాగా ఫాగింగ్ జరిగేలా పకడ్బందీ పర్యవేక్షణ జరపాలని కలెక్టర్ ఆదేశించారు. ఒక్కో గ్రామం వారీగా పరిశీలన జరిపించి, నివేదిక సమర్పించాలని సూచించారు. ప్రతి పక్షం రోజులకు ఒకసారి తప్పనిసరిగా అన్ని నివాస ప్రదేశాలలో ఫాగింగ్ చేయించాలని, ఫ్రైడే -



డ్రైడే పక్కాగా అమలయ్యేలా చూడాలని గ్రామ కార్యదర్శిని ఆదేశించారు. ప్రజల ఆరోగ్యాల పరిరక్షణ విషయంలో అలసత్వానికి తావు లేకుండా సమర్ధవంతంగా విధులు నిర్వర్తించాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల మంజూరీలు పొందిన లబ్దిదారులు అందరూ ఇంటి నిర్మాణం చేపట్టేలా పర్యవేక్షణ జరపాలని ఆదేశించారు. ఆర్థిక స్థోమత లేని లబ్దిదారులకు స్వయం సహాయక సంఘాల ద్వారా లక్ష రూపాయల వరకు రుణ సదుపాయం కల్పిస్తున్నామని, రాష్ట్రంలోనే అత్యధికంగా నిజామాబాద్ జిల్లాలో ఇందిరమ్మ లబ్దిదారులకు ఇప్పటికే రూ. 30 కోట్ల పైచిలుకు రుణ సదుపాయం అందించడం జరిగిందని కలెక్టర్ వివరించారు. ఇంకనూ అవసరం అయిన వారికి రుణ వసతి సమకూర్చేందుకు సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. ఇందిరమ్మ ఇంటి నిర్మాణం కోసం ప్రభుత్వం రూ. ఐదు లక్షల ఆర్థిక సహాయం అందిస్తుండగా, ఉచిత ఇసుకను సమకూరుస్తున్నామని గుర్తు చేశారు. అయినప్పటికీ లబ్దిదారులు ఎవరైనా ఇంటి నిర్మాణం చేపట్టేందుకు ముందుకు రాకపోతే, అలాంటి వారి నుండి రాతపూర్వకంగా లేఖలు తీసుకుని లబ్దిదారుల జాబితా నుండి పేర్లను తొలగించాలని, వారి స్థానంలో అర్హత కలిగిన ఇతరులకు ఇందిరమ్మ ఇళ్ళను మంజూరు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. నూటికి నూరు శాతం ఇందిరమ్మ ఇళ్ళ పనులు ప్రారంభం అయ్యేలా క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ జరుపుతూ, ఇంటి నిర్మాణం చేపట్టేలా లబ్దిదారులను ప్రోత్సహించాలని



సూచించారు. ఇప్పటికే నిర్మాణం పూర్తయిన రెండు పడక గదుల ఇళ్ళను అర్హులైన వారికి కేటాయించేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఎంపీడీఓ ఆఫీసులో ప్రజాపాలన సేవా కేంద్రం కొనసాగుతున్న విషయం ప్రజలందరికి తెలిసేలా కార్యాలయం వద్ద ఫ్లెక్సిని ఏర్పాటు చేయించాలని సూచించారు. కాగా, ఎరువుల గోడౌన్ ను తనిఖీ చేసిన కలెక్టర్, ఎరువుల నిల్వలను పరిశీలించారు. అక్కడికి వచ్చిన స్థానిక రైతులను పలుకరించి, ఎరువులు సరిపడా అందుతున్నాయా అని ఆరా తీశారు. ఎరువుల పంపిణీ సంతృప్తికరంగా ఉందని, తమ అవసరాలకు అనుగుణంగా అందుబాటులో ఉన్నాయని రైతులు సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ విషయమై కలెక్టర్ స్పందిస్తూ, జిల్లాలో ఎప్పుడు కూడా 11 వేల మెట్రిక్ టన్నుల వరకు ఎరువుల నిల్వలు మిగిలి ఉండగానే, కొత్తగా ఎరువుల స్టాక్ తెప్పించుకోవడం జరుగుతోందని అన్నారు. అన్ని ప్రాంతాలలో ఎరువులు అందుబాటులో ఉండేలా ప్రణాలికాబద్ధంగా చర్యలు తీసుకున్న ఫలితంగా ఎక్కడ కూడా కొరత ఏర్పడలేదని, రైతులు కూడా ఒకేసారి కాకుండా తమ అవసరాలకు అనుగుణంగా ఎరువులను తీసుకువెళ్లాలని కలెక్టర్ సూచించారు. ఈ వానాకాలం సీజన్ పంటకు సంబంధించి ఇప్పటికే రెండు దఫాలుగా ఎరువుల వాడకం పూర్తయ్యిందని, చివరిదైన మూడవ దఫా వినియోగం సజావుగా సాగుతోందని గుర్తు చేశారు. కలెక్టర్ వెంట స్థానిక అధికారులు ఉన్నారు..

# తొర్రూరులో మట్టి దందా

**-కాంట్రాక్టర్ చంద్రయ్య పై కేసు పెట్టాలని డిమాండ్**

**-చేసేది చేస్తున్నాడు.. చూస్తున్న వారు చూస్తూనే ఉన్నారు**

**పాలకుర్తి/తొర్రూరు,(తెలంగాణ పత్రిక)ప్రతినిధి పున్నం సారయ్య :**

తొర్రూరు పెద్ద చెరువులో అక్రమంగా మట్టి తవ్వకాలు చేసి ప్రభుత్వ ఆదాయానికి గండికొడుతున్న కాంట్రాక్టర్ చిదురాల చంద్రయ్య పై వెంటనే కేసులు నమోదు చేయాలని బహుజన సామాజిక కార్యకర్త మాలోతు సురేష్‌బాబు డిమాండ్ చేశారు. పట్టణంలో జరుగుతున్న మినీ ట్యాంక్‌బండ్ పనుల్లో భారీ అవకతవకలు జరుగుతున్నాయని ఆరోపించారు.ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కుతూ మట్టి, బండరాళ్లు వంటి ఖరీదైన భౌతిక వనరులను ఎలాంటి అనుమతులు లేకుండా వాడుకుంటూ ప్రభుత్వ ఆదాయాన్ని దోచుకుంటున్నాడని ధ్వజమెత్తారు.ఇరిగేషన్ అధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేసినా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని అన్నారు.ఎటువంటి చర్యలు లేకపోవడం వెనక చంద్రయ్య, కొందరు అధికారుల మధ్య లోపాయికార ఒప్పందాలున్నాయన్న అనుమానం వ్యక్తం అవుతుంది. నాణ్యత ప్రమాణాలు పాటించకుండా నిర్మాణ పనులు చేస్తున్న కాంట్రాక్టర్ పై ఇప్పటికైనా ప్రభుత్వానికి మేలుకొలుపు రావాలని కోరారు.చంద్రయ్య పై వెంటనే పీడీపీపీ చట్టం కింద కేసు నమోదు చేసి, అతని లైసెన్సు రద్దు చేయాలని డిమాండ్ చేశారు.లేకపోతే తొర్రూరులో మరో అన్నా హజారే అవతారమై అవినీతి వ్యతిరేక ఉద్యమం ప్రారంభిస్తామని హెచ్చరించారు.అవసరమైతే ఈడీకి కూడా ఫిర్యాదు చేసేందుకు వెనకాడబోమని స్పష్టం చేశారు.ఈ సందర్భంగా బహుజన సామాజిక కార్యకర్తలు సంతోష్, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.





## పోగొట్టుకున్న మొబైల్ ఫోన్ అందజేసిన ఆర్టీసీ ఉద్యోగి

**నర్సంపేట ఆగస్టు5 తెలంగాణ పత్రిక**




నర్సంపేట డిపో పల్లెవెలుగు బస్సు ఉదయం 09గంటలకు వరంగల్ బస్టాండ్ వద్ద శాబోత్ రవితేజ అనే ప్రయాణికుడు బస్సు ఎక్కే క్రమంలో మొబైల్ ఫోన్ సీట్లో మర్చిపోయాడు అది గమనించిన కండక్టర్ పులిచేరి నరేందర్ నర్సంపేట బస్టాండ్ కంట్రోలర్ మల్లికార్జున్ ఆధ్వర్యంలో అతనికి అందజేశాడు. పోగొట్టుకున్న మొబైల్ అందజేసిన డ్రైవర్, కండక్టర్ లను డిపో మేనేజర్ ప్రసూన లక్ష్మీ గారు అభినధించారు.

## ఆశాడే కార్యక్రమం ఘనంగానిర్వహణ

## జిల్లా ఉపవైద్యాధికారి డా.నీలారపు శ్రీనివాస్



**కొడిమ్యాల, ఆగస్టు 05: (తెలంగాణ పత్రిక)**

కొడిమ్యాల మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆశాడే కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉప వైద్యాధికారి డా.నీలారపు శ్రీనివాస్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,కాలానుగుణంగా వ్యాప్తి చెందే వ్యాధుల నివారణలో ఆశా కార్యకర్తల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు.ప్రతి రోజూ లార్వా సర్వే నిర్వహించడం ద్వారా దోమల పెరుగుదలపై నియంత్రణ సాధించవచ్చని,తద్వారా డెంగ్యూ,మలేరియా వంటి వ్యాధులను అరికట్టడం సాధ్యమవుతుందన్నారు.అలాగే, టి బి ఎం బి.సర్వే నిర్వహించడం ద్వారా వ్యాధిగ్రస్తులను త్వరితగతిన గుర్తించి,తగిన చికిత్స అందించాలని,వారి వివరాలను ఆన్లైన్‌లో నమోదు చేయాలన్నారు.సంక్రమిత మరియు అసంక్రమిత వ్యాధుల నివారణలో సమయానికి సరైన మందులు అందించడం ఎంతో కీలకమని ఆయన తెలియజేశారు.మానసిక ఆరోగ్య సమస్యలు మరియు ఉపశమన సంరక్షణ అవసరమున్న రోగులకూ తగిన చికిత్సలు అందించాలన్నారు.కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి చెందిన మెడికల్ ఆఫీసర్లు డా. నరేష్, డా. పరమేశ్వరి, సి.హెచ్.ఓ.రాజశేఖర్, సూపర్వైజర్లు వేంకటనర్సమ్మ, అలివేలు, మంకిడి శ్రీను, ఏ ఎన్ ఎం. లు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.ం

## గ్రామీణ వికాసం బిజెపితోనే సాధ్యం



**కథలాపూర్ తెలంగాణ పత్రిక ఆగస్టు 5**

కథలాపూర్ మండలం సిరికొండ గ్రామంలో మంగళవారం రోజున బీజేపీ నాయకులు(50,51,52,53,54) ఐదు బూత్ లలో ఇంటింటికీ తిరుగుతూ గ్రామస్తులకు కరపత్రాలు అందించారు. గత ప్రభుత్వ,ప్రస్తుత ప్రభుత్వ వైఫల్యాలను గ్రామస్థులకు తెలిపారు.అభివృద్ధి,సుపరిపాలన బీజేపీతోనే సాధ్యమని అన్నారు. గ్రామీణ వికాసం బీజేపీతోనే సాధ్యమన్నారు.. గ్రామాల అభివృద్ధికి కేంద్రప్రభుత్వం ఎక్కువగా నిధులను మంజూరు చేసిందని తెలిపారు.అన్నదాతకు అండగా,యువత భవిత కోసం ,ఆడ బిడ్డల కోసం బీజేపీ అండగా ఉంటుందని అన్నారు. వచ్చే ఎన్నికల్లో బీజేపీ బలపర్చిన అభ్యర్థులను గెలిపించి,గ్రామాభివృద్ధికి తోడ్పాటు అందించాలని కోరారు.కార్యక్రమంలో బీజేపీ మండలాధ్యక్షుడు మాల్యాల మారుతి,బూత్ అధ్యక్షులు సిరిమల్లె శేఖర్, తెడ్డు మహేష్, ముంజ వెంకటేష్,మాజీ మండల అధ్యక్షులు కంటే సత్యనారాయణ,సీనియర్ నాయకులు బద్రి సత్యం,గాందారి శ్రీనివాస్,వొడాటి సునీల్, కాసోజీ ప్రతాప్,మల్యాల శ్రీకర్,కోడిపెల్లి అనీల్ రెడ్డి,గుండేటి జనార్దన్,ముంజ వీరేందర్, రాహుల్ పాల్గొన్నారు.

## కొడిమ్యాల -ప్రభుత్వ జూనియర్ కళాశాల, ఆకస్మిక తనిఖీ

**-జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి బొప్పరాతి నారాయణ**



**కొడిమ్యాల ఆగస్టు 05. (తెలంగాణ పత్రిక)**

జగిత్యాల జిల్లా,కొడిమ్యాల మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంగళవారం రోజున జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి బొప్పరాతి నారాయణ ఆకస్మిక తనిఖీ నిర్వహించారు.ఈ తనిఖీలో ఆయన తరగతుల బోధన,ఆన్లైన్ క్లాసులు,కళాశాల రికార్డులు పూర్తిగా పరిశీలించారు.తనిఖీ అనంతరం నిర్వహించిన సమావేశంలో విద్యాధికారి మాట్లాడుతూ,కళాశాల మరమ్మతుల కోసం ప్రభుత్వం రూ.14 లక్షల రూపాయల నిధుల మంజూరు కేటాయించడం ఆనందకరమైన విషయమని పేర్కొన్నారు.ప్రభుత్వ కళాశాలల్లో విద్యార్థులకు నైతిక విలువలతో కూడిన నాణ్యమైన విద్యను అందిస్తున్నామన్నారు.విద్యార్థులు కళాశాలకు క్రమంగా హాజరై మెరుగైన ఫలితాలు సాధించాలని,తల్లిదండ్రులకు గర్వకారణంగా మారాలని సూచించారు.ఉచిత ఆన్లైన్ కోర్సులు:సైన్స్ విద్యార్థుల కోసం ఫిజిక్స్ వాలా సంస్థ ద్వారా ఏపీ ఎంసెట్ నీట్ కోచింగ్,అలాగే ఆర్ట్స్ విద్యార్థుల కోసం క్లాట్ సి ఏ.ఎంట్రన్స్ ఉచిత ఆన్లైన్ తరగతులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు.విద్యార్థులు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు.అధ్యాపకుల దిశానిర్దేశం:అధ్యాపకులు ఇంటర్మీడియట్ బోర్డు టైం టేబుల్ ప్రకారం పాఠాలు బోధించాలని,ప్రతి శనివారం విద్యార్థులకు క్రీడలు,వ్యక్తిత్వ వికాస తరగతులు నిర్వహించాలని సూచించారు.ప్రతి అధ్యాపకుడు విద్యార్థి సమగ్ర అభివృద్ధికి కృషి చేయాలన్నారు.ఈ సందర్భంగా విద్యాధికారి కళాశాల ఆవరణలో చెట్లను నాటి పర్యావరణ పరిరక్షణకు పురోగమనాన్ని చూపారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ కే.వేణు,అధ్యాపకులు,విద్యార్థులు,విద్యార్థినులు పాల్గొన్నారు.

# గద్దర్ రెండో వర్ధంతి సందర్భంగా ఖమ్మం అమరవీరుల స్థూపం దగ్గర సి.డి ఆవిష్కరణ

(తెలంగాణ పత్రిక ఆగస్టు 5 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)



ప్రజాయుద్ధనౌక, భారత విప్లవోద్యమ ఉద్యమాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన విప్లవ గాయకుడు గద్దర్ అన్న రెండవ వర్ధంతి సందర్భంగా ప్రజా గాయకుడు పాగి వెంకన్న తన స్వీయ రచనలో " సూపర్ అన్న వ్యాధిలో ప్రజాయుద్ధనౌక గద్దర్ అన్న యాదిలో పాగి పాట " అనే పాటల సీడిని ఖమ్మం నడిబొడ్డున అమరవీరుల స్తూపం సాక్షిగా ఆవిష్కరించడం జరిగింది. ఈ పాటను " పాటతో పాగి " తన యూట్యూబ్ ఛానల్ ద్వారా ప్రజలందరూ తిలకించవచ్చని సీనియర్ జర్నలిస్టు చిర్రా రవి, బహుజన నాయకులు గొంతేటి వీరభద్రం అన్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంక్షేమ సంఘం నాయకులు లింగాల రవి కుమార్, ముత్తమాల ప్రసాద్, దేవి రెడ్డి విజయ్, దాసరి శ్రీను, తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు కాల్వకట్ల జాన్, పరకాల అజయ్, బొమ్మెర ముత్యం, యంగల కుమారి, వెంకట్ నకిరికంటి, తమ్మి రవి, నలగాటి సుధాకర్ రావు, పెద్దపాక విజయ్, అద్దంకి నరసింహారావు, గుడిపల్లి పుల్లారావు, డోలక్ నరేష్, బీరెల్లి రమణ తదితరులు పాల్గొన్నారు.

# కోటగిరిలో బూత్ సంపర్క్ అభ్యాస్ కార్యక్రమం



కోటగిరి తెలంగాణ పత్రిక ఆగస్టు 5.

కోటగిరి మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ఆదేశాల మేరకు బూత్ సంపర్క్ అభ్యాస్ కార్యక్రమం మండల బిజెపి పార్టీ అధ్యక్షులు వేముల నవీన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా కోటగిరిలోని బూత్ నంబర్ 43, 44 పోలింగ్ కేంద్రాలలో కేంద్ర ప్రభుత్వం అమలు పరుస్తున్న పథకాలను ప్రజలకు వివరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎలక్షన్లలో ఇచ్చినటువంటి హామీలను తూచా తప్పకుండా నెరవేర్చాలని, బీసీ రిజర్వేషన్ బిల్లుకు కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని ప్రజలకు తెలిపారు. రాబోయే రోజులలో ప్రజలందరూ బిజెపి వైపు చూస్తున్నారని ఓటర్లకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం సందర్భంగా వేముల నవీన్ మాట్లాడుతూ.... స్థానిక ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో గెలిచి పదవులను కైవసం చేసుకుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఇన్చార్జ్ తాడ్కోల్ శ్రీనివాస్ రెడ్డి సీనియర్ నాయకులు పుల్లల మోహన్ రావు హావగిరి రావు దేశాయ్ మహిళా నాయకురాలు శ్యామల మండల అధ్యక్షులు వేముల నవీన్ బిజెపి నాయకులు దుబాస్ మహేష్ మామిడి శ్రీనివాస్ వడ్ల శ్యామ్ మామిడి సాయిలు గొల్ల శీను కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థినిపై టీచర్ వేధింపులు: కేసు నమోదు



సంగారెడ్డి ఆగస్టు0 5న్యూస్ ప్రతినిధి (తెలంగాణ పత్రిక) టి.మాణిక్యం..

సంగారెడ్డి పట్టణం శాంతినగర్ లోని ఓ ప్రైవేట్ పాఠశాలలో ఆరవ తరగతి విద్యార్థినిపై ఓ కీచక టీచర్ వేధింపులకు పాల్పడిన ఘటన సోమవారం జరిగినది. పాఠశాలలో పనిచేసే ఇంగ్లీష్ టీచర్ వినయ్ కుమార్, అసభ్యకర మెసేజ్ తో విద్యార్థులను భయభ్రాంతులకు గురి చేస్తున్నారనిఆరోపిస్తూ తల్లిదండ్రులు సెంటాంతోని పాఠశాల ముందు ఆందోళన చేశారు. పోలీసుల అదుపులో నిందితుడు. ఉపాధ్యాయుడి లీలలు బయటపడడంతో అద్దరించిన తల్లిదండ్రులు కుటుంబీకులు ఆందోళన వ్యక్తం చేశారు జిల్లా కేంద్రంలోని సెంట్ ఆంటోని పాఠశాలలో ఆరవతరగతి చదువుతున్న అమ్మాయిపైఇంగ్లీష్ బోధించి ఉపాధ్యాయుడు పాల్పడినట్లు బాలిక తల్లిదండ్రులు ఆరోపించారు దీంతో పాఠశాల ప్రిన్సిపల్ కు సంబంధించిన టువంటి సమాచారం రావడంతో పెద్ద ఎత్తున కుటుంబీకులు బంధువులు పాఠశాల వరకు చేరుకుని ఆందోళన చేపట్టారు. ఉదృత వాతావరణం నెలకొనడంతో పోలీసులు భారీగా తరలివచ్చారు ఇలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండాపికేటింగ్ ఏర్పాటు చేశారు సదరు ఉపాధ్యాయుడిపై ఫోక్స్ కేసు నమోదు చేసి అరెస్టు చేస్తున్నట్లు సిఐ రమేష్ తెలిపారు.

# లబ్ధిదారులకు సీఎం ఆర్ ఫ్ చెక్కుల పంపిణీ

-సదాశివపేట పట్టణానికి చెందిన సీఎం ఆర్ ఫ్ చెక్కులను లబ్ధిదారులకు ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ చేతుల మీదుగా పంపిణీ చేశారు...



సదాశివపేట,ఆగస్టు 5, (తెలంగాణ పత్రిక)

సదాశివపేట పట్టణానికి , మండలానికి చెందిన మొత్తం 33 చెక్కులు వాటి విలువ రూ.87800 రూపాయలు ... సీఎం ఆర్ ఫ్ చెక్కుల మంజూరుకు కృషి చేసిన ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు... ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి పిల్లిగుండ్ల వీరేశం, మాజీ కౌన్సిలర్లు కలీం పటేల్ మొబిన్ మోహియోద్దీన్ పిచరాగడి శివకుమార్,ఖాజా, మైనారిటీ పట్టణ అధ్యక్షులు కమిల్ అన్సర్, బరడి శివ, నాగుల విజయ్, మండల పార్టీ అధ్యక్షులు మరియు రత్నాకర్ రెడ్డి, మాధవరెడ్డి, కరుణాకర్ రెడ్డి , ఆత్మకూర్ సత్యనారాయణ యాదవ్ , సుదీర్ రెడ్డి,లక్ష్మారెడ్డి, నరేష్ గౌడ్, యాదగౌడ్, యాదన్న , సలావుద్దీన్ మరియు లబ్ధిదారులు బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# విద్యుత్ సవరణ చట్టం- మార్కెట్ ముసాయిదా చట్టాన్ని వెనక్కి తీసుకోవాలి

-రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్య చందునాయక్

దేవరుప్పుల, ఆగస్టు 5 (తెలంగాణ పత్రిక):







కేంద్ర ప్రభుత్వం విద్యుత్ సవరణ చట్టంతో పాటు మార్కెట్ ముసాయిదా చట్టాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్య చందునాయక్ డిమాండ్ చేశారు. మంగళవారం మండలంలోని ధర్మపురంలో రైతు సంఘం మండల మహాసభ జరగగా ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రానికి కేంద్రం నుండి 9.80 లక్షల టన్నుల యూరియా కేటాయిస్తే 6.60 లక్షల టన్నులు మాత్రమే సరఫరా చేశారన్నారు. మరో 4.23 లక్షల టన్నుల యూరియా లోటు ఏర్పడిందన్నారు. అదేవిధంగా జిల్లాలో 8000 మెట్రిక్ టన్నుల యూరియా అవసరముంటే కేవలం 6000 మెట్రిక్ టన్నులు మాత్రమే నేటి వరకు అందిందన్నారు. ఇప్పటికే రైతులు నారుమళ్ళు పోసుకొని నాట్లు వేసుకునేందుకు సిద్ధంగా ఉన్నారని, రైతులకు అవసరమైన యూరియా, డి ఏ పి, పురుగు మందులు, కాంప్లెక్స్ ఎరువులను అందుబాటులో ఉంచాలని డిమాండ్ చేశారు. ఈ ఖరీఫ్ సీజన్లో ఎరువులు, విత్తనాలు, పురుగు మందులు ఒక్కొక్క ప్యాకెట్, బస్తాపై 100 నుంచి 150 రూపాయల రేట్లు పెంచారని, యూరియాను జిల్లాలో ఎమ్మార్పీ ధరల కంటే అధికంగా రైతులకు విక్రయిస్తున్నారని దుయ్య బట్టారు. దొడ్డు రకం యూరియా అందుబాటులో ఉంచి రైతులకు అందించాలని కోరారు. యూరియా కొరత లేకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, ఎమ్మార్పీ ధరలకే విక్రయించేలా చూడాలన్నారు.ఎరువులపై కేంద్ర ప్రభుత్వం సబ్సిడీలు తగ్గించుకోవాలని చూస్తోందని, అట్టి ఆలోచనను విరమించుకుని సబ్సిడీలను పెంచాలన్నారు. అదేవిధంగా రైతు వ్యతిరేక విద్యుత్ సవరణ చట్టాన్ని మార్కెట్ ముసాయిదా చట్టాన్ని రద్దు చేసుకోవాలన్నారు. ప్రైజ్ డెప్షిటీ పేమెంట్ స్కీమ్ వెనక్కి తీసుకోవాలన్నారు. అంతేకాకుండా రైతులకు పంటల భీమా పథకాన్ని అమలు చేయాలన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాల పూర్తి కావస్తున్న నేటికీ పంట రుణాలను మాఫీ చేయడంలో పూర్తిగా విఫలమైందని ఆగ్రహం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో రైతాంగ సమస్యలు పరిష్కారం కోసం పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఎరువుల షాపుల్లో అధిక ధరలకు విక్రయిస్తున్నారని సమాచారం మేరకు ఎరువుల షాప్ ముందు ధర్నా చేశారు. ఎమ్మార్పీ ధరలకంటే ఎక్కువ ధర విక్రయించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఏవో దివ్య హామీ ఇవ్వడంతో ధర్నా విరమించారు. కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా ప్రతినిధి రాపర్తి సోమయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సింగారపు రమేష్, మండల కార్యదర్శి పయ్యావుల భిక్షపతి, నాయకులు జాటోత్ కోటి రామ్, రమేష్, రాములు, లకావత్ సోమన్న, జాటోత్ లాలు, జాటోత్ నరసింహ, జాటోత్ మహేందర్, జాటోత్ గోపాల్, జాటోత్ చత్రు, జాటోత్ నవీన్ కుమార్, భీముడు, అమర్ సింగ్, కోబాల్, బుజ్జమ్మ తదితరులు పాల్గొన్నారు.

# పైపు లీకేజీలను పట్టించుకోని బంచరాయితండ గ్రామ కార్యదర్శి యాకుబ్ పాషా

-సమస్యను పరిష్కారం చేయని కార్యదర్శి యాకుబ్ పాషా పై తక్షణమే చర్యలు తీసుకోవాలి

-బానోత్ దేవేందర్

డోర్నకల్ ఆగస్టు 05(తెలంగాణ పత్రిక)





మహబూబాబాద్ జిల్లా కురవి మండలం బంచరాయితండ గ్రామపంచాయతీ పరిధిలో బంచరాయితండ గ్రామంలోకి వెళ్లే రహదారి ఎంట్రీ లోనే ఎడమ పక్కన మరియు బంచరాయితండ బొడ్రాయి గల్లీలో రోడ్డు పక్కన పైపు లీకేజీలు, బంచరాయితండ గ్రామ పంచాయతీ పైప్ లీకేజీలలో కోరుకుపోయి ఉన్నా కూడా గ్రామ కార్యదర్శి యాకూబ్ పాషా పట్టించుకోవడంలేదని భానోత్ దేవేందర్, మరియు గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. పైపు లీకేజీలు అయినా కూడా పైపులలో నీళ్లు వచ్చినప్పుడు ఆ యొక్క నీళ్లు పైకి వచ్చి అంత బురదమయంగా మారుతుంది. లీకేజ్ పై నుండి వాహనాలు వెళ్లి పైకొచ్చిన నీరు అంతా బురద బురద అయిన తరువాత ఆ పైపులో నీళ్లు ఆగిపోయిన తరువాత పగిలిన పైపులో బురద నీరు వెళ్లిపోయి ఆ యొక్క నీళ్లు నల్లాల రూపంలో గాబులల్లో హౌస్లలో రావడం వల్ల గ్రామ ప్రజలకు గజ్జి దురద తామర గోకుడు కలరా లాంటి విష జరాలతో ఇబ్బందులు పడుతున్నారు. గ్రామ కార్యదర్శి యాకూబ్ పాషాకు పైపు లీకేజీలు ఉన్నాయని వాటి సమస్యలను పరిష్కరించమని ఎన్నిసార్లు మొరపెట్టుకున్న పట్టించుకోకుండా నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యదర్శి గారు పైపు లీకేజ్ అయినయి అంటే మరి నేనేం చేయను బిల్లులు రాని దానికి అనేసి చేతులు దులుపుకుంటున్నారు. రాంగానే ఇంటి పన్నులు వసూలు చేసిన కార్యదర్శి గ్రామపంచాయతీలో ఫండు లేదు దేనితో చేయాలి నేను పని అని చేతులు దులుపుకుంటున్నారు. తక్షణమే పై అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని కోరుతున్నాం.

# "యంగ్ ఇండియా స్కూళ్లతో కొత్త విద్యా యుగానికి నాంది" మంత్రి పొంగులేటి







(తెలంగాణ పత్రిక ఆగస్టు 5 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)

ఏదులాపురం మున్సిపాలిటీ : ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని జిల్లా పరిషత్ హైస్కూల్ ఆవరణలో మంగళవారం పీఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యార్థినిలకు సైకిళ్ల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఖమ్మం రూరల్ మండలం, ఏదులాపురం మున్సిపాలిటీ, 1వ, 59వ, 60వ డివిజన్లకు చెందిన 8వ తరగతి బాలికలకు ఈ సైకిళ్లను అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ."పాలేరు నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో ఇప్పటికే 8, 9, 10వ తరగతి విద్యార్థులకు పీఎస్ఆర్ ట్రస్ట్ ద్వారా సైకిళ్లు ఇచ్చాం. వచ్చే ఏడాది నుంచి జూనియర్ కాలేజీ విద్యార్థులకు కూడా సైకిళ్లు అందజేయనున్నాం" అని హామీ ఇచ్చారు. గతంలో విద్యలో వెనుకబడిన ఈ ప్రాంతానికి ఇందిరమ్మ ప్రభుత్వం ఏర్పడిన 18 నెలల్లోనే రూ. 470 కోట్లను విద్యాభివృద్ధికి కేటాయించామని తెలిపారు. జేఎన్‌టీయూ ఏర్పాటు కోసం 208 కోట్లు, పాలేరు నియోజకవర్గంలో ఐటీఐ కాలేజీ మంజూరు చేయించామని చెప్పారు. గత ప్రభుత్వం నిర్మించిన రెసిడెన్షియల్ స్కూళ్లు కోళ్లఫారాలు, రైస్ మిల్లుల్లో మారిపోయాయని విమర్శించారు. కానీ ఇందిరమ్మ ప్రభుత్వంలో అందరూ ఒకే వేదికపై చదువుకునేలా యంగ్ ఇండియా స్కూళ్లు నిర్మిస్తున్నాం. స్కిల్ డెవలప్‌మెంట్ యూనివర్సిటీ కూడా ప్రారంభించాం" అని పేర్కొన్నారు. "బీ ఆర్ ఎస్ నిర్వాకం వల్లే విద్యార్థులు ఈ దుస్థితికి చేరుకున్నారు. కాబట్టి ఈ ప్రభుత్వాన్ని విమర్శించే నైతిక హక్కు మీకు లేదు" అంటూ గత ప్రభుత్వ పెద్దలపై విమర్శలు గుప్పించారు. ఎన్ని ఇబ్బందులు వచ్చినా పిల్లలను మణిరత్నాలుగా తీర్చిదిద్దుతాం. తల్లిదండ్రులు కష్టపడి పాఠశాలకు పంపిస్తున్నారు. ఆ కోరిక నెరవేర్చే బాధ్యత మీది. విద్యార్థుల కోసం ఏదైనా కావాలన్నా నేను సాయం చేస్తా" అని భరోసా ఇచ్చారు.

# మేడారం ఫ్లైఓవర్‌పై రోడ్డు ప్రమాదం వ్యక్తి మృతి

మందమర్రి టౌన్ ఆగస్టు 05 (తెలంగాణ పత్రిక)





మృతుని భార్య కునారపు స్వాతి తెలిపిన వివరాల ప్రకారం, డోర్నకల్ (మహబూబ్నగర్ జిల్లా)కు చెందిన కూనారపు వంశీ (32) తన అత్తగారి ఊరైన ఐబీ తాండూర్‌కు తన ద్విచక్ర వాహనంపై వస్తున్నారు. ఈ క్రమంలో మందమర్రి మేడారం ఫ్లైఓవర్ బ్రిడ్జిపై తన బైక్‌ను పక్కకు ఆపి ఉండగా, మంచిర్యాల వైపు వేగంగా వెళ్తున్న లారీ డ్రైవర్ తన వాహనాన్ని అతివేగంగా, అజాగ్రత్తగా, నిర్లక్ష్యంగా నడుపుతూ వచ్చి వంశీ బైక్‌ను వెనుక నుంచి బలంగా ఢీకొన్నాడు. ఈ ప్రమాదంలో వంశీకి తీవ్ర గాయాలవడంతో, వెంటనే అతడిని మంచిర్యాలలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ పరీక్షించిన వైద్యులు, వంశీ అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. మృతునికి భార్య స్వాతి(30),5 నెలల బాబు ఉన్నారు. ఆమె ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు మందమర్రి ఎస్ఐ రాజశేఖర్ తెలిపారు. మృతుని వివరాలు: పేరు: కూనారపు వంశీ (32) తండ్రి: వెంకటేశ్వర్లు కులం: బెస్త నివాసం: డోర్నకల్, మహబూబ్నగర్ జిల్లా.

# గ్రామీణ వ్యవసాయ విశ్లేషణపై విద్యార్థినుల పి ఆర్ ఏ కార్యక్రమం



కొడిమ్యాల అగస్ట్ 05:(తెలంగాణ పత్రిక)

కొడిమ్యాల మండలంలోని రామకృష్ణాపూర్ గ్రామంలో ఆచార్య ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిధిలోని తెలంగాణ మహాత్మా జ్యోతిబాపూలే గురుకుల వ్యవసాయ బాలికల కళాశాల విద్యార్థినుల బృందం,గ్రామీణ భాగస్వామ్య విశ్లేషణ (పి ఆర్ ఏ) కార్యక్రమాన్ని నిర్వహిస్తోంది.రామకృష్ణాపూర్ గ్రామంలో 20 రోజులుగా కొనసాగుతున్న పరిశోధనాత్మక అభ్యాసం ఈ కార్యక్రమం గ్రామీణ వ్యవసాయ కృషిని ప్రత్యక్షంగా అధ్యయనం చేయడమే లక్ష్యంగా కొనసాగుతోంది.ఈ సందర్భంగా విద్యార్థినులు గ్రామ జనాభా,గ్రామస్తుల జీవనవిధానాలు,వ్యవసాయ పద్ధతులు,గ్రామ సమస్యలు తదితర అంశాలపై విశ్లేషణ చేపట్టారు.ప్రతి అంశానికి సంబంధించిన వివరాలను చార్టుల రూపంలో రూపొందించి గ్రామస్తుల ముందు ప్రదర్శించారు.ఈ పి ఆర్ ఏ కార్యక్రమం గ్రామంలోని ఉన్నత ప్రాథమిక పాఠశాల ఆవరణలో నిర్వహించబడింది.ఈ కార్యక్రమంలో గ్రామ రైతులు గుడి బాపురెడ్డి,తిరుపతిరెడ్డి,గంగారెడ్డి.రాజిరెడ్డి,లక్ష్మీనారాయణ,భూపతిరెడ్డి,తిరుపతి వారితో పాటు పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమేష్,ఉపాధ్యాయులు రాజయ్య,రమేష్,స్వప్న,రజిత పాల్గొన్నారు.కళాశాల నుండి పాల్గొన్న విద్యార్థినులు శృతి,దీప్తి,హారిణి,శ్రావణి, స్నేహలత.ప్రణీత తదితరులు గ్రామస్థులతో నేరుగా మమేకమై పి ఆర్ ఏ.ప్రక్రియను విజయవంతంగా నిర్వహించారు.

# గ్రామీణ భాగస్వామ్య విశ్లేషణ సదస్సు



తెలంగాణ పత్రిక, చందుర్తి మండలం, ఆగష్టు 05

(రిపోర్టర్-వంకాయల కార్తీక్

గ్రామీణ భాగస్వామ్య విశ్లేషణ సదస్సులో భాగంగా గ్రామీణ వ్యవసాయ కృషి అనుభవ (పి.ఆర్.ఎ.) కార్యక్రమాన్ని చందుర్తి మండలం మూడపెల్లి గ్రామంలో గత 20 రోజులుగా ప్రొఫెసర్ జయ శంకర్ వ్యవసాయ విశ్వ విద్యాలయం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా వ్యవసాయ కళాశాల విద్యార్థినులు గ్రామంలో జనాభా, గ్రామ ప్రజలు నిర్వహిస్తున్న పనులు, గ్రామంలోని పంటలు, ఆహారపు అలవాట్లు, గ్రామ సమస్యలు వంటి పలు అంశాలపై విశ్లేషణ చేసారు, ఈ సదస్సులో ఏఈఓ ప్రవీణ్, ఐకెపి వివో, పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు, వ్యవసాయ కళాశాల విద్యార్థినులు భాగ్యశ్రీ, నికిత, పూజ శ్రీ అనిత దీపిక అంజలి గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఫ్రీ ప్రైమరీ పీఎం శ్రీ విద్యను అంగన్వాడి కేంద్రంలోనే నిర్వహించాలి

-విద్యా బోధన బాధ్యతను అంగన్ వాడి కేంద్రాలకే అప్పగించాలి.

-నూతన విద్యా విధానం పేరుతో అంగన్ వాడి కేంద్రాలను నిర్వీర్యం చేస్తున్న కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు

తెలంగాణ పత్రిక/కొల్చారం



కేంద్ర ప్రభుత్వం ఫ్రీ ప్రైమరీ పీఎం శ్రీ పోటీ స్కూల్ విద్యను తీసుకొచ్చి అంగన్వాడి కేంద్రాలను నిర్వీర్యం చేస్తుందని, అంగన్వాడి టీచర్స్ మరియు హెల్పర్స్ పోస్టులను భర్తీ చేయాలని, ఐసిడిఎస్ కు సంబంధంలేని బిఎల్ఓ లాంటి అదనపు పనులు అంగన్వాడీలతో చేయించకూడదని, విద్య వాలంటీర్లకు నిర్ణయించిన వేతనాన్ని అంగన్వాడీలకు చెల్లించాలని డిమాండ్ చేస్తూ ఈరోజు సిఐటియు మరియు అంగన్వాడి యూనియన్స్ ఆధ్వర్యంలో కొల్చారం మండలం ఎమ్మార్వో శ్రీనివాస్ చారి గారికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు మెదక్ జిల్లా కోశాధికారి కే నర్సమ్మ మాట్లాడుతూ.... దేశంలో 3 సంవత్సరాల నుండి 5 సంవత్సరాల చిన్న పిల్లలు మరియు గర్భిణీ స్త్రీలలో పోషకాహార లోపాన్ని నివారించడంలో అంగన్వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ కీలక పాత్ర పోషిస్తురన్నారు. ఈ వ్యవస్థ ఏర్పడినప్పటి 40 సంవత్సరాలు నుంచి ఐసిడిఎస్ విధులే కాకుండా, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అనేక రకాల సంక్షేమ పథకాల అమలులో, ఎన్నికల నిర్వహణ లాంటి అనేక పనులు సమర్థవంతంగా అంగన్వాడి టీచర్స్ మరియు హెల్పర్స్ నిర్వహిస్తురన్నారు. ఐసిడిఎస్ పనులే కాకుండా, ఇతర శాఖల బి ఎల్ వో లాంటి ఐసిడిఎస్ కు సంబంధంలేని పనులు నిర్వహించడం వలన ఐసిడిఎస్ పనుల నిర్వహణలో అనేక ఇబ్బందులు వస్తున్నప్పటికీ అంగన్వాడి టీచర్లు మరియు హెల్పర్లు తమ విధులు నిర్వహిస్తున్నారు. ఇన్ని పనులు చేస్తున్నప్పటికీ కేంద్ర ప్రభుత్వం అంగన్వాడి కేంద్రాలను ఎత్తేసే యోచనలో ఉందన్నారు. ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రైమరీ పిఎంశ్రీ పథకం పేరుతో ప్రత్యేక వాలంటీర్లను నియమించి అదనపు కేంద్రాలను నిర్వహించాలనుకోవడం చూస్తే అంగన్వాడి కేంద్రాలను నిర్వీర్యం చేయడంలో భాగమేనన్నారు . రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడి కేంద్రాలను కాపాడుకోకుండా, కేంద్ర ప్రభుత్వానికి వత్తాసు పలుకుతుందని మండిపడ్డారు. రాష్ట్రంలో అంగన్వాడీ కేంద్రాలను రాష్ట్ర ప్రభుత్వమే నిర్వహించుకోవాల్సిన అవసరం ఉన్నప్పటికీ కేంద్ర ప్రభుత్వం తెచ్చే నూతన పిఎం శ్రీ ప్రైమరీ విద్య విధాన పథకానికి మద్దతునిస్తుందని దుయ్యబుట్టారు. ఫ్రీ ప్రైమరీ పీఎం శ్రీ నూతన విద్యా విధానాన్ని దేశంలో అమలు చేస్తే అంగన్వాడీ కేంద్రాలు కనుమరుగయ్యే అయ్యే పరిస్థితి ఏర్పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పథకాలు ప్రజలలో చేరువయ్యే అవకాశం ఉండదని అసహనం వ్యక్తం చేశారు. ఈ పద్ధతి వల్ల ప్రజలు పోషకాహార లోపంతో నష్టపోయే ప్రమాదం ఉందన్నారు. ఖాళీగా ఉన్న అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వం తెచ్చే నూతన ఫ్రీ ప్రైమరీ పియంశ్రీ పోటీ స్కూళ్లను తెలంగాణ రాష్ట్రంలో 200 సెంటర్లు మెదక్ జిల్లాలో 28 సెంటర్లు ఎంపిక చేసుకొని ప్రయోగాత్మకంగా మా ప్రయోగాత్మకంగా ప్రభుత్వం అమలు మొదలుపెట్టిందన్నారు. ఐసిడిఎస్ లోనే అంగన్వాడి సెంటర్లను నిర్వహించాలన్నారు. ఫ్రీ ప్రైమరీ పిఎం శ్రీ విద్యా విధానాన్ని బాధ్యతను కూడా అంగన్వాడి కేంద్రాలకే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అప్పగించాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఐసిడియస్ కు సంబంధంలేని బిఎల్ఓ తదితర అదనపు పనులు అంగన్వాడీలతో చేయించకూడదన్నారు. విద్యా వాలంటీర్లకు నిర్ణయించిన వేతనాన్ని అదనంగా అంగన్వాడీ టీచర్ అండ్ హెల్పర్స్ కు చెల్లించాలన్నారు. అంగన్వాడి కేంద్రాలకు నష్టం కలిగించే నూతన ఫ్రీ ప్రైమరీ పీఎం శ్రీ విద్యా విధానాన్ని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఇప్పటికైనా వెనక్కి తీసుకోవాలన్నారు. లేదంటే అంగన్వాడి కేంద్రాలకే ఫ్రీ ప్రైమరీ పిఎంశ్రీ విద్యను అప్పగించాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకురాలు నీరజ,నాగమణి,స్వరూప, మంజుల తదితరులు అంగన్ వాడిటీచర్లు, ఆయాలు పాల్గొన్నారు.

# తెల్ల రేషన్ కార్డుదారులకు 14 రకాల నిత్యవసర సరుకులు అందించాలి

-ఇచ్చిన హామీ ప్రకారంగా పెన్షన్లు పెంచాలి.

-మంచిర్యాల జిల్లా ఆర్ సి తుడుం జితేందర్

తెలంగాణ పత్రిక ఆగస్టు 5

-తెలంగాణ ప్రభుత్వం ఎందుకివ్వదూ....

-సిపిఎం డిమాండ్

తెలంగాణ పత్రిక



సిపిఎం జన్నారం మండలం శాఖ కార్యదర్శుల సమావేశం కామ్రేడ్ కే, బుచ్చన్న అధ్యక్షతన మండల కేంద్రంలో జరిగింది. ముఖ్యఅతిథిగా సంకే రవి సిపిఎం మంచిర్యాల జిల్లా కార్యదర్శి హాజరై మాట్లాడుతూ...... కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల్లో ప్రజలకు అనేక హామీలు ఇవ్వడం జరిగింది. అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు కావస్తున్న ఇచ్చిన హామీలను అమలు జరపలేద.ప్రజలకు ఉపాధి అవకాశాలు కల్పించలేదు, నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు ఇవ్వలేదు, పెరుగుతున్న నిత్యవసర సరుకుల ధరలను అరికట్టడంలో ఈ ప్రభుత్వాలు విఫలం చెందాయి.

పెరిగిన ఖర్చులు అరాకోర ఆదాయంతో ప్రజలు జీవనం గడిస్తున్నారు. వీరిని ఆదుకోవడం కోసం ప్రభుత్వాలు ఎలాంటి చర్యలు చేపట్టడం లేదు. తెల్ల రేషన్ కార్డుదారులందరికీ కేరళలో సిపిఎం,కమ్యూనిస్టు పార్టీ ప్రభుత్వం ఇస్తున్న విధంగా 14 రకాల నిత్యవసర సరుకులను ప్రతి కార్డుదారులకు అందించాలని ప్రభుత్వాలను సిపిఎం డిమాండ్ చేస్తుంది. అదేవిధంగా వృద్ధులకు, వితంతువులకు, చేతివృత్తిదారులకు, వికలాంగులకు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే రూ:4000/రూ:6000/ పెన్షన్ ఇస్తామని హామీ ఇచ్చింది. రెండు సంవత్సరాలు కావస్తున్న ఇచ్చిన హామీని అమలు జరపలేదు. గడిచిన రెండు సంవత్సరాల బకాయిలను పెన్షన్ దారులకు చెల్లిస్తూ, తక్షణమే ఇచ్చిన హామీ ప్రకారంగా పెన్షన్ చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం. ఈ రెండు విషయాలపైన రాబోయే కాలంలో పోరాటాలు చేయాలని ఈ సమావేశం నిర్ణయించడం జరిగింది. సమావేశంలో కనికరం అశోక్ సిపిఎం జన్నారం మండల కార్యదర్శి,సీనియర్ నాయకులు కే బుచ్చన్న మరియు సిపిఎం నాయకులు దాసండ్ల రాజన్న,అంబటి లక్ష్మణ్, పోతు విజయ,కె యశోద, ఆత్రం రవి,గుడ్ల రాజన్న, పర్ల కనకయ్య తదితరులు, పాల్గొన్నారు.

# వీణవంక లో ఘనంగా సాగిన తల్లిపాల వారోత్సవాలు

-ముర్రుపాలె పుట్టిన బిడ్డకు దివ్య ఔషధం..
-హుజురాబాద్ ప్రాజెక్ట్ సిడిపిఓ సుగుణ.

వీణవంక ప్రతినిధి, ఆగస్టు 5( తెలంగాణ పత్రిక).



వీణవంక మండల అంగన్వాడి కేంద్రంలోని నాలుగు అంగన్వాడి కేంద్రాలు సంయుక్తంగా తల్లిపాల వారోత్సవాలను, అన్నప్రాసన కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హుజురాబాద్ ప్రాజెక్టు సిడిపిఓ హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో గర్భిణీలను, బాలింతలను, తల్లులను ఉద్దేశించి సిడిపిఓ సుగుణ మాట్లాడుతూ..పుట్టిన వెంటనే ముర్రుపాలు తాగించాలని, ముర్రు పాలు పిల్లలలో వ్యాధి నిరోధక శక్తిని పెంచుతాయని, ఆరు నెలల వరకు కేవలం తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని, రెండు సంవత్సరముల వరకు తల్లిపాలు కొనసాగించవచ్చునని, పిల్లలు ముర్రుపాలలో వ్యాధి నిరోధక శక్తి అధికంగా ఉంటుందని, ముర్రుపాలు తాగిన పిల్లలు ఎంతో ఆరోగ్యంగా ఉంటారని, తల్లులు సౌందర్యం పోతుందని పిల్లలకు పాలు ఇవ్వడం మానేయ వద్దని, పాలు ఇచ్చే తల్లులు, గర్భిణీలు పోషకాలు కలిగిన ఆహారలైన పాలు,గుడ్లు, ఆకుకూరలు, పండ్లు, మాంసం, చేపలు వంటి ఆహార పదార్థాలను ఎక్కువ తీసుకోవాలని, తెలంగాణ ప్రభుత్వం గర్భిణీల, బాలింతల, పిల్లల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని, అంగన్వాడి కేంద్రాలలో పాలు, గుడ్లు, పప్పు, కురుకురేలు, బాలామృతం అధిక పోషకాలు కలిగిన ఆహార పదార్థాలను వినియోగించుకోవాలని, గర్భిణీలకు, తల్లులకు వివరించారు. మహిళలలో ఎక్కువగా రక్తహీనత కలుగుతుందని, గర్భిణీ సమయంలో జాగ్రత్తతో ఉండాలన్నారు.అనంతరంగర్భిణీల కు సామూహిక శ్రీమంతాలు కన్నుల పండుగ జరిపారు.ఈ కార్యక్రమంలో వీణవంక సెక్టర్ సూపర్వైజర్ రమాదేవి, అంగన్వాడి టీచర్ అన్నపూర్ణ, వినోద, శ్రావణి, సరిత, ఆయా మధురమ్మ, లక్ష్మి, గర్భిణీ స్త్రీలు, బాలింతలు, ప్రీస్కూల్ పిల్లలు, తల్లులు తదితరులు పాల్గొన్నారు.

# ఇసుక అక్రమ తరలింపు ఆపాలని బీఆర్ఎస్ ధర్నా







-తహసిల్దార్ కు వినతిపత్రం ఇచ్చిన శ్రేణులు
-ఇసుకతో వ్యాపారం చేస్తున్న కాంగ్రెస్
-బిఆర్ఎస్ జిల్లా నాయకులు పల్లా సుందర్ రామ్ రెడ్డి

దేవరుప్పుల, ఆగస్టు 5 (తెలంగాణ పత్రిక):

దేవరుప్పుల మండలం లోని పలు గ్రామాల వాగుల నుంచి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల అనుమతుల పేరిట అక్రమంగా ఇసుకను తరలించి సొమ్ము చేసుకుంటున్నారని మండల బీఆర్ఎస్ ఆధ్వర్యంలో మంగళవారం తహసీల్దార్ కార్యాలయం వద్ద ధర్నాకు దిగారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీఆర్ఎస్ జిల్లా నాయకులు పల్లా సుందర్ రాంరెడ్డి మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల పేరిట ఇతర మండలాలకు అధికారులు విచ్చలవిడిగా అనుమతులు ఇస్తున్నారన్నారు. దానిని కొంతమంది కాంగ్రెస్ నాయకులు ఆసరాగా చేసుకుని వ్యాపారం చేస్తూ సొమ్ము చేసుకుంటున్నారని దుయ్యబట్టారు. మండలంలోని వాగుల నుంచి ఇతర మండలాలకు ఇసుక అనుమతులు ఇవ్వవద్దని ఆయన డిమాండ్ చేశారు. వాగులో నుంచి ఇసుకను తోడటం వల్ల భూగర్భ జలాలు అడుగంటిపోయి రైతులు వాగులో వేసుకున్న చేతి బోర్లు ఎండిపోతున్నాయన్నారు. దేవరుప్పుల మండలంలో 80 శాతం మంది రైతులు వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్నారన్నారు. ఇసుకను తోడటం వల్ల పంటలు ఎండిపోయి రైతుల తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. స్థానికంగా మండలంలోని గ్రామాలలో అభివృద్ధి పనులకు గాని, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి, ఇతరత్రా అవసరాలకు మాత్రమే ఇసుకను వాడుకోవాలన్నారు. అయితే అలా కాకుండా కొంతమంది అధికార పార్టీ ముసుగులో ఇసుక దందా చేస్తూ దోపిడీకి పాల్పడుతున్నారన్నారు. వీరి వల్ల అధికార పార్టీకి కూడా చెడ్డపేరు వస్తున్నప్పటికీ వారిపై చర్యలు తీసుకోకుండా పార్టీ ఉన్నత శ్రేణులు కాపాడుతూ వస్తున్నారన్నారు. ఉన్నత శ్రేణులకు భయపడి కొంతమంది అధికారులకు చర్యలు తీసుకోవాలని ఉన్నప్పటికీ ఏమీ చేయని పరిస్థితుల్లో ఉన్నారన్నారు. చర్యలు తీసుకునే విషయంలో అధికార పార్టీకి అధికారులు భయపడుతున్నారన్నారు. ఇసుకను అరికట్టే విషయంలో అధికారులు ఇలాగే వ్యవహరిస్తే ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయాల్సి వస్తోందన్నారు. ఇక ఇసుకను వ్యాపారం చేయాలని చూస్తున్న కాంగ్రెస్ పార్టీకి స్థానిక సంస్థల్లో ప్రజలు, రైతులు బుద్ధి చెబుతారన్నారు. ఇసుక వ్యాపారం ఇలాగే కొనసాగితే రైతుల పక్షాన బీఆర్ఎస్ పార్టీ నిలబడుతుందని, జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని ఆయన హెచ్చరించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ ఆదేపు అందాలకు శ్రేణులు వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు తీగల దయాకర్, నాయకులు బసవ మల్లేశం, చింత రవి, కొత్త జలంధర్ రెడ్డి, ఇంటి మల్లారెడ్డి, జోగు సోమ నరసయ్య, కోతి ప్రవీణ్, కొల్లూరు సోమయ్య, తాటిపల్లి మహేష్, శీలా తిరుమలేష్, బానోతు నవీన్, కుతాటి నరసింహులు, మైదం జోగేశ్వర్, కాశీం, రామ్ సింగ్ ఏల సుందర్, అల్లం ప్రదీప్ రెడ్డి, సుడిగాల హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

# ధైర్యంగా ఉండు నీకు ఇల్లు నేను ఇస్తానమ్మా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి భరోసా

-తిరుమలాయపాలెం మండలంలో చిరువైపారికి ఇంటి విషయమై భరోసానిచ్చిన మంత్రి....

-మీ ఇంటికి పెద్ద కొడుకుని నేను రెండు విడత లో తప్ప ఇల్లు మంజూరు చేస్తాను.

-గుండెలో ధైర్యం నింపిన మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి...

తెలంగాణ పత్రిక ఆగస్ట్ 5 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)



తిరుమలాయపాలెం మండల కేంద్రంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేయటానికి వచ్చిన మంత్రి ని తిరుమలాయపాలెం మండల కేంద్రంలోకొన్ని సంవత్సరాల నుండి చిరు వ్యాపారం చేసుకుంటూ డబ్బా కొట్టు నడిపించుకుంటున్న ఇప్పల వెంకటేశ్వర్లు రాధమ్మ దంపతు లు మంత్రిని మాకు ఇల్లు లేదు గూడు లేదని పొంగులేటి శ్రీనివాసరెడ్డికి విన్నవించుకోగా తక్షణమే స్పందించిన మంత్రి మీకుఇల్లు లేదని బాధపడవద్దని మీకు అండగా నేను ఉంటానని వచ్చే రెండవ దఫా ఇందిరమ్మ ఇండ్ల జాబితాలో మొదటి పేరు నీదే ఉంటుంది. నీకు నేను ఇల్లు ఇస్తానని భరోసా ఇవ్వటం జరిగింది. మనసున్న మహారాజు మంత్రి పేదల సాధక బాధకాలు అర్థం చేసుకొని తమకు ఇల్లు మంజూరు చేస్తానని మాట ఇచ్చినందుకు ఆ వృద్ధ దంపతులు ఆనందంతో ఇల్లు మంజూరు చేస్తామని చెప్పిన మంత్రి కి ఇప్పల రాధమ్మ వెంకటేశ్వర్లు దంపతులు కృతజ్ఞతలు కృతజ్ఞతలు తెలియజేశారు.

# తల్లిపాలు బిడ్డకు శ్రేయస్కరం

-పుట్టిన గంటలోపు బిడ్డకు తల్లిపాలు అందించాలి.

-ఐసిడిఎస్ సూపర్వైజర్ ఉషారాణి.

డోర్నకల్ ఆగస్టు 05(తెలంగాణ పత్రిక)



తల్లిపాలు అన్నింటికన్నా శ్రేయస్కరమని, పుట్టిన గంటలోపు బిడ్డకు తల్లిపాలు పట్టించాలని ఎల్లంపేట సెక్టర్ సూపర్వైజర్ ఉషారాణి అన్నారు. ఆరు నెలల వరకు తల్లిపాలు తప్ప ఏ ఇతర ద్రవపదార్థాలు బిడ్డకు తాగించకూడదని ఆమె అన్నారు. ఆనేపురం - 2 అంగన్వాడి సెంటర్ నందు ఐసీడీఎస్ ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు.అంగన్వాడీ టీచర్ మల్లి కంబ మాట్లాడుతూ బిడ్డకు పాలివ్వడం వలన తల్లీ బిడ్డలు ఆరోగ్యంగా ఉంటారని వారు అన్నారు. అదేవిధంగా తల్లికి రొమ్ము క్యాన్సర్ లాంటివి రావని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో అనేపురం -2 అంగన్వాడీ టీచర్ మల్లికాంబ, అంగన్వాడి హెల్పర్ పార్వతి, తల్లులు సోమక్క, ఎల్లమ్మ, గర్భిణీలు పూజ, మమత, నాగమణి ,ప్రశాంతి, సరిత, తదితరులు పాల్గొన్నారు.

## అనుమతి లేని ఆసుపత్రులను వెంటనే మూసివేయాలి

-సి సి ఆర్ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేత

కామారెడ్డి జిల్లా, ఆగస్టు 05 ( తెలంగాణ పత్రిక )



కౌన్సిల్ ఫర్ సిటిజెన్ రైట్స్ (సి.సి.ఆర్) రెజిస్ట్రేషన్ నం: 1050/2019 జాతీయ పౌర మానవ హక్కుల స్వచ్ఛంద సంస్థ (ఎన్జీఓ) కామారెడ్డి జిల్లాలో అనుమతి లేకుండా నడుస్తున్న ప్రైవేట్ ఆసుపత్రులు, నకిలీ స్కానింగ్ సెంటర్లని మూసివేయాలి అని వినతి పత్రం అందజేశారు. ఈ నేపథ్యంలో సౌత్ జోన్ ఇంచార్జ్ కరీముద్దీన్ మాట్లాడుతూ, “అనుమతులు లేని ఆసుపత్రులు ప్రజల ప్రాణాలతో చెలగాట మాడుతున్నాయి. ప్రజారోగ్యం పేరుతో లాభాల కోసం నైతిక విలువలు విస్మరించబడ్డాయి. ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకొని ఇలాంటి ఆసుపత్రులను మూసివేయాలి అని డిమాండ్ చేశారు. ప్రభుత్వానికి సమర్పించబోయే చట్ట సూచనలు. క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్స్ (నమోదు నియంత్రణ) చట్టం 2010 పీ సీ పి ఎన్ డి టి చట్టం 1994, నేషనల్ మెడికల్ కమిషన్ చట్టం 2019, వినియోగదారుల పరిరక్షణ చట్టం 2019 డ్రగ్స్ కాస్మెటిక్స్ చట్టం 1940, సమాచార హక్కు చట్టం 2005, ఈ అంశంపై సి.సి.ఆర్ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు మంచి కట్ల అనిల్ కుమార్ దిశా నిర్దేశంలో రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల కలెక్టర్లకి సంబంధిత ఆరోగ్యశాఖ అధికారులకు అధికారిక వినతి పత్రాన్ని అందజేయడానికి నిర్ణయించడం జరిగింది. వారి ఆదేశానుసారం కామారెడ్డి జిల్లాలో జిల్లా ప్రజారోగ్య శాఖ అధికారికి వినతి పత్రం అందజేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో సౌత్ జోన్ ఇంచార్జ్ కరీముద్దీన్, జిల్లా ఇన్చార్జి శ్రావణ్ కుమార్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ భాస్కరరావు సభ్యులు కేతి మల్లికార్జున్ కొడాలి రాజనర్సు పాల్గొనడం జరిగింది.

# నిరుపేదల ఇళ్ల నిర్మాణానికి నిధులు విడుదల చేయండి

-సీఎం రేవంత్ రెడ్డికి మాజీ మంత్రి జీవన్ రెడ్డి విజ్ఞప్తి.

జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) ఆగస్టు 5



జగిత్యాల పట్టణంలోని ఇల్లు లేని నిరుపేదలకు 2008లో ఇందిరమ్మ గృహ నిర్మాణ పథకం కింద ఇళ్ల నిర్మాణానికి కావలసిన స్థలాన్ని సేకరించి 4,000 మందికి ఇల్లు మంజూరు చేయగా,అందులో రెండు వేల ఇళ్లను తొలగించి గత ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల నిర్మాణ కార్యక్రమం చేపట్టిన విషయం తెలిసిందే.వివిధ దశలో అర్ధాంతరంగా నిలిచిపోయిన ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయడానికి కావలసిన నిధుల మంజూరు కి గాను గతంలో సీఎం రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేయగా,కలెక్టర్ ను నివేదిక కోరగా,ఇళ్ల నిర్మాణానికి రూ.52 కోట్లు అవసరమవుతాయని నివేదిక సమర్పించగా,మాజీ మంత్రి జీవన్ రెడ్డి మరోసారి మంగళవారం సీఎం రేవంత్ రెడ్డి గారిని కలిసి 1611 ఇళ్ల నిర్మాణాల పూర్తి చేసేందుకు 52 కోట్లు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేయగా,సీఎం రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించి,వివిధ దశల్లో నిలిచిపోయిన ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేసేందుకు త్వరలోనే నిధులు విడుదల చేస్తామని హామీ ఇచ్చారని మాజీ మంత్రి జీవన్ రెడ్డి తెలిపారు.

## నిరుపేద లింగయ్య గౌడ్ కుటుంబాన్ని ఆదుకోవాలి

ఎలిగేడు, ఆగస్టు05, (తెలంగాణ పత్రిక) –



ఎలిగేడు మండల, ముప్పిరితోట గ్రామంలో సోమవారం రోజున తాటి చెట్టు పై నుండి పడి మృతి చెందిన కోట లింగయ్యను. ప్రభుత్వమే ఆదుకోవాలని నిరుపేద కుటుంబానికి చెందిన లింగయ్య, ఆ గ్రామ గౌడ కులస్తులు అందరూ కలిసి, రూ 10,000/- రూపాయలు ఆ కుటుంబానికి అందించడం జరిగిందని తెలిపారు. అలాగే తక్షణ సాయం కింద రూ .25 వేల రూపాయలు ప్రభుత్వం ఎక్స్గ్రేషియా అందించి వారి కుటుంబాన్ని ఆదుకోవాలని సర్వాయి పాపాన ముక్కు దెబ్బ సంక్షేమ సంఘం రాష్ట్ర న్యాయ సలహాదారు చీకటి సంతోష్ గౌడ్, పెద్దపెల్లి జిల్లా అధ్యక్షుడు , వేగోళం శంకర్ గౌడ్, ఉపాధ్యక్షులు బత్తిని శ్రీనివాస్ గౌడ్, ముప్పిరితోట గౌడ సంఘం అధ్యక్షులు పూరెల్ల శ్రీనివాస్ గౌడ్, ప్రభుత్వాన్ని కోరారు.

## అంగన్వాడి పిల్లలకు మొదటి పాఠశాలలుగా మార్చాలి జిల్లా కలెక్టర్

సంగారెడ్డి ఆగస్టు 05 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి టీ .మాణిక్యం..



సంగారెడ్డి అంగన్వాడి కేంద్రాలను పిల్లలకు మొదటి పాఠశాలలుగా మార్చాలని జిల్లా కలెక్టర్ ప్రవీణ్య తెలిపారు. మంగళవారం పోతిరెడ్డిపల్లి గ్రామంలోని అంగన్వాడి కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ పి ప్రావిణ్య ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా అంగన్వాడి కేంద్రంలో నిర్వహిస్తున్న ప్రీ స్కూల్ బోధన విధానాన్ని కలెక్టర్ ప్రత్యక్షంగా పరిశీలించారు. అలాగే పిల్లలకు మొదటి ప్రాధాన్యతగా మొదటి సంవత్సరం పాఠశాలలుగా మార్చాలని తెలిపారు పిల్లలు ఆడుతూ పాడుతూ చదువుతోపాటు అన్నీ ఉండాలని ఆమె తెలిపారు. ప్రతి అంగన్వాడి కేంద్రంలో నిర్వహిస్తున్న స్కూల్ బోధన విధానాన్ని పరిశీలించిన కలెక్టర్ పిల్లలకు వసతులు మెరుగుపరచాలని సూచించారు.

## మండలంలో జిల్లా అడిషనల్ కలెక్టర్ ఆకస్మిక పర్యటన..





వీణవంక ప్రతినిధి,ఆగస్టు 5( తెలంగాణ పత్రిక).



వీణవంక మండలంలో అడిషనల్ కలెక్టర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకాడే మంగళవారం ఆకస్మిక పర్యటనను చేపట్టారు. పర్యటనలో భాగంగా పోతిరెడ్డిపల్లి గ్రామం లోని రేణుక ఎల్లమ్మ గుడి కాంపౌండ్ వాల్ నిర్మాణంపై ఎంక్వయిరీని చేపట్టారు. అలాగే చల్లూరు గ్రామం లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, అంగన్వాడీ కేంద్రాలు సందర్శించి,చల్లూరు ప్రాథమిక పాఠశాల ఆవరణలో హరిత హారంలో భాగంగా మొక్క నాటారు.వారి వెంట ఎంపీడీఓ మేరుగు శ్రీధర్, ఎంపీవో శ్రీ ఆర్. సురేందర్ కుమార్, ఏపీవో స్వామి సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## అన్నదానం మహా పుణ్యకార్యం

కోదాడ : ఆగస్టు 06 ( తెలంగాణ పత్రిక )



చిలుకూరు గ్రామంలోని నేషనల్ హైవే ను ఆనుకొని ఉన్న కాలువ ఒడ్డుపై గల శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. మంగళవారం ఉదయం స్వామివారికి ప్రత్యేక అలంకరణ పూజలు నిర్వహించి. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలను అందించారు. ప్రతి మంగళవారం భక్తుల సహకారంతో అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నారు.అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న దాత చంద్రశేఖర్ రాజ్ కుమారి కుమారుడు సాయిరాం కుమార్తె స్రవంతి చందూరు గ్రామ వాస్తవ్యులు, మండపత్తి నవీన్ ధర్మపత్ని లిఖిత కుమారుడు వీరాజ్ హుజూర్నగర్ వాస్తవ్యులు. ఆలయ కమిటీ చైర్మన్ కొడారు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ అన్నదాన కార్యక్రమంలో పాల్గొన దేవుడి యొక్క కృపకు పాత్రులు కాగలరని , ఆలయ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ డైరెక్టర్లు ,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## 23వ వార్డులో ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ కాఫీ అందజేసిన కాంగ్రెస్ నాయకులు

సదాశివపేట,ఆగస్టు 5, ( తెలంగాణ పత్రిక)



తెలంగాణ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ తూర్పు జయప్రకాశ్ రెడ్డి, టీజీఐఐసి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి ప్రతిష్టాకంగా ప్రారంభించిన ఇందిరమ్మ ఇండ్ల పథకంలో భాగంగా సదాశివపేట పట్టణానికి ఇండ్లు రావడం జరిగింది. ఇందులో భాగంగా 23 వార్డ్ లో ఇందిరమ్మ ఇంటి మంజూరీ పత్రలను 23 వ వార్డు ఇంచార్జ్ కోదూర్ శరత్ చంద్ర ఆధ్వర్యంలో లబ్దిదారులకు అందించి, ఇళ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేయడం జరిగింది.

ఈ సందర్భంగా 23వ వార్డు కాంగ్రెస్ ఇన్చార్జి కోదూరి శరత్ చంద్ర మాట్లాడుతూ 60 గజాల స్థలం ఉన్న ప్రతి నిరుపేదకు ఇల్లు నిర్మించుకునే వారికి 5 లక్షల రూపాయలు కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తుందన్నారు. మాట తప్పని ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమే అన్నారు. లబ్ధి పొందిన వారే కాకుండా, ఇతర ప్రజలు కూడా కాంగ్రెస్ ప్రభుత్వం వల్ల పేదలకు ఎంతో లబ్ధి జరుగుతుందని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు మునిపల్లి సత్యనారాయణ, మాజీ కౌన్సిలర్ లు నాగరాజుగౌడ్ శంకర్ గౌడ్, గుండు రవి కాంగ్రెస్ నాయకులు శివ, మతిన్, అహ్మద్, వార్డ్ ఆఫీసర్లు తదితరులు పాల్గొన్నారు.

## చింతల్ బస్తీలోని పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ








-జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి
-రోగులకు మెరుగైన వైద్య సేవలు అందాలి
-వైద్యులు, సిబ్బంది సమయాపాలన పాటించాలి

సికింద్రాబాద్/కంటోన్మెంట్ఆగస్ట్05 తెలంగాణ పత్రిక :

జిల్లాలో వర్షాలు తరుచుగా పడుతున్నందున వ్యాధులు ప్రబలకుండా ప్రభుత్వ ఆసుపత్రు లకువచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందాలని జిల్లా కలెక్టర్ హరి చందన దాసరి వైద్యాధికారులను ఆదేశించారు. మంగళవారం చింతల్ బస్తి పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలో తరుచుగా వర్షాలు పడుతున్నందున ఆసుపత్రులకు వచ్చే రోగులకు టెస్ట్ లు చేపట్టి వైద్య చికిత్సలు అందించాలని ఆమె సూచించారు.ఆరోగ్య తెలంగాణ ఉండాలన్నదే సిఎం ముఖ్య లక్ష్యమని అలాగే అన్ని పీహెచ్సీలలో మందులు కొరత లేకుండా,వైద్య అధికారులు సమయపాలన పాటించి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆమె సూచించారు. అదేవిదంగా జిల్లా ఇన్చార్జి మంత్రి,రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రభుత్వ ఆసుపత్రులు,పాఠశాలలు,వసతి గృహాలను తనిఖీలు నిర్వహిస్తున్నారని,ఈ సందర్భంగా ఆమె తెలిపారు.ఈ ఆసుపత్రి పరిధిలో ఉన్నటు వంటి చిన్నపిల్లలకుఇమ్యునైజేషన్ నూరు శాతం అందాలని సూచించారు. ఐఎల్ఆర్ గదిలోని మెడిసన్,ఇమ్యునైజేషన్ బాటిల్స్ పరిశీలించారు.ముఖ్యంగా ఈ ఆస్పత్రి పరిధిలో ఉన్న నాలుగు సెంటర్స్ లలో ఏఎన్ఎంలచే ఇంటింటి ఫీవర్ సర్వే పక్కాగా నిర్వహించాలని సూచించారు. ఆసుపత్రికి వచ్చిన రోగులతో మాట్లాడుతూ వైద్యం సరియైనరీతి అందుతుందా,వైద్యులు సమయానికి వస్తున్నారా లేదా అని తెలుసుకున్నారు.వృద్ధులు,బాలింతలు గర్భిణులకు మెరుగైన వైద్య సదుపాయాలతో పాటు పౌష్టికాహారంతీసుకునేలా అవగాహన కల్పించాలని సూచించారు.అనంతరం వివిధ వార్డులు, ఓపి విభాగాన్ని పరిశీలించి డెంగ్యూ మలేరియా చికెన్ గున్యా వివరాలు అడిగి తెలుసుకున్నారు.యునాని విభాగాన్ని సందర్శించి ఓపి, రోగులకు అందుతున్న వైద్య సదుపాయాలు అడిగి తెలుసుకున్నారు. యునాని వైద్యురాలకు యు పి హెచ్ సి ఓపి విభాగంలో తాత్కాలిక విధులు నిర్వహించ వలసిందిగా కలెక్టర్ సూచించారు.ఆస్పత్రితో పాటు పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచాలని, వర్షపు నీటి నిల్వలు ఉండకుండా నీటిని తొలగించాలని సూచించారు.ఈ కార్యక్రమం లో డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ హేమలత,డాక్టర్ రుక్సానా పర్వీన్, పిహెచ్ఎన్నకుంతుల,సూపర్వైజర్ వెంకట్, ఏఎన్ఎంలు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..

## ఇంద్ర కాలనీలో ప్రజల సమస్యలు పట్టించుకొని అధికారులు

-మురుగు కాలువలు నిర్మించి ప్రజల సమస్యలు పరిష్కరించాలనీ

తెలంగాణ పత్రిక/ కొల్చారం



మండలం లో నీ రాంపూర్ లోని ఇంద్రా కాలనీలోని మురుగు కాలువల సమస్యలు పరిష్కరించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి కె నర్సమ్మ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళ వారం ఇంద్రాకాలనీలో ప్రజా సమస్యల పై క్యాంపియన్ లో భాగంగా కూల్చారం మండలం,రాంపూర్ లోని ఇంద్రా కాలనీలో ప్రజా సమస్యల పై అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇంద్ర కాలనీలో మొత్తం 10 గల్లీ లు ఉన్నాయి.10 గల్లీలకు గాను కేవలం 4 కాలనీలలో మాత్రమే మురుగు నీటి కాలువలునిర్మంచలేదనారు. మురుగు కాలువలు లేక పోవడం తో వర్షం పడిన ,వర్షా కాలంలో నీరు అంతా ఇళ్లలోకి వస్తుందన్నారు. కాలనీ నీళ్లు అన్ని కలిసే పెద్ద మురుగు నీటి కాలువ మెన్ రోడ్డుకు దగ్గరగా నుండి ప్రైమరీ స్కూలు వరకు ఉందన్నారు. ఈ కాలువను గ్రామంలో ఉన్న యువకులు తమ సొంత డబ్బుల తో ఎన్నో సార్లు పొదలు కొట్టించినప్పటికీ ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. అయినా ప్రభుత్వం పట్టించుకోకుండా నిర్లక్ష్యం చేస్తుందన్నారు. మురికలువ నిర్మాణం చేయక పోవడం తో దోమలకు,పాములకు నివాసంగా మారిందన్నారు.దోమలు ఇళ్లలోకి రావడం తో పిల్లలకు, పెద్దలకు విష జ్వరాలు వస్తున్నాయన్నారు.కాలనీలో మొత్తం 60 ఇళ్లు ఉన్నాయి ఈ కాలనీలో ఉన్న ప్రజల కోసం ప్రభుత్వం పట్టించుకోదా అన్నారు.జిల్లా కేంద్రానికి దగ్గరలో ఉన్నా అభివృద్ధికి నోచుకోకుండా ఉందన్నారు.ప్రభుత్వం ఇప్పటికైనా వెంటనే స్పందించి ఇంద్రా కాలనీ సమస్యలు పరిష్కరించాలని ఆమె ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సమస్య పరిష్కారం కాకపోతే ప్రజలను ఐక్యం చేసి పోరాటం నిర్వహిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

## జాతీయ రహదారి పనుల్లో కాంట్రాక్టర్ ఇష్టారాజ్యం

- రైతు పొలంలో మట్టి కుప్పలు
- ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోని వైనం
- రైతు కౌరు లింగారెడ్డి

హుజురాబాద్ ఆగస్టు 05 (తెలంగాణ పత్రిక)





కరీంనగర్ వరంగల్ జాతీయ రహదారి పనుల్లో కాంట్రాక్టర్ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ తాను సాగు చేసే పొలంలో మట్టి కుప్పలు పోశారని, తొలగించాలని ఎన్నిసార్లు చెప్పినప్పటికీ పట్టించుకోవడంలేదని సింగపూర్ గ్రామానికి చెందిన రైతు కౌరు లింగారెడ్డి ఆరోపించారు. మండలంలోని సింగాపురం గ్రామం శివారులో కౌరు లింగారెడ్డి తన కూతురు భూమిలో వ్యవసాయం చేస్తున్నాడు. అట్టి పొలం పక్కనే జాతీయ రహదారి పనులు జరుగుతున్నాయి. కాగా తనకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా తను సాగు చేసే భూమిలో అర్ధరాత్రి జాతీయ రహదారి నిర్మాణం కోసం టిప్పర్లతో మట్టి పోశారని పేర్కొన్నారు. ఈ మట్టి కుప్పల కారణంగా సుమారు 20 గుంటల భూమి వరకు సాగు చేయలేక పోయానని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంపై డిబిఎల్ కంపెనీ ప్రతినిధులకు, రెవెన్యూ అధికారులకు ఎన్నిసార్లు విజ్ఞప్తి చేసినప్పటికీ పట్టించుకోవడంలేదని మండిపడ్డారు. వెంటనే తన పొలంలో పోసిన మట్టి కుప్పలను తొలగించి, రహదారి భూమికి హద్దులు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## హిందువులు ఐక్యంగా ఉండాలి, కులం వంటి తేడాలను తొలగించాలి

మంచిర్యాల జిల్లా ఆర్సి తుడుం జితేందర్ తెలంగాణ పత్రిక ఆగస్ట్ 5



రాఖీ పౌర్ణమి సందర్భంగా మంగళవారం జన్నారంలోని రామాలయంలో తెలంగాణ ప్రాంతం ధర్మ జాగరణ కార్యక్రమం నిర్వహించారు. దేశంలో మెజార్టీ జనాభా హిందువులే ఉన్నారన్నారు. హిందువులందరూ కలిసికట్టుగా ఉంటేనే ఐక్యతను చాటుకోవచ్చన్నారు. రాబోయే రాఖీ పౌర్ణమి ప్రజలు ఘనంగా నిర్వహించుకోవాలని సూచించారు. హిందువులు ఏకం కావాలి అంటూ వారు అందరూ మాట్లాడుతూ, రాష్ట్రంలో హిందూ దేవాలయాల అపవిత్రతో పాటు వరుస దాడులు జరుగుతున్నా సీఎం రేవంత్‌రెడ్డి స్పందించలేదన్నారు. ఓటు బ్యాంకు రాజకీయాలకు కక్కుర్తి పడి ఇస్లామిక్ తీవ్రవాదాన్ని పెంచి పోషిస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్రంలో శాంతి భద్రతలకు విఘాతం కలుగుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడంలేదన్నారు. ఇటీవల సికింద్రాబాద్‌లోని ముత్యాలమ్మ గుడిపై దాడి మరవకముందే గట్టుపల్లి వీరాంజనేయ స్వామి ఆలయ ప్రాంగణంలో ఉన్న దర్గా వద్ద మేకను కోసి ఆలయ పవిత్రతను దెబ్బతీశారని, కారకులను శిక్షించాలని డిమాండ్ చేశారు. బంగ్లాదేశ్‌లో హిందువులపై దారుణమైన హత్యలు జరుగుతున్నాయని, అక్కడి తల్లులు, సోదరీమణులు దారుణాలకు గురవుతున్నారని, అక్కడి హిందువులు భయంతో జీవిస్తున్నారని అన్నారు. అటువంటి సమయంలో, భారతదేశంలో సురక్షితమైన మరియు మంచి వ్యవస్థ అవసరం. దీనికి హిందూ రాష్ట్రం అవసరం. భారతదేశం హిందూ రాష్ట్రంగా మారకపోతే, ఇస్లామిక్ ఉగ్రవాదం పెరుగుతుంది, ఖలిస్తానీ ఉగ్రవాదం పెరుగుతుంది మరియు ప్రపంచవ్యాప్తంగా అభద్రత వ్యాపిస్తుంది. హిందూ రాష్ట్ర లక్ష్యాన్ని సాధించడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలి. హిందువులను కులాల ఆధారంగా విభజించకూడదు. విభజనలకు బదులుగా, హిందువులు హిందూ రాష్ట్రం కోసం ఐక్యంగా ఉండాలి. హిందువులు గిరిజనులు, అటవీ నివాసులు మరియు పేదల సంక్షేమం కోసం పనిచేయాలి. హిందువులు కులాలుగా విభజించబడి ఉంటే, దేశం అభివృద్ధి అందుతుంది అన్నారు.

## ప్రజా గాయకుడు గద్దర్ రెండో వర్ధంతిని విజయవంతం చేయాలి

-తెలంగాణ సాంస్కృతిక సారథి చైర్మన్ వెన్నెల గద్దర్ రాక.
-తెలంగాణ కళాకారుల సామక్య ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు శనిగరం బాబ్జి ఆధ్వర్యంలో ప్రజా గాయకుడు ప్రజా యుద్ధనౌక గద్దర్ రెండవ వర్ధంతి సభ.
-ద్రావిడ సాహిత్య సాంస్కృతిక కళామండలి వ్యవస్థాపక అధ్యక్షులు రామంచ భరత్.

హుజరాబాద్ ఆగస్టు 05 (తెలంగాణ పత్రిక)



హుజరాబాద్ పట్టణంలోని సిటీ కన్వెన్షన్ హాల్ లో ఈనెల 8 నాడు ప్రజా గాయకుడు ప్రజా యుద్ధనౌక గద్దర్ రెండవ వర్ధంతి సభను విజయవంతం చేయాలని ద్రావిడ సాహిత్య సాంస్కృతిక కళామండలి వ్యవస్థాపక అధ్యక్షులు రామచ భరత్ పిలుపునిచ్చారు.ఈనెల 8 నాడు హుజురాబాద్ పట్టణంలోని సిటీ కన్వెన్షన్ హాల్ లో జరగనున్న ప్రజాయుద్ధ నౌక గద్దర్ రెండవ వ వర్ధంతి సభకు ప్రజలు వేలాదిగా గద్దర్ అభిమానులు ప్రజా సంఘాల నాయకులు పాల్గొనాలని కోరారు. జమ్మికుంట పట్టణంలో రామంచ భరత్ విలేకరులతో మాట్లాడుతూ ప్రజా యుద్ధనౌక గద్దర్ తాడిత పీడిత ప్రజల కోసం కాలుకు గజ్జ కట్టి గోసి గొంగడేసి ఆడుతూ పాడుతూ తన జీవితం ప్రజలకే అంకితం చేసిన గద్దర్ కు ఘన నివాళులర్పించాలన్నారు. ఈ కార్యక్రమానికి గద్దర్ కుమార్తె తెలంగాణ సాంస్కృతిక సారథి చైర్మన్ వెన్నెల గద్దర్, ప్రధాన వక్తగా ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ చింతకింది కాసీం తో పాటు ప్రజా వాగ్గేయకారులు బహుజన యుద్ధనౌక ఏపూరి సోమన్న ప్రజా గాయకులు గర్జన ప్రముఖ గాయకులు వడ్లకొండ అనిల్ కుమార్, వర్కాపురం రవికుమార్, ప్రముఖ వాగ్గేయకారుడు ఢిల్లీ తో పాటు స్థానిక కళాకారులు అంబాల ప్రభు పుల్ల వెంకన్న మోరే సంపత్ ఎండి రహీం దొగ్గల శ్రీధర్ యోగానంద్ మారముల్ల ఆనందం తుమ్మలపల్లి రాజు గొల్లపల్లి శ్రీకాంత్ వేల్పుల విజయేందర్ శనిగరం రవి హాజరవుతారని తెలిపారు. ఈ సందర్భంగా హుజూరాబాద్ పట్టణంలోని అంబేడ్కర్ చౌరస్తాలో కళాకారుల చే గద్దర్ కు ఆటపాటల రూపంలో నివాళి కార్యక్రమం ఉంటుందని అనంతరం అంబేడ్కర్ చౌరస్తా నుండి సిటీ కన్వెన్షన్ హాల్ వరకు పెద్ద ఎత్తున కళాకారులు గద్దర్ ఆటపాటలతో ర్యాలీగా వెళతామని ఆయన వివరించారు.ఈ కార్యక్రమానికి కవులు రచయితలు గాయకులు మేధావులు ప్రజా సంఘాల నేతలు గద్దర్ అభిమానులు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని భరత్ విజ్ఞప్తి చేశారు.

# రాష్ట్ర మున్నూరు కాపు కార్యనిర్వహణ కార్యదర్శిగా కూర సురేష్ పటేల్ నియామకం

**-కులదేవత నాయకమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు**
**-స్థానిక ఎన్నికలలో మున్నూరు కాపుల సత్తా చాటాలి**
**-మున్నూరు కాపు హక్కుల సాధన కోసం కృషి చేస్తా...**

గంభీరావుపేట తెలంగాణ పత్రిక ఆగస్టు 5



రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రానికి చెందిన కూర సురేష్ పటేల్ రాష్ట్ర మున్నూరు కాపు కార్యనిర్వహణ కార్యదర్శిగా నియామకమయ్యారు ఈ సందర్భంగా నాయకమ్మ దేవాలయం వద్ద రెండు సంఘాల ఆధ్వర్యంలో నూతనంగా నియామకమైన రాష్ట్ర కార్యనిర్వహణ కూర సురేష్ పటేల్ ముందుగా కులదేవత నాయకమ్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం ఉమ్మడి సంఘాల అధ్యక్షులు మేకార్తి మల్లేశం సంఘాల అధ్యక్షులు బోయన్న గారి లింగం, సిరపురపు రవి శాలువాతో ఘనంగా సన్మానించారు అనంతరం వారు మాట్లాడుతూ గంభీరావుపేట గ్రామం నుండి రాష్ట్ర కార్య నిర్వహణ కార్యదర్శిగా నియమించినందుకు రాష్ట్ర అధ్యక్షులతో పాటు జిల్లా అధ్యక్షులకు కుల బాంధవులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు మండలంలోని అన్ని మున్నూరు కాపులను ఏకతాటిపై తీసుకురావాలని రానున్న స్థానిక ఎన్నికల్లో మున్నూరు కాపుల సత్తా చాటే విధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని తెలిపారు కూర సురేష్ మాట్లాడుతూ రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శిగా ఎన్నుకున్నందుకు మున్నూరు కాపు రాష్ట్ర అధ్యక్షులకు, జిల్లా అధ్యక్షులకు కృతజ్ఞతలు తెలుపుతూ మున్నూరు కాపులు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని సురేష్ పేర్కొన్నారు. మున్నూరుకాపు హక్కుల సాధన కోసం కృషి చేస్తానని రాష్ట్ర జనాభాలో 24 శాతం ఉన్న మున్నూ రుకాపు కులస్థులు ఎలాంటి ఉపాధి అవకాశాలు లేకుండా ఉంటున్నారని బీసీల్లో అన్ని కులాలకు కార్పొరేషన్లు పెట్టి వేల కోట్ల రూపాయల ఆర్థికసాయం చేస్తుండగా మున్నూరుకాపులకు ఆర్థికసాయం లేదని తెలిపారు. రాష్ట్రంలో 40 లక్షల జనాభా ఉన్న మున్నూరు కాపుల కోసం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 119 నియోజకవర్గాల్లో మున్నూరు కాపు కుల బాంధవులను ఏకతాటిపై తీసుకొస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో ఉమ్మడి సంఘ అధ్యక్షులు, మేకార్తి మల్లేశం, మండల యూత్ అధ్యక్షులు, అయిలేని బాబు, కార్యదర్శి, శీను, ఆదర్శ సంఘం అధ్యక్షులు సిరపరపు రవి, బోయన్నగారి లింగం, మాజీ మండల అధ్యక్షులు, బోయన్నగారి శ్రీనివాస్ ,చత్రపతి శివాజీ సంఘ అధ్యక్షులు, జిల్లెల్ల పరశురాములు, ప్రధాన కార్యదర్శి పల్లె శీను, కోశాధికారి వేషాల రాజు, అక్క పెల్లి రవి, నాగరాజు, సిరిపురం అంజయ్య, సిరిపురం శంకర్, మేకర్తి బిక్షపతి, మేకర్తి శ్రీనివాస్, మద్దికుంట హరీష్, నాయకపు స్వామి, వేషాల రమేష్, పంతుల వారి రాజు, అడవయ్య, తదితరులు పాల్గొన్నారు

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపని



మందమర్రి టౌన్ ఆగస్టు 5 (తెలంగాణ పత్రిక )

మందమరి పట్టణం లోని10 వార్డుకు చెందిన శనిగారపు రాములు,కి 60 వేల రూపాయలు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును మందమర్రి పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు. పట్టణ అధ్యక్షులు, నోముల ఉపేందర్ గౌడ్. సీనియర్ నాయకులు, సొతుకు సుదర్శన్. జిల్లా నాయకులు, పైడిమల నర్సింగ్. పట్టణ మహిళా అధ్యక్షురాలు,గడ్డం రజని. పదవ వార్డ్ బాధ్యులు, ఎండి జలీల్. సీనియర్ నాయకులు, బండి శంకర్ గౌడ్ లు. అందజేయడం జరిగింది.

# పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి

**- ప్రత్యేక అధికారి నీలిమ**

నార్సింగి ఆగస్టు 05 తెలంగాణ పత్రిక



మెదక్ జిల్లా నార్సింగి మండలం నర్సంపల్లి పెద్ద తండాలలో కలెక్టర్ రాహుల్ రాజ్ ఆదేశాల మేరకు జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి మండల ప్రత్యేక అధికారి నీలిమ సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ నెల 5 నుంచి 8 వరకు ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమం నిర్వహిస్తున్నామని అన్నారు. ఇంటి పరిసరాలలో నీరు నిలువ లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని నిలువ ఉన్న నీరు వల్ల దోమల ఉత్పత్తి జరిగి డెంగీ, మలేరియా,డయేరియా లాంటి రోగాలు ప్రబలుతాయని జాగ్రత్త అవసరం అని అన్నారు. పాఠశాలను సందర్శించిన సందర్భంగా విద్యార్థులకు పరిశుభ్రత పై పలు సూచనలు చేశారు. భోజనానికి ముందు చేతులను మంచిగా శుభ్రపరుచుకోవాలని,చేతులు కడిగే చోట,మురుగుదొడ్లు,పాఠశాల ఆవరణలో మురుగు,వర్షపు నీరు నిలువ లేకుండా చూసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీడీఓ ఆనంద్, ఎంపీఓ షేక్ సయీద్,ఏపీఓ రాజేశ్వర్ గౌడ్,ఈఓ నాగభూషణం,పంచాయితీ కార్యదర్శి నాగ భూషణం,వినోద్,ఎం.ఎల్.హెచ్.పీ కరుణశ్రీ,పీ హెచ్ ఎన్ రేణుక,ఏఎన్ఎం, ఆశా వర్కర్లు,అంగన్వాడీ టీచర్లు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# బోడెపూడి 28వ వర్ధంతి సభ

తల్లాడ తెలంగాణ పత్రిక ఆగస్ట్5



తల్లాడ స్థానిక దొడ్డ కృష్ణయ్య భవనంలో మాజీ మధురై ఎమ్మెల్యే సీపీఎం మాజీ జిల్లా కార్యదర్శి రాష్ట్ర మాజీ కార్యదర్శి వర్గ సభ్యులు మాజీ శాసనసభాపక్ష నాయకుడు అమరజీవి కామ్రేడ్ బోడెపూడి వెంకటేశ్వరరావు28వ వర్ధంతి సభ ఈరోజు జరిగింది ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి అయినాల రామలింగేశ్వరరావు మాట్లాడుతూ బోడేపూడి వెంకటేశ్వరరావు మరణించి 28 సంవత్సరాలు గడిచిన ఆయన చేసిన సేవలు పోరాటాలు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయాయని ఆయన చేసిన కృషి ఫలితంగా నాడు చంద్రబాబు నాయుడు ప్రభుత్వంలో రూపుదిద్దుకున్న బోడెపూడి ప్రజల స్రవంతి పథకం ఆదర్శంగా తెలంగాణ రాష్ట్రం మొత్తానికి మిషన్ భగీరథ పథకం వచ్చిందని వాడు చివరి భూములకు నీళ్లు అందకపోతే రాత్రిపూట కాలువ గట్ల వెంబడి తిరిగి ప్రతి ఎకరానికి నీళ్లు అందే విధంగా కృషి చేశారని పాలేరుగా తన జీవితాన్ని ఆరంభించి బడిపంతులుగా పనిచేసే తెలంగాణ సాయుధ పోరాటంలో కొరియర్ గా పనిచేసి జైలుకు వెళ్లి గ్రామాల్లో జమీందారుల భూస్వాముల వద్ద పనిచేస్తున్న జీతగాళ్ల సంఘాన్ని ఏర్పాటు చేసి రాత్రిపూట సమావేశాలు నిర్వహించి జీతాలు పెంచే విధంగా కృషి చేశారని మూడుసార్లు ఓటమి చెందిన కుంగుబాటు లేకుండా తర్వాత మూడుసార్లు గెలుపొందిన పొంగుబాటు లేకుంటా ప్రజల మధ్యన తిరిగిన రైతు బాంధవుడు కామ్రేడ్ బోడెపుడి అని ఆయన ఆశయాలను కొనసాగించడమే మన ముందున్న కర్తవ్యం అని అన్నారు ఈ కార్యక్రమంలో పార్టీ డివిజన్ కార్యదర్శి వర్గ సభ్యులు నల్లమోతు మోహన్ రావు తమ్మిశెట్టి శ్రీనివాసరావు గుంటుపల్లి వెంకటయ్య చల్లా నాగేశ్వరరావు షేక్ మస్తాన్ తమ్మిశెట్టి నాగమణి మొండ్రు నాగేష్ తదితరులు పాల్గొన్నారు

# జూనియర్ కళాశాలను సందర్శించిన ప్రత్యేక అధికారి



ఇల్లంతకుంట ఆగస్టు 5 తెలంగాణ పత్రిక

ఇల్లంతకుంట మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను మంగళవారం ఇంటర్మీడియట్ విద్యామండలి ప్రత్యేక అధికారి శ్రీ రమణారావు సందర్శించారు. ఆయనతో పాటు జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి డీఈఓ శ్రీనివాస్ పాల్గొన్నారు. తరగతులను సందర్శించి, బోధన విధానాలపై సమీక్ష చేపట్టారు. విద్యార్థుల హాజరు, అకడమిక్ రికార్డుల నిర్వహణ, డిజిటల్ తరగతుల నిర్వహణ వంటి అంశాలను పరిశీలించారు. తరగతుల్లో బోధన పద్ధతులను నేరుగా గమనించి, విద్యార్థులతో మాట్లాడారు. విద్యార్థులతో జరిగిన ముఖాముఖి సమావేశంలో ప్రత్యేక అధికారి విద్యార్థులకు మార్గనిర్దేశం చేస్తూ, చదువుపై దృష్టి కేంద్రీకరించాలనీ, ప్రభుత్వ వనరులను పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలనీ సూచించారు. వారు క్రమశిక్షణతో మెలిగి, సమాజంలో బాధ్యతాయుత పౌరులుగా ఎదగాలని కోరారు. విద్యే జీవితాన్ని మారుస్తుందని, అందుకే ప్రతి విద్యార్థి చదువుపై దృష్టి పెట్టాలన్నారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ దేవరాజం కృషిని ప్రత్యేక అధికారి అభినందించారు. విద్యార్థుల ప్రగతికి ఆయన తీసుకుంటున్న చర్యలు, కళాశాల పరిపాలనలో చూపుతున్న నిబద్ధతను ప్రశంసించారు. అధ్యాపకుల బోధనను నేరుగా పరిశీలించిన అధికారులు, సాంకేతికతతో కూడిన బోధన చేయాలని సూచించారు. విద్యార్థులలో విజ్ఞానం, నైతికత, సామాజిక విలువలను పెంపొందిస్తూ, వారి సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తున్న అధ్యాపక సిబ్బందికి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో అధ్యాపకులు నయీమొద్దిన్, సతీష్ రెడ్డి, మల్లారెడ్డి, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల ఐక్య పోరాటాల ద్వారానే హక్కుల సాధన

**-కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్లు రద్దయ్యే దాకా పోరాటం ఆగదు**
**-కార్పోరేట్ సంస్థలకు రాయితీలు ఇస్తున్న కేంద్ర ప్రభుత్వం.**

సదాశివపేట, ఆగస్టు 5, ( తెలంగాణ పత్రిక )



సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు చుక్క రాములు కార్మికులు ఐక్యంగా పోరాడితేనే హక్కులు రక్షించుకుంటామని, కార్మిక వ్యతిరేకమైన నాలుగు లేబర్ కోడ్లు రద్దయ్యే దాకా పోరాటం ఆగదని పెట్టుబడిదారుల కార్పోరేట్ శక్తులకు రాయితీలు కల్పిస్తూ కేంద్ర ప్రభుత్వం విధానాలు ఉన్నాయని సిటీయూ రాష్ట్ర అధ్యక్షులు చుక్క రాములు అన్నారు. సెప్టెంబర్ నెల 20 21 తేదీలలో సదాశివపేట పట్టణంలో సిఐటియు జిల్లా ఐదవ మహాసభ జయప్రదం కోసం నేడు సదాశివపేట పట్టణంలోని బంగారు మైసమ్మ ఫంక్షన్ హాల్ లో ఆహ్వాన సంఘ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది ఈ సందర్భంగా చుక్క రాములు మాట్లాడుతూ కేంద్ర బీజేపీ ప్రభుత్వం కార్మికుల సంక్షేమం పట్టించుకోకుండా కార్పొరేట్లకు ఊడిగం చేస్తుందన్నారు. నిత్యావసర ధరలు పెరిగినా కార్మికుల వేతనాలు మాత్రం పెరగలేదని అన్నారు. పెరిగిన ధరలతో ఒక్కొక్క కుటుంబంపై మోయలేని భారం పడుతుందనన్నారు. లేబర్ కోడ్‌లు అమలు చేస్తున్నారని, రాష్ట్రంలో 8 గంటల పనివిధానాన్ని 10 గంటలకు పెంచటం, మహిళలతో రాత్రివేళ పనిచేయించే అవకాశం కల్పించటం వంటివి లేబర్ కోడ్‌ల అమలులో భాగమేనని వివరించారు. ఈ నేపథ్యంలో కార్మికులు సమస్యల పరిష్కారానికి ఐక్యంగా పోరాడాలన్నారు. కార్మికులను బానిసలు చేసేలా అమలు చేయాలని చూస్తున్న నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయకపోతే కేంద్ర ప్రభుత్వం మెడలు వంచి తీరుతామన్నారు. కార్మిక వర్గం పొట్టగొట్టే విధంగా కార్మిక చట్టాలను రద్దుచేసి కార్పొరేట్లకు అనుకూలంగా నాలుగు లేబర్ కోడ్లు తీసుకురావాలనుకోవడం మోడీ దుర్మార్గమైన చర్య అన్నారు. రాబోయే కాలంలో మరింత సమరశీలంగా పోరాడడం ద్వారా మాత్రమే లేబర్ కోడ్లను రద్దు చేయించుకోగల మనీ అన్నారు కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కార్మిక వ్యతిరేక ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తుంది అన్నారు కార్పొరేట్ శక్తులకు రాయితీలు ఇస్తూ శ్రమజీవుల పైన భారాలు మోపుతుంది అన్నారు. దేశంలో అసమానతలు తీవ్రంగా పెరుగుతున్నాయి అన్నారు. కార్మికుల తరఫున నీతిగా నిజాయితీగా పోరాడే సిఐటియు సంఘం జిల్లా మహాసభలు సదాశివపేటలో నిర్వహించడం శుభపరిణామం అన్నారు ఈ ప్రాంతంలో అనేకమంది కార్మికుల సమస్యల పైన శ్రమజీవుల సమస్యల పైన పోరాటాలు నిర్వహించిన అనుభవం సిఐటుకు ఉంది అన్నారు ఈ మహాసభల జయప్రదం అయ్యేటట్టు ఈ ప్రాంత కార్మికులు బాధ్యత తీసుకొని జయప్రదం చేస్తారని విశ్వాసం నాకు ఉందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బీరం మల్లేశం, సాయిలు, సిఐటియు జిల్లా నాయకులు రాజయ్య, మాణిక్, పాండురంగారెడ్డి, ప్రవీణ్, యాదగిరి, మహిపాల్, విద్య సాగర్ రై సంఘం జిల్లా ఉపాధ్యక్షులు జయరాజ్ డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి అనిల్ సదాశివపేట సిఐటియు నాయకులు శ్రీనివాస్ మల్లేశం నర్సింలు రాజు వేణుగోపాల్ యశోద లావణ్య తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాల అభివృద్ధికి దాతల సహాయం అభినందనీయం

**-ఎంఈఓ తల్లాడ శ్రీనివాసరావు**

అనంతగిరి :ఆగష్టు05 (తెలంగాణ పత్రిక )



అనంతగిరి మండల పరిధిలోని పాలవరం గ్రామం ఆవాస ప్రాంతమైన ఎంపీపీఎస్ రంగయ్య గూడెం పాఠశాల అభివృద్ధికి దాతలు ముందుకు వచ్చి సహాయం చేయడం అభినందనీయమని ఎంఈఓ తల్లాడ శ్రీనివాసరావు అన్నారు మండల పరిధిలోని ఎంపీపీఎస్ రంగయ్య గూడెం పాఠశాలకు మంగళవారం దాతలు సయ్యద్ రియాజ్ దుబాయ్ బహుకరించిన టీవీని గౌరవ అనంతగిరి మండల విద్యాధికారి తల్లాడ శ్రీనివాసరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య లభిస్తుందని మారుమూల ఆవాస ప్రాంతమైన రంగయ్య గూడెం ప్రభుత్వ పాఠశాలలో ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా సౌకర్యాలు కల్పిస్తున్న పాఠశాల ఉపాధ్యాయ బృందాన్ని ప్రత్యేకంగా అభినందించారు అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలలకు సహకరిస్తున్న దాతలకు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రామినేని సతీష్,గోపతి ఉపేందర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## ఎరుకల హక్కుల పోరాట సమితి రాష్ట్ర మహిళా అధ్యక్షురాలుగా బొలుగుల భాగ్య ఎన్నిక

**-తెలంగాణ పత్రిక వలిగొండ మండలం ఆగస్టు ఐదు.**

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం.



ఎరుకల హక్కుల. పోరాట సమితి రాష్ట్ర మహిళా అధ్యక్షురాలుగా యాదాద్రి భువనగిరి జిల్లాకు చెందిన బొలుగుల భాగ్యను నియమిస్తూ జాతీయ అధ్యక్షులు వెలుగు ప్రభాకర్ ఆదివారం హైదరాబాదులోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగిన సభలో నియమిస్తూ ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా బొలుగుల భాగ్య మాట్లాడుతూ ఎరుకుల హక్కుల కోసం అభివృద్ధి కోసం ప్రయత్నిస్తానని పాటుపడతానని రాష్ట్రవ్యాప్తంగా ఎరుకల కుల మహిళలను పెద్ద ఎత్తున సమీకరిస్తానని,నన్ను రాష్ట్ర మహిళా అధ్యక్షురాలుగా నియమించినందుకు జాతీయ అధ్యక్షుడు వెలుగు ప్రభాకర్ కు.రాష్ట్ర అధ్యక్షులు దేవరాయ సాయిలు కు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మాన్పాటి కృష్ణ. ..కు నా నియామకానికి సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.

# త్రాగునీటి సమస్యపై సత్వర చర్యలు చేపట్టాలి

**-అధికారులను ఆదేశించిన బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్**

తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్:



సూరారం డివిజన్ పరిధిలోని పలు కాలనీలవాసులు పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ని కలిసి మంజీరా నీటి సరఫరా, త్రాగునీటి సమస్యపై వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రోజురోజుకు విస్తరిస్తున్న నగరానికి, పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా మంచి నీరు అందించేలా, త్రాగునీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు ప్రణాళిక బద్ధంగా చర్యలు చేపడుతున్నామని అన్నారు. అనంతరం జలమండలి అధికారులతో ఫోన్లో మాట్లాడిన ఎమ్మెల్యే ప్రజలకు త్రాగునీటి సమస్య లేకుండా అధికారులు సమన్వయంతో పనిచేస్తూ గతంలో మాదిరిగా నీటిని సరఫరా చేసేలా అధికారులు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్, డివిజన్ యూత్ అధ్యక్షులు దొడ్ల శ్రీనివాస్, సంక్షేమ సంఘాల సభ్యులు కె. శ్రీనివాస్ రెడ్డి, శ్రీను, దారం శివ గుప్తా, యాదయ్య గౌడ్, బషీర్, సురేష్ బాబు, సురేష్, చంద్రశేఖర్, అమృత, లత, లక్ష్మీ, రమేష్, మహేష్, సత్తి, సదానందం, జీవన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి కోసం రోడ్డుపైనే హిమ్మత్ నగర్ గ్రామస్తుల వంట వార్పు

**-27వ రోజుకు చేరిన గ్రామస్తుల నిరాహార దీక్షలు..**

వీణవంక ప్రతినిధి, ఆగస్టు 5( తెలంగాణ పత్రిక).



వీణవంక మండలం హిమ్మత్ నగర్ గ్రామంలో ఇసుక లారీలపై పరదాలు కప్పేందుకు, నిరసనగా గ్రామపంచాయతీ ముందు సామూహిక నిరాహార దీక్షలు చేపట్టారు. మంగళవారంతో రిలే నిరాహార దీక్షలు 27వ రోజుకు చేరుకున్నాయి. నిరాహార దీక్షలో భాగంగా గ్రామస్తులందరూ ఏకమై, సామూహికంగా వంట వార్పు కార్యక్రమాన్ని ఏర్పాటు చేసుకుని, డప్పు చప్పులతో గ్రామ దేవత పోచమ్మకు నైవేద్యాన్ని నివేదించి,రోడ్డుపైన భోజనాలను భుజించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి గ్రామస్తులు మాట్లాడుతూ.. నిరాహార రిలే దీక్షలు 27వ రోజుకు చేరిన ప్రభుత్వం కానీ, అధికారులు కానీ పూర్తిస్థాయిలోస్పందించడం లేదని, కలెక్టర్ సూచన మేరకు ఆర్డిఓ వచ్చి మాతో చర్చలు జరిపారని, మా డిమాండ్లపై స్పందించారని, కానీ, ప్రజా ప్రతినిధులు, అధికారులు మా గ్రామం పై చొరవ తీసుకొని సమస్యను సాల్వ్ చేయాలని, లేదంటే పెద్ద ఎత్తున కార్యక్రమాలు చేపడతామని గ్రామస్తులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అన్ని పార్టీల మాజీ ప్రజాప్రతినిధులు,గ్రామ పెద్దలు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఘనంగా ప్రెస్ క్లబ్ కార్యదర్శి రాచర్ల నరేందర్ జన్మదిన వేడుకలు

నార్సింగి ఆగస్టు 05 తెలంగాణ పత్రిక



మెదక్ జిల్లా నార్సింగి మండల కేంద్రంలో మంగళవారం ప్రెస్ క్లబ్ కార్యదర్శి రాచర్ల నరేందర్ జన్మదిన వేడుకలను మంగళవారం జర్నలిస్టులు ఘనంగా నిర్వహించారు. ఈ సంధర్భంగా పట్టణంలోని ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం నరేందర్ ను శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయన నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలతో ఉండాలని మనస్ఫూర్తిగా భగవంతుణ్ణి కోరుకున్నారు. తన జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించిన జర్నలిస్టులందరికీ నరేందర్ ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. తమ సంస్థ బలోపేతానికి కృషి చేస్తూనే జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి నిబద్ధతతో పనిచేస్తానని పేర్కొన్నారు. కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు రాఘవేందర్,ఉపాధ్యక్షుడు అనిల్ గౌడ్,ప్రధాన కార్యదర్శి సలీం షేక్,కోశాధికారి అరుణ్ కుమార్ యాదవ్,జిల్లా కిసాన్ సంఘ్ ఉపాధ్యక్షుడు లింగా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి కేంద్రాల్లో చిన్నారులకు అన్నప్రాసన

దేవరుప్పుల, ఆగస్టు 5 (తెలంగాణ పత్రిక):



మండలంలోని సీతారాంపురం, పొట్టి గుట్ట తండా, దేవుని గుట్ట తండా గ్రామాలలో మంగళవారం ఐసిడిఎస్ ఆధ్వర్యంలో అంగన్వాడీ కేంద్రాలలో చిన్నారులకు అన్నప్రాసన,అక్షరాభ్యాసం కార్యక్రమాలు నిర్వహించారు. ఆయా గ్రామాలలో జరిగిన వేర్వేరు కార్యక్రమాలకు అంగన్వాడి సూపర్వైజర్లు వడ్లకొండ సావిత్రి, శ్రీదేవి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అనంతరం జరిగిన సమావేశాల్లో వారు మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు, బాలింతలు పోషక విలువలతో కూడిన ఆహారం తీసుకోవాలన్నారు. గర్భిణీలు పోషక విలువలు కలిగిన ఆహారం తీసుకుంటే దీనివల్ల బిడ్డ కడుపులో ఆరోగ్యంగా పెరుగుతాడన్నారు. అదేవిధంగా డెలివరీ కాగానే బిడ్డ పుట్టగానే బిడ్డకు తల్లి(ముర్రు)పాలు గంటలోపే పట్టించాలని దానివల్ల బిడ్డ ఆరోగ్యంగా ఉంటాడన్నారు. ముర్రు పాలు పట్టడం వల్ల బిడ్డ పెరుగుతున్నప్పటికీ ఏలాంటి వ్యాధులు సంక్రమించే ప్రమాదం ఉండదన్నారు. కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు అన్నపూర్ణ, సువర్ణ, యాకమ్మ, పంచాయతీ కార్యదర్శులు, ఆశా వర్కర్లు, సిఏలు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ పత్రిక TELANGANA PATRIKA TELUGU DAILY తెలుగు దిన పత్రిక నిజం మా నిజన్



## సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

ఇల్లంతకుంట ఆగస్టు 5 తెలంగాణ పత్రిక




సైబర్ నేరాల పట్ల నిరంతరం అప్రమత్తంగా ఉండాలని ఎస్సై సిరిసిల్ల అశోక్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అపరిచితులు పంపే మెస్సేజ్‌లకు రిప్లై ఇవ్వొద్దన్నారు. బ్యాంక్ లావాదేవీలు, పిన్,ఓటీపీ, తదితర ఏ నెంబర్లనూ వేరే వారికి తెలియపర్చొద్దన్నారు. బ్యాంకులు గానీ, పనిచేసే కార్యాలయాలు గానీ ఫోన్లో ఎలాంటి సమాచారాన్ని అడగవని, అవసరం అయితే నేరుగా కలవమని చెబుతారని పేర్కొన్నారు. ఫోన్లలో ఏ కొంత సమాచారం ఇచ్చినా అకౌంట్లలోని డబ్బును, మన వ్యక్తిగత సమాచారాన్నీ దొంగిలిస్తారన్నారు. కాబట్టి ప్రజలు అప్రమత్తంగా ఉంటూ తమ కుటుంబీకులు, బంధువులు, తెలిసిన వారికి సైబర్ నేరాలపై అవగాహన కల్పించాలని సూచించారు.

## నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తా

# కూన శ్రీశైలం గౌడ్



తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్:

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ తన నివాసం వద్ద నియోజకవర్గం నుండి వివిధ సమస్యల పరిష్కారానికి వచ్చిన ప్రజలతో కలిసి వాళ్ళ సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం నాయకులు, ప్రజల నుండి వచ్చిన ఆహ్వానాలు, వినతిపత్రాలు స్వీకరించి సానుకూలంగా స్పందించారు. నియోజకవర్గంలోని మున్సిపాలిటీ, కాలనీలు, బస్తీలాలలో ఉన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఇన్ ఛార్జ్ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు సారథ్యంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గణనీయంగా అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ కార్యక్రమం నియోజకవర్గం ప్రజలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర కాంగ్రెస్ ఇంచార్జ్ మీనాక్షి నటరాజ్ ను మర్యాదపూర్వకంగా కలిసిన సాహెబ్ హుస్సేన్

వీణవంక ప్రతినిధి, ఆగస్టు 5( తెలంగాణ పత్రిక).



తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ ని మర్యాదపూర్వకంగా కలిసిన వీణవంక మాజీ మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఎండీ సాహెబ్ హుస్సేన్. హాలో బీసీ చలో డిల్లీ కార్యక్రమంలో భాగంగా చర్లపల్లి నుండి ఢిల్లీ కి ప్రత్యేక రైల్లో వెళ్తున్న సందర్భంగా మార్గమధ్యంలో ఇంచార్జ్ మీనాక్షి నటరాజ్ ని కలసి కాంగ్రెస్ పార్టీ గత విషయాలు, ప్రస్తుత విషయాలు చర్చించడం జరిగింది.రోబోవు ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల లో కాంగ్రెస్ పార్టీ జెండా మోసిన కార్యకర్తలను గుర్తించి వారు పార్టీ కి చేసిన సేవకు తాగిన ప్రాధాన్యత ఇచ్చినవారంఅవుతామనిన్నారు.దాని కి ఆమెకు సానుకూలంగా స్పందించి రాబోయే రోజులలో కష్టపడ్డ ప్రతి కార్యకర్తను సముచిత స్థానం కల్పిస్తానని హామీ ఇచ్చారన్నారు.

## తోటి హమాలి కుటుంబానికి 10 వేల రూపాయల ఆర్థిక సహాయం

-హమాలి సంఘం అధ్యక్షులు బోయిని విద్యాసాగర్..

వీణవంక ప్రతినిధి, ఆగస్టు 6( తెలంగాణ పత్రిక).



వీణవంక మండలం నర్సింగాపూర్ గ్రామంలో జాంబవంతుని వారసులైన హమాలి సంఘానికి చెందిన కార్మికుడు దాసారపు ప్రశాంత్ ఇటీవల మృతి చెందిన వారి కుటుంబానికి హమాలి సంఘం తరఫున మంగళవారం 10,000 రూపాయలు ఆర్థిక సాయం చేయడం జరిగింది . ఈ కార్యక్రమంలో హమాలి సంఘం అధ్యక్షుడు బోయిని విద్యాసాగర్, ఉపాధ్యక్షుడు కృష్ణంరాజు , మాజీ సర్పంచ్ శ్రీనివాస్ , గురువయ్య , చంద్రమోహన్ , సతీష్ , సురేష్ , సంజీవ్ , చుక్కయ్య , సమ్మయ్య , మహేందర్, హేమంత్ , హమాలి కార్మికులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## ఈజీఎస్ పనులపై నిర్వహించిన ప్రజా వేదికలో పాల్గొన్న డి.ఆర్.డి. ఏ పి.డి కిషన్



జన్నారం మండల ప్రతినిధి ఆగస్టు 5 (తెలంగాణ పత్రిక)

మంచిర్యాల జిల్లా జన్నారం మండలంలోని అన్ని గ్రామాలలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులపై సోషల్ ఆడిట్ పకడ్బందీగా జరిగిందని మంచిర్యాల జిల్లా డిఆర్డిఏ పి.డి కిషన్ తెలిపారు. మంగళవారం జన్నారంలోని ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులపై నిర్వహించిన 15వ విడత సామాజిక తనిఖీ ప్రజా వేదికలో ఆయన పాల్గొన్నారు. జన్నారం మండలంలోని 29 గ్రామపంచాయతీల పరిధిలో రూపాయలు 7.29 కోట్ల వ్యయంతో 442 పనులను చేపట్టడం జరిగిందని వెల్లడించారు.

## రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం పెన్షన్ల డబ్బులను పెంచాలి

-ఎమ్మార్పీఎస్ మండల ప్రధాన కార్యదర్శి శనిగరపు నరేష్ శర్మ

గంభీరావుపేట తెలంగాణ పత్రిక ఆగస్టు 5

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నరాల రక్తహీనత వారికి 15000 రూపాయలు, మానసిక వికలాంగులకు 4000 నుండి 6000 రూపాయలు పెంచుతామని, ఆసరా పెంఛన్లు అందులు,ముగా, చెవిటి బదిరులు,మరుగుజ్జులు, బోధకాలు, కుష్టి వ్యాధి,వృద్దులు, వితంతువులు, ఒంటరి మహిళలు, బిడి కార్మికులు, చేనేత కార్మికులు, గీత కార్మికులు, కిడ్నీ బాధితులు, హెఐవి పెషేంట్లు వారికి 2000 రూపాయలు నుండి 4000 రూపాయలు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలోకి వచ్చిన మొదటి నెలలోనే పెంచి ఇచ్చి ఆదుకుంటామని మేనిపెస్టోలో పెట్టి, అధికారం లొకివచ్చి 20 నెలలు గడుస్తున్నా ఇప్పటి వరకు పెంచక వాళ్ళను మోసం చెయ్యడం బాధాకరం,ఇప్పటి వరకు పెన్షన్లు ఎందుకు పెంచుతాలేరని ప్రతిపక్ష పార్టీ నాయకులు ఎఒక్కరు కూడా ప్రభుత్వంను నీలాదియలేక పోతున్నారు కానీ మానవ సేవనే మాధవసేవ భావించే మానవతావధి మంద కృష్ణ మాదిగ నిక్కచ్చిగా నిలదీస్తూ ఇచ్చిన మాట నిలబెట్టుకోలేనప్పుడు ఎందుకు హామీలిచ్చారాని, ప్రభుత్వం దగ్గర నిధులు లేకుంటే ముక్యమంత్రి, మంత్రులు, రాష్ట్ర ఎమ్మెల్యేలు అందరూ ఎందుకు మీ జీతాలు మొదటి తారీకు తీసుకుకుంటున్నారని నీలాదిశాడు వికలాంగులను కుటుంబం సభ్యులు పట్టించుకోకపోతే వాళ్ళు రోడ్లపై, గుడిమెట్లపై భిక్షటన చేస్తూ గడపాడన్ని చూసి తట్టుకోలేక గతంలో డాక్టర్ వైస్ రాజశేఖరరెడ్డి హయాంలో వికలాంగులకు 1000 పింఛన్ పెంచి ఇచ్చి ఆదుకోవాలని, వికలాంగుల శాశ్వత పరిస్కారం కోసం విహెచ్ పిఎస్ స్థాపించి ఉద్యమం చేసిన సబ్బండా వర్గాల సామాజిక సామాన్యయ వేత్త మందకృష్ణ విరితోపాటు వితంతువులు, ఒంటరి మహిళలకు, వృద్దులకు, ఇచ్చే పెంచాను సరిపోవడం లేదని చేసిన పోరాట ఫలితమే ఇప్పుడు మీరు పొందుతున్న ఈ పెంఛన్లు, ప్రభుత్వాలు మారిన మీకు పెంచుకుంటా వస్తున్నా పెంఛన్లు,వల్ల ఒక్కప్పుడు మిమ్మల్ని దూరంగా పెట్టిన మీ కుటుంబ సభ్యులు ఇప్పుడు మిమ్మల్ని హక్కున చేర్చుకోవడానికి కారణం మంద కృష్ణ మాదిగ 2023 ఎలక్షన్ టైం లో మేనిపెస్టో లో ఇచ్చిన హామీల ప్రకారం పెంఛన్లు పెంచి ఇవ్వాలని మరోసారి ఈ రాష్ట్ర ప్రభుత్వం తో ఉద్యమానికి సిద్ధమై ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం నరాల రక్తహీనత ఉంటే 15000 రూపాయలు, మానసిక వికలాంగులకు 4000 నుండి 6000రూపాయలు అందులు, ముగా చెవిటి బదిరులు, మరుగుజ్జులు, బోధకాలు, కుష్టివ్యాధి,వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు,బీడీ కార్మికులు, చేనేత కార్మికులు, గీత కార్మికులు, కిడ్నీ బాధితులు, హె ఐ వి పెషేంట్లు మొదలగు వారికి 2000 రూపాయలు నుండి 4000 రూపాయలు పెంచి ఆదుకోవాలని ఆగస్టు 13 న చేయూత ఆసరా వికలాంగుల మహాగర్జనను ఛలో హైదరాబాద్ కు పిలుపునిచ్చారు మీ అందరి జీవితాల్లో వెలుగులు నింపడానికి సబ్బండా వర్గాల సామాజిక సామాన్యయ వేత్త,పలుమార్లు ఉద్యమ పోరాటాల ధ్వారా ఫలితాలు సాధించిన ఉద్యమ సూర్యుడు, ఈ రాష్ట్రము లో ఎ పార్టీ అధికారం లో ఉన్న ప్రధాన ప్రతిపక్ష పాత్ర పోసించి, ఉద్యమల ధ్వారా సబ్బండా వర్గాల ప్రజలకు న్యాయం చేస్తున్నది, మంద కృష్ణ మాదిగ



అందుకు ఉదాహరణ భారత ప్రభుత్వం అయనకు దేశ అత్యున్నత పురస్కారం పద్మ శ్రీ ప్రకటించడం, కావున మీకోసం చేస్తున్నా ఈ పోరాటానికి అన్ని రకాల పెంచానుదారులు, పెంచనుకు అర్హత ఉండి రానివారు ప్రతి ఒక్కరు స్వచ్ఛందంగా హాజరై ప్రభుత్వంపై కృష్ణమాదిగ చేస్తున్నా ఉద్యమానికి మీ మద్దతు తెలిపి పద్మశ్రీ మంద కృష్ణమాదిగ సహకారం తో మీ జీవితాల్లో వెలుగులు నింపుకోవలసిందిగా మీకు మన జిల్లా, మండల, గ్రామ, స్థాయిలో ఎమ్మార్పీఎస్ ఎమ్మార్పీఎస్ నాయకులు అన్ని విధాలుగా అండగా ఉంటారని తెలుపుతూ ఈ నెల 8 వ తేదీన గాంధీ సమీపాన పెన్షన్ దారుల సమావేశంలో వికలాంగులు, బిడి కార్మికులు, వృద్ధులు, వితంతువలు, మరియు అన్ని రకాల పింఛన్ దారులు మండలస్థాయిలో పాల్గొనవలసినదిగా కోరారు

## సమస్యల వలయంగా మారిన ప్రభుత్వ జూనియర్ కళాశాలలు

-గంగాధర పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ కళాశాలలో మౌలిక వసతులు కల్పించాలి

-ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజనాన్ని అమలు చేయాలి

-పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ ను విడుదల చేయాలి

-ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి మచ్చ రమేష్

గంగాధర ఆగస్టు 5 (తెలంగాణ పత్రిక) :



గంగాధర మండల కేంద్రంలో ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని అఖిలభారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో జూనియర్ కళాశాలను సందర్శించి విద్యార్థుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి మచ్చ రమేష్ మాట్లాడుతూ గంగాధర ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుకునే విద్యార్థులకు మౌలిక సదుపాయాలు కల్పించాలని, సరిపడా తరగదులు లేక విద్యార్థులు అనేక అవస్థలు పడుతున్నారని కళాశాల ప్రాంగణంలో చుట్టూ ప్రహరీ గోడ ఏర్పాటు చేయాలని, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుకునే విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయాలని, పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు నెంబర్స్ మెంట్ బకాయిలను విడుదల చేయాలని, వర్షాకాల నేపథ్యంలో తరగతి గదులు సరిపోక విద్యార్థులు అనేక అవస్థలు పడుతూ విద్యార్థులు కళాశాలకు వస్తున్నారని కళాశాలకు ప్రహరీ గోడను నిర్మించాలని మంచినీటి సౌకర్యం మూత్రశాలలో మొదలగు మౌలిక వసతులు లేమితో ప్రభుత్వ కళాశాలలు విచ్చిన్నమవుతున్నాయని వెంటనే అధికారులు ప్రభుత్వం దృష్టి సారించి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని లేకపోతే ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో భవిష్యత్తులో అనేక ఉద్యమాలకు నాంది పలుకుతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు రామారపు వెంకటేష్, మండల నాయకులు క్రాంతి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పేకాట కేసులో

-14 మందికి జరిమానా



కోటగిరి తెలంగాణ పత్రిక ఆగస్టు 5.

కోటగిరి మండలం లోని ఎత్తోండ గ్రామ శివారు లో పేకాట ఆడుతున్న 14 మంది పేకాటరాయుళ్లను అదుపు లో తీసుకొని వారిపై కేసు నమోదు చేసి చార్జి షీట్ దాఖలు చేయడం జరిగిందని కోటగిరి ఎస్సై సునీల్ తెలిపారు . ఈ కేసులో బోధన్ జడ్జ్ శేషతల్ప సాయి ముందు హాజరుపరచగా 14 మంది పేకాటరాయులకు ఒక్కొక్కరికి 2000 చొప్పున జరిమినా విధించడం జరిగిందని కోటగిరి ఎస్సై సునీల్ తెలిపారు.

## ఎస్టీ గిరిజన ఆశ్రమ పాఠశాల విద్యార్థునులతో కలిసి భోజనం చేసిన డాక్టర్ మట్టా

-రెండు గంటల పాటు నిలబడి విద్యార్థునుల సమస్యలు అడిగి తెలుసుకున్న డాక్టర్ మట్టా దయానంద్

కల్లూరు ఆగస్టు 05 (తెలంగాణ పత్రిక)





రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు టైగర్ డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ మంగళవారం ఉదయం ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న నలుగురు విద్యార్థులను పరామర్శించి ఆయనే స్వయంగా ట్రీట్మెంట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన ఎందుకు విద్యార్థినిలకు అస్వస్థతకు గురవుతున్నారని ఎస్టి గిరిజన ఆశ్రమ పాఠశాలకు వెళ్లి సుమారు మూడు గంటల పాటు హాస్టల్లోనే ఉన్నారు. విద్యార్థునులతో కలిసి భోజనం చేస్తూ వారికి ధైర్యం చెప్పారు. హాస్టల్ సిబ్బంది, విద్యార్థునులతో రెండు గంటల పాటు నిలబడే ఆయన వారి సమస్యలపై అడిగి తెలుసుకున్నారు. అస్వస్థకు గల కారణాలు ఏమిటి.. హాస్టల్ పరిసర ప్రాంతాలు స్వయంగా తిరిగి పరిశీలించారు.. ఆర్వో వాటర్ ట్యాంకుల ద్వారా వచ్చే నీటిని త్రాగి... ఆయనకు విద్యార్థునుల పై ఆయనకున్న వాత్సల్యాన్ని చాటారు. ప్రభుత్వ అధికారులతో పాటు డాక్టర్ మట్టా దయానంద్ ఆశ్రమ పాఠశాలలో ఉన్న కిచెన్, వంట గదులు, హాస్టల్ విద్యార్థినులు చదువుకునే క్లాస్ రూములు పరిశీలించారు, అనంతరం డాక్టర్ మట్టా దయానంద్ ఎస్టి గిరిజన ఆశ్రమ హాస్టల్ వార్డెన్ తో పాటు సిబ్బంది వంట మనుషులతో వారి సమస్యలు అడిగి తెలుసుకొని పలు సూచనలు చేశారు. హాస్టల్ విద్యార్థులకు అస్వస్థత కారణాలపై పూర్తిగా అధ్యయం చేస్తున్నామని హాస్టల్లో విద్యార్థులు తీసుకుంటున్న వాటర్ మరియు నిత్యవసర వస్తువులు, కూరగాయల శాంపిల్స్, ల్యాబ్ టెస్టింగ్ కు పంపించారు. విద్యార్థునులతో కలిసి భోజనం చేసిన డాక్టర్ మట్టా దయానంద్, భాగం నీరజ ప్రభాకర్ చౌదరి,పసుమర్తి చంద్రరావు, ఎమ్మార్వో పులి సాంబశివుడు, కల్లూరు మున్సిపల్ కమిషనర్,మేనేజర్, ఎండిఓ, తదితర ఉన్నతాధికారులు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు విద్యార్థునులకు ధైర్యం నూరిపోశారు. అదేవిధంగా రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ మాట్లాడుతూ ఎస్టీ హాస్టల్ గిరిజన ఆశ్రమ పాఠశాలలో విద్యార్థునులకు జరిగిన అస్వస్థత, వారి సమస్యలపై ప్రత్యేకంగా దృష్టిపెట్టామన్నారు. ఎస్టి గిరిజన ఆశ్రమ పాఠశాలను సందర్శించి వివిధ సమస్యలను గుర్తించామన్నారు. ఐటీడీఏ పీవో పరిధిలో ఉన్నందున పి ఓ తో ప్రత్యేకంగా మాట్లాడుతానని చెప్పారు, విద్యార్థుల అస్వస్థత కారణాలపై అధ్యాయం చేస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులు తీసుకునే నీరు మరియు నిత్యవసర సరుకుల శాంపిల్స్ ల్యాబ్ టెస్టింగ్ రిపోర్టు రాగానే కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. విద్యార్థులు అస్వస్థతకు గల ల్యాబ్ రిపోర్ట్స్ కూడా రావాల్సి ఉన్నందున అవి రాగానే గిరిజన ఎస్టి ఆశ్రమ పాఠశాలపై జిల్లా కలెక్టర్ తో సమీక్ష నిర్వహిస్తామని చెప్పారు,. విద్యార్థునులు ఆపదలో ఉంటే రాజకీయాలు మాట్లాడకూడదని హితవు పలికారు. ఎస్టి గిరిజన ఆశ్రమ హాస్టల్లో తరచూ ఇలాంటి సంఘటనలు జరుగుతున్నందున ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి రాష్ట్రవ్యాప్తంగా ఎస్టీ గిరిజన ఆశ్రమ పాఠశాలలపై సర్వే చేయించి ప్రక్షాళన చేయడానికి తమ వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఇకపై నియోజకవర్గం మొత్తం ప్రభుత్వ హాస్టల్స్ ను ఆకస్మిక తనిఖీలు చేస్తామని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇంటిగ్రేటెడ్ వంటి ఇంటర్నేషనల్ స్టాండర్డ్స్ తో స్కూల్స్ ఏర్పాటు దిశగా ప్రభుత్వం కార్యచరణ రూపొందించి అమలు చేస్తుంటే ఇలాంటి సంఘటనలు జరగటం దురదృష్టకరమని మళ్లీ ఇలాంటి సంఘటనలు పురావృతం కాకుండా చర్యలు తీసుకుంటామని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ అన్నారు.

## ఎస్బిఐ వినియోగదారులు సేవలను సద్వినియోగం చేసుకోవాలి

-సోమవారం ఎస్బిఐ మేనేజర్ బైరి రవి

తెలంగాణ పత్రిక ఆగస్టు 5 ఖమ్మం స్టాపర్ /వైరా



ప్రజలు ఎస్బిఐ సేవలను సద్వినియోగం చేసుకోవాలని సోమవారం ఎస్బిఐ బ్రాంచ్ మేనేజర్ బైరి రవి అన్నారు .మంగళవారం బైరి రవి మాట్లాడుతూ ప్రధానమంత్రి జీవన బీమా యోజన పథకం కింద సంవత్సరానికి 436 రూపాయలు కడితే న్యాచురల్ యాక్సిడెంట్ ప్రమాదాలు జరిగి చనిపోతే రెండు లక్షల రూపాయల వరకు ప్రీమియం వస్తుంది ,50 సంవత్సరాలు వయసు లోపు వారు దీనికి అర్హులు అని అన్నారు. 20 రూపాయలు సంవత్సరాన్ని కడితే ప్రమాదవశాత్తు ఏదైనా జరిగితే రెండు లక్షలు ఇన్సూరెన్స్ వస్తుంది అని తెలిపారు. వ్యక్తిగత మా పథకం కింద సంవత్సరానికి 1000 కడితే 20లక్షలు ప్రీమియం వస్తుంది. సంవత్సరానికి 2000 ప్రీవియం కడితే 40 లక్షల రూపాయల ప్రీమియం వస్తుంది అని తెలిపారు. రోడ్డు ప్రమాదం ,వరదలు, కరెంట్ షాక్ ,పాముకాటు, తేలుకాటు, భూకంపాల వలన,ప్రమాదంలో అంగవైకల్యం జరిగి అవయాలు కోల్పోతే ఇచ్చే రక్షణ, పాక్షికంగా అంగవైకల్యం జరిగిన భీమా వస్తుంది, కుటుంబంలో ఇద్దరు పిల్లలకు విద్యాసాహం కింద కోంత ఇవ్వబడుతుంది, అంబులెన్స్ ఖర్చులు ఇవ్వడం లాంటివి అన్ని వ్యక్తిగత ప్రమాద బీమా కింద వర్కిస్తాయి అన్నారు.హెల్త్ ఇన్సూరెన్స్ కు సంబంధించి సంవత్సరానికి 12,000 కడితే కుటుంబానికి 5 లక్షల రూపాయల హెల్త్ కవరేజ్ వస్తుందని భార్యాభర్తల తో పాటు 18 సంవత్సరాల లోపు పిల్లలకు ఈ బీమా వర్తిస్తుందని మేనేజర్ బైరి రవి తెలిపారు

## బీసీ రిజర్వేషన్ల సాధన కోసం ఢిల్లీ వెళ్లిన బీసీ సంఘం నాయకులు




కల్లూరు అరెస్టు 5 (తెలంగాణ పత్రిక)

42 శాతం బీసీ రిజర్వేషన్ సాధన కోసం ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద జరగబోయే ధర్నాలో పాల్గొనడానికి సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు టైగర్ డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ ఆదేశాల మేరకు ఢిల్లీ బయలుదేరిన కల్లూరు మండల కాంగ్రెస్ యూత్ అధ్యక్షులు ఆళ్లకుంట నరసింహారావు, జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఏఎంసి డైరెక్టర్ లింగబోయిన పుల్లారావు, యూత్ కాంగ్రెస్ జిల్లా జనరల్ సెక్రెటరీ క్రాంతి కుమార్, తదితరులు ఢిల్లీ పయనమై వెళ్లారు,

# ప్రజాసేవలో...ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్






**-తెలంగాణ పత్రిక తో ఎమ్మెల్యే ప్రత్యేక ఇంటర్వ్యూ**

**సత్తుపల్లి ఆగస్టు 05 (తెలంగాణ పత్రిక)**

నమస్తే ఎమ్మెల్యే..

**మట్టా సాబ్ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రజలకు ఏం చేశారు..?**

ఎమ్మెల్యే మట్టా : తెలంగాణ రాష్ట్ర సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలిచేలా కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి. ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టి అమలు చేస్తున్నారని ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ అన్నారు. తమ ఊపిరి అభివృద్ధిగా తమ శ్వాస సంక్షేమంగా నిరంతరం ప్రజల మధ్య పని చేస్తున్నామని చెప్పారు. ప్రజల సమస్యలు పరిష్కారం దిశగా అడుగులు వేస్తున్నామని పేర్కొన్నారు, సత్తుపల్లి నియోజకవర్గ ప్రజలు తమ కుటుంబం అని తమ ఇంటి గుమ్మం తొక్కిన ప్రతి కార్యకర్త కి వందకి 100 శాతం వారి సమస్యలు పరిష్కరించి వారికి న్యాయం చేస్తామని ప్రజలే చర్చించుకుంటున్నారని దానికోసం తమ కుటుంబానికి సైతం సమయం కేటాయించలేకపోతున్నామని ఉదయం 6 గంటల నుంచి రాత్రి 12 గంటల వరకు తమ ఇంటిదగ్గర క్యాంపు కార్యాలయం దగ్గర జనం బారులు తీరుతారని ఎమ్మెల్యేగా అధికారులతో పరిష్కరించాల్సిన సమీక్షలు అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించి పరిష్కరిస్తామని తెలిపారు. రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ ప్రతిరోజు సాయంత్రం ఐదు గంటల నుంచి రాత్రి 11 గంటల వరకు ఎమ్మెల్యే సత్తుపల్లి క్యాంపు కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజల సమస్యలు వింటూ ఎక్కడి సమస్యలు అక్కడ పరిష్కరిస్తుంటారని చెప్పారు.

**మీ పర్యటనలో ఎక్కడ యాక్సిడెంట్ అయిన మీ సొంత కాన్వాయ్ ఇచ్చి మరి క్షతగాత్రుల ప్రాణాలు కాపాడతారంట కదా..?**

ఎమ్మెల్యే మట్టా : మేము వృత్తిరీత్యా వైద్యులము కావడంతో అత్యవసర పరిస్థితుల్లో వైద్యం అందించడమే లక్ష్యంగా వైద్య వృత్తి చేస్తున్నాము అదేవిధంగా మా పర్యటనలో ఎవరికైనా ఎక్కడైనా ప్రమాదం జరిగితే తక్షణం మా కాన్వాయ్ లో క్షతగాత్రులను సురక్షితంగా దగ్గర్లో ఉన్న ఆసుపత్రికి పంపించి వైద్యం చేపించడం లేదా చేయడం మాకు సంతృప్తినిస్తుంది,

**మీరు సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంలో కోయ జాతి వారి ఇంటికి స్వయంగా వెళ్లి కింద కూర్చొని భోజనం చేయడం ఏంటి?**

ఎమ్మెల్యే మట్టా : నవ్వుతూ మాకు అందరూ సమానమే వైద్యులు లక్షలాది మందికి సేవలందించిన మేము రోగిని కూడా మనస్ఫూర్తిగా ట్రీట్మెంట్ చేసే సంస్కృతి మాది. అలాంటప్పుడు ప్రజాసేవలో అందరూ సమానమే కదా కులమతాలకతీతంగా రాగద్వేషాలకు తావివ్వని ప్రమాణ స్వీకారం చేసిన రోజు నుంచి సత్తుపల్లి నియోజకవర్గం నా కుటుంబం గా భావించి పనిచేస్తున్నాను.

**మీరు చేస్తున్న అభివృద్ధి సంక్షేమంపై ప్రజల అభిప్రాయం ఏంటి..?**

ఎమ్మెల్యే మట్టా : సత్తుపల్లి నియోజకవర్గ ప్రజలు మేము ఏ గ్రామానికి వెళ్లిన బ్రహ్మరథం పడుతున్నారు. దీనికి నిదర్శనమే మేము చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు. సంక్షేమ పథకాలు ప్రజలకు అందించడం ద్వారా మా మీద చూపిస్తున్న ప్రేమ అనురాగాలకు కారణం. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి క్యాబినెట్ మంత్రులు, సహకారంతో నియోజక వర్గం అభివృద్ధిలో దూసుకుపోతుందని చెప్పాలి. పదేళ్ల బిఆర్ఎస్ పాలన లో వ్యవస్థలన్నీ నిర్వీర్యం చేసి ప్రజలను అవహేళన చేస్తూ నియంత పాలనలో ధనిక రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా పేరు మార్చుకునేలా చేసి ఆర్థిక వ్యవస్థను సర్వనాశనం చేశారు. వ్యవస్థలను కాంగ్రెస్ ప్రభుత్వం గాడిలో పెట్టడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, క్యాబినెట్ మంత్రులు, అహర్నిశలు కష్టపడి అవినీతి రహిత పాలన కాంగ్రెస్ ప్రజా పాలనలో అందించాలన్నదే తమ ప్రభుత్వ ధ్యేయమని అన్నారు. జాబ్ క్యాలెండర్ ద్వారా 60 వేల ఉద్యోగాలు ఇచ్చామని తెలిపారు. సత్తుపల్లి నియోజకవర్గానికి సుమారు 600 కోట్ల నిధులు తీసుకువచ్చి అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించి పూర్తి చేయగలిగామని చెప్పారు. త్వరలో 27 వేల ఔట్సోర్సింగ్ కాంట్రాక్టు ఉద్యోగలు ఇవ్వడానికి ప్రభుత్వం కసరత్తు చేస్తుందని తెలిపారు. కాంగ్రెస్ ప్రజా పాలనలో ముఖ్యమంత్రితో సహా క్యాబినెట్ మంత్రులందరూ 6గ్యారెంటీల తో పాటు హామీలు ఇవ్వని పథకాలు కూడా అమలు దిశగా చర్యలు తీసుకుంటున్నారని అన్నారు. రాష్ట్ర ప్రజల భవిష్యత్తుకు పునాదులు వేస్తున్నారని కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే పేదోడి కడుపు నింపేదని ప్రజా పాలన. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేయటమే తమ ప్రభుత్వానికి తెలుసునని అన్నారు. కాంగ్రెస్ ప్రజాపాలనలో ప్రజలకు అత్యంత అవసరమైన కుటుంబ భద్రత రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇల్లు, రైతు భరోసా, రైతు రుణమాఫీ, సన్న బియ్యం పంపిణీ, 200 యూనిట్లు విద్యుత్,గృహా జ్యోతి సబ్సిడీ 500 కే సిలిండర్, మహిళలకు ఉచిత బస్సు, హాస్టల్ పిల్లలకు మిస్ చార్జీలు పెంపు, అంగన్వాడి టీచర్లకు జీతాలు పెంపు, జాబ్ నోటిఫికేషన్ ఇవ్వడం, అర్టికల్చర్ వ్యవస్థను గాడిలో పెట్టడం, ఇరిగేషన్ ప్రాజెక్టులు పూర్తి చేయడం, ఇంటిగ్రేటెడ్ ఇంటర్నేషనల్ స్కూల్స్ ప్రవేశ పెట్టడం కాంగ్రెస్ ప్రభుత్వ యొక్క మార్క్ సంక్షేమ అభివృద్ధి పథకాలకు నిదర్శనమని ఎమ్మెల్యే అన్నారు. గ్రీన్ ఫీల్డ్ వంటి జాతీయ అత్యాధునిక టెక్నాలజీతో రోడ్ల నిర్మించడం, భుగ్గపాడు ఫుడ్ పార్క్, ద్వారా స్థానికులకు ఉద్యోగాలు ఇవ్వడం, సీతారామ ప్రాజెక్ట్ పూర్తి చేయడం, ప్రజా సంక్షేమం కోసం కడుపు కట్టుకొని ఎన్నో సంస్కరణలు తీసుకొస్తున్న కాంగ్రెస్ ప్రజా పాలనలో మహిళలకు అన్ని విధాల ఆర్థిక చేయూతనిస్తూ ప్రజలను సంక్షేమం, అభివృద్ధి దిశగా ముందుకు వెళ్తున్నామని అన్నారు. నీకు ఇంకేమైనా సమాచారం కావాలంటే ప్రజల్లోకి వెళ్లండి, ప్రతిపక్ష నాయకుల ఇళ్లకు వెళ్లండి, కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలు




అందుతున్నాయో లేదో అడిగి తెలుసుకోండి వాళ్లేం చెప్తారో నాకు చెప్పండి, గ్రామాల్లోకి వెళ్దాం అభివృద్ధి గురించి ప్రజలతో చర్చిద్దాం మాట్లాడదాం ఏమంటారు..అని ఎమ్మెల్యే ప్రశ్నించారు.

**మీరు ఎన్నో కేసులు ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొని ఎమ్మెల్యే అయ్యారు ఎందుకు...?**

ఎమ్మెల్యే మట్టా : మావృత్తి వైద్యం చేయడం మా దగ్గరికి వచ్చిన ప్రతి రోగిని మానవతా కోణంలో చూడడం సున్నితంగా వ్యవహరించడం వృత్తి ధర్మంగా వైద్యం చేసి బ్రతికించడం, జబ్బున పడితే నయం చేయడం, ఎవరైనా వారి సమస్యలు తమకు చెప్పుకుంటే పరిష్కరించడం, మాత్రమే తెలుసు. అదేవిధంగా సత్తుపల్లి నియోజకవర్గంలో మూడు పర్యాయాలుగా నియోజకవర్గాన్ని అడ్డం పెట్టుకొని వేల కోట్లు వెనకేసుకున్నారు. ప్రజలు సమస్యల్లో ఉంటే వారి అనుచరులకు వందల కోట్ల కాంట్రాక్టులు కట్టబెట్టారు, గ్రామాలలో సిండికేట్లలా వ్యవహరించి బిఆర్ఎస్ పార్టీ నాయకులు రజాకార్ పాలనను అమలు చేశారు, బిఆర్ఎస్ పార్టీ వారికి మాత్రమే సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల కాంట్రాక్టులు, వాటాలుగా చేసుకొని పంచుకోవడం. వివిధ సామాజిక వర్గాలను వాడుకొని గాలికి వదిలేయటం, పోలీసు వ్యవస్థను కీలుబొమ్మగా చేసుకొని బిఆర్ఎస్ నాయకులు అమాయక ప్రజలపై కేసులు పెట్టి వేధించటం చూసి తట్టుకోలేకపోయామని ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ గత బిఆర్ఎస్ పార్టీ వారు చేసిన దుర్మార్గాలను గుర్తు చేశారు,వైద్యం చేసేటప్పుడు పేషెంట్లు వారి యొక్క ఆర్థిక పరిస్థితులు వారి మానసిక పరిస్థితి తమకు చెప్పే వారిని అన్నారు.నియోజకవర్గంలో వివిధ సమస్యలు తమ దృష్టికి తీసుకువచ్చేవారని మాకు తోచిన సహాయం చేసే వాళ్ళమని ప్రజలకు విశ్వాసం ఎక్కువ కదా..! డాక్టర్ సాబ్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ దగ్గరకు ప్రజలు వచ్చి సమస్యలు చెప్పుకోవడం ట్రీట్మెంట్ చేయించుకోవడం ద్వారా ప్రజలు డాక్టర్ సాబ్ ని మట్ట ఆరోగ్యమ్మ,కృష్ణయ్య దంపతులు వేలాది కాన్పులు చేసి తల్లి బిడ్డకు మందులు డబ్బులు ఇచ్చి పంపించేవారు,ఆరోగ్యమ్మ బిడ్డ కదా వారి నుంచే రాజకీయాలు వారసత్వంగా పునికి పుచ్చుకున్న డాక్టర్ సాబ్ ప్రజా సమస్యల పరిష్కారమే ఆయుధంగా రాజకీయాల్లోకి అడుగుపెట్టారు. అప్పటికే ఆశ ఫౌండేషన్ ద్వారా కోట్ల రూపాయలు వివిధ స్వచ్ఛంద కార్యక్రమాలకు డాక్టర్ సాబ్ సొంత ఆస్తులు తాకట్టు పెట్టి మరి ప్రజలు ఏ సమస్య అయినా ఆయన దృష్టికి తీసుకువచ్చిన వారికి ఉచితంగా వైద్యంతో పాటు మందులు ఆశ ఫౌండేషన్ ద్వారా ఆర్థిక సాయం మరియు స్వచ్ఛంద కార్యక్రమాల ద్వారా మరింత ప్రజలకు దగ్గరయ్యే కార్యక్రమాలు చేసేవారు. ఎలాగో రాజకీయ వారసత్వం ఉంది కదా..! డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ ప్రజల సమస్యలు వింటూ పరిష్కారం దిశగా కోట్ల రూపాయలు సహాయం కోసమే ఖర్చు పెట్టారంటే ఆయన ఔదార్యానికి మానవత్వానికి నిలువెత్తు నిదర్శనం అని అన్నారు.

**డాక్టర్ మట్టా దంపతులు సొంత ఆస్తులు సైతం తాకట్టుపెట్టి ప్రజలకు అండగా వైయస్సార్ సిపి నుంచి ఎమ్మెల్యే అభ్యర్థిగా నిలబడినప్పుడు స్వల్ప ఓట్ల తేడాతో ఓడిపోయారని మీరు బాధపడ్డారా..?**

ఎమ్మెల్యే మట్టా : ప్రజా స్వామ్యంలో రాజకీయాలు ప్రజల సమస్యలపై చేయాలి కానీ, నాయకుల స్వలాభానికి అధికార దాహానికి రాజకీయాలు చేయకూడదు,కానీ మా విషయంలో ప్రజలకు మంచి చేసినందుకు మా మీద కేసులు బనాయించి. ఆర్థికంగా అనగదొక్కి, మానసికంగా మా కుటుంబాన్ని వేధించి వ్యవస్థలను మేనేజ్ చేస్తూ మా కుటుంబాన్ని నమ్ముకున్న ప్రజలను మా నుంచి దూరం చేయాలని సుమారు 200 కోట్లు పైగా పంచింది చాలక, బడ బడ పారిశ్రామికవేత్తలను దింపి ఒక్క నియోజకవర్గంలో మట్టా కుటుంబాన్ని ఓడించడానికి ప్రతి కుటుంబానికి 10 లక్షల దళిత బంధు ఇస్తామంటూ ఎలక్షన్ కోడ్ అమల్లో ఉండగా జీవోలు జారీ చేసి రాజకీయ వికృత క్రీడలకు ఆద్యం పోశారు. మట్టా రాగమయి దయానంద్ దంపతుల ఓటమి లక్ష్యంగా చేసుకొని ఒక పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి ఆదేశాలతో ఒక రాజ్యసభ సభ్యుడు ఒక మంత్రి ఒక ఎంపీ కొనసానల్లో ఇంత పెద్ద మొత్తంలో ఖర్చు పెట్టారంటే, ప్రజల్లో మట్టా కుటుంబం నాలుగు దశాబ్దాలుగా చేసిన ఉచిత వైద్యం స్వచ్ఛంద కార్యక్రమాలు నియోజకవర్గ ప్రజలను సొంత కుటుంబ సభ్యులుగా వ్యవహరించిన తీరు ప్రజల్లో పెరవేసుకున్న నమ్మకం మట్టా కుటుంబానికి ఉన్న విశ్వసనీయత ముందు ఏ ప్రలోభాలు పనిచేయలేదు అంటే రాష్ట్ర రాజకీయాలను శాచించిన రాజకీయ క్రూర వృద్ధులు సైతం మట్టా దయానంద్ విజయ్ కుమార్ పద్మవ్యూహం ప్రజాబలం ముందు ఎగ్రిపప్పలయ్యారంటే సత్తుపల్లి నియోజకవర్గ ప్రజలకు మట్టా కుటుంబం పై ఉన్న ప్రేమ అభిమానాలు ఆప్యాయతలు అనురాగాలే దీనికి నిదర్శనం. కాంగ్రెస్ సునామి ఎంత ఉధృతంగా ఉందో 200 కోట్లు పైగా ఖర్చుపెట్టిన, కేసులు పెట్టిన 60000 పైచిలుకు ఎస్సీ ఓటు బ్యాంకు కలిగిన ఉన్న నియోజకవర్గంలో ప్రతి కుటుంబానికి 10 లక్షలు ఇస్తామని హామీ ఇచ్చిన 18 వేల పైచిలుకు మెజార్టీతో గెలుపొందారు అంటే, దేశ చరిత్రలో మట్టా కుటుంబంపై జరిగిన అణిచివేత రాజుల కాలంలో పురాణాల్లో కూడా జరిగి ఉండదని, అప్పటి బిఆర్ఎస్ నాయకులే చర్చించుకున్నారంటే నిజం నిప్పులాంటిది మరి, మట్టా రాగమయి దయానంద్ దంపతుల విశ్వసనీయత ముందు గులాబీ ఆటలు సాగలేదు. అలాంటి బిఆర్ఎస్ నియంత పాలన నుంచి ప్రజా పాలన దిశగా అడుగులు వేస్తూ వ్యవస్థలను గాడిలో పెట్టి సత్తుపల్లి నియోజకవర్గం వైపు రాష్ట్ర మొత్తం చెప్పుకునేలా రికార్డు స్థాయిలో సంక్షేమం అభివృద్ధి తోనే ప్రతిపక్షాలకు చెక్ పెడుతూ రాజకీయ కక్షలకు కార్పన్యాలకు తావివ్వకుండ ప్రజా సమస్యలపై దృష్టి పెట్టామని అన్నారు.

**రాజకీయాలను నమ్ముకొని కోట్ల రూపాయల ఆస్తులు సైతం లెక్కచేయకుండా ప్రజలనే నమ్ముకొని ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత ప్రజలకు ఏం చేశారు..?**

ఎమ్మెల్యే మట్టా : ప్రజాస్వామ్యంలో అవకాశవాద రాజకీయాలకు తావివ్వకుండా పార్టీ పిరాయింపులను పూర్తిగా వ్యతిరేకించాము, స్వలాభం కోసం ప్రతిపక్ష పార్టీ నాయకులను చేర్చుకొని ప్రజా తీర్పును అవహేళన చేయకూడదని నిర్ణయించుకున్నాము. రాజకీయ వైకుంఠపాళిలో ఇది ఎంత పెద్ద సాహసోపేత నిర్ణయమైన కఠినంగా అమలు చేసిన ఘనత డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ దే అన్నారు. నమ్ముకున్న ప్రజల కోసం కష్టాలలో అండగా ఉన్న కార్యకర్తలు, నాయకులు కోసం ఎంత దూరమైనా వెళ్తాము ఆ దిశగానే అడుగులు వేస్తున్నాము అన్నారు. రాజకీయాలు ముఖ్యం కాదు,కుల మతాలతో పనిలేదు. పార్టీలతో అవసరంలేదు. ప్రజల సమస్యల పరిష్కారం, నియోజకవర్గ అభివృద్ధి కార్యక్రమాల కోసం నిధులు రాబట్టడం సంక్షేమ ఫలాలు ప్రజలకు చేరవేయడం మాత్రమే మా దృష్టిలో ఉన్నాయి. ఆ విధంగానే ముందుకెళ్తున్నామని ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ తెలిపారు.

**మీ మీద కక్షలు కార్పన్యాలతో కేసులు మనయించి. ఆర్థికంగా అనగదొక్కి మీవారికి ఎమ్మెల్యే టికెట్ రాకుండా మీ ఉనికినే ప్రశ్నార్ధకంగా చేసిన వారికి ఏం చెప్తారు..?**

ఎమ్మెల్యే మట్టా : ప్రజలు మాపై నమ్మకంతో గెలిపించారు, ఎమ్మెల్యేను చేశారు. సత్తుపల్లి నియోజకవర్గ ప్రజలకు రుణపడి ఉంటాను, నియోజకవర్గంలో ప్రతి కుటుంబం నా కుటుంబంతో మానసమే, వారి బాధ్యతలు నాపై ఉన్నాయి సత్తుపల్లి నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే నెంబర్ వన్ స్థానంలో నిలబెట్టాలని పట్టుదలతో నిరంతరం ప్రజల్లో ఉంటూ వారి సమస్యలు తెలుసుకుంటూ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి పూర్తిస్థాయిలో పథకాలన్నీ అమలయ్యేలా ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి. క్యాబినెట్ మంత్రులు. సహకారంతో సత్తుపల్లి నియోజకవర్గంలో పారిశ్రాములు, మెడికల్ కాలేజీలు,ఇంజనీరింగ్ కాలేజీలు, ఇంటిగ్రేటెడ్ ఇంటర్నేషనల్ విద్యాలయాలు, ప్రొఫెషనల్ కోర్స్ ఇన్స్టిట్యూట్స్, వాణిజ్య వ్యాపార సంస్థలు తీసుకొచ్చి నియోజకవర్గంలో నిరుద్యోగులకు ఉద్యోగ కల్పనకు సంబంధించిన అంశాలపై పూర్తిస్థాయిలో అధ్యాయం చేశాము. అదేవిధంగా నిరుద్యోగులకు వివిధ ప్రొఫెషనల్ కోర్సులు, లోన్లు, మరియు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించాలన్నదే తమ లక్ష్యం అని ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ అన్నారు.

**ప్రతిపక్షాల విమర్శలపై మీ కామెంట్....?**

ఎమ్మెల్యే మట్టా : ప్రతిపక్షాలను పెద్దగా పట్టించుకోను..! ఎందుకంటే వారికి ఏ పని లేదు..! విమర్శించడమే పనిగా పెట్టుకుంటారు..! బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో దోచుకున్నారు, దాచుకున్నారు, ఆ డబ్బుతో ఇప్పుడు మా మీద కుట్రలు పన్నుతున్నారు, ప్రజలకి ఎవరేంటో పూర్తిస్థాయిలో అర్థమైంది ఇక మొదలు పెడితే స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపు కాంగ్రెస్ పార్టీ దేనని చెప్పారు. ప్రతి గ్రామంలో ఉన్న ప్రతిపక్ష నాయకుడి ఇంటికి 200 యూనిట్లు ఉచిత విద్యుత్ తో పాటు సన్న వడ్లకు బోనస్, సన్న బియ్యం పంపిణీ, వారి కుటుంబానికి రేషన్ కార్డ్, రైతు భరోసా, రైతు రుణమాఫీ, వారి ఇంట్లో మహిళలకు ఉచిత బస్ సౌకర్యం, గృహ జ్యోతి ద్వారా 500 కే గ్యాస్ సిలిండర్, షాదీ ముబారక్, కళ్యాణ్ లక్ష్మి, ఆసరా పింఛన్లు, నీడలేని నిరుపేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్లు, గ్రామాల్లో సిసి రోడ్లు, ప్రజా పాలనలో జాబ్ క్యాలెండర్ ప్రభుత్వ ఉద్యోగాలు వివిధ ప్రభుత్వ శాఖలకు జీతాల పెంపు మరియు విద్యార్థినీ,విద్యార్థులకు ప్రభుత్వ వసతి గృహాలలో మెస్ చార్జీల పెంపు,నాణ్యమైన చదువు రుచికరమైన ఆహారం, విద్యార్థినీలకు భద్రత వంటి వివిధ సంక్షేమం అభివృద్ధి పథకాలు తీసుకుంటున్నారా..? లేదా అని ప్రతిపక్ష నాయకుల కుటుంబాలను మీరే అడగండి..! అంటూ తెలంగాణ పత్రిక రిపోర్టర్ చెవుల నరేష్ ను ప్రశ్నించారు ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్..!

**ఒక అమ్మగా, ఒక కోడలిగా, ఒక ఎమ్మెల్యేగా, గెలిపించిన ప్రజలకు నాయకురాలిగా ఇన్ని బాధ్యతలతో ఎలా..?**

ఎమ్మెల్యే మట్టా : మేము వైద్యం చేసే డాక్టర్లుము పేషెంట్లు ఉదయం నుంచి అర్ధరాత్రి వరకు ఎలాంటి పరిస్థితుల్లో నైనా. ఏ టైం లో నైనా మా దగ్గరికి ప్రాణాపాయ స్థితిలో వస్తారు. వైద్య నారాయణ దేవుడే వైద్యుడు రూపంలో సేవ చేస్తాడంటారు కదా. అదే విధంగా నిరంతరం నిస్వార్థంగా ప్రజలకు మెరుగైన వైద్య సేవ చేయడమే లక్ష్యంగా డాక్టర్లుగా మా బాధ్యత, నాకు మా డాక్టర్ సాబ్ డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ కు పనిచేయటం తప్ప మాకు ఇంకేమీ తెలియదు. అది హాస్పటల్లో ఉన్న వైద్యం పని చేసుకుంటూ వెళ్తాం. రాజకీయాల్లో ఉన్న అదేవిధంగా నిరంతరం ప్రజల తరపున ప్రజా సమస్యలపై అసెంబ్లీలో గళం వినిపిస్తాం, కేస్ టేక్ అప్ చేస్తే కచ్చితంగా ప్రాణాలు కాపాడే తీరుతాం అని ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ అన్నారు. సత్తుపల్లి నియోజకవర్గ విద్యార్థిని, విద్యార్థులు, యువత, వృద్ధులు, వితంతువులు, చిరు వ్యాపారులు, దివ్యాంగులు, మహిళలు, బడుగు బలహీన దళిత గిరిజన వర్గాల బిడ్డల భవిష్యత్తు తమకి ముఖ్యమని వారికి అన్ని విధాల ప్రభుత్వం నుంచి వచ్చే సంక్షేమ ఫలాలు అందిస్తామని చెప్పారు. అభివృద్ధి కార్యక్రమాల ద్వారా నియోజకవర్గాన్ని సస్యశ్యామలం చేస్తామన్నారు.

**రాబోయే స్థానిక ఎలక్షన్లో మీ వ్యూహం ఎలా ఉండబోతుంది?**

ఎమ్మెల్యే మట్టా : ప్రత్యేకంగా వ్యూహం అంటూ ఏమీ లేదు..! ప్రజలకు మంచి చేశాం. నిజమైన లబ్ధిదారులకే రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇల్లు, సన్న బియ్యం, 200 వందల యూనిట్లు విద్యుత్ సిఎంఆర్ రిలీఫ్ ఫండ్, రైతు భరోసా, రైతు రుణమాఫీ, వంటి వివిధ సంక్షేమం అభివృద్ధి పథకాలు అందించాం.. ప్రజలకు మంచి చేశాం ఆశీర్వదిస్తారని నమ్మకం ఉంది. ప్రజలకు ఏం కావాలో తమకు తెలుసు ఆ విధంగానే రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి సత్తుపల్లి నియోజకవర్గ ఐదు మండల, గ్రామాల, ప్రణాళిక సిద్ధం చేసి ఉంచాం ప్రభుత్వానికి నివేదిక సమర్పించాం. రాష్ట్ర మంత్రులు బట్టి విక్రమార్క, తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సహకారంతో అభివృద్ధిలో సత్తుపల్లి నియోజకవర్గం రూపు రేఖలు మార్చేసాం, రాబోయే రోజుల్లో మరిన్ని నిధులు తీసుకొచ్చి అభివృద్ధి సంక్షేమం పరుగులు పెట్టేలా చర్యలు చేపడతామని ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ అన్నారు.

**స్థానిక ఎమ్మెల్యేగా మీ కార్యకర్తలకు ఏం చెప్తారు..?**

ఎమ్మెల్యే మట్టా : కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టి అమలు చేసిన సంక్షేమ అభివృద్ధి పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకువెళ్లండి, ప్రజలతో చర్చించండి. 11 సంవత్సరాలు ఒక్క రేషన్ కార్డు ఇవ్వని బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఎలా ఉంది,? కాంగ్రెస్ ప్రజా పాలనలో రేషన్ కార్డుతో పాటు సన్న బియ్యం ఇస్తున్న ప్రభుత్వం ఎలా ఉందని చర్చించండి అని కార్యకర్తలను కోరారు.

**మీరు రోజుకి ఎన్ని గంటలు ఎమ్మెల్యేగా పని చేస్తారు?**

ఎమ్మెల్యే మట్టా : ఉదయం 5 గంటల నుంచి మా కోసం మమ్మల్ని కలవడానికి గ్రామాల నుంచి ప్రజలు మా ఇంటి దగ్గర ఉన్న కార్యాలయానికి, క్యాంప్ ఆఫీస్ దగ్గర మేము ఎక్కడ కనబడతామా సమస్యలు చెప్పుకోవాలని ప్రజలు బారులు తీరుతుంటారు, కనుక రోజుకు18 గంటలు కూడా సరిపోవడం లేదు,

**ఎమ్మెల్యే గా ఉన్న మిమ్మల్ని క్యాబినెట్ మంత్రిగా చూడొచ్చా?**

ఎమ్మెల్యే మట్టా : పార్టీ నిర్ణయమే మా నిర్ణయం, కాంగ్రెస్ పార్టీ మాకు ఏ బాధ్యతలు ఇచ్చిన పార్టీ కోసం ఒక కార్యకర్తల పని చేస్తానని ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ అన్నారు. కాంగ్రెస్ పథకాలు దేశం గర్వించదగ్గ పథకాలు అని మీరు అంటున్నారు. ఎమ్మెల్యే మట్టా 75 ఏళ్ల స్వతంత్రం వచ్చిన తర్వాత ఒక్క ఎన్టి రామారావు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు పేదలకు రెండు రూపాయలకే బియ్యం ఇచ్చారు. అదేవిధంగా రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక ఉచితంగా పేదలకు సన్న బియ్యం పంపిణీ చేశారు అని గర్వంగా ఉందని అన్నారు.

**కాంగ్రెస్ పథకాలను ప్రచారం చేసుకోవడం లేదని విమర్శ ఉంది మీ స్పందన**

ఎమ్మెల్యే మట్టా : కాంగ్రెస్ ప్రజా పాలనలో అవినీతిరహిత కాంగ్రెస్ ప్రభుత్వ పాలన అందించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేబినెట్ మంత్రులు బట్టి విక్రమార్క, తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా మంత్రులు నిర్దిష్టమైన ప్రణాళికలతో ముందుకు వెళ్తున్నారు. మరో మూడు పర్యాయాలు కాంగ్రెస్ ప్రభుత్వమే తెలంగాణలో అధికారంలో ఉంటుందని ఆ దిశగానే అడుగులు వేస్తున్నారని అందుకని అవినీతి రహిత పాలన కోసం కడుపు కట్టుకొని ప్రజలకు సంక్షేమ ఫలాలు అందిస్తున్నారని పేర్కొన్నారు.

**– తెలంగాణ పత్రిక న్యూస్ సత్తుపల్లి ఆర్ సి రిపోర్టర్ చెవుల నరేష్**

# పెబ్బేరు పి హెచ్ సిలో జాతీయ నులి పురుగుల నిర్మూలన దినోత్సవం

**-మంగళవారం, శుక్రవారం డ్రై డే కార్యక్రమం**

తెలంగాణ పత్రిక వనపర్తి జిల్లా ఆగస్టు 05:






పెబ్బేరు పట్టణ పి హెచ్ సి లో జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవ కార్యక్రమం నిర్వహించారు. వైద్యాధికారి డాక్టర్ ప్రవళిక ఆధ్వర్యంలో నులి పురుగుల నిర్మూలనకై ఆశా కార్యకర్తలకు, వైద్య సిబ్బందికి, ట్రైనింగ్ సిబ్బందికి వివరించారు, అందులో భాగంగా అల్బెండ్ జోల్ 1వ సంవాత్సరాల నుండి 19వ సంవత్సరం వరకు పిల్లలందరికీ నులి పురుగు నిర్మూలన కోసం ఆల్బెండ్ జోల్ ట్యాబ్లెట్ ఇచ్చి మీగించాలి అన్ని సూచించారు. అలాగే ప్రతి మంగళవారం, శుక్రవారం డ్రై డే కార్యక్రమమూలో ఆశ కార్యకర్త, వైద్య సిబ్బంది పాల్గొనాలని. డెంగ్యూ, మలేరియా, చికున్ గున్యా సీజనల్ వ్యాధులు పట్ల ప్రజలకు పట్టణ వాసులకు అవగాహన కల్పిస్తూ సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కలిగి ఉండాలి అని సూచించారు. ఈ కార్యక్రమంలో పల్లె దవాఖాన డాక్టర్ సుధారాణి, హెల్త్ సూపర్వైజర్ లీలమ్మ, పార్వతి, హెల్త్ అసిస్టెంట్ రాజశేఖర్, తిరుపతయ్య, ఎఎన్ఎం లు ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ పోచమ్మ తల్లి విగ్రహానికి మకర తోరణం అందజేసిన

**- రేగురి శోభారాణి రవీందర్ దంపతులు..**

బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, ఆగస్టు, 05)



రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం తడగొండలో నూతనంగా ప్రతిష్టించిన శ్రీ పోచమ్మ అమ్మవారి కి మంగళవారం రేగూరి శోభారాణి రవీందర్ దంపతులు గ్రామ దేవతకు 20000(ఇరవై వేయిల రూపాయల విలువగల మకర తోరణం,గంట అందజేశారు. సాగర్ పంతులు పూజా కార్యక్రమాలు నిర్వహించి అమ్మవారికి అలంకరించడం జరిగినది. అనంతరం భక్తులు తీర్థప్రసాదాలు స్వీకరించి అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ప్రజా ప్రతినిధులు మహిళలు గ్రామస్తులు భక్తులు పాల్గొన్నారు.ద

# తిరుమని సత్తయ్య గౌడ్ మృతి

**-తలకొండపల్లి మాజీ జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్,**

**మాజీ ఎంపీపీ శ్రీశైలం గౌడ్ పరామర్శ**

**-మృతుని కుటుంబానికి ఆర్థిక సాయంతోపాటు సానుభూతి**

తలకొండపల్లి. ఆగస్టు 05(తెలంగాణ పత్రిక :



తలకొండపల్లి మండలానికి చెందిన జంగారెడ్డిపల్లి గ్రామంలో బుధవారం ఉదయం గ్రామస్తుడు తిరుమని సత్తయ్య గౌడ్ ఆకస్మికంగా మృతి చెందారు. ఈ విషాద వార్తను తెలుసుకున్న టీఆర్ఎస్ గ్రామ కమిటీ సమాచారం మేరకు, మాజీ జెడ్పిటిసి, ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ మృతుని ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన తనవంతుగా రూ.3000 ఆర్థిక సాయం అందించారు.అలాగే మాజీ ఎంపీపీ నిర్మల శ్రీశైలం గౌడ్ గారు కూడా సందర్శించి, రూ.2000 ఆర్థిక సాయాన్ని అందజేశారు.ఈ సందర్భంగా వారు కుటుంబానికి పూర్తి మద్దతుగా ఉండేలా హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు మోహన్ రెడ్డి, తిరుపతి ఆంజనేయులు గౌడ్, జనార్దన్ గౌడ్, మీసాల మహేష్, శ్రీనివాస్ గౌడ్, కృష్ణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.మృతుడికి గ్రామస్థాయిలో పలువురు నాయకులు నివాళులు అర్పించారు.

# ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి

**-సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ జిల్లా కార్యదర్శి మారపల్లి మల్లేష్**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి, ఆగస్ట్, 5( తెలంగాణ పత్రిక):



జయ శంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని కలెక్టర్ ఆఫీస్ దగ్గర USPC ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో జరిగిన మహాధర్నకు సిపిఐ ఎం ఎల్ పార్టీ జిల్లా కమిటీ వైపు నుంచి సంపూర్ణ మద్దతు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ జీఓ నం 25 ను సవరించాలి ప్రతి పాఠశాలలో కనీసం ఇద్దరు ఉపాధ్యాయులు ఉండాలి 40 మంది విద్యార్థులు ఉన్న ప్రాథమిక పాఠశాలలో తరగతికొక టీచర్ ఉండాలి ఉన్నత పాఠశాలలో సబ్జెక్ట్ వర్క్ లోడ్ కు అనుగుణంగా టీచర్ పోస్టులు కేటాయించాలి సిపిఎస్ రద్దుచేసి ఓ పి ఎస్ పునరుద్ధించాలి నూతన జిల్లాలకు డివిజన్ మండలాల వారిగా ఎంఈఓ పోస్టులను భర్తీ చేయాలి మెడల్ స్కూల్స్ గురుకుల సిబ్బందికి010.. పద్దు ద్వారా వేతనాలు చెల్లించాలి ఉపాధ్యా యులు ఉన్నటువంటి న్యాయమైన డిమాండ్స్ తక్షణమే ప్రభుత్వం పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు . ఈ కార్యక్రమంలో ఐసా జిల్లా కార్యదర్శి శీలపాక నరేష్ సిపిఐ ఎంఎల్ భూపాలపల్లి మండల కార్యదర్శి బుర్రి కుమార్ స్వామి రాజు పాల్గొన్నారు.

# డీఎస్పీ ని కలిసిన ఎమ్మార్పీఎస్ నాయకులు

**- భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నాయకులు వల్లెపోగు వెంకటేశ్వర్లు**

పినపాక,, ఆగష్టు 05(తెలంగాణ పత్రిక)




ఆగస్టు 10వ తేదీన ఏడూళ్ళ బయ్యారం పరిధిలో జరగబోయే దివ్యాంగుల మహా గర్జన కొరకు మణుగూరు డీఎస్పీ కార్యాలయంలో డీఎస్పీ రవీందర్ రెడ్డి ను మంగళవారం ఎమ్మార్పీఎస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నాయకులు వల్లెపోగు వెంకటేశ్వర్లు,ఎమ్మార్పీఎస్ నాయకులు సోంపల్లి తిరుపతి మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దివ్యాంగుల మహా గర్జన సభకు మందకృష్ణ మాదిగ పర్యటనలో భాగంగా మైక్ పర్మిషన్ తీసుకోవడం జరిగిందని తెలిపారు.

## ప్రైమరీ విద్య కోసం తమ పిల్లలను ప్రైవేటు పాఠశాలలో చేర్చకుండా అంగన్వాడి కేంద్రాల్లోనే చేర్చేలా చర్యలు

**-సిడిపిఓ అంజమ్మ**

రాయికోడ్ తెలంగాణ పత్రిక ఆగస్టు05





అంగన్వాడి కేంద్రాలను పిల్లలకు మొదటి పాఠశాలలుగా మార్చాలని. సిడిపిఓ అంజమ్మ అన్నారు మంగళవారం హస్నాబాద్ గ్రామంలోని వివిధ అంగన్వాడీ కేంద్రాన్ని సిడిపిఓ అంజమ్మ సుప్రవేజర్ గ్రేసి ఆకస్మికంగా సందర్శించారు ఈ సందర్భంగా అంగన్వాడీ కేంద్రంలో నిర్వహిస్తున్న ప్రీస్కూల్ బోధనా విధానాన్ని సిడిపిఓ ప్రత్యక్షంగా పరిశీలించారు. ప్రీ ప్రైమరీ విద్య కోసం తమ పిల్లలందరినీ అంగన్వాడీ కేంద్రాల లో చేర్చేలా తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని ఈ సందర్భంగా సిబ్బంది కి సూచించారు. ఎవరు కూడా ప్రీ ప్రైమరీ విద్య కోసం తమ పిల్లలను ప్రైవేటు పాఠశాలలో చేర్చకుండా అంగన్వాడి కేంద్రాల్లోనే చేర్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. తమ పిల్లలకు నాణ్యమైన పౌష్టికాహారంతో పాటు మెరుగైన ప్రీ ప్రైమరీ విద్య అంగన్వాడి కేంద్రాల్లోనే లభిస్తుందని తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని సూచించారు పిల్లల భవిష్యత్తు మెరుగుపడాలంటే అంగన్వాడీ కేంద్రాలకు తల్లిదండ్రులకు నమ్మకం పెంచాలన్నారు ఈ సందర్భంగా సిడిపిఓ అంజమ్మ అంగన్వాడీ కేంద్రంలో పిల్లలకు అందించే భోజనాన్ని కలెక్టర్ స్వయంగా పరిశీలించారు పిల్లలకు ఇచ్చే ఆహారం మెనూ ప్రకారం ఉండాలన్నారు ప్రతి చిన్నారికి అవసరమైన పోషకాహారం అందించాల్సిన బాధ్యత అంగన్వాడి సిబ్బంది పై ఉందన్నారు. ప్రతి అంగన్వాడి కేంద్రంలో ప్రీ ప్రైమరీ విద్య బోధనలు బోధన ప్రమాణాలు మెరుగుపరచడానికి చర్యలు తీసుకోవాలని పిల్లల అభివృద్ధి పై అసెస్మెంట్ కార్డులలో విద్యార్థుల ప్రగతిని నమోదు చేయాలని చదువులో వెనుకబడిన పిల్లలకు ప్రత్యేక తరగతులు నిర్వహించాలని సకాలంలో సిలబస్ పూర్తయ్యేలా చూడాలని ఈ సందర్భంగా ఆమె సిబ్బందికి సూచించారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ హనుమంతు మాజీ ఎంపీపీ మమతా అశోక్ మాజీ ఎంపిటిసిలు గంజి విఠల్ మంజుల ఆనంద్ సొసైటీ డైరెక్టర్ విశ్వనాథ్ పటేల్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మోహన్ అంగన్వాడి టీచర్లు భాగ్య రేఖ మంజూల గీత రాణి భారతమ్మ బాలింతలు మరియు పిల్లలు తల్లిదండ్రులు అంగన్వాడి కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు

## విద్యుత్ షాక్ తో రైతు మృతి

**-విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యం ఖరీదు నిండు ప్రాణం**

గుండాల ఆగస్టు 05 తెలంగాణ పత్రిక.



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గుండాల మండలం శంభుని గూడెం గ్రామపంచాయతీ పరిధిలోని వెన్నెల బైలు గ్రామానికి చెందిన పరిశిక రాజు (30) ఉదయాన్నే తన చేను పనులకు వెళుతున్న క్రమంలో తెగిపోయిన విద్యుత్ తీగ తగిలి చేనులో అక్కడికక్కడే మృతి చెందాడు. విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యం వల్ల నిండు ప్రాణాలు పోయాయని సంబంధిత బాధితుడికి న్యాయం చేయాలని పాలు పార్టీల నేతలు , గ్రామస్థులు డిమాండ్ చేశారు.

# జీనియస్ స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ లో సూచనల బాక్స్ ఆవిష్కరణ

సదాశివపేట,ఆగస్టు 5, ( తెలంగాణ పత్రిక )







స్థానిక జీనియస్ స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ లో ఈరోజు మండల విద్యాధికారి ఎన్ శంకర్ సూచనల బాక్స్ ను ఆవిష్కరించినారు .ఈ సందర్భంగా శంకర్ సార్ గారు మాట్లాడుతూ విద్యార్థులందరూ సృజనాత్మకంగా ఆలోచించాలని మరియు భవిష్యత్తులో మంచి శాస్త్రవేత్తలుగా ఎదగడానికి ఇటువంటి ఐడియా బాక్సులు ఎంతగానో దోహదపడతాయని సదాశివపేట పట్టణంలో మొదటిసారిగా ఐడియా బాక్స్ ను ఆవిష్కరించిన జీనియస్ స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ యాజమాన్యాన్ని మరియు ఉపాధ్యాయ బృందాన్ని అభినందించారు. ఇట్టి కార్యక్రమంలో స్కూల్ కరస్పాండెంట్ రఘువర్ధన్ రెడ్డి ,ప్రిన్సిపాల్ శ్రీమతి ప్రీతి,సి ఆర్ పి లు రాజేశ్వర్ ,మల్లేశం ,అక్బర్ ,ఉపాధ్యాయులు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## కోర్కిశాల కస్తూర్బా బాలికల విద్యాలయాన్ని సందర్శించిన బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ డీఎస్పీ డిఎస్యూ నాయకులు

**-నిర్లక్ష్యం వహించిన ప్రిన్సిపాల్ ని సస్పెండ్ చేయాలనీ కలెక్టర్ కు వినతిపత్రం.**

జయ శంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి,ఆగస్ట్, 5 (తెలంగాణ పత్రిక):



జయ శంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలం కోర్కిశాల గ్రామంలో గల కస్తూర్బా బాలికల విద్యాలయంలో 04-08-2025 రోజున ఉదయం పురుగులు ఉన్నటువంటి టిఫిన్ తినడం వల్ల 31 మంది బాలికలు అస్వస్థతకు గురైనారు.అదేవిందగా నేడు కస్తూర్బా విద్యాలయాన్ని బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ జిల్లా నాయకులు మంద రమేష్. మొగుళ్ళపల్లి మండల అధ్యక్షుడు దూడపాక రాజు. మరియు ధర్మ స్టూడెంట్స్ యూనియన్ భూపాలపల్లి జిల్లా కన్వీనర్ దూడపాక శ్రీక్రిష్ణ సందర్శించడం జరిగింది. దీనికి నిర్లక్ష్యం వహించినటువంటి హాస్టల్ అధికారులను ప్రిన్సిపల్ను మరియు వంట సిబ్బందిని సస్పెండ్ చేయాలని అదేవిధంగా మౌలిక సదుపాయాలు బాలికలకు అందించాలని ప్రతిరోజు వంటగదిని పరిశీలించాలని మరియు హెల్త్ చెకప్పు ప్రతినెల నిర్వహించాలని కలెక్టర్ గని నిలదీశారు . మరియు ఇలాంటి నిర్లక్ష్యపు ధోరణి పునరావృతం కావద్దని కలెక్టర్ కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది.

## జీతాలు చెల్లించాలని వినతిపత్రం ఇచ్చిన ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు

జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) ఆగస్టు 6



తెలంగాణలోనీ మోడల్ స్కూల్స్ లో పని చేస్తున్న ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు తమకు సకాలంలో జీతాలు చెల్లించాలని,ఉద్యోగ భద్రత కల్పించాలని జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు. పిల్లల భవిష్యత్ కోసం తాము అహర్నిశలు పని చేస్తూ ఉన్నా కూడా జీతాలు పెండింగ్ లో ఉంచకుండా ప్రతి నెల సకాలంలో చెల్లించి తమను ఆదుకోవాలని ఈ సందర్భంగా సంఘం నాయకులు ఉద్యోగులు కోరినారు.సకాలంలో జీతాలు రాకపోవడంతో తీవ్ర ఇబ్బందుల్లో కుటుంబాలను నెట్టుకొస్తున్నాము అని జిల్లా కలెక్టర్ కు తమ గోడు వెళ్లబోసుకున్నారు.

## ఫెర్టిలైజర్ షాప్ లో యూరియా తనిఖీ



ఎలిగేడు, ఆగస్టు05, (తెలంగాణ పత్రిక)

ఎలిగేడు , ధూళికట్ట గ్రామాలలో ఉన్న వ్యవసాయ సహకార సంఘాలు, ఆగ్రోస్, ప్రైవేట్ ఫెర్టిలైజర్స్, దుకాణాలలో యూరియా అమ్మకాలపై తనకి నిర్వహించిన ఎలిగేడు మండల వ్యవసాయ అధికారి ఉమాపతి. ఉమాపతి మాట్లాడుతూ రైతులందరికీ మొదటి దఫా యూరియా అందించడం జరిగిందని ప్రస్తుతం మన మండలంలో 2,850 యూరియా బస్తాలు రైతులకు అందుబాటులో ఉన్నాయని, యూరియా రైతులకు అందుబాటులో ఉన్నాయని ఎటువంటి యూరియా కొరత లేదని, రైతులు అవసరం మేరకు యూరియా తీసుకోవాలని, యూరియా బదులు ద్రవ రూపంలో ఉన్నటువంటి నాన్ యూరియా పిచికారి చేయాలని రైతులను కోరారు.

# కస్తూర్బా గాంధీ విద్యాలయంను సందర్శించిన మాజీ ఎమ్మెల్యే గండ్ర

**-అస్వస్థతకు గురైన వారి యొక్క ఆరోగ్య పరిస్థితులపై ఆరా.**

**-ఇంతటి నిర్లక్ష్యానికి కారణమైన ప్రిన్సిపాల్ పై చర్యలు తీసుకోవాలని డిమాండ్.**

**-నాణ్యత లేని కూరగాయలు, ఫుడ్ తో విద్యార్థుల ప్రాణాలతో చెలగాటం.**

**-మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి.**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి,ఆగస్ట్, 5



జయశంకర్ భూపాలపల్లి జిల్లా, మొగుళ్ళపల్లి మండలం, కొరికిశాల గ్రామంలోని కస్తూర్భా గాంధీ విద్యాలయం లో పురుగుల అన్నం తిని వాంతులు, వీరేచనాలు, కడుపునొప్పితో దాదాపు 31 మంది విద్యార్థులు అస్వస్థతకు గురైన్నారు. విషయం తెలుసుకున్న భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి. నేడు బిఆర్ఎస్ నాయకులతో కలిసి కస్తూర్భా గాంధీ విద్యాలయంను సందర్శించి, విద్యార్థుల సమస్యను అడిగి తెలుసుకున్నారు. ఏదైనా సమస్య ఉంటే నాకు ఫోన్ ద్వారా సమాచారం ఇవ్వండి అని తన ఫోన్ నెంబర్ ఇచ్చారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే గండ్ర మాట్లాడుతూ... విద్యార్థులు తినే ఆహారాన్ని విషంగా మార్చేస్తున్నారు. కస్తూర్భా గాంధీ కళాశాలలో కలుషితమైన ఆహారం తిని 31 మంది విద్యార్థులు అస్వస్థతకు గురైన్నారు. ఈ సంఘటన ఉదయమే జరిగింది. కానీ ఈ విషయం బయటకు రాకుండా చాలా జాగ్రత్తలు తీసుకున్నప్పటికి విద్యార్థుల పరిస్థితి విషమించటంతో మొగుళ్ళపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, చిట్యాల సామాజిక ఆరోగ్య కేంద్రాలకు తరలించి వారికీ చికిత్స అందించడం జరిగింది. నేను గత శుక్రవారం రోజున ఇదే కస్తూర్భా స్కూల్ సందర్శించడం జరిగింది. ఆ రోజు కుళ్ళిపోయిన కూరగాయలు, సొరకాయలు ఇవన్నీ కూడా బాగాలేవు వాళ్లకు మెనూ ప్రకారం పెట్టాల్సినటువంటి కూడా ఫుడ్ పెట్టడం లేదు, పప్పు ఒక చెంచా,ఉల్లిగడ్డ పులుసు చేసి పెట్టడం జరిగింది. చాలామంది విద్యార్థులు చాలా తక్కువ కూర తక్కువ కలుపుకుని తింటా ఉన్నారు. కొంచెం ఎక్కువ వీళ్లకు క్వాంటిటీ ఇవ్వమని కూడా చెప్పడం జరిగింది.ఆ రోజు మండలానికి సంబంధించినటువంటి ఇరిగేషన్ ఏఈ ఈ స్కూల్ కి స్పెషల్ ఆఫీసర్ గా ఇక్కడకు రావడం జరిగింది, వారికీ కూడా విషయం చెప్పడం జరిగింది. ఆయన కూడా విద్యార్థులను కలిసి ఇక్కడ జరుగుతున్నటువంటి అన్ని విషయాలను తెలుసుకొని, పై అధికారుల దృష్టికి తీసుకెళ్లి, విద్యావ్యవస్థ సక్రమంగా నడిచేలా మీరు స్పెషలాఫీసర్ దృష్టి పెట్టాలి. రాష్ట్ర ప్రభుత్వం మరి ఇంత నిర్లక్ష్యంగా ఉందనడానికి నిన్నొక్కటే రోజు మూడు స్కూల్లో జరిగిన ఫుడ్ పాయిజన్ సంఘటనలు. మొన్నటి రోజున విద్యార్థులు రోడ్డెక్కి నడుచుకుంటూ పోయి కలెక్టర్ కార్యాలయం పోయి తమ సమస్యలు చెప్పుకునే స్థితిని చూస్తే మరి ప్రభుత్వానికి పూర్తిగా నిర్లక్ష్య ధోరణి కనపడతా ఉన్నది. మేము కూడా బాధ్యత కలిగినటువంటి ప్రతిపక్ష పార్టీగా ఈ విద్యార్థుల సమస్యలను ప్రభుత్వానికి తెలిసేలా ఎక్స్పోజ్ చేసి ప్రభుత్వాన్ని అలర్ట్ చేయడం కొరకు కార్యక్రమాన్ని మేము చేస్తే ఇక్కడ ఉండేటువంటి నాయకులు మేము కమిట్మెంట్ తో చేస్తా ఉంటే మాపై విమర్శలు చేస్తున్నారు. నేను రాకుండా మీరు ఈ సమస్యలు రాకుండా చూసుకుంటే మిమ్మల్ని ప్రజలు అభినందిస్తారు. ఈ రోజు విమర్శలు చేయడం వల్ల సమస్య నుంచి తప్పించుకోలేరని, ఈరోజు మీకు అర్థమైంది. కాబట్టి ఇప్పటికైనా ఈ జిల్లాలో ఉండేటువంటి విద్యా వ్యవస్థ అదే విధంగా హెల్త్ డిపార్ట్మెంట్ రెండు కూడా నిర్లక్ష్య ధోరణి లో ఉన్నాయి. మరీ జిల్లా జనరల్ అసుపత్రిలోని కింది స్టాప్ అంతా కూడా మరి రాజకీయ ప్రమేయం తోటి నియమించబడ్డాయి. కాబట్టి అక్కడ ఎవరు కూడా సరిగా కో ఆపరేట్ చేయడం లేదు ఇక్కడ వంట వండే వాళ్ళలో ఏదో నిర్లక్ష్యం ఉందని చెప్పి మరి ఇక్కడ ప్రిన్సిపాల్ తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారు. కాబట్టి వెంటనే ప్రిన్సిపాల్ సస్పెండ్ చేసి భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునఃరావృత్తి కాకుండా చూడాల్సిన బాధ్యత జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకోమని డిమాండ్ చేస్తున్నాం. విద్యార్థుల యొక్క తల్లిదండ్రులకు కూడా ఇక్కడ జరుగుతున్నట్టువంటి పరిణామాలను మీ పిల్లలు ఉన్నారు కాబట్టి వారి ద్వారా తెలుసుకుని మీరు ఇక్కడ మా దృష్టికి తీసుకురావాలని, ఎందుకంటే పిల్లలు చెప్పడానికి భయపడతా ఉన్నారు. ఎందుకంటే ఇక్కడ మేము ఉంటాము, మాకు ఎలాంటి పనిష్మెంట్స్ ఉంటాయో అని భయపడుతున్నారు. కాబట్టి మీరే పిల్లలు నుంచి సమాచారం సేకరించి మా దృష్టి తీసుకెళ్తే తప్పకుండా వీటిని భవిష్యత్తులో ఇలాంటివి జరగకుండా తెలియజేస్తూ. ఇప్పటికైనా స్పెషల్ కమిటీ నియమించి కనీసం వారంలో ఒకరోజు సర్ప్రైజ్ విజిట్ చేసి ఫుడ్ క్వాలిటీ ఎట్లుంది, ఎంత క్వాంటిటీ ఇస్తా ఉన్నారు, ఎడ్యుకేషన్ ఎట్లా ఉన్నది అనే విషయాలపై దృష్టి పెట్టాలని ఈ సందర్భంగా కోరారు. మాజీ ఎమ్మెల్యే తో పాటు బి ఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పి ఓ డబ్ల్యు మహిళా నాయకురాలు మంజులను పరామర్శించిన

**-సిపిఐ ఎం ఎల్ న్యూ డెమోక్రసీ చంద్రన్న వర్గం నాయకులు**

కొత్తగూడెం ఆర్ సి ఆగస్టు 5 (తెలంగాణ పత్రిక )



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. తెలంగాణ విద్యార్థి ఉద్యమ నాయకురాలు పిఓడబ్ల్యూ మహిళా సంఘం నాయకురాలు జాడి మంజుల అనారోగ్య పరిస్థితి తెలుసుకొని వచ్చి పరామర్శించిన సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ చంద్రన్న వర్గం నాయకులు. గత కొంతకాలంగా గుండె, కాలేయ ఊపిరితిత్తుల సంబంధిత వ్యాధితో బాధపడుతూ ఇటీవల కాలంలో హైదరాబాద్ మహావీర్ హాస్పిటల్ నందు వైద్యం చేయించుకుని ఇంటి వచ్చిన తర్వాత విషయం తెలుసుకొనీ జాడి మంజులను కలిసి ఆమె ఆరోగ్య పరిస్థితి తెలుసుకుని, పార్టీ నాయకులు కూడా పట్టించుకోని పాపాన లేదని, ఉన్న ఒక్క మహిళ నాయకురాల్ని కాపాడలేని పరిస్థితిలో నాయకులు ఉన్నారా, ఆవేదన వ్యక్తం చేశారు. పి డి ఎస్ యు విద్యార్థి కార్యక్రమాల్లో నైతేంది, పిఓడబ్ల్యూ కార్యక్రమల్లో అయితేనేమి చురుకుగా పాల్గొంటూ తనదైన ముద్ర వేసుకుందని గుర్తు చేశారు. ఎలా ఉన్నా మనిషి ఎలా అయిందో అని భావోద్వేగానికి గురైనారు. ఇకనైనా అభిమానించే నాయకులు, పార్టీ పెద్దలు, అందరూ మంజుల కి అండగా ఉండాలనీ అన్నారు. జాడి మంజుల ఎన్నో ప్రగతిశీల ఉద్యమాలు చేసిందని, ఇలాంటి పరిస్థితి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. మా తరపున కొంత ఆర్థిక సహాయం అందించడం జరిగింది. వారి వెంట పిఓడబ్ల్యూ జిల్లా నాయకులు సుగుణ, ఉమా, పద్మ, ఐ ఎఫ్ టి యు నాయకులు మల్లయ్య, కిషన్,పిఓఎల్ నాయకులు బానోత్ రాజేష్ తదితరులు ఉన్నారు.

## భీమా చేసుకొని కుటుంబాలకు బాసటగా నిలవండి

**-మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్..**

జమ్మికుంట ఆగస్టు 05 (తెలంగాణ పత్రిక)



జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని వీధి వ్యాపారులు విధిగా ప్రమాద భీమా చేసుకొని మీ కుటుంబాలకు బాసటగా నిలవాలని కమిషనర్ మహమ్మద్ అయాజ్ తెలిపారు. మంగళవారం జమ్మికుంట పట్టణంలో వీధి వ్యాపారులకు ఏర్పాటు చేసిన సమావేశంలో కమిషనర్ మహమ్మద్ అయాజ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కమిషనర్ మహమ్మద్ అయాజ్ మాట్లాడుతూ వీధి వ్యాపారులు ఆర్థిక ఎదగాలని, వారి కష్టమే వారిని ఆర్థికంగా ముందుకు తీసుకెల్తుందన్నారు. ఇప్పటి వరకు విధి వ్యాపారులు 10వేలు, 20వేలు, 50 వేలు లోన్ తీసుకుని చెల్లిస్తున్నారు. అదే మాదిరిగా సి ఐ జి (కామన్ ఇన్ ట్రేస్ట్ గ్రూప్) లుగా 5 నుండి 20 మంది గా ఏర్పడి, ఒకే వృత్తి వారిని గుర్తించి వారికి 5లక్షల వరకు లోన్ ఇప్పియవచ్చు అని ఆయన వారికి వివరించారు. వీధి వ్యాపారులకు అందరికి ఐడి కార్డులు ఉండాలని, ఐడి కార్డు లేని వారు తీసుకోవాలని వారు సూచించారు. ఐడి కార్డు ఉన్న ప్రతి ఒక్కరు భీమా తప్పని సరిగా చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఈ శ్రీకాంత్, సిబ్బంది ,సీ ఎల్ అర్పిలు జ్యోతి, మంజుల లతో పాటు వీధి వ్యాపారులు సలీం, శ్రీను, రాములు, భద్రయ్య, సునీల్ శెట్టి, రమాదేవి, సరోజనలతో పలువురు పాల్గొన్నారు.

## రక్షా బంధన్ వేడుకల్లోబ్రహ్మకుమారి ఆశీర్వాదం తీసుకున్న సీనియర్ బిజెపి నేత ఏనుగుల తిరుపతి

సికింద్రాబాద్/కంటోన్మెంట్ఆగస్ట్05 తెలంగాణ పత్రిక :



ఓం శాంతి,బ్రహ్మకుమారి ఆర్గనైజేషన్ సోదరీమణుల ఆహ్వానం మేరకు ఓల్డ్ బోయిన్ పల్లి మల్లికార్జున కాలనీ లోగల శ్రీ బ్రహ్మకుమారి సమాజ్ కేంద్రంలో ఏర్పాటు చేసిన రక్షా బంధన్ వేడుకల్లో ఏనుగుల తిరుపతి పాల్గొని బ్రహ్మకుమారి మాత సోదరీమణుల ఆశీర్వాదం తీసుకున్నారు. ఈసందర్భంగా బిజెపి సీనియర్ నేత ఏనుగుల తిరుపతి మాట్లాడుతూ అన్నింటి కంటే ఆధ్యాత్మిక జ్ఞానం గొప్పదని,మానవ జీవితంలో మానసిక ఒత్తిడి,ఉరుకుల పరుగుల జీవితంలో ఆధ్యాత్మిక చింతన ప్రశాంతమైన జీవితం గడపడానికి దైవ చింతన అవసరమని,ధ్యానం,యోగ పుస్తక పఠనం ద్వారా మనిషి తన జీవితాన్ని సరియైన మార్గంలో దైనందిక జీవితాన్ని గడుపుతూ జీవిత పరమార్థం తెలుసుకునే విధంగా జీవితాన్ని సార్థకం చేసుకోగలరని తెలిపారు.బ్రహ్మకుమారి ఆహ్వానం మేరకు రెగ్యులర్ గా కేంద్రానికి వెళ్లే విధంగా ప్రయత్నిస్తానని తెలిపారు.

## ఐడిబిఐ బ్యాంకు వారి సహకారంతో

**-పాఠశాల కు డెస్క్ బెంచీలు కంప్యూటర్లు వితరణ.**




కామారెడ్డి జిల్లా ఆగస్టు 5 ( తెలంగాణ పత్రిక )

కామారెడ్డి జిల్లా కేంద్రంలో గల ఎస్సీ వాడ ఉన్నత పాఠశాలలో మంగళవారం నాడు పాఠశాల విద్యార్థులకు ఐడిబిఐ బ్యాంక్ కామారెడ్డి శాఖ సి ఎస్ ఆర్ నిధులనుండి డెస్క్ బెంచీలు, కంప్యూటర్ మరియు బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థులకు బల్లలు, ఫ్యాన్లు అందజేసి పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీ రాజు మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల విద్యాభివృద్ధికై కృషిచేస్తున్న ఐడిబిఐ బ్యాంకు సేవలు అభినందనీయమని ప్రశంసించారు. ఐడిబిఐ హైదరాబాద్ రీజనల్ హెడ్ శ్రీ వెంకటేష్ మాట్లాడుతూ, విద్యార్థులు చక్కగా చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి శ్రీ ఎల్లయ్య, ఐడిబిఐ ఏజీఎం శ్రీధర్, స్థానిక ఐడిబిఐ బ్యాంకు మేనేజర్ శ్రీ రాజు, సహాయ మేనేజర్ శ్రీ ప్రవీణ్, స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ రవీందర్, బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ రమణారెడ్డి, రెండు పాఠశాలల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొనరూ.

## ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగానే ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు జరుపుకోవాలి

**-పాల్వంచ సొసైటీ అధ్యక్షులు రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల**

కొత్తగూడెం ఆర్ సి ఆగస్టు 5 (తెలంగాణ పత్రిక )





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. ఇందిరమ్మ గృహాలు మంజూరు అయిన లబ్ధిదారులు ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగానే ఇండ్ల నిర్మాణాలు జరపాలని పాల్వంచ కో-ఆపరేటివ్ సొసైటీ చైర్మన్,రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్,డిసిఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, అన్నారు. మంగళవారం పాల్వంచ మండలం పరిధిలోని జగన్నాథపురంలో, ఇందిరమ్మ గృహాలకు మార్కింగ్ ఇచ్చి పనుల ప్రారంభం సందర్భంగా కొత్వాల, పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గృహాలు 400 చదరపు అడుగుల వైశాల్యం పైన 600 చదరపు అడుగుల వైశాల్యం లోపల నిర్మాణం చేసుకోవాలన్నారు నిర్మాణం జరుపుతున్న వారికి బేస్మెంట్ లెవల్ కు 1లక్ష రూ//, రూఫ్ లెవెల్ 1 లక్ష రూ// స్లాబ్ లెవల్ కు 2 లక్షలు, నిర్మాణం పూర్తి అయిన తరువాత 1 లక్ష రూ// బిల్లు మంజూరు అవుతాయన్నారు. దీనిలో విధిగా మరుగుదొడ్లు నిర్మించాలన్నారు. ఇంటి నిర్మాణానికి 10 ట్రిప్పులు ఇసుకకు కూపన్లు ఉచితంగా ఇస్తారన్నారు. జగన్నాథపురం పంచాయతీకి 29 గృహాలు, మంజూరు అయ్యాయని లబ్ధిదారులు త్వరితగతిన ఇంటి నిర్మాణాలు పూర్తి చేసుకోవాలని,కొత్వాల,అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో విజయభాస్కర్ రెడ్డి, పంచాయతీ సెక్రెటరీ మండల పంచాయతీ అధికారి వై చెన్నకేశ్వర రావు, హౌసింగ్ ఏఈ సిహెచ్ రమేష్, బాబు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న ఆర్టీఏ మెంబర్ బాదర్ల జోషి కుమార్, మాజీ జడ్పిటిసి మాలోతు నందా నాయక్ కాంగ్రెస్ నాయకులు కొండం పుల్లయ్య, బానోత్ బాలాజీ, బానోత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయు లు ఉద్యోగులకు పి ఆర్ సి ను వెంటనే ప్రకటించాలి

**-పెండింగ్ బిల్లులను చెల్లించాలి**

**-యు.ఎస్.పి.సి రాష్ట్ర స్టీరింగ్ కమిటీ సభ్యులు సిహెచ్ అనిల్ కుమార్**

కామారెడ్డి ,ఆగస్టు 5,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)




ఉపాధ్యాయ సంఘాల పోరాటకమిటీ యూఎస్పిసి కామారెడ్డి జిల్లాస్థాయి ధర్నా లో పాల్గొన్న అనిల్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వము విద్యారంగా పరిరక్షణ ద్యేయంగా ప్రభుత్వం పని చేయక పోవడం, ప్రభుత్వాలు మారిన విద్యా,ఉపాధ్యాయుల పరిస్థితులు మరకపోవడం బాధాకరమని ధర్నా కార్యక్రమంలో భాగంగా పాల్గొన్న రాష్ట్ర రాష్ట్ర కమిటీ స్టీరింగ్ కమిటీ సభ్యులు( టిపిటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు) చకినాల అనిల్ కుమార్ అన్నారు. ధర్నా శిబిరాన్ని ప్రారంభిస్తూ ప్రభుత్వ పాఠశాలల పట్ల విద్యారంగం పట్ల ఉపాధ్యాయుల పట్ల సమస్యలు పరిష్కారానికి కృషి చేయకపోవడం పట్ల ప్రభుత్వం అవలంబిస్తున్న విద్యా వ్యతిరేక వైఖరిని ఖండిస్తున్నామని అనిల్ కుమార్ అన్నారు .2023 నాటికి పిఆర్సి గడువు ముగిసినా ప్రకటించి రెండు సంవత్సరాలు అవుతున్న ప్రభుత్వం పిఆర్సి అమలుకు ముందుకు రాకపోవడం బాధ్యతరాహిత్యం అని అన్నారు .ఉద్యోగ విరమణ చేసిన వారికి రిటైర్మెంట్ బెనిఫిట్స్ చెల్లించకపోవడం బాధాకరమని అన్నారు. నియమించాలని కోరారు కేవల్ పదోన్నతులలో సీనియార్టీ పద్ధతిలో ఉపాధ్యాయులను 40 శాతం కోటాను పునరుద్ధరించాలని అంటూ ఇవి వ్యక్తిగత డిమాండ్లు కావని విద్యారంగా సమస్య లేనని వారు అన్నారు ఈ ధర్నా ల జిల్లా స్టీరింగ్ కమిటీ సభ్యులు టీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆకుల బాబు టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు లింగం డి టి ఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎస్ సి ఎస్ టి యు ఎస్ జి హెచ్ ఏ అధ్యక్షులు నరేందర్, తెలంగాణ అంబెడ్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు గంగారాం,బహుజన సంఘాల ఐక్యవేదిక కన్వీనర్ క్యాతం సిద్దరము లు సిపిఎం నాయకులు చంద్ర శేకర్, వెంకట్ గౌడ్, రాష్ట్ర నాయకులు విట్టల్, బీడీఎస్ఎఫ్ రాష్ట్ర నాయకులు ఆజాద్, పెన్షనర్స్ అసోసియేషన్ తదితర సంఘాల పార్టీలు పాల్గొన్నారు సాయిలు, ప్రభాకర్ లక్ష్మి వాసు,వెంకట్ రెడ్డి,నారాయణ విజయరామరాజు రిటైర్డ్ హెచ్ఎం శ్రీనివాస్ రాజలింగం ఎస్ నారాయణ బాలయ్య,నాంపల్లి, మీనా భూషణ్ వినోద్ లక్ష్మయ్య సరోజిని గఫూర్ బాబురావు శ్రీకాంత్తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుడు బాలాజీ పై దాడి అమానుషం

**-తెలంగాణ పిఆర్టియు గూడూరు అధ్యక్షుడు సానబోయిన రవిచంద్ర, ప్రధాన కార్యదర్శి మండల వెంకటేశ్వర్లు**

పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- ఆగస్టు 5. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):-





మహబూబాబాద్ జిల్లా, గూడూరు మండల కేంద్రం పరిధిలోని, సీతానగరం ఆశ్రమ ఉన్నత పాఠశాలలో నిన్న చోటుచేసుకున్న దారుణ సంఘటన పై, తెలంగాణ రాష్ట్ర పి ఆర్ టి యు గూడూరు మండల అధ్యక్షుడు సానబోయిన రవిచంద్ర, ప్రధాన కార్యదర్శి మండల వెంకటేశ్వర్లు తీవ్ర ఆగ్రహం, ఖండన వ్యక్తం చేశారు. వారు మాట్లాడుతూ.. పాఠశాల ఉపాధ్యాయుడు బాలాజీ విద్యార్థుల శిక్షణా క్రమంలో, ఒక విద్యార్థిని సదుద్దేశ్యంతో మందలించడం, ఈ ఘటనను వ్యక్తిగతంగా తీసుకున్న విద్యార్థి తల్లిదండ్రులు, బంధువులు పాఠశాలకు విచ్చేసి, బాలాజీ పై అప్రతిహతంగా దాడి చేసి గాయపరిచారు. గురువు-శిష్య సంబంధం భారతీయ సంస్కృతిలో పవిత్రమైనది. ఉపాధ్యాయులు విద్యార్థుల భవిష్యత్తు నిర్మాణానికి కృషి చేస్తారు. శిక్షణలో భాగంగా చేసిన మార్గనిర్దేశక చర్యలను హింసాత్మకంగా ప్రతిస్పందించడం అమానుషం, ఖండనీయమని అన్నారు. ఈ తరహా చర్యలు పాఠశాల వాతావరణాన్ని భయాందోళనలకు గురిచేసి, విద్యా వ్యవస్థపై సమాజానికి కలిగిన విశ్వాసాన్ని దెబ్బతీస్తాయి. ఈ సంఘటనలో హింసకు పాల్పడిన వారిపై తక్షణమే కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. భవిష్యత్తులో ఉపాధ్యాయుల భద్రతను నిర్ధారించడానికి తగిన రక్షణ చర్యలు అమలు చేయాలని, ప్రభుత్వాన్ని అలాగే సంబంధిత అధికారులను కోరారు. సమాజం ఉపాధ్యాయులను గౌరవించే సాంప్రదాయాన్ని కాపాడే దిశగా కృషి చేయాలి. తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల మధ్య పరస్పర అవగాహన పెంపొందించుకోవాలి. సమస్యలను శాంతియుత పద్ధతిలో పరిష్కరించుకోవడం ద్వారా మాత్రమే విద్యా వ్యవస్థ సజావుగా సాగుతుంది. ఈ ఘటనను తీవ్రంగా ఖండిస్తూ, బాధిత ఉపాధ్యాయుడు బాలాజీకి న్యాయం జరిగే వరకు, తెలంగాణ రాష్ట్ర పి ఆర్ టి యు. సదా మీ వెంటనే ఉంటుందని, పి ఆర్ టి యు. మండల అధ్యక్షుడు ప్రధాన కార్యదర్శి మండల వెంకటేశ్వర్లు తెలియజేశారు.

## 1969 తెలంగాణ ఉద్యమంలో ఆంధ్ర పాలకుల తూటాలకు బలైన తొలి ఉద్యమ కారులు

**-దస్తగిరి, రామ్ చందర్ అమరవీరుల స్తూపం బస్టాండు వద్ద నివాళులర్పించిన తెలంగాణ ఉద్యమ నాయకులు శ్రావణ బోయిన నరసయ్య. కాకెల్లి సైమన్**

ఆగస్టు 5 ( తెలంగాణ పత్రిక )



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. కొత్తగూడెం నియోజకవర్గ పరిధిలోని. బస్టాండ్ ఏరియాలోని అమరవీరుల స్థూపం దగ్గర. ఈరోజు ఆగస్టు. 5. న కాల్పుల్లో మరణించిన రోజును పురస్కరించు కొని 1969 తొలి మలి ఉద్యమ పోరాట సమితి రాష్ట్ర నాయకులు శ్రావణ బోయిన నర్సయ్య ముదిరాజ్ గారి అధ్వర్యంలో స్థూపానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించండం జరిగింది. ఈకార్యక్రమంలో సుబ్బారపు.మదు సుదరావు మాలమహానాడు రాష్ట్ర నాయకులు,కాకెళ్ళి. సైమన్ , సూరం వరప్రసాద్, తాండ్ర సువర్ణ బాబు రవికుమార్, ఇస్మాయిల్ తదితరులు పాల్గొని నివాళులర్పించారు.

## బడికి దారేది? అంటున్న బడి పిల్లలు!

వాంకిడి ఆగస్టు 5ఈ (తెలంగాణ పత్రిక):-



వాంకిడి మండలంలోని తేజపూర్ ప్రాథమిక పాఠశాలకు సరైన రోడ్డు సౌకర్యం లేక పాఠశాల విద్యార్థులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారని జిల్లా సిపిఎం కార్యదర్శి వర్గ సభ్యులు ప్రభుత్వ అధికారుల పై దుర్గం దినకర్ మండి పడ్డారు. మండలంలో గత వారం రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు బడి ప్రాంగణం మొత్తం బురద మయంగా మారింది అని, విద్యార్థులకు నిలబడ డానికి,నడవ డానికి కూడా చోటు లేదు అని, ఈ విధంగా దారి ఉంటే విద్యార్థులు ఎలా బడికి వెళ్తారని?, అధికారులు చూసి చూడనట్టు వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు . ప్రభుత్వం పాఠశాల అభివృద్ధి కోసం కేటాయించిన నిధుల నుంచి విద్యార్థులకు రోడ్డు సౌకర్యాన్ని కల్పించాలని మండల మరియు జిల్లా సంబంధిత అధికారులను ఆయన డిమాండ్ చేశారు.

## వ్యాధి నిరోధక శక్తిని పెంచేవి తల్లిపాలే

తెలంగాణ పత్రిక,మిర్యాలగూడ ఆగస్టు 05 :



తల్లిపాల వారోత్సవాలలో భాగంగా మిర్యాలగూడ అర్బన్ ప్రాజెక్ట్ పరిధిలోగల ఇస్లాంపుర సెక్టార్ నందు గల రెడ్డి కాలనీ,హన్మాన్ పేట అంగన్వాడి కేంద్రాలలో సిడిపిఓ మమతా ఆదేశాల మేరకు తల్లిపాల వారోత్సవాలు మంగళవారం నిర్వహించడం జరిగింది. అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి సూపర్వైజర్ నాగమణి మాట్లాడుతూ పుట్టిన పిల్లలకు తల్లికి మొదటగా వచ్చే మురుపాలను బిడ్డకు గంటలోపు పట్టించాలని ఆ యొక్క మురుపాలలో కొలెస్ట్రాల్ ఉంటుందని ఆ యొక్క పాలు త్రాగించడం వలన ఆ యొక్క బిడ్డకు రోగనిరోధక శక్తి మెరుగుపడుతుందని ఆ యొక్క పాలు మొదటి టీకా తో సమానం అని అలాగే బిడ్డకు ఆరు నెలలు వచ్చేంతవరకు తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని ఎటువంటి ద్రవ పదార్థాలు ఇవ్వకూడదన్నారు. ఆరునెల నిండిన తర్వాత బిడ్డకు తల్లిపాలు కొనసాగిస్తూ అనుబంధ ఆహారం మొదలు పెట్టాలని వివరించారు తదుపరి గర్భిణి స్త్రీ గృహాలను సందర్శించి గర్భిణీ తీసుకుని జాగ్రత్తలు తీసుకునే ఆహారపు పదార్థాలు గురించి తెలియజేస్తూ పుట్టిన బిడ్డకు పాలు ఎలా పట్టాలి ఎప్పుడు ఎప్పుడు పట్టాలి అనే విషయాలని క్లుప్తంగా వివరించడం జరిగింది ఆపై 6నెలల పాపకు అన్నప్రాసన ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ సంధ్య రమాదేవి,పిల్లలు తల్లులు గర్భిణీ స్త్రీలు బాలింతలు పాల్గొన్నారు.

## కాళేశ్వరంపై పవర్ పాయింట్ ప్రజంటేషన్ ను తిలకించిన నేతలు

కామారెడ్డి, ఆగస్టు 5,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న తప్పుడు ప్రచారంపై మంగళవారం బీఆర్ఎస్ ఆధ్వర్యంలో తెలంగాణ భవన్లో పవర్ పాయింట్ ప్రజంటేషన్ నిర్వహించారు. మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్?రావు పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు. ఈ ప్రజంటేషన్ను తిలకించేందుకు కామారెడ్డి జిల్లా కేంద్రంలోని మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ నివాసంలో ప్రత్యేక ఎల్ఈడీ స్క్రీన్ ఏర్పాటు చేశారు. జిల్లా మాజీ ఎమ్మెల్యేలు గంప గోవర్ధన్, జాజాల సురేందర్ , హన్మంత్ షిండే , బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు ముజీబొద్దీన్ ఈ కార్యక్రమాన్ని వీక్షించారు. కార్యక్రమంలో బాన్సువాడ మున్సిపల్ మాజీ వైస్ ఛైర్మన్ జుబేద్, జిల్లా నాయకులు పాల్గొన్నారు.

## కొత్తగూడెంలో ప్రైవేటు ఆసుపత్రుల్లో అధిక ఫీజులు కన్సల్టెన్సీ ఫీజులు తగ్గించాలి

**-జిల్లా వైద్యాధికారి డాక్టర్ జయలక్ష్మి ని కలసి వినతి పత్రం అందజేసిన**

**-తెలంగాణ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గుండా రమేష్ మాదిగ.**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, కలెక్టరేట్ :-



కలెక్టర్ కార్యాలయంలో జిల్లా వైద్య అధికారి డాక్టర్ జయలక్ష్మి,కి కొత్తగూడెంలో ప్రైవేటు ఆసుపత్రుల్లో అధిక ఫీజులు మరియు కన్సల్టెన్సీ ఫీజులు, మెడికల్ ల్యాబ్ లలో అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని తక్షణమే ప్రైవేటు ఆసుపత్రులపై మెడికల్ ల్యాబ్ లపై చర్యలు తీసుకొని ప్రజలకు న్యాయం జరిగే విధంగా చూడాలని. ప్రభుత్వ ఆసుపత్రులలో పనిచేస్తున్న వైద్యులు ప్రైవేటు ఆసుపత్రులు పెట్టుకుని వారి సమయాన్ని ప్రైవేటు ఆసుపత్రులకే ఎక్కువ సమయం కేటాయిస్తున్నారని ప్రజలకు అందుబాటులో ఉండడం లేదని. జిల్లా వైద్యాధికారి,కి వినతిపత్రం అందజేయడం జరిగింది. జిల్లా వైద్య అధికారి డాక్టర్ జయలక్ష్మి, స్పందించి వెంటనే చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మాదిగ యువసేన ( టీఎంవైఎస్ )రాష్ట్ర ఉపాధ్యక్షులు మాతంగి సంతోష్ మాదిగ, తెలంగాణ ఎమ్మార్పీఎస్, నాయకులు బొల్లా జయవర్ధన్, సాగర్, తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ కార్డుల పంపిణీ ద్వారా పేదల అభ్యున్నతే లక్ష్యం

-తాగునీటి సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు

-ఇతర రాష్ట్రాలతో పోలిస్తే తెలంగాణలో పరిశ్రమలు వేగంగా అభివృద్ధి చెందుతున్నాయి

-మంత్రి శ్రీధర్ బాబు



రంగారెడ్డి, ఆగస్టు 05 తెలంగాణ పత్రిక):

తెలంగాణ ప్రభుత్వ విధానాల వల్ల హైదరాబాద్ నగరానికి తాగునీటి సమస్య ఉండకుండా చేశామని, గోదావరి నీటిని తీసుకురావడానికి కూడా ప్రణాళికలు రూపొందిస్తున్నామని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు.మహేశ్వరం నియోజకవర్గంలోని బాలాపూర్ మండలంలోని మల్లాపూర్‌లోని వైఏఆర్ గార్డెన్స్‌లో నిర్వహించిన నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మంత్రి మాట్లాడుతూ"ప్రతి అర్హ కుటుంబానికి నెలకు సగటున రూ.1,200 విలువైన ఉచిత బియ్యం అందించడం ద్వారా పేదల ఆకలి తీర్చడమే మా లక్ష్యం. రాష్ట్ర వ్యాప్తంగా రూ.61 కోట్ల 15 లక్షల వ్యయంతో ప్రభుత్వం రేషన్ కార్డులు అందిస్తోంది" అని చెప్పారు. పెరుగుతున్న పరిశ్రమలు,ఉద్యోగాల పెరుగుదల "తెలంగాణలో పరిశ్రమలు వేగంగా పెరుగుతున్నాయి. కొత్త పరిశ్రమల ద్వారా యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడమే మా ముఖ్య ధ్యేయం. ఇప్పటివరకు 65,000 మందికి ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చిన ఘనత కూడా మా ప్రభుత్వానిదే" అని మంత్రి స్పష్టం చేశారు.కుటుంబాభివృద్ధికి మహిళలకు తోడుగా..ఈ సందర్భంగా ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి మాట్లాడుతూ 'రేషన్ కార్డుల పంపిణీ నిరంతర ప్రక్రియ. అర్హులైన ప్రతి ఒక్కరికీ కార్డులు అందిస్తాం. ఇందిర మహిళా శక్తి పథకం ద్వారా వడ్డీ లేని రుణాలు, వ్యాపార శిక్షణలతో మహిళలకు ఆర్థికంగా భద్రత కల్పిస్తున్నాం" అని అన్నారు. లబ్ధిదారులతో సహపంక్తి భోజనం అనంతరం మంత్రి శ్రీధర్ బాబు, స్థానిక నేతలు, అధికారులు కలిసి లబ్ధిదారులకు కార్డులు అందించి వారితో సహపంక్తి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ చంద్రారెడ్డి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి, TUFIDC చైర్మన్ చల్లా నరసింహారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ యాదయ్య, కందుకూరు RDO రాజేశ్వర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## లబ్ధిదారుల ఎంపిక కోసం గ్రామ సభ



మఠంపల్లి, ఆగస్టు 5(తెలంగాణ పత్రిక)

మఠంపల్లి మండల పరిధిలో గల ఉమ్మడి చెన్నాయి పాలెం గ్రామ పంచాయతీ పరిధిలో ప్రధానమంత్రి జన జాతీయ ఉన్నత గ్రామ అభియాన్ పథకం కింద గిరిజన పోడు భూము రైతులకు సబ్సిడీ కింద గొర్రెలు మేకలు గుడ్ల పౌల్ట్రీలు పందుల పెంపకం కొరకు ఉమ్మడి గ్రామపంచాయతీలో మంగళవారం గ్రామసభ నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ఉమ్మడి గ్రామపంచాయతీకి సంబంధించిన పోడు భూమి పట్టే దారు రైతులు, పశు వైద్య అధికారి డాక్టర్ గుగులోతు శ్రావణి,ఫారెస్ట్ సెక్షన్ఆఫీసర్ గోవర్ధన్,కార్యదర్శి నాగరాజు, పశుగణ సహాయకులు రమాకాంత్, నియోజకవర్గ సేవాలాల్ అధ్యక్షులు బానోతు తులసి రామ్ నాయక్, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీనివాస్ నాయక్,మాలోతు మగత నాయక్,బజ్జు నాయక్,రవీందర్,మాంగు నాదం, రాజు నాయక్,మాలోతుసక్రు నాయక్,గ్రామపంచాయతీ బిల్ కలెక్టర్ దావీదు మొదలైన వారు పాల్గొన్నారు.

## శిక్షణ తరగతులను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

ఎల్లారెడ్డి, ఆగస్టు5(తెలంగాణ పత్రిక):



భారతీయ కిసాన్ సంఘ్ ఆధ్వర్యంలో చేపడుతున్న శిక్షణ తరగతులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని భారతీయ కిసాన్ సంఘ్ జిల్లా అధ్యక్షుడు పైడి విఠల్ తెలిపారు.మంగళవారం సదాశివనగర్ మండల కేంద్రంలో మండల అధ్యక్షుడు కొప్పుల నర్సారెడ్డి అధ్యక్షతన సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ...భారతీయ కిసాన్ సంఘ్ ఆధ్వర్యంలో ఆగష్టు 13న శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నామని,దీనికి రైతులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు నాగేశ్వరరావు,జోనల్ అధ్యక్షులు వెంకట్ రెడ్డి,కార్యదర్శి నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఎన్నికలు జరుగు విధానం పై అవగాహన సదస్సు

జమ్మికుంట ఆగస్టు 05 (తెలంగాణ పత్రిక)



జమ్మికుంట మున్సిపల్ పరిధికి చెందిన ప్రభుత్వ బాలికల మైనారిటీ పాఠశాలలో మంగళవారం రోజున, ఎన్నికలు, జరుగు విధానం వాటిపై అవగాహన సదస్సును నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో బాలికలు పెద్ద మొత్తంలో పాల్గొన్నారు. వీరికి ఉపాధ్యాయురాల్లు ఎన్నికలు జరుగు విధానాన్ని వాటిపై అవగాహనను విద్యార్థులకు నేర్పించారు.ఎన్నికలలో ఎలా పాల్గొంటారు, ఎవరెవరు ఏ పాత్ర వహిస్తారు, అని విద్యార్థులకు ఉపాధ్యాయురాల్లు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. దీని ద్వారా విద్యార్థులకు ఎన్నికల గురించి పూర్తిగా అవగాహన వస్తుందని ఈ కార్యక్రమాన్ని ప్రతి ఏటా పాఠశాలలో విద్యార్థినిలకు విధిగా నేర్పిస్తామని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నదియా ఫర్నాజ్, విలేకరుల సమావేశంలో తెలిపారు.ఈ కార్యక్రమంలో విద్యార్థినిలు,ఉపాధ్యాయురాల్లు పాల్గొన్నారు.

# కొత్తగూడెంలో కోలాహలంగా అభివృద్ధి పనుల జాతర

-ఒక్కరోజే రూ.665.81కోట్ల పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సావాలు

-ఆదర్శ నియోజకవర్గాల నిలిపేందుకు అనునిత్యం తపిస్తున్నా

-రహదారులు, ప్రజలకు మౌలిక వసతులు కల్పించేవరకు విశ్రమించను

-అభివృద్ధి పనుల నాణ్యతాలోపం, జాప్యాన్ని సహించబోను

-పనులు త్వరితగతిన పూర్తిచేయించే బాధ్యత అధికారులకే

-కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు

కొత్తగూడెం ఆర్ సి ఆగస్టు 5 (తెలంగాణ పత్రిక )



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. కొత్తగూడెం నియోజకవర్గ పరిధిలో అభివృద్ధి పనుల శంకుస్థాపనలు, ప్రారంభోత్సవ కార్యక్రమాలు జాతరను తలపించాయి. మూడు మండలాల పరిధిలో ఎన్ఆర్ఈజిఎస్, సిఆర్ఆర్, ఎస్సిపి, డిఎంఎఫ్టి, వివిధ సంస్థల సిఎస్ఆర్ నిధులు రూ.665.31కోట్లు మంజూరు కాగా ఈ నిధులతో పూర్తయిన పనులకు కొత్తగూడెం శాసనసభసభ్యులు కూనంనేని సాంబశివరావు, సోమవారం ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు నిర్వహించారు. కొత్తగూడెం పట్టణంలో జెన్కో సిఆర్ఆర్ నిధులు రూ.కోటితో నిర్మించనున్న బిసి బాలికల భవన సముదాయాల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటైన సభల్లో కూనంనేని మాట్లాడుతూ ఒక్కరోజే 103 పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు జరిగాయని, లక్ష్మీదేవిపల్లి మండల పరిధిలోని సాటివారిగూడెం, చాతకొండ, హమాలీ కాలనీ, సంజయ్ నగర్, అశోక్ నగర్ పంచాయతీల్లో రూ.414.5కోట్లు, చుంచుపల్లి మండలంలో రూ.64లక్షలు, సుజాతనగర్ మండలంలో రూ.87.37లక్షలతో సిసి రోడ్లు, డ్రైన్లు, కమ్యూనిటీ హాళ్లు, ప్రభుత్వ భవనాలు, వాటర్ ట్యాంకుల ప్రారంభోత్సావాలు, శంకుస్థాపనలు చేశామని తెలిపారు. రాష్ట్రంలోనే కొత్తగూడెం నియోజకవర్గాన్ని అభివృద్ధిలో ఆదర్శంగా నిలిపేందుకు తపిస్తున్నాని, ప్రజలకు మౌలిక వసతులు కల్పించేవరకు విశ్రమించబోనని స్పష్టం చేశారు. గ్రామాలు, బస్తీల్లో అభివృద్ధి నిధుల కేటాయింపులో ఎలాంటి వ్యత్యాసం ఉండబోదని, ప్రాధాన్యతా క్రమంలో నిధులు కేటాయించి అభివృద్ధి చేపడుతున్నామన్నారు. అభివృద్ధి పనుల్లో నాణ్యతా లోపం, జాప్యాన్ని సహించబోనని, దీనికి అధికారులే బాధ్యత వహించాలన్నారు. పనులు నాణ్యతతో, త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని, పూర్తయిన పనుల నిర్వహణ బాధ్యత మున్సిపల్, గ్రామపంచాయతి, ఇతర ప్రభుత్వ శాఖలదేనన్నారు.,ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, గ్రంధాలయ చైర్మన్ వీరబాబు, సొసైటీ చైర్మన్ హన్మంతరావు, కార్పొరేషన్ కమిషనర్ సుజాత, ఈఈ వెంకటేశ్వర్ రావు, బిసి వెల్ఫేర్ ఆఫీసర్ ఇందిర, పంచాయతిరాజ్ డిఈ రామకృష్ణ, ఏఈ శివలాల్, మిషన్ భగీరథ అధికారులు, విద్యుత్ శాఖా, ఐటిసిఏ అధికారులు, వ్యవసాయ శాఖ, నాయకులు చంద్రగిరి శ్రీనివాస్, సలిగంటి శ్రీనివాస్, కంచర్ల జమలయ్య, వాసిరెడ్డి మురళి, యూసుఫ్, ధర్మరాజు, బోయిన విజయ్, సత్యనారాయణాచారి, నేరెళ్ల రమేష్, నేరెళ్ల శ్రీనివాస్, జగన్, నిమ్మగడ్డ వెంకటేశ్వరరావు, మిర్యాల రాము, జనార్దన్ రెడ్డి, పెద్దబాబు, లక్ష్మీపతి, మునిగడప వెంకటేశ్వర్లు, పద్మ, నగేష్, రమేష్, తూముల శ్రీనివాస్, లగడపాటి రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి కార్మికుల న్యాయ హక్కుల పోరాటం

-మణుగూరులో ఏబీకేఎంఎస్ ఆధ్వర్యంలో గేట్ మీటింగ్...

మణుగూరు ఆగస్టు 5, తెలంగాణ పత్రిక.





సింగరేణి కార్మికుల సమస్యల పరిష్కారం, ఉద్యోగ భద్రత మరియు వేతన హక్కుల కోసం అఖిల భారతీయ కౌల్ మైన్స్ కార్మిక సంఘం (ఏబీకేఎంఎస్, బి ఎం ఎస్) ఆధ్వర్యంలో మణుగూరు పీకే వో సి, సిపి 11 లో సోమవారం గేట్ మీటింగ్ నిర్వహించారు. ఈ సమావేశానికి భూక్య కిషన్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ. సింగరేణిలో పనిచేస్తున్న వేలాదిమంది కార్మికుల పట్ల ప్రభుత్వం, మేనేజ్‌మెంట్ నిర్లక్ష్య ధోరణి అవలంబిస్తోందని విమర్శించారు. సీఎంఆర్ఎఫ్ మరియు ఈపీఎఫ్ సమస్యలు నెలలు గడుస్తున్నా పరిష్కారం కరువైందని ఆవేదన వ్యక్తం చేశారు. 136 సంస్థల ఆధారంగా పనిచేస్తున్న కార్మికులకు పూర్తిస్థాయిలో హక్కులు కల్పించాలని డిమాండ్ చేశారు. పి ఎల్ ఆర్, హార్డ్షిప్ అలవెన్స్ తదితర ఆర్థిక ప్రయోజనాలపై స్పష్టమైన విధానంతో ముందుకు రావాలని కోరారు. వారసత్వ నియామకాలపై ప్రభుత్వం, సింగరేణి అధికారుల వైఖరిపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అదేవిధంగా కార్మికుల న్యాయం కోసం అవసరమైతే పోరాట బాట పడతాం. తక్షణమే సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోకపోతే పెద్ద ఉద్యమం తప్పదు" అని ఏబీకేఎంఎస్ నేతలు హెచ్చరించారు. అధికారుల తక్షణ స్పందన అవసరం: ఈ సమావేశం ద్వారా మణుగూరు ఏరియాలో తిరిగి కార్మిక ఉద్యమాలకు మద్దతు పెరుగుతుందని స్పష్టమైంది. ఈ కార్యక్రమంలో ఏ బి కే ఎం ఎస్ రాష్ట్ర కార్యదర్శి పి. మాధవ నాయక్, కార్పొరేట్ సెక్రటరీ ఉట్ల గణేష్, మణుగూరు ఏరియా నాయకులు సత్యనారాయణ, రంజిత్, మహేష్, అజ్మీర వెంకటేశ్వర్లు, సెక్రటరీ నరేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మహత్యలు సమస్యలకు పరిష్కారం కారాదు

-ప్రిన్సిపల్ డా సుధాకర్ గౌడ్

కామారెడ్డి, ఆగస్టు 5,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



సమస్యలు ఎంత పెద్దవైన ఆత్మహత్య పరిష్కారం కాదు అని కామారెడ్డి జిల్లా బిక్కనూరు మండల పరిధిలోని బేసిక్ వద్దగల సౌత్ క్యాంపస్ ప్రిన్సిపల్ డా.సుధాకర్ గౌడ్ అన్నారు. ఆదివారం సౌత్ క్యాంపస్ లో ఆత్మహత్య చేసుకున్న విద్యార్థిని అశ్వినీ మృతికి మంగళవారం క్యాంపస్ లో సంతాప సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్యాంపస్ విద్యార్థులు ఉన్నత విద్య అభ్యసిస్తున్నారని,కొంత పరిపక్వత కలిగిన వారని అన్నారు. అలాంటి విద్యార్థిని ఈ విధంగా ఆత్మహత్య చేసుకోవడం బాధాకరం అన్నారు. అశ్వినీ మరణం ఆమె కుటుంబానికి తీరని లోటు అన్నారు. ఆ కుటుంబానికి ప్రగాఢ సంతాపం తెలిపారు. తెలంగాణ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రో.యాదగిరి రావు,రిజిస్ట్రార్ ప్రో.యాదగిరి గార్లు కూడా విద్యార్థిని మృతికి సంతాపం తెలుపుతూ సందేశం పంపారని ప్రిన్సిపల్ తెలిపారు. విద్యార్థులు తమకు ఎలాంటి సమస్యలున్న తమ దృష్టికి తేవాలన్నారు. సరైన కౌన్సెలింగ్ ఇవ్వడానికి సోషల్ వర్క్ విభాగం ఆధ్వర్యంలో కౌన్సెలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేశామని తెలిపారు. ఏది ఏమైనా ఆత్మహత్య సరికాదని గుర్తు చేశారు.ఇంకా కొన్ని రోజుల్లో అశ్వినీ పీజీ పూర్తి చేసుకొని పోటీ పరీక్షలకు వెళ్లేదని ఆవేదన వ్యక్తం చేశారు. క్షణిక ఆవేశంలో ఇలాంటి నిర్ణయం తీసుకోవడం బాధాకరం అన్నారు. ఎవరూ ఇకముందు ఇలాంటి నిర్ణయాలు తీసుకోవద్దని విద్యార్థులకు విజ్ఞప్తి చేశారు. అన్ని వేళలా విద్యార్థులకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థిని చిత్రపటానికి పూలమాలలు వేసి, కాండిల్ వెలిగించి నివాళు లు అర్పించారు. విద్యార్థిని మృతికి సంతాప సూచకంగా 2 నిమిషాలు మౌనం పాటించారు. విద్యార్థులు,అధ్యాపకులు నివాళులు అర్పించి, తమ సంతాప సందేశాన్ని తెలిపారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డా.రాజేశ్వరి,హాస్టల్ వార్డెన్ లు డా.సునీత,డా.యాలాద్రి ,అధ్యాపకులు డా.మోహన్ బాబు,డా.అంజయ్య,డా.లలిత,డా.హరిత డా.నారాయణ,డా.శర్మ,డా.నర్సయ్య, శ్రీకాంత్,దిలీప్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు

# ఒకేషనల్ గ్రూప్ విద్యార్థులను చులకన చేస్తూ అవమానించిన ప్రభుత్వ జూనియర్ కాలేజ్ ప్రిన్సిపాల్ ని సస్పెండ్ చేయాలి

-బహుజన్ స్టూడెంట్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (బీఎస్ఎఫ్ఐ) చర్ల మండల అధ్యక్షులు కొట్టి నవీన్

చర్ల ఆగస్టు 5(తెలంగాణ పత్రిక)



చర్ల మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీ వద్ద బీఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఒకేషనల్ గ్రూపులో చదివే విద్యార్థులను పనికిమాలిన వాళ్లు అని అవమానించిన చర్ల ప్రభుత్వ జూనియర్ కాలేజ్ ప్రిన్సిపాల్ ని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేసి, విద్యార్థులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా బీఎస్ఎఫ్ఐ చర్ల మండల అధ్యక్షులు కొట్టే నవీన్ మాట్లాడుతూ కాలేజీలోని ఒక విద్యార్థి నీ ఈటీ గ్రూపుకు మార్చమని కోరగా, గ్రూపు మార్చకపోగా, ఆ ఒకేషనల్ గ్రూపులన్నీ పనికిమాలిన గ్రూపులని, ఆ గ్రూపులో చదువుతున్న విద్యార్థులు మెరిట్ స్టూడెంట్స్ కాదని, చదువు రానివారు మాత్రమే ఆ గ్రూపులో చేరతారని, యావరేజ్ స్టూడెంట్స్ మాత్రమే ఆ గ్రూపులో ఉంటారని, ఆ గ్రూపుల వల్ల ఎటువంటి ఉపయోగం లేదని అనడం ఆశ్చర్యకరమని అన్నారు. అవి చెత్త గ్రూపులని కమిషనర్ కూడా మాతో ప్రిన్సిపాల్ తో అంటున్నారని అన్నారు. బాధ్యత గల పోస్టులో ఉండి తన కాలేజీలో ఉన్నటువంటి ఒకేషనల్ కోర్సుని మంచి గ్రూపు కాదని చెప్పడం అత్యంత దుర్మార్గమన్నారు. విద్యార్థులను అదేవిధంగా ఆ గ్రూపుకు పాఠాలు బోధిస్తున్న ఉపాధ్యాయులను కూడా ఘోరంగా అవమానించినట్లేనని మండిపడ్డారు. తక్షణమే ఉన్నతాధికారులు స్పందించి విచారణ జరిపించాలని, సంబంధిత ప్రిన్సిపాల్ పై కఠిన చర్యలు తీసుకొని, విద్యార్థులను ఉపాధ్యాయులను అవమాన భారం నుండి తొలగించాలని డిమాండ్ చేశారు. లేనియెడల కచ్చితంగా ఈ కార్యక్రమాన్ని జిల్లా వ్యాప్తంగా తీసుకెళ్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీఎస్ఎఫ్ఐ మండల ఉపాధ్యక్షులు ఎంఎల్ నారాయణ , బీఎస్ఎఫ్ఐ చర్ల మండలం నాయకులు సంతోష్, రాజేష్ , ప్రతాప్ రెడ్డి, బాలు, జగదీష్, సాయి, సుజిత్, భగత్ సింగ్, ధనుష్ తేజ తదితరులు పాల్గొన్నారు.

# తల్లిపాలు బిడ్డకు అమృతంతో సమానం

-సూపర్వైజర్ పి.రజిని

తెలంగాణ పత్రిక, వేములపల్లి ఆగస్టు 5:



తల్లిపాలు బిడ్డకు అమృతంతో సమానమని సూపర్వైజర్ రజిని అన్నారు. మంగళవారం దామరచర్ల ప్రాజెక్టు పరిధిలోగల వేములపల్లి మండలం ఇటిక్యాల 2 అంగన్వాడి కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బిడ్డ పుట్టిన వెంటనే ముర్రు పాలు పట్టించాలని తల్లిపాల లో కొలెస్ట్రామ్ ఉంటుందని బిడ్డకు తల్లిపాలు రోగ నిరోధక శక్తిని పెంచుతాయని తల్లిపాలలో అన్ని రకాల విటమిన్స్ పోషకవిలువలు ఉంటాయని తప్పనిసరిగా బిడ్డ పుట్టినప్పటినుంచి ఆరు నెలలు నిండే వరకు కేవలం తల్లిపాలు మాత్రమే పట్టించాలని ఏడవ నెల నుండి రెండు సంవత్సరాల వరకు అనుబంధ ఆహారంతో పాటు తల్లిపాలు కొనసాగించాలని అన్ని టీకాలు వేయించాలని తల్లి పాల వలన బిడ్డకు కలిగే ప్రయోజనాల గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ పరిమి రజని, అంగన్వాడీ టీచర్స్ సుభద్ర ,యాదమ్మ, ఆయా జలేంద్ర ,గర్భవతులు, బాలింతలు, పిల్లలు పాల్గొన్నారు.

Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143

# కేసీఆర్ పై కాంగ్రెస్ పార్టీ కుట్రలను సాగనీయం

**-కాళేశ్వరంతో తెలంగాణను పచ్చని మాగాని చేసిన ఘనత కేసీఆర్ ది..**
**-రేవంత్ పాలనలో ఒక్క ప్రాజెక్ట్ కట్టలేదు..తెలంగాణను అభివృద్ధి చేసిందే కేసీఆర్..**
**-కాంగ్రెస్ పాలనలో రాష్ట్రం ఆగం ఆగం..భారాస సీనియర్ నేత రవీందర్ యాదవ్ ధ్వజం..**

రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి నియోజకవర్గం ఆగష్టు 05, (తెలంగాణ పత్రిక)





బీఆర్ఎస్ పై కక్ష్యసాధింపు చర్యలకు కాంగ్రెస్ సర్కార్ దిగిందని భారాస సీనియర్ నేత రవీందర్ యాదవ్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. కుట్ర పూరితంగా కేసీఆర్ ను బద్నాం చేయాలని, అందులో భాగంగానే కాళేశ్వరం పేరిట రాజకీయాలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ తో తెలంగాణను సస్యశ్యామలం చేసిన ఘనత కేసీఆర్ ది అన్నారు. అభివృద్ధి చేయలేక, ప్రాజెక్ట్ లు కట్టలేక కేసీఆర్ పై కాంగ్రెస్ సర్కార్ కాళేశ్వరంపై కమిషన్ రిపోర్ట్ అని చేస్తున్న కుట్రలను సాగనియమన్నారు. కేసీఆర్ తెలంగాణ కోసం అహర్నిషలు పని చేసిన గొప్ప వ్యక్తిగా కొనియాడారు. సాగు నీరు లేక పంటలు ఎండిపోతున్న కాలం నుంచి దేశంలో అత్యధికంగా వరి దిగుబడి వచ్చేస్థాయికి తీసుకువెళ్లినందుకా కేసీఆర్ ను బద్నాం చేసేదని ప్రశ్నించారు. రైతులకు పెట్టుబడి సాయం కింద రైతు బంధు పథకాన్ని తీసుకువచ్చి, అన్నదాతకు అండగా నిలిచారని గుర్తు చేశారు. రైతన్నల సంక్షేమమే ధ్వేయంగా పని చేసిన ఘనత నాటి భారాస సర్కార్ దని వెల్లడించారు. రైతులకు రుణమాఫీ సరిగా చేయలేదని, రైతు బంధు ఎగ్గొట్టారని, అవన్నీ ప్రజలు నిలదీస్తారని తెలిసి, ప్రజల దృష్టి మరల్చే ప్రయత్నాలను కాంగ్రెస్ పార్టీ చేస్తుందని రవీందర్ యాదవ్ వెల్లడించారు. కేసీఆర్ పై చేస్తున్న కుట్రలు మానుకోకపోతే.. కాంగ్రెస్ పార్టీని ప్రజలే గద్దె దించుతారని స్పష్టం చేశారు. రానున్న రోజుల్లో జరిగే ప్రతి ఎన్నికల్లో బంపర్ మెజార్టీలతో భారాస విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు..

# తల్లిపాలు బిడ్డకు అమృతంతో సమానం

**-సూపర్వైజర్ పి.రజిని**



తెలంగాణ పత్రిక, వేములపల్లి ఆగస్టు 5:

తల్లిపాలు బిడ్డకు అమృతంతో సమానమని సూపర్వైజర్ రజిని అన్నారు. మంగళవారం దామరచర్ల ప్రాజెక్టు పరిధిలోగల వేములపల్లి మండలం ఇటిక్యాల 2 అంగన్వాడి కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బిడ్డ పుట్టిన వెంటనే ముర్రు పాలు పట్టించాలని తల్లిపాల లో కొలెస్ట్రామ్ ఉంటుందని బిడ్డకు తల్లిపాలు రోగ నిరోధక శక్తిని పెంచుతాయని తల్లిపాలలో అన్ని రకాల విటమిన్స్ పోషకవిలువలు ఉంటాయని తప్పనిసరిగా బిడ్డ పుట్టినప్పటినుంచి ఆరు నెలలు నిండే వరకు కేవలం తల్లిపాలు మాత్రమే పట్టించాలని ఏడవ నెల నుండి రెండు సంవత్సరాల వరకు అనుబంధ ఆహారంతో పాటు తల్లిపాలు కొనసాగించాలని అన్ని టీకాలు వేయించాలని తల్లి పాల వలన బిడ్డకు కలిగే ప్రయోజనాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ పరిమి రజని, అంగన్వాడీ టీచర్స్ సుభద్ర ,యాదమ్మ, ఆయా జలేంద్ర ,గర్భవతులు, బాలింతలు, పిల్లలు పాల్గొన్నారు.

# అబద్దపు హామీలతో ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్

**-జైపాల్ యాదవ్, దశరథ్ నాయక్ విమర్శలు**
**-బీఆర్ఎస్‌లోకి నాయకుల నూతన చేరికలు**
**-కడ్తాల్‌లో జోష్ పెరిగిన గులాబీ కూటమి**

కడ్తాల్, ఆగస్టు 6 (తెలంగాణ పత్రిక):





తెలంగాణలో అధికారంలోకి రావడమే లక్ష్యంగా అబద్దపు హామీలతో ప్రజలను మోసం చేస్తున్న కాంగ్రెస్ పార్టీ వైఫల్యాన్ని చూసి ప్రజలు తిరిగి బీఆర్ఎస్ వైపు మొగ్గుతున్నారు అని కల్వకుర్తి మాజీ శాసనసభ్యులు జైపాల్ యాదవ్, లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు జర్పుల దశరథ్ నాయక్ మండిపడ్డారు. మంగళవారం కడ్తాల్ మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో పలు పార్టీలకు చెందిన పలువురు సీనియర్ నేతలు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారిని జైపాల్ యాదవ్ గులాబీ కండువా కప్పి స్వాగతించారు. బీఆర్ఎస్ పార్టీలో చేరిన వారు: గుర్క శ్రీకాంత్ యాదవ్, బాలకృష్ణ, మధు, మహేష్, గణేష్, లింగం, సురేష్, రమేష్, మల్లేష్, మధు, శ్రీరాములు, వంశీ, శ్రీకాంత్, ధనంజయ్, ఆంజనేయులు, నాగరాజు, మహేష్ తదితరులు. "ప్రజలు గుణపాఠం చెప్పేందుకు సిద్ధం" ఈ సందర్భంగా జైపాల్ యాదవ్ మాట్లాడుతూ "అచరణీయ హామీలతో ప్రజలను మోసం చేస్తున్న కాంగ్రెస్ పార్టీ డైవర్షన్ పాలిటిక్స్ నడుపుతోంది. గతంలో బీఆర్ఎస్ అమలు చేసిన పథకాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయి. కానీ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక అవన్నీ తుంగలో తొక్కాయి. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాఠం చెబుతారు" అని అన్నారు. పార్టీలో జోష్, కార్యకర్తల్లో ఉత్సాహం కెసిఆర్ పాలన, అభివృద్ధి పై విశ్వాసంతోనే నాయకులు బీఆర్ఎస్‌లో చేరుతున్నారని, ఇది రాబోయే ఎన్నికల్లో పార్టీ విజయానికి సంకేతమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లక్ష్మీనరసింహారెడ్డి, కృష్ణయ్య, గ్రామ కమిటీ అధ్యక్షుడు రామకృష్ణ, ప్రవీణ్ కుమార్, సుదర్శన్ రెడ్డి, శ్రీశైలం యాదవ్, శివ యాదవ్, నరసింహ, జైపాల్ రెడ్డి, రమేష్, రాములు, వెంకటేష్, శ్రీకాంత్, చరణ్, బిక్షపతి, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు

భద్రాచలం ఆగస్టు 5(తెలంగాణ పత్రిక)



భద్రాచలం మండలంలో తహశీల్దార్ కార్యాలయం నందు నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంకు ముఖ్యఅతిథిగా స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు పాల్గొన్నారు. భద్రాచలం మండల ప్రజలకు నూతనంగా రేషన్ కార్డులు మంజూరైన అర్హులకు తహశీల్దార్ డీ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో మంగళవారం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు చేతుల మీదుగా అందజేసారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం డీటీ రాజులు, ఆర్ఐ నరసింహారావు, మండల నాయకులు, కార్యకర్తలు, మాజీ ప్రజా ప్రతినిధులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# వివాహానికి ఎమ్మెల్యే, ఎమ్మెల్సీకి ఆహ్వానం

**-పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డితో మర్యాదపూర్వకంగా సమావేశమైన శంకర్, నవీన్ రెడ్డి**





షాద్‌నగర్, ఆగస్టు 6 (తెలంగాణ పత్రిక):

బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, షాద్‌నగర్ నాయకుడు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి తన సోదరుడి కుమార్తె వివాహానికి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డిలను మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వానించారు. ఈ సందర్భంగా శుభలగ్న పత్రికను ఎమ్మెల్యే శంకర్, ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి లకు వేర్వేరుగా అందజేశారు. వివాహ మహోత్సవానికి హాజరై వధూవరులను ఆశీర్వదించాలని కోరారు.

## పాల్వంచలో వారాహి జనరల్ స్టోర్స్ ప్రారంభోత్సవం లో పాల్గొన్న రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల

కొత్తగూడెం ఆర్ సి ఆగస్టు 5 (తెలంగాణ పత్రిక )





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. పాల్వంచ మార్కెట్ ఏరియా లో కరూర్ వైశ్య బ్యాంకు ఎదురుగా ముగిది శ్రీనివాస్, కుమారుడు,ముగిది సూర్యతేజ, ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన,వారాహి పూజా సామాగ్రి అండ్ జనరల్ స్టోర్స్, ను ప్రారంభోత్సవం కార్యక్రమంలో రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు,పాల్గొన్నారు. సోమవారం జరిగిన కార్యక్రమంలో,కొత్వాల, నిర్వాహకులకు శుభాకాంక్షలు అభినందనలు తెలిపారు. కస్టమర్లకు నాణ్యమైన సరసమైన ధరలకు వస్తువులు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో కొత్వాలతో పాటు ప్రముఖ వ్యాపారస్తులు ఎన్పి నాయుడు, కాంగ్రెస్ నాయకులు సందు ప్రభాకర్, ముగిది శ్రీనివాస్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు,

## కాళేశ్వరం ప్రాజెక్టుపైన కాంగ్రెస్ పార్టీ కుట్రలను తిప్పి కొట్టాలి

**-మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి**

ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 5 తెలంగాణ పత్రిక



మాజీ మంత్రి హరీష్ రావు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ వీక్షించిన మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి ,చల్లా ధర్మారెడ్డి , నన్నపనేని నరేందర్ జిల్లా పార్టీ నాయకులు....కాళేశ్వరం ప్రాజెక్టు పైన కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న తప్పుడు ప్రచారం పైన మంగళవారం రోజు వరంగల్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఎస్ ఎస్ గార్డెన్ ఊకల్ లో ఏర్పాటుచేసిన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ మాజీ మంత్రి హరీష్ రావు చే నిజ నిజాలు తెలియచేయుటకు ఈ కార్యక్రమాన్నీ ఏర్పాటు చేశారు....కాంగ్రెస్ ప్రభుత్వము కుట్రపూరితంగా కాళేశ్వరం ప్రాజెక్టు పైన అవినీతి ఆరోపణలు చేస్తూ కమిషన్ల పేరిట కాలయాపన చేస్తూ రైతులకు నీళ్లు ఇవ్వకుండా పంటలు ఎండిపోయే విధంగా కుట్ర చేస్తున్న కాంగ్రెస్ పార్టీ దిగజారుడుతనాన్ని ప్రజలు గమనిస్తున్నారని తెలిపారు.....వరంగల్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి , చల్ల ధర్మారెడ్డి ,నన్నపనేని నరేందర్ జిల్లా పార్టీ ముఖ్య నాయకులు....

# కామారెడ్డి కాంగ్రెస్‌లో ప్లెక్సీల కలకలం

**-అయోమయానికి గురవుతున్న కార్యకర్తలు**

కామారెడ్డి ,ఆగస్టు 5,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కామారెడ్డి జిల్లా కేంద్రమైన కామారెడ్డిలో మున్సిపల్ కార్యాలయం వద్ద సీఎం రేవంత్ రెడ్డి సోదరుడు కొండల్ రెడ్డి లతో వెలసిన ఫ్లెక్సీలు స్థానిక కాంగ్రెస్ పార్టీలో కలకలం సృష్టిస్తోంది అధికార కాంగ్రెస్ పార్టీలో గందరగోళం నెలకొంది. నిన్న మొన్నటి వరకు స్తబ్దంగా ఉన్న పార్టీలో కామారెడ్డి మున్సిపల్ ఎదుట వెలసిన సీఎం రేవంత్ రెడ్డి, ఆయన సోదరుడు కొండల్రెడ్డి కటౌట్ తో ఒక్కసారిగా వాతావరణం మారిపోయింది. నిన్న మొన్నటి వరకు కామారెడ్డి కాంగ్రెస్ లో రెండు వర్గాలు ఉన్నాయ్ అనుకున్న కార్యకర్తలు ప్రస్తుతం కొండల్రెడ్డి ఏర్పాటుచేసిన కటౌట్ తో అసలు పార్టీలో ఏం జరుగుతుందోనని చర్చ మొదలైంది అసెంబ్లీ ఎన్నికల అప్పుడు సీఎం రేవంత్ రెడ్డి కొడంగల్ తో పాటు కామారెడ్డి నియోజకవర్గంలో కూడా పోటీ చేశారు. అయితే ఆ సమయంలో రేవంత్ రెడ్డి పక్షాన ఆయన సోదరుడు కొండల్ రెడ్డి కామారెడ్డి నియోజకవర్గంలో ప్రచారం చేశారు. పార్టీ నాయకులు కార్యకర్తలతో పాటు కుల సంఘాలను ఒకే తాటి పైకి తీసుకువచ్చి ఓట్లను గంపగుత్తగా రేవంత్ రెడ్డికి వేసేలా ప్రయత్నాలు చేశారు కానీ రేవంత్ రెడ్డి ఓటమిపాలయ్యారు. అప్పటినుండి నేటి వరకు కూడా కొండల్రెడ్డి కామారెడ్డిలో ఎక్కడ ఏ కార్యక్రమాల్లోనూ కనిపించలేదు. అంతేగాకుండా ఈ ఏడాదిన్నర కాలంలో ఎప్పుడు కూడా కామారెడ్డిలో సీఎం సోదరుడు కొండల్ రెడ్డి, ఫ్లెక్సీలు, కటౌట్లు ఏర్పాటు చేయలేదు. తాజాగా ఆదివారం కామారెడ్డి పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం వద్ద సీఎం రేవంత్ రెడ్డి, ఆయన సోదరుడు కొండల్ రెడ్డి భారీ కటౌట్లు దర్శనమిచ్చాయి. దీంతో ఈ కటౌట్ కామారెడ్డి రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది. స్థానిక నాయకుల ఫొటోలు ఎక్కడా ఏర్పాటు చేయకుండా సీఎం సోదరుల ఫొటోలతో కటౌట్ ఏర్పాటు కావడం చర్చనీయాంశంగా మారింది

# తల్లిపాలతోనే పిల్లలకు మెరుగైన ఆరోగ్యం

**-డిప్యూటీ డీఎంహెచ్ఓ రవి**

తెలంగాణ పత్రిక,మిర్యాలగూడ ఆగస్టు 5:



తల్లిపాలతోనే పిల్లలకు మెరుగైన ఆరోగ్యమని డిప్యూటీ డిఎంహెచ్ఓ రవి సూచించారు.మంగళవారం మిర్యాలగూడ ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని ఆలగడప ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సిడిపిఓ మమత మేడం ఆదేశాలతో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ రవి మాట్లాడుతూ బిడ్డ పుట్టిన గంటలోపు తల్లిపాలు పట్టించాలి అందువల్ల బిడ్డ కు వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుంది. ఆ దిశగా అంగన్వాడీ టీచర్లు, ఆశ కార్యకర్తలు ప్రజల కు అవగాహన కల్పించాలని చెప్పారు. ఆలగడప పిహెచ్సి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మోయిద్ మాట్లాడుతూ గర్భిణీలందరూ హాస్పిటల్ లో ప్రసవాలు జరిగేలా చూడాలి తల్లి బిడ్డ ఆరోగ్యం కోసం అందరం కలిసి పని చేయాలని తెలిపారు.ఐసిడిఎస్ సూపర్వైజర్ రాధిక మాట్లాడుతూ గర్భిణీలందరూ అంగన్వాడి కేంద్రం లో అందించే పోషకాహారం తీసుకుంటూ ప్రసవించిన గంటలోపు బిడ్డకి ముర్రుపాలు పట్టాలి అదేవిధంగా ఆరు నెలలు వచ్చిన తర్వాత తల్లిపాలు కొనసాగిస్తూ అనుబంధ పోషకాహారం పెట్టాలి.ఈ విధంగా బిడ్డకి రెండు సంవత్సరాలు వచ్చే వరకు తల్లి పాలు ఇవ్వాలి అని తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో పిహెచ్ఎన్ స్వరూప రాణి హెల్త్ సూపర్వైజర్ మంగమ్మ విజయ సరిత ఏ ఎం ఎం ఆశాలు అంగన్వాడి టీచర్లు పాల్గొన్నారు.

# ఆందోళన చెందొద్దు ఆ ధైర్య పడొద్దు

**-ప్రజా ప్రభుత్వం లో అర్హులైన ప్రతి ఒక్కరికి**
**-రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తా.**
**-ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి**

నర్సంపేట ఆగస్టు 5 తెలంగాణ పత్రిక





ప్రజా ప్రభుత్వం లో అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి అన్నారు. మంగళవారం దుగ్గొండి మండలకేంద్రంలో రైతు వేదిక వద్ద ఏర్పాటు చేసిన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్యే దొంతి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు మంజూరు చేస్తున్నామని ప్రస్తుతం 440 కొత్త కార్డులకు మంజూరు ఇచ్చి అందిస్తున్నామని తెలిపారు. ఇంకా మిగిలిన వారికి కూడా అవకాశం కల్పిస్తామన్నారు. ప్రతి నెల మండలానికి 7 నుంచి 8 వేల క్వింటాల బియ్యం మండలానికి ప్రతినెలా అందిస్తున్నామని, సివిల్ సప్లై అధికారులతో మాట్లాడి కొత్త రేషన్ కార్డు లబ్దిదారులకు కూడా వచ్చే నేల నుండి బియ్యం అందిచనున్నట్లు తెలిపారు.మొదటి విడతలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన లబ్దిదారులు త్వరితగతిన నిర్మాణాలు పూర్తి చేసి రెండో విడుతలో ఎంపిక కాబడే లబ్ధిదారులకు సహకరించాలని కోరారు. నియోజకవర్గంలో ఇప్పటికే 3500 ఇండ్ల తో పాటుగా ట్రైబల్ ఏరియాలో 250 ఇండ్లను మంజూరు చేశామని అన్నారు. సామాజిక మాధ్యమాల్లో కృత్రిమ యూరియా కొరతను సృష్టించారని రైతులు ఎవరు యూరియా సరఫరా విషయంలో ఆందోళన చెందవద్దని అన్నారు. ఇటీవల నిర్వహించిన సమీక్షలో ఇప్పటికే నియోజకవర్గంలో సరఫరా చేయాల్సిన యూరియా కంటే 150 మెట్రిక్ టన్నుల యూరియా అధికంగా సరఫరా చేశామన్నారు. రైతులు యూరియా వాడకం తగ్గించి నానో యూరియా వాడకం పెంచాలని అన్నారు.రైతు వేదిక వద్ద ఏర్పాటు చేసిన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే తో పాటుగా కలెక్టర్ వస్తున్నారనే సమాచారంతో రైతు వేదికకు వెళ్లే రోడ్డు మార్గంలో ఉన్నటువంటి మురికి నీటి గుంటలను కవర్ చేయడానికి గ్రామంలో ఉన్న ఖర్జూర చెట్టు కమ్మలు, కొబ్బరి మంటలను తీసుకువచ్చి బురద నీటి కుంటలకు అడ్డంగా ఏర్పాటు చేశారు. అప్పటికప్పుడు మురుగు నీళ్లలో ఆయిల్ చల్లించారు. మురుగు నీటి కుంటలు పై అధికారులకు కనపడకుండా కమ్మలతో కవర్ చేశారని సమావేశానికి వచ్చిన ప్రజలు చర్చించుకోవడం గమనార్హం. రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో నర్సంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, జిల్లా పౌరసరఫరాల అధికారి కిష్టయ్య, నర్సంపేట రెవెన్యూ డివిజనల్ అధికారి ఉమారాణి, తాహసిల్దార్ రాజేశ్వరరావు, ఎంపీడీవో అరుంధతి, డిప్యూటీ తహసీల్దార్ ఉమారాణి, ఆర్ ఐ రాంబాబు, పంచాయతీ కార్యదర్శి వేణు ప్రసాద్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తోకల శ్రీనివాస్ రెడ్డి మండల పార్టీ అధ్యక్షుడు చుక్క రమేష్ మాజీ అధ్యక్షుల బాబు, వర్కింగ్ ప్రెసిడెంట్లు కిరణ్ రెడ్డి, నర్సింగరావు, రాజేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నిజం



## శ్రీవారి ఆశీస్సులు ప్రజలందరిపైనా ఉండాలి

**-శ్రీ ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవంలో మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్**

**-ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో సానుకూల మార్పులకు దోహదపడతాయి**



**షాద్‌నగర్, ఆగస్టు 5 (తెలంగాణ పత్రిక):**
శ్రీ ఆంజనేయ స్వామి ఆశీస్సులు ప్రజలందరిపైనా ఉండాలని మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్ ఆకాంక్షించారు. మంగళవారం షాద్‌నగర్ మున్సిపాలిటీలోని శ్రీ శివ మారుతి గీతా అయ్యప్ప దేవాలయంలో నూతనంగా ప్రతిష్ఠించిన ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అనంతరం మాట్లాడిన అంజయ్య యాదవ్,"శ్రావణ మాసంలో విగ్రహ ప్రతిష్ఠ చేయడం శుభ సూచకం. భక్తిభావంతో భగవంతుని స్మరించుకోవడం మన ఆధ్యాత్మిక పునాది. స్వామి వారి కృపతో పాడిపంటలు బాగా పండాలి, వ్యాపార రంగం అభివృద్ధి చెందాలి," అని ఆకాంక్షించారు. ఈ మహోత్సవ కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు నటరాజ్,నాయకులు లక్ష్మణ్ నాయక్, రంగయ్య గౌడ్, ఒగ్గు కిషోర్, పాపయ్య యాదవ్, యాదయ్య తదితరులు పాల్గొన్నారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వామివారిని దర్శించుకున్నారు.

## అభివృద్ధి పనుల్లో నాణ్యతే లక్ష్యం

**-పట్టణాన్ని ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దాలన్న సంకల్పంతో ముందడుగు వేస్తున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**

**-11, 12, 13, 14 వార్డుల్లో పర్యటించిన ఎమ్మెల్యే ం ప్రజలతో సమస్యలు తెలుసుకున్న శంకర్**



**షాద్‌నగర్, ఆగస్టు 6 (తెలంగాణ పత్రిక):**
షాద్‌నగర్ పట్టణ అభివృద్ధిలో వేగం, నాణ్యతే ప్రధానమని స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ స్పష్టం చేశారు. మంగళవారం మున్సిపాలిటీ పరిధిలోని 11, 12, 13, 14 వార్డుల్లో పర్యటించిన ఆయన, అభివృద్ధి పనుల పురోగతిని సమీక్షించారు. స్థానిక నేతలైన బాబర్ ఖాన్, అందె మోహన్, ముబారక్, జమ్రుద్ ఖాన్ తదితరులతో కలిసి పలు



ప్రాంతాల్లో పరిశీలనలు చేశారు. ప్రభుత్వ ఆసుపత్రి నుంచి పాఠశాల వరకు నిర్మిస్తున్న సీసీ రోడ్డు పనులను తనిఖీ చేసిన ఎమ్మెల్యే నాణ్యతా ప్రమాణాలు పాటించాలంటూ కాంట్రాక్టర్లకు హెచ్చరించారు. అనంతరం స్థానిక మహిళలు తీసుకువచ్చిన తాగునీరు, డ్రైనేజీ వంటి సమస్యలపై స్పందించి, అవి త్వరితగతిన పరిష్కారం అయ్యేలా అధికారులను ఆదేశించారు."షాద్‌నగర్ మున్సిపాలిటిని ఆదర్శ మున్సిపాలిటిగా తీర్చిదిద్దాలన్నది నా లక్ష్యం. ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి ప్రణాళికలు రూపొందిస్తున్నాం," అని ఆయన మీడియాతో మాట్లాడుతూ పేర్కొన్నారు. అంతర్గత రహదారులు, నీటి సరఫరా, విద్యుత్ లో-వోల్టేజ్ సమస్యలపై ప్రత్యేక దృష్టి పెట్టామని తెలిపారు.అనంతరం గాంధీ విగ్రహం వద్దకు వెళ్లిన ఎమ్మెల్యే విగ్రహం దిమ్మెను నూతనంగా నిర్మించాలని సూచించారు. అభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం కీలకం అని, అందరూ సహకరించాలని కోరారు. ఈ పర్యటనలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ ఖాన్, యువ నేత అందె మోహన్, ఇబ్రహీం, ఖదీర్, సాయి, దిలీప్, శ్రీదేవి, చిన్న, ఆర్. కృష్ణ, కొండు యాదయ్య, శ్రీను, రాజేందర్, లింగం, తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలు




**తెలంగాణ పత్రిక,మిర్యాలగూడ ఆగస్టు 5:**
పసిపిల్లలకు బాలింతలు కచ్చితంగా ముర్రు పాలు ఇవ్వాలని సీడీపిఓ రేఖల మమతా అన్నారు. ఈనెల 7వ తేదీ వరకు అన్ని గ్రామాలలో తల్లిపాల వారోత్సవాలు నిర్వహిస్తామని తెలిపారు. మంగళవారం మిర్యాలగూడ అర్బన్ పరిధిలోని షాబునగర్ అంగన్వాడి సెంటర్లో తల్లిపాల వారోత్సవానికి పురస్కరించుకొని మహిళలకు గర్భిణీ స్త్రీలకు బాలింతలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం సూపర్వైజర్ నజీమా బేగం ,మహమ్మద్ మాట్లాడుతూ ప్రసవించిన తర్వాత వచ్చే ముర్రుపాలను బిడ్డకు గంటలోపు పట్టించాలని ఆ యొక్క ముర్రు పాలలో కొలెస్ట్రాల్ ఉంటుందని ఆ యొక్క పాలు త్రాగించడం వలన ఆ యొక్క బిడ్డకు రోగనిరోధక శక్తి మెరుగుపడుతుందని ఆ యొక్క పాలు బిడ్డకు మొదటి టీకా తో సమానం అని అలాగే బిడ్డకు ఆరు నెలలు వచ్చేంతవరకు తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని ఎటువంటి ద్రవ పదార్థాలు ఇవ్వకూడదని తెలియచేసారు. గృహ సందర్శనలో ఆరునెలలు నిండిన తర్వాత బిడ్డకు తల్లిపాలు కొనసాగిస్తూ అనుబంధ ఆహారం మొదలు పెట్టాలని వివరించారు.ఆపై పిల్లలకు హైజినిక్ గురించి వివరిస్తూ హ్యాండ్ వాష్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ శివ లీల, మాధవి లత, షాహిదా పిల్లలు తల్లులు, గర్భిణీ స్త్రీలు, బాలింతలు పాల్గొన్నారు.

## ఆహార భద్రత కార్డులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

**నల్లబెల్లి ఆగస్టు 5 తెలంగాణ పత్రిక**
నర్సంపేట నియోజకవర్గ0 నల్లబెల్లి మండలంలో ని రైతు వేదిక లోఏర్పాటుచేసినఆహార భద్రత కొత్త రేషన్ కార్డుల పంపిణి కార్యక్రమం లొ ముఖ్య అతిథిగా పాల్గొని కొత్త రేషన్ కార్డులను లబ్ధిదారులకు పంపిణీ చేసిన నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి దశాబ్ద కాలం నిరీక్షణకు ముగింపు పలుకుతూ ఇందిరమ్మ రాజ్యం రాగానే కొత్త రేషన్ కార్డుల పంపిణీ జరుగుతోందన్నారు. రాష్టంలో 95 లక్షల కుటుంబాలకు ఉచితంగా సన్న బియ్యం (ప్రతి వ్యక్తికి 6 కిలోలు) బహిరంగ మార్కెట్‌లో రూ.55 విలువైన సన్న బియ్యం ఇప్పుడు ఉచితంగా పంపిణీ చేస్తున్నామన్నారు. ప్రతి కుటుంబానికి 1200 రూపాయల సన్న బియ్యం నెలకు



ఉచితంగా అందిస్తున్నామన్నారు. నల్లబెల్లి మండలంలో కొత్తగా 1200 మందికి కొత్త రేషన్ కార్డులు మంజూరు అయినాయని అన్నారు. గతంలో ఉన్న 12400 రేషన్ కార్డ్స్ లో కొత్తగా కుటుంబ సభ్యులను చేర్చడం జరిగింది అన్నారు. అలాగే పది లక్షల వరకు ఉచిత వైద్యం - రాజీవ్ ఆరోగ్యశ్రీతో అందిస్తున్నామని అన్నారు. నర్సంపేట నియోజకవర్గంలో యూరియా కొరత ఎక్కడ లేదని అన్నారు రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. ఇది ప్రజల రాజ్యం ఇప్పటికే నియోజకవర్గంలో 3,500 ఇందిరమ్మ ఇండ్లను మంజూరి చేసామన్నారు త్వరలోనే మరో నాలుగు వేల ఇందిరమ్మ ఇండ్లను మంజూరి చేస్తాం అన్నారు ఈ యొక్క కార్యక్రమంలో నర్సంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి. శ్రీనివాస్ . ఆర్డిఓ ఉమా రాణి . సివిల్ సప్లైస్ కార్పోరేషన్ డీఎస్ఓ కిష్టయ్య తాహసిల్దార్. ఎంపీడీవో. ప్రభుత్వ అధికారులు. మండల ప్రజలు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు

## నీలి నాలిక వ్యాధి టీకాలను సద్వినియోగం చేసుకోవాలి



**తుర్కపల్లి ,ఆగస్టు 5 (తెలంగాణ పత్రిక)**
నీలి నాలిక వ్యాధి నివారణ టీకాలను గొర్రెలు ,మేకల పెంపక దారులు సద్వినియోగం చేసుకోవాలని మండల పశు వైద్యాధికారి డాక్టర్ రామచంద్రారెడ్డి అన్నారు. మంగళవారం తుర్కపల్లి మండల కేంద్రంలో బ్లూ టంగ్ వ్యాధి నివారణ టీకాలను గొర్రెలు, మేకలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గొర్రెలలో వైరస్ వల్ల ప్రాబ్లం ఈ వ్యాధి చెందుతుందని, ఈ వ్యాధి సోకిన జంతువులకు నాలిక నీలం రంగులోకి మారుతుందని, నోటిలో పుండ్లు రావడం, జ్వరం లాలాజలం కారడం కాళ్లలో నొప్పి వంటి లక్షణాలు కనిపిస్తాయని వ్యాధి రాకుండా వ్యాక్సిన్ ముందస్తుగా గొర్రెల ,మేకల కాపరదారులు వేసుకోవాలని అన్నారు. పశు వైద్యశాలలో వ్యాక్సిన్ అందుబాటులో ఉన్నాయని వాటిని వినియోగించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వెటర్నరీ అసిస్టెంట్ రాఘవేందర్ రెడ్డి, సామ్షొద్దీన్ , వి ఏ ప్రవీణ్, గొర్రెల కాపలదారులు పాల్గొన్నారు.

## కల్లూరు లో ఉచిత కంటి వైద్య శిబిరం

**నేరేడుచర్ల: ఆగస్టు 5 తెలంగాణ పత్రిక**
సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల మండలం కల్లూరు గ్రామంలో టీయూడబ్ల్యూజే, ఐజేయూ జాతీయ కార్యవర్గ సభ్యుడు కొంజేటి సత్యనారాయణ, టీయూడబ్ల్యూజే, ఐజేయూ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు చలసాని శ్రీనివాసరావు ల ఆధ్వర్యంలో సూర్యాపేట లయన్స్ క్లబ్ వారు మంగళవారం ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సుమారు 200



మందికి కంటి పరీక్షలు చేశారు. వైద్య శిబిరానికి వచ్చిన కొంతమందికి కంటి ఆపరేషన్ చేయవలసి ఉండగా ఉచితంగా చేయిస్తామని చెప్పారు. ఈ సందర్భంగా కొంజేటి సత్యనారాయణ, చలసాని శ్రీనివాసరావులకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్స్ స్వాతి, మదన్, గ్రామ ప్రముఖులు కొడాలి పట్టయ్య, కొడాలి భాస్కర్ రావు, బుడిగె వెంకటేశ్వర్లు, వీరపునేని మురళి, కొండయ్య, సంకబుడ్డి శ్రీను, పోలంపల్లి వీరస్వామి, బుడిగె సాంబయ్య,మేకపోతుల శ్రీనివాస్, బుడిగె రంగయ్య, బోనగిరి శ్రీనివాస్, మేకపోతుల నాగరాజు, అనంతు వెంకన్న, సొల్లేటి వెంకటాచారి, మేకపోతుల పిచ్చయ్య, పొలంపల్లి వీరస్వామి, అనంతు వెంకటేశ్వర్లు, గుడిగుంట్ల అశోక్, కొడాలి భార్గవ్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలు

**-తల్లిపాలు పిల్లలకు ఎంతో శ్రేష్టమైనవి**



**తుర్కపల్లి ఆగస్టు 5 (తెలంగాణ పత్రిక)**
తుర్కపల్లి మండల కేంద్రంలోని ములకలపల్లి గ్రామంలో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. తల్లిపాలు బిడ్డకు, ఎంతో శ్రేష్ఠికరం మనీ అంగన్వాడీ టీచర్ తునికి సులోచన అన్నారు. మంగళవారం రోజున ములకలపల్లి అంగన్వాడి సెంటర్ లోని తల్లిపాల వారోత్సవాలలో భాగంగా అన్ని వీధులలో ర్యాలీ నిర్వహించి, తల్లిపాల ప్రాముఖ్యత, ముర్రుపాల విశిష్టత గురించి ఆమె గర్భిణీలకు, బాలింతలకు అవగాహన కల్పించారు . ఈ కార్యక్రమంలో ఆయా కోట మాధవి, తునికి భబిత, జి భాగ్యలక్ష్మి, జి అనూష, ఎం భాగ్య, జి మహేశ్వరి గ్రామస్తులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ హాస్పిటల్ లో సాధారణ ప్రసవాలు జరిగేలా చూడాలి



**- విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా చూసుకోవాలి**

**-జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**

**తెలంగాణ పత్రిక ,నల్లగొండ ఆగస్టు 5:**
కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లో ఇన్ పేషెంట్లు, అవుట్ పేషెంట్ల సంఖ్యను పెంచాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు.అలాగే ప్రభుత్వ వైద్యశాలల్లో సాధారణ ప్రసవాల సంఖ్యను పెంచాలని చెప్పారు.మంగళవారం ఆమె నల్గొండ జిల్లా ,మర్రిగూడ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. డయాలసిస్ యూనిట్ ను ఇతర విభాగాలను సందర్శించి ఆస్పత్రి ద్వారా అందిస్తున్న వైద్య సేవలను పరిశీలించారు. అనంతరం డాక్టర్లతో సమీక్ష నిర్వహించారు.ఆస్పత్రిలో ఉన్న మౌలిక వసతుల గురించి అడిగి తెలుసుకున్నారు. ఓపి ,ఐపి రిజిస్టర్ లను ,ఏఎన్ సి రిజిస్టర్ లు తనిఖీ చేశారు .ఎక్స్ రే ప్లాంట్ పనితీరును అడిగి తెలుసుకున్నారు. కాగా



ఎక్స్రే ప్లాంట్ యూనిట్ ఏర్పాటుకు జిల్లా కలెక్టర్ నిధులనుండి నిధులు మంజూరు చేసిన విషయం తెలిసిందే. కమ్యూనిటీ హెల్త్ సెంటర్లో ఐపి, ఇన్ పేషెంట్ల సంఖ్య అవుట్ పేషంట్ల సంఖ్యను పెంచాలని, అదేవిధంగా సాధారణ ప్రసవాలు సైతం పెంచాల్సిన అవసరం ఉందని తెలిపారు.అనంతరం జిల్లా కలెక్టర్ కస్తూరిబా గాంధీ బాలిక విద్యాలయాన్ని సందర్శించి పాఠశాల పారిశుద్ధ్యం, విద్య, భోజనం, వసతి సౌకర్యాలను పరి శీలించారు . విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూసుకోవాలని, అంతే కాకుండా నాణ్యమైన భోజనంతో పాటు ,గునాత్మక విద్యను అందించాలని ఆదేశించారు. విద్యార్థుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.జిల్లా కలెక్టర్ వెంట మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్,జిల్లా ఆస్పత్రుల సమన్వయ అధికారి డాక్టర్ మాతృనాయక్, తహసిల్దార్, ఇతర అధికారులు ,ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం డాక్టర్లు ,తదితరులు ఉన్నారు.

## ప్రభుత్వ నిర్లక్ష్యం..గురుకులాల్లో ఫుడ్ పాయిజన్

**-కాంగ్రెస్ ప్రభుత్వ హాయంలో పేరుకే సంక్షేమం..గురుకులాలన్నీ సంక్షోభం**

**-కస్తూర్బా గురుకులంలో ఫుడ్ పాయిజన్..అస్వస్థతకు గురైన విద్యార్థులు**

**-ప్రభుత్వ పర్యవేక్షణ లేకపోవడమే కారణమా..?**

**-లేకుంటే ప్రభుత్వమే విద్యార్థులను నిర్లక్ష్యంగా చూస్తుందా..?**

**-ఫుడ్ పాయిజన్ బాధ్యులపై కఠినంగా చర్యలు తీసుకోవాలి**

**-సర్పంచ్ ల ఫోరం మొగుళ్ళపల్లి మండలం మాజీ అధ్యక్షుడు చదువు అన్నారెడ్డి**

**జయ శంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి,ఆగస్ట్, 5 (తెలంగాణ పత్రిక):**
రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ విద్యార్థుల తల్లిదండ్రులు కార్పోరేట్ స్థాయి విద్యను కొనలేని దీనస్థితిలో ఉండడాన్ని కళ్ళారా చూసిన మాజీ ముఖ్యమంత్రి..బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు గత బిఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో 5వ తరగతి నుంచే గురుకులాల విద్యను పేద విద్యార్థులైన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు, అందుబాటులోకి తెచ్చి..ఆ గురుకులాల్లో ఎలాంటి అసౌకర్యాలు లేకుండా జాగ్రత్తలు తీసుకున్నాడని..కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటినుండి పేద విద్యార్థులు చదువుకునే గురుకులాలను పట్టించుకోకపోవడం వలన రాష్ట్రంలో ఏదో ఒకచోట రోజురోజుకు ఫుడ్ పాయిజన్ జరుగుతుండడంతో..విద్యార్థులు అస్వస్థతకు గురై ఆస్పత్రుల పాలవుతున్నారని సర్పంచ్ ల ఫోరం మొగుళ్ళపల్లి మాజీ మండల అధ్యక్షుడు చదువు అన్నారెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై మండిపడ్డారు. మంగళవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మండలంలోని కొర్కిశాల గ్రామంలో ఉన్నటువంటి కస్తూర్బా గురుకుల పాఠశాలలో ఫుడ్ పాయిజన్ కావడంతో..చాలామంది విద్యార్థులు అస్వస్థతకు గురి కావడంతో..గుట్టుచప్పుడు కాకుండా..విద్యార్థులను చిట్యాల సివిల్ ఆస్పత్రికి తీసుకెళ్లి వైద్య పరీక్షలు చేయిస్తుండగా..మీడియా మిత్రులకు సమాచారం తెలియగానే..మీడియా మిత్రులను పాఠశాలల్లోకి రానివ్వకుండా..గేటుకు తాళం వేసి..ఇంత పెద్ద సమస్యను దాచిపెట్టడానికి కుట్రలు చేయడం వెనుక ఎవరి హస్తం ఉందని అన్నారెడ్డి ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో పేరుకే గురుకులాలు సంక్షేమమని, ప్రస్తుతం రాష్ట్రంలోని గురుకులాలు సంక్షోభంలో కొట్టుమిట్టు లాడుతున్నాయని..గురుకులాల్లో ప్రభుత్వ పర్యవేక్షణ లేకపోవడమే ఫుడ్ పాయిజన్ కు కారణమవుతున్నాయా..? లేకుంటే ప్రభుత్వమే విద్యార్థులను నిర్లక్ష్యంగా చూస్తుందా..? అని ఆయన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యా వ్యవస్థను నిర్లక్ష్యంగా వదిలేసి..పూర్తిగా నిర్వీర్యం చేసిందన్నారు. గురుకులాల్లో ఉడికి ఉడకని పురుగుల అన్నం, నీళ్ల చారుతో భోజనం పెట్టడం వలన ఇలా ఫుడ్ పాయిజన్ లు అవుతున్నాయని, కాంట్రాక్టర్లు, గురుకులాల ప్రిన్సిపాల్ లు కుమ్మక్కై విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం పెట్టకపోవడం, అధికారులు, కాంగ్రెస్ పార్టీ లీడర్లు అండగా ఉండి గురుకులాల్లో పేద విద్యార్థులకు పెట్టె భోజనంలో ఈ దందాను కొనసాగించడం సిగ్గుచేటని విమర్శించారు. కొర్కిశాల కస్తూర్బా గురుకుల పాఠశాలలోని విద్యార్థుల ఫుడ్ పాయిజన్ కు కారణమైన బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుని, మెనూ ప్రకారం భోజనం పెట్టని కాంట్రాక్టర్ల లైసెన్స్ రద్దు చేయాలని అన్నారెడ్డి డిమాండ్ చేశారు.



# 42 శాతం బీసీ రిజర్వేషన్ కు కాంగ్రెస్ కట్టుబడి ఉంది

**-బీసీ స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ నూతి శ్రీకాంత్ గౌడ్**

తెలంగాణ పత్రిక,హైదరాబాద్ ఆగస్టు 5:

42 శాతం బీసీ రిజర్వేషన్లకు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని, కామారెడ్డి డిక్లరేషన్ అమలు చేసి తీరుతామని బీసీ స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ నూతి శ్రీకాంత్ గౌడ్ స్పష్టం చేశారు. ఆయన మంగళవారం పత్రికలకు ఒక ప్రకటన విడుదల చేస్తూ కాంగ్రెస్ అంటేనే త్యాగాల పార్టీ అని సోనియా, రాహుల్ ప్రధాని అయ్యే అవకాశం ఉన్న త్యాగం చేశారని పేర్కొన్నారు. కొంతమంది నేతలు బీసీ రిజర్వేషన్ల గురించి ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారని, అసలు బీసీ రిజర్వేషన్లకు ఆ ప్రతిపక్ష నేతలకు, ఏం సంబంధం అని ప్రశ్నించారు. భారత ప్రధాని నరేంద్ర మోడీ ఏం చదువుకున్నారు ఏం సర్టిఫికెట్ ఉందో ఎవరికీ తెలియదని, అలాంటి వ్యక్తి కుల మతాల మధ్య చిచ్చు పెట్టి పాలన కొనసాగిస్తున్నారని మతాలు మతాలే రాజకీయం రాజకీయమేనని, బిజెపి ఓట్ల కోసం శ్రీరాముడు కావలసి వస్తుందని బిజెపిని ఏమైనా శ్రీరాములు స్థాపించాడా శ్రీరాముడికి బిజెపికి ఏం సంబంధం ఇలాంటి రాజకీయాలు చేస్తున్న బిజెపితో వచ్చే తరాలకు కూడా శాపమే అని అన్నారు. రాహుల్ తెలంగాణ మోడల్ గురించి చెబుతున్నారు రాహుల్ ఏ రాష్ట్రానికి వెళ్లిన తెలంగాణ మోడల్ గురించి చెబుతూ ఉంటారని స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించుకోవాలని, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. సంక్షేమ పథకాల అమలులో కార్యకర్తల పాత్ర కీలకమని రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఇబ్బందికరంగా ఉన్న కార్యకర్తలు గౌరవంగా నిలబడాలని హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని, పేర్కొన్నారు బలమైన గెలిచే అవకాశం ఉన్న అభ్యర్థులకు స్థానిక సంస్థల ఎన్నికల్లో టికెట్లు లభిస్తాయని పార్టీ కోసం పనిచేసే ప్రతి కార్యకర్తకు గుర్తింపు ఉంటుంది అని అన్నారు. ప్రజా ప్రభుత్వం వచ్చిన తరువాతనే సంక్షేమ పథకాల అమలు ప్రజా ప్రభుత్వం వచ్చాకే సంక్షేమ పథకాలు అమలు జరుగుతున్నాయని, ప్రజా ప్రభుత్వం ప్రజల గౌరవాన్ని పెంచే విధంగా ఆలోచనలు చేస్తుందని తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత ప్రజల బతుకులు ఏదో మార్పు వస్తుందన్న ఆశతో ఎదురుచూస్తున్నారని, కానీ గతంలో పరిపాలించిన ప్రభుత్వం కనీసం ఒక్క రేషన్ కార్డు ఇచ్చే ఆలోచన కూడా చేయలేదని విమర్శించారు. గత ప్రభుత్వం ఎనిమిది లక్షల కోట్ల అప్పులు చేసి కూర్చుంటే వాటిపై ప్రతినెలా 7వేల కోట్ల వడ్డీ కట్టవలసి వస్తుందని అయినప్పటికీ ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలనే ప్రయత్నంలో పార్టీ ఉందని అన్నారు ఎంత ఆర్థిక భారం అయినప్పటికీ ప్రభుత్వం భరించి ప్రజలకు ఒక్క పైసా ఖర్చు లేకుండా, ఇటీవల రేషన్ కార్డులు పంపిణీ చేసిందని ప్రతి వ్యక్తికి ఆరు కిలోల సన్న బియ్యం అందిస్తుందని ప్రభుత్వం ఏం చేస్తుందని అడిగే వారికి జవాబు చెప్పాల్సిన అవసరం కార్యకర్తలపై ఉందని అన్నారు దేశంలోని ఏ రాష్ట్రంలో లేని విధంగా వేలాది మందికి రేషన్ కార్డుల ద్వారా సన్న బియ్యం అందించే కార్యక్రమం ప్రభుత్వం చేపట్టిందని, ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్రజలకు ఏం కావాలి వారిలో ఏ మార్పు తీసుకురావాలన్న ఆలోచన చేస్తుందని, అదేవిధంగా గత పది సంవత్సరాలలో ఒక్క గ్రూప్ పోల్ పరీక్ష కూడా నిర్వహించలేదని, ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వివిధ పరీక్షలు నిర్వహించి దాదాపు 65,000 మందికి ప్రభుత్వం ఉద్యోగాలు భర్తీ చేసిందని 200 యూనిట్ల కరెంటు ఉచితంగా అందజేస్తుందని అన్నారు పేదవారికి భారం ఎలా తగ్గించాలన్న ఆలోచనలో రాష్ట్ర ప్రభుత్వం ఉందని 42 శాతం బీసీ రిజర్వేషన్ల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం చట్టం తీసుకొని వచ్చిందని దానికి రాష్ట్రపతి ఆమోదం ఇప్పించవలసిన బాధ్యత తీసుకోవాలని బిజెపి స్థానిక ఎమ్మెల్యేలను కోరారు. ప్రజా ప్రభుత్వం ప్రజా సంక్షేమం కోసం కృషి చేస్తుందని నూతి శ్రీకాంత్ గౌడ్ అన్నారు.



# వివిధ పార్టీలకు రాజీనామా దొంతి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిక

**-కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి సాధారంగా ఆహ్వానించిన.**

**-ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి .**

నర్సంపేట ఆగస్టు 5 తెలంగాణ పత్రిక

దుగ్గొండి మండలం తొగర్రాయి గ్రామానికి చెందిన వివిధ పార్టీలకు చెందిన పలువురు ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేయడం జరిగింది. తొగర్రాయి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాస చేరాలు ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీకి చెందిన 14 కుటుంబాలు దుగ్గొండి మండల కేంద్రంలో ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరగా ఎమ్మెల్యే వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి నాయకత్వం మెచ్చి కాంగ్రెస్ పార్టీలో చేరడం



జరుగుతుందని,కాంగ్రెస్ వల్లే పేద ప్రజలకు న్యాయం జరుగుతుందని నమ్మకంతో,కాంగ్రెస్ పార్టీ అవలంబించే సంక్షేమ పథకాలు ఆకర్షితులై పార్టీలో చేయడం జరిగిందని నూతనంగా పార్టీలో చేరిన వారు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఇందిరమ్మ పాలన నడుస్తుందన్నారు. తనను నమ్మి వచ్చిన ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటానని,ప్రజా ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రతి సంక్షేమ పథకాన్ని నర్సంపేట నియోజకవర్గంలో అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి అందే వరకు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తోకల శ్రీనివాస్ రెడ్డి,దుగ్గొండి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చుక్క రమేష్,క్లస్టర్ ఇంచార్జి ఆవుల నర్సింహా రెడ్డి,బండి రాజమల్లు,అమ్మ రోహిత్, అజ్మీరా రవీందర్ నాయక్,మాజీ ఎంపిటిసి బొల్లపెల్లి రాము,ఎడెల్లి శ్రీనివాస్ రెడ్డి, పుచ్చకాయల బుచ్చిరెడ్డి, కొత్తకొండ రవివర్మ, చల్ల వేణువర్ధన్ రెడ్డి,కస్తూరి శ్రీను,సింగర బోయిన కుమారస్వామి, గడ్డల బిక్షపతి, చెల్పూర్ రాజేందర్,పల్నాటి ప్రభాకర్,యార రాంరెడ్డి,కొత్తపల్లి మల్లయ్య,తుమ్మలపెల్లి మధు,హన్మకొండ నాగరాజు,చెల్పూర్ సదయ్య,చెల్పూర్ రఘు,గద్దల రాజు, సింగనబోయిన రవి తదితరులు పాల్గొన్నారు.

# సుజాతనగర్ మండల కేంద్రంలో మాదిగ ఐక్యవేదిక రెండవ నిర్మాణ సభ

**-రెండవసారి అధ్యక్ష కార్యదర్శులుగా వేల్పుల భాస్కర్, గుండేటి వెంకట రాములు**

కొత్తగూడెం ఆర్ సి ఆగస్టు 5 (తెలంగాణ పత్రిక )

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. సుజాతనగర్ మండల కేంద్రంలో మంగళవారం నాడు మాదిగ ఐక్యవేదిక రెండవ నిర్మాణ సమావేశం ఐక్యవేదిక అధ్యక్షులు వేల్పుల భాస్కర్ అధ్యక్షతన జరిగింది "ఈ కార్యక్రమానికి అతిధిగా అంబేద్కర్ వాది న్యాయవాది మారపాక రమేష్ పాల్గొని మాట్లాడుతూ, మండల స్థాయిలో ఐక్యవేదిక ఏర్పాటు చేసుకోవడం శుభపరిణామం అని ,జాతి సమస్యల పరిష్కారానికి ఐక్యంగా ఉద్యమించడం ఆనందదాయకం అని, అంబేద్కర్ ఆలోచన విధానంలో కొనసాగుతూ రాజ్యాంగ రక్షణ కోసం మహనీయుల ఆశయ వ్యాప్తి కోసం కృషి చేయాలని, జాతి ఐక్యత కోసం మరింత పాటుపడాలని, సమాజంలో రాణించాలంటే తమ పిల్లలకు ఉన్నత విద్యను అందించాలని అన్నారు, మాదిగ జిల్లా నాయకులు చదలవాడ సూరి మాట్లాడుతూ, సమాజంలో మన





జాతిపై జరుగుతున్న వివక్షపై పోరాడాలని ,ఆర్థిక రాజకీయ రంగాలలో ఎదగాలని అన్నారు, ఈ కార్యక్రమంలో న్యాయవాది కాటూరి సంజీవరావు ,ఐక్యవేదిక ఉపాధ్యక్షులు కత్తి బాలకృష్ణ ,అంకి శెట్టి రామకృష్ణ ,ఆర్గనైజింగ్ సెక్రటరీ దామెర్ల సర్వేశ్వరరావు ,సహాయ కార్యదర్శులు కేసు పాక వెంకటేశ్వర్లు గుండేటి ఆదినారాయణ ,గౌరవ సలహాదారులు కత్తి వెంకన్న, మురిపిటి రాములు ,కోంద్రు వెంకటేశ్వర్లు ,కాకటి బాబు ,కత్తి కృష్ణ, ప్రత్యేక ఆహ్వానితులు మురిపిటి నాగేష్, మంద రాజు, గుండేటి రాములు, కాకటి తిరుపతయ్య, సిరికొండ ప్రసాద్ , దంసలపూడి నాగరాజు, మండల నాయకులు తోకల వెంకటేశ్వర్లు ,వేల్పుల రాజు, గంగపురి వెంకటేశ్వర్లు, శీల పోగు సురేష్ ,బొజ్జ జాను, గార్ల రవి ,గుండేటి బాలకృష్ణ కాకాటి నరసింహారావు, చర్ల అమృతరావు ,బుట్టి శ్రీను ,చర్ల నవీన్, గార్ల రాజు ,తాళ్లూరి స్వామి దాసు, గుండేటి నాగరాజు ,దామెర్ల తేజ, మంద చంటి ,ఈట వెంకట సాయి, కేసు పాక శ్రీను ,ఇనపనూరి రమేష్, మురిపిటి నాగయ్య ,బుట్టి శ్రీను, సుధాకర్ ,నరసింహారావు, శివ, వేల్పుల సంతోష్ ,కుక్క ముడి ప్రసాద్, తేలూరి ఉదయ్, గుర్రం పవన్ ,కత్తి మనోజ్ ,కవులూరు జగన్ కుక్క ముడి జగదీష్, సాత్విక్ ,కుక్క ముడి ముత్తయ్య, కత్తి తిరుపతిరావు పెడమర్తి శేషు, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్రానికి నీరందించిన అపర భగీరథుడు కేసీఆర్

**-బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్.**

తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్:

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గండి మైసమ్మ లోని మేడ్చల్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంబిపూర్ రాజు ఆధ్వర్యంలో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ వీక్షణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. నగరంలోని బిఆర్ఎస్ భవన్ వేదికగా కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం ద్వారా తెలంగాణ ప్రాంతాన్ని సస్య శ్యామలం చేసేందుకు బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ చేసిన కృషిని మాజీమంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా తెలంగాణ ప్రజానీకానికి, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలకు వివరించారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గండి మైసమ్మ లోని బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్, ఎమ్మెల్యేలు మాధవరం కృష్ణారావు, మర్రి రాజశేఖర్ రెడ్డి, పార్లమెంట్ నియోజకవర్గ ఇన్ ఛార్జ్ రాగిడి లక్ష్మారెడ్డి హాజరై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ వీక్షించారు. అనంతరం వారు మాట్లాడుతూ గత పాలకుల హయాంలో అడుగడుగునా నిర్లక్ష్యానికి గురై పాలకుల అసమర్థ పాలనతో,





తెలంగాణపై ఉన్న వివక్షతతో ఎటువంటి అభివృద్ధికి నోచుకోక బీడుబారిన తెలంగాణ ప్రాంతాన్ని మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ ద్వారా సస్యశ్యామలం చేసిన అపర భగీరథుడు, తెలంగాణ దార్శనికులు బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ అని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన పదేళ్ల కాలంలో తన బృహత్తర ప్రణాళికలతో కాళేశ్వరం వంటి భారీ ప్రాజెక్టులు నిర్మించి రైతు కళ్ళల్లో ఆనందం నింపారని అన్నారు. నాడు దండగగా ఉన్న వ్యవసాయ రంగాన్ని పండుగగా మార్చిన గొప్ప నేత కెసిఆర్ అన్నారు. కాళేశ్వరం వంటి భారీ ప్రాజెక్టుతో తెలంగాణను సస్యశ్యామలం చేసి దేశంలోనే అత్యధిక దిగుబడి నిచ్చే రాష్ట్రంగా తెలంగాణను తీర్చిదిద్దిన కెసిఆర్ పై అవినీతి మరక అంటించేందుకు ఈ స్కాంగ్రెస్ ప్రభుత్వం కుటిలయత్నాలు చేస్తుందని, దీనిని ప్రజలంతా గమనిస్తున్నారని అన్నారు. అనాలోచిత నిర్ణయాలతో రాష్ట్ర ప్రగతిని కుంటుపరచిన కాంగ్రెస్ పార్టీకి ప్రజలే తగిన బుద్ధి చెబుతారన్నారు. హరీష్ రావు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ తో నాడు కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం ఆవశ్యకత, ఇంత భారీ ప్రాజెక్టు ద్వారా తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ రంగానికి కలిగిన లబ్ధిని, నేడు కాంగ్రెస్ ప్రభుత్వం కాళేశ్వరం పేరుతో చేస్తున్న అసంబద్ధ ఆరోపణలను నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ప్రజలకు వివరించాలన్నారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమానికి బిఆర్ఎస్ పార్టీయే శ్రీరామరక్ష అని అన్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లాకు చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ అధ్యక్షులు, అనుబంధ సంఘాల సభ్యులు, నాయకులు, అభిమానులు, మహిళా నాయకురాలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పాలేరు నియోజకవర్గంలో అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్న మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

కూసుమంచి, ఆగస్టు 5 (తెలంగాణ పత్రిక న్యూస్ )

కూసుమంచి మంత్రి క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగో లేకపోయినా రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమ పథకాలు ఆపేది లేదని మంత్రి పొంగులేటి స్పష్టం చేశారు. గత పాలకులు కాళేశ్వరం ప్రాజెక్టు పేరుతో లక్షల కోట్ల రూపాయల అవినీతి జరిగిందని, కమిషన్ నివేదిక ప్రభుత్వానికి అందజేయడం జరిగిందని తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్టులో లో జరిగిన అవినీతి పైన అసెంబ్లీలో చర్చించి బాధ్యులైన వారిపై చర్యలు తప్పవని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు బుర్ర రాజశేఖర్. జొన్నలగడ్డ రవికుమార్. కూసుమంచి మాజీ ఎంపీపీ జూకూరి గోపాలరావు. మాజీ మండల పార్టీ అధ్యక్షులు బొల్లంపల్లి సుధాకర్ రెడ్డి. కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# చెఱకు పంట ఉత్తమ పద్ధతుల పై రైతులతో శాస్త్రవేత్తల చర్చా గోష్టి

బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, ఆగస్టు,05)

రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండల రైతు వేదికలో తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం (జిల్లా ఏరువాక కేంద్రం/డాట్ సెంటర్), కరీంనగర్ ఆధ్వర్యంలో "చెఱకు పంట బి ఉత్తమ యాజమాన్య పద్ధతులు" మీద రైతులతో శాస్త్రవేత్తల చర్చా గోష్టి కార్యక్రమం నిర్వహించబడుతుంది. ఈ కార్యక్రమంలో చెఱకు పరిశోధన స్థానం, రుద్రూరు శాస్త్రవేత్తలు రైతుకు చెఱకు సాగులో సందేహాలను నివృత్తి చేస్తూ, చెఱకు లో అధిక దిగుబడి పొందడానికి తగు సూచనలు చేయడం జరుగుతుంది. చెఱకు పండించే రైతు సోదరులు అందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరు.స్థలము: రైతు వేదిక, బోయినపల్లి సమయం–: ఉదయం 10:30 గంటలకు అందుబాటులో ఉంటారు.

## హై టెన్షన్ వైర్లు తగిలి. సజీవ దాహం అయిన యువకుడు

**-తల్లిదండ్రుల ముందే. కాలి బూడిద అయిన యువకుడు.**

**-గ్రామస్తులు తల్లిదండ్రులు చూస్తూనే చూస్తుండగానే కాలు బూడిద అయిన యువకుడు**

**-కరెంటు షాక్ తగిలిందని దగ్గరకు వెళ్లకుండా. నివ్వెర పోయిన ప్రజలు**

కొత్తగూడెం ఆర్ సి ఆగస్టు 5 (తెలంగాణ పత్రిక )

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,గుండాల మండల పరిధిలోని,శెట్టిపల్లి పక్కన వెన్నెల బయలు, గ్రామానికి చెందిన పరిష్క రాజు, చేనుకు బైక్ పై వెళ్లే దారిలో. కరెంటు తీగలు పడి ఉండడాన్ని గమనించకపోవడంతో విద్యుత్ షాక్ తగిలి సజీవదహనం అయ్యారు.కుటుంబసభ్యులు, ప్రజలంతా చూస్తుండగానే మంటల్లో కాలిపోతున్నా. కరెంట్ షాక్ తగిలిందని భయభ్రాంతులకు గురై. ఆ యువకుడ్ని కాపాలేని పరిస్థితి. సరఫరా నిలిపివేసే వరకు విద్యుత్ షాక్ భయంతో ఒక్కరూ దగ్గరకు వెళ్లలేదు. ప్రతి గ్రామంలో వర్షాకాలంలో జాగ్రత్తలు తీసుకోవాలని. ప్రతి ఒక్కరూ చీరల కాడికి వెళ్లేటప్పుడు రాత్రిపూట. టార్చ్ లైట్ ఉపయోగించుకొని. ఒక కర్ర తీసుకొని. వెళ్లాలని. సూచిస్తున్నారు. కరెంట్ ట్రాన్స్కో అధికారులు. ఆ కుటుంబానికి తగు న్యాయం చేయాలని. ఇలాంటి పోరాటం కాకుండా తగు చర్యలు తీసుకోవాలని ఆ ప్రాంత ప్రజలు కోరుకుంటున్నారు.



# గ్రామీణ వికాసం బీజేపీతోనే సాధ్యం

తుర్కపల్లి ఆగస్టు 5 ( తెలంగాణ పత్రిక)

హర్ గర్ బీజేపీ ప్రతి ఇంటికి బీజేపీ వికసిత గ్రామం కార్యక్రమాన్ని తుర్కపల్లి మండలం కేంద్రంలో 66,67 బూత్ లలో బీజేపీ రాష్ట నాయకులు రాష్ట కార్యవర్గ సభ్యులు పడాల శ్రీనివాస్ మరియూ బీజేపీ నాయకులు ఇంటింటికి తిరుగుతూ కేంద్ర ప్రభుత్వం నిధులతో గ్రామాల్లో చేసిన, చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాల కరపత్రాన్ని అందజేశారు. ఈసందర్భంగ పడాల శ్రీనివాస్ మాట్లాడుతు బీజేపీ కేంద్ర ప్రభుత్వం ప్రతి గ్రామాల్లో కేంద్ర ప్రభుత్వం నిధులతోనే ప్రధానమంత్రి ఆవాజ్ యోజన పథకం కింద రెండు లక్షల యాభై వేల రూపాయలతోనే ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం చేస్తున్నారని అన్నారు .అలాగే గ్రామాల్లో సి సీ రోడ్లు, మోరీలు, స్మశాన వటికలు ,లైట్లు ప్రతి అభివృద్ధి పథకాలకు కేంద్ర ప్రభుత్వం నిధులు ఇస్తుందని అన్నారు.రైతులకు సంవత్సరనికి ఆరు వేల రూపాయలు పీఎం కిసాన్ పథకం ద్వార ఇస్తుందని అన్నారు రేపు జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ పార్టీని ఆదరించి ఓటు వేయాలని కొరరు. ఈకార్యక్రమంలో బీజేపీ మాజీ అధ్యక్షులు కొక్కొండ లక్ష్మీ నారాయణ జిల్లా కార్యవర్గ సభ్యులు ఆకుల రమేష్ ,ఆకుల సైదులు జిల్లా కౌన్సిల్ మెంబర్ చంద్ పాషా,మండల నాయకులు కందుకూరు చలమయ్య శంకర్ నాయక్, మేకల పాండు, ఆకుల భాస్కర్, బూత్ అధ్యక్షులు గుండెబోయిన మల్లేష్,కందుకూరి వేణు,ఎడవెల్లి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



# 10న కోదాడ బాయ్స్ హై స్కూల్ లో రాష్ట్రస్థాయి పాటల పోటీలు

**-ముఖ్యఅతిథిగా కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి -**

కోదాడ : ఆగస్టు 05 ( తెలంగాణ పత్రిక )

కళా ప్రపూర్ణ, పద్మ విభూషణ్ డాక్టర్ మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వేడుకలను పురస్కరించుకొని మంగళవారం హైదరాబాద్ లోని తెలంగాణ జయశంకర్ అగ్రికల్చర్ యూనివర్సిటీ జూబ్లీ ఆడిటోరియంలో కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి కి ఆహ్వాన పత్రిక ను అందించడం జరిగింది. సందర్భంగా ఆగస్టు 10 ఆదివారం కోదాడ లోని బాయ్స్ హై స్కూల్ నందు జరిగే రాష్ట్రస్థాయి పాటల పోటీలకు ముఖ్యఅతిథిగా కోదాడ నియోజకవర్గ శాసన సభ్యురాలు ఉత్తమ్ పద్మావతి రెడ్డి హాజరవుతున్నారని, ఈ యొక్క మంచి అవకాశాన్ని రాష్ట్రవ్యాప్తంగా ఉన్నటువంటి గాయని గాయకులు సద్వినియోగం చేసుకోవాలని మీలో ఉన్న ప్రతిభను ప్రపంచానికి తెలియజేసే విధంగా పాటలు పోటీలో పాల్గొనాలని సూర్యాపేట జిల్లా చిరంజీవి యువత అధ్యక్షులు గుండెపంగు రమేష్ అన్నారు. ఈ కార్యక్రమంలో గాలి శ్రీనివాస్ నాయుడు, గంధం పాండు, సీతారాంసింగ్ నాయక్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.



# బి సి లకు 42% శాతం రిజర్వేషన్ సాధనకై మంత్రితో కలిసి డిల్లీకి బయలుదేరిన ఎమ్మెల్యే, నాయకులు..



తెలంగాణ పత్రిక (కల్వకుర్తి)

బి. సి లకు 42% శాతం రిజర్వేషన్ లకోసం ఢిల్లీలో జరిగే ధర్నా లో పాల్గొనటానికి బయలుదేరిన రాష్ట్ర మంత్రులు పొన్నం ప్రభాకర్ గౌడ్ , సీతక్క, ఎమ్మెల్యే కసి రెడ్డి నారాయణరెడ్డి తో కలిసి ఢిల్లీ బయలుదేరిన నాగర్ కర్నూల్ జిల్లా వెల్దండ మండల కాంగ్రెసు పార్టీ సీనియర్ నాయకుడు మండల సింగిల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఐక్యమత్యంతోనే కాలనీల అభివృద్ధి సాధ్యం

**కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్ ఛార్జ్ కొలను హన్మంత్ రెడ్డి**



తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్:
నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లి పరిధి క్రాంతి నగర్ సోషల్ వెల్ఫేర్ అసోసియేషన్ వారు నూతన కమిటీ ఏర్పాటు చేసుకున్న సందర్భంగా మంగళవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్ ఛార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి ని బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి కాలనీ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. అనంతరం నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులను హన్మంత్ రెడ్డి శాలువాతో ఘనంగా సత్కరించారు. సంక్షేమ సంఘాలతోనే కాలనీల అభివృద్ధి సాధ్యమవుతుందని, కాలనీలో ఎటువంటి సమస్యలు ఉన్నా తన దృష్టికి తీసుకురావాలని, కాలనీ అభివృద్ధికి తాను కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి, జనరల్ సెక్రటరీ కొలన్ జీవన్ రెడ్డి, కాలనీ సంక్షేమ సంఘం నాయకులు గంజి కోటేశ్వర్ రావు, రాఘవేంద్ర రెడ్డి, రాజాసుర, కృష్ణ చైతన్య, శ్రీధర్, వంశీ, హరిబాబు, బుగ్గారెడ్డి, నరసింహ, కమిటీ కోఆర్డినేటర్ శ్రావణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బి సి లకు 42% శాతం రిజర్వేషన్ సాధనకై మంత్రితో కలిసి ఢిల్లీకి బయలుదేరిన ఎమ్మెల్యే, నాయకులు..



తెలంగాణ పత్రిక (కల్వకుర్తి)
బి. సి లకు 42% శాతం రిజర్వేషన్ లకోసం ఢిల్లీలో జరిగే ధర్నా లో పాల్గొనటానికి బయలుదేరిన రాష్ట్ర మంత్రులు పొన్నం ప్రభాకర్ గౌడ్ , సీతక్క, ఎమ్మెల్యే కసి రెడ్డి నారాయణరెడ్డి తో కలిసి ఢిల్లీ బయలుదేరిన నాగర్ కర్నూల్ జిల్లా వెల్దండ మండల కాంగ్రెసు పార్టీ సీనియర్ నాయకుడు మండల సింగిల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పెంచికల్ దిన్నె గ్రామంలో రేషన్ కార్డుల పంపిణీ



నేరేడుచర్ల ఆగస్టు 05 తెలంగాణ పత్రిక
నేరేడుచర్ల మండల పరిధిలోని పెంచికల్ దిన్నె గ్రామంలో తెలంగాణ రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మరియు భారీ నీటిపారుదల శాఖ మాత్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదేశానుసారం నేరేడుచర్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొణతం చిన్న వెంకట్ రెడ్డి సహకారంతో మంగళవారం పెంచికల్ దిన్నె గ్రామ పంచాయతీలో రేషన్ కార్డులు పంపిణీ చేయడం జరిగింది. లబ్ధిదారులకు పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకుల చేతుల మీదుగా రేషన్ కార్డులు పంపిణీ చేయడం జరిగింది. గ్రామంలో నూతనంగా కార్డులు 67 కుటుంబాలకు మరియు కుటుంబ సభ్యుల యాడింగ్ 100 కార్డులు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు వల్లంశెట్ల లచ్చయ్య , మండల నాయకులు కొంజేటి జ్యోతిబాబు, వీరమాచనేని కృష్ణయ్య , కాంగ్రెస్ పార్టీ మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు భార్గవ్ సైదులు , కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు పెరుగు నాగరాజు , మండల నాయకులు వల్లం శెట్ల కృష్ణయ్య , గ్రామ శాఖ నాయకులు కోడి బిక్షం , కందుల వెంకటేశ్వర్లు , కోడి సైదులు గ్రామ కార్యదర్శి శ్రీనివాస్ , రేషన్ డీలర్ నరేష్ తదితరులు పాల్గొన్నారు..

## కార్యకర్తల సమావేశం



తెలంగాణ పత్రిక ఆగస్టు 5 ధర్మారం
తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రివర్యులు శ్రీ కొప్పుల ఈశ్వర్ గారి ఆదేశానుసారం చామనపెల్లి మరియు కొత్తపల్లి న్యూ గ్రామాలలో బిఆర్ఎస్ పార్టీ జెండా ఆవిష్కరించి కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల నాయకులు పాల్గొని మాట్లాడుతూ రాబోవు స్థానిక సంస్థల ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను అధిక మెజారిటీతో గెలిపించుకోవాలని అందరూ పార్టీ కోసం కలిసికట్టుగా పనిచేయాలని బిఆర్ఎస్ ప్రభుత్వంలో చేసిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కాంగ్రెస్ పార్టీ అమలు కానీ హామీలను ఇచ్చి ప్రజలను మోసం చేస్తుందని వారి వైఫల్యాలను ప్రజలకు వివరిస్తూ గడపగడపకు ప్రచారం నిర్వహించాలని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో చామనపెల్లి మరియు కొత్తపల్లి న్యూ గ్రామ బిఆర్ఎస్ పార్టీ నాయకులు మండల నాయకులు కార్యకర్తలు మహిళలు యువకులు, అభిమానులు పాల్గొన్నారు

## శ్రీ వేనుగోపాల వేంకటేశ్వర ఆలయంలో వికాస తరంగిణి

-శ్రీ విష్ణు పారాయణము లక్ష దీపారాధన ప్రత్యేక పూజలు.
-శ్రావణ మాసం మహిళలకు సౌభాగ్యలక్ష్మీ గా అందరూ భక్తితో ఆలయ దర్శనం చేసుకోవాలని పురోహితులు ఆరుట్ల శ్రీధరాచార్య పిలుపు.



నర్సంపేట ఆగస్టు 5 తెలంగాణ పత్రిక
ద్వారక పేట శ్రీ వేణుగోపాల వెంకటేశ్వరా స్వామి ఆలయంలో శ్రావణ శుద్ధ ఏకాదశి పురస్కరించుకుని ప్రాంతకాల ఉదయం వేద మంత్రాలచే పంచామృత అభిషేకం, మహా తిరుమంజనము అఖండ వస్త్రాలంకరణం ఆలయ అర్చకులు ఆరుట్ల వెంకటాచార్య, శ్రీధరాచార్య, గిరి, శ్రీనివాస్, వెంకటేష్ పురోహితులు ప్రత్యేక పూజలు చేశారు, వికాస తరంగిణి నర్సంపేట శాఖ వారిచే విష్ణు సహస్రనామార్చన జరిగింది, ఇందులో భాగంగా శ్రీ ద్వారకా వేణుగోపాల వెంకటేశ్వర అలివేలుమంగ పద్మావతి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి భక్తులచే సమస్త జనుల క్షేమం లోక కళ్యానార్ధం మహా దీప సేవ, శ్రీ నారాయణ అష్టాక్షరీ మంత్రము 108 సార్లు, అనంతరం ప్రత్యేక హోమము పూర్ణహుతి కార్యక్రమము, ఓమ్ నారాయణ స్వాహాహా అని దంపతులు మహిళలు పాల్గొని శ్రీ రమా సత్యనారాయణ స్వామి వార్లకు శతనామార్చన, సత్య వ్రతము దంపతులు ఆచరించారు, అనంతరం తీర్థ ప్రసాధ వితరణ మహా ఆశీర్వాదం తొ కార్యక్రమం సుసంపన్నం ఐనది, ఇట్టి కార్యక్రమం లో ఆలయ కమిటీ పెద్దలు, దాతలు ద్వారక పేట నర్సంపేట గ్రామ భక్తులు వికాస తరంగిణి బాధ్యులు పాల్గొని కార్యక్రమం జయప్రదం చేశారు

## నకిరేకల్ లో కార్డెన్ అండ్ సెర్చ్







-నేర నియంత్రణకే కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రామ్
- అనుమానిత వ్యక్తుల సమాచారం సమీప పోలీస్ స్టేషన్ కు అందించాలి
- సరియైన పత్రాలు లేని 120 మోటర్ సైకిల్స్,పది ఆటోలు, 15 ఆవు దూడలు సీజ్
-జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపీఎస్

తెలంగాణ పత్రిక,నల్లగొండ ఆగస్టు 5:
నకిరేకల్ పట్టణ పరిధిలో మంగళవారం తెల్లవారు జామున నల్లగొండ డీఎస్పీ ఆధ్వర్యంలో 5 మంది సీఐలు 20 యస్.ఐలు టీజీఎస్పి సిబ్బంది 50 మందితో మొత్తం కలిపి 300 మంది పోలీస్ సిబ్బందితో దాదాపు 350 ఇళ్లల్లో సోదాలు నిర్వహించగా సరియైన పత్రాలు లేని మొత్తం 130 వాహనాలు పట్టుబడగా, వీటిలో 120 ద్వి చక్ర వాహనాలు,10 త్రీ చక్ర వాహనాలు,08 మంది అనుమానితులను గుర్తించడం జరిగిందని ఇందులో ఒక ఆస్తి సంబంధిత నేరస్తున్నీ అదుపులో తీసుకోవడం జరిగిందనీ జిల్లా ఎస్పీ తెలిపారు.అలాగే ఇతర దేశాలు నేపాల్ నుంచి వచ్చిన ముగ్గురిని అదుపులోకి తీసుకోవడం జరిగింది వీరిని ఆధారాలను చెక్ చేయడం జరుగుతుందని తెలిపారు.ఒక షెడ్ లో అక్రమంగా ఉంచిన 15 ఆవు దూడలు పట్టుబడి చేయడం జరిగిందనీ వీటిని చట్టప్రకారం గోశాల కు తరలించడం జరుగుతుందని అన్నారు. అలాగే 18 గంజా సేవించినట్లుగా అనుమానితులను అదుపులోకి తీసుకొని వీరందరికీ పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ముఖ్యంగా ముందస్తు నేర నియంత్రణ చర్యల్లో భాగంగా కమ్యూనిటి కాంటాక్టు లాంటి కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని దీనిలో భాగంగా ఈ రోజు నకిరేకల్ పట్టణంలో కార్డెన్ అండ్ సెర్చ్ కార్యక్రమాన్ని నిర్వహించామని తెలిపారు. కాలనీల్లో,ఇంటి ప్రదేశాల్లో అనుమానితంగా ఎవరైనా కనబడితే వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్లో సమాచారం ఇవ్వాలని కోరారు. కొత్తగా ఇండ్లకు కిరాయిలకు వచ్చే వారి పూర్తి వివరాలు తెలుసుకున్నాకే అద్దెలకు ఇవ్వాలని సూచించారు. నేరరహిత పట్టణంగా తీర్చి దిద్దడంతోపాటు ప్రజలకు శాంతిభద్రతలు కల్పించాలని గంజాయి తదితర మాదకద్రవాలను నిలువరించడం కోసం కృషి చేస్తున్నామని తెలిపారు. జిల్లాలో గంజాయిని అరికట్టడం కోసం మూడు దశల్లో కార్యాక్రమాలను నిర్వహిస్తున్నామని చెప్పారు. ఎక్కడైన గంజాయి సేవిస్తున్నట్లు,విక్రయించినట్లు, కానీ రవాణా చేస్తున్నట్లు కానీ తెలిస్తే డయల్ 100 లేదా పోలీసులకు సమాచారం ఇవ్వాలని వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని చెప్పారు. తప్పుడు డాక్యుమెంట్లతో ఉన్నవారిని అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు.జిల్లాలో అసాంఘిక కార్యక్రమాలు జరగకుండా, నేర నియంత్రణకు ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తామని ఈ సందర్భంగా తెలిపారు.ఈ కార్యక్రమంలో డీఎస్పీ శివరాం రెడ్డి,సీఐలు కే.కరుణాకర్ రాఘవరావు, ఆదిరెడ్డి, కొండల్ రెడ్డి, మహాలక్ష్మయ్య, ఎస్ఐలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలలోని నాణ్యమైన విద్య!

-ప్రత్యేక అధికారి ఒడ్డెన్న



ఆగస్టు 5:
ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్య అందించేలా ప్రిన్సిపాల్ సమిష్టిగా కృషి చేయాలని ప్రత్యేక అధికారి ఒడ్డెన్న ఆదేశించారు.ప్రభుత్వం ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో నాణ్యమైన విద్యను అందించడానికి కట్టుబడి ఉందని పేర్కొన్నారు.మంగళవారం సదాశివనగర్ మండల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో డివిజన్ స్థాయి ప్రిన్సిపాల్ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ నాణ్యమైన విద్య సమాజ పరివర్తనకు,విద్యార్థుల భవిష్యత్తుకు ఆధారమని తెలిపారు.కాలేజీల్లో అడ్మిషన్లు పొందిన విద్యార్థులు తప్పకుండా ఇంటర్ పబ్లిక్ పరీక్షలకు హాజరయ్యేలా చూడాలని తెలిపారు.ప్రతి కాలేజీలో పేరెంట్ టీచర్ మీటింగ్స్ త్వరలో నిర్వహించాలని సూచించారు.ఫిజిక్స్ వాలా,ఖాన్ అకాడమీ వంటి ఆన్ లైన్ వేదికల ద్వారా జేఈఈ,నీట్,క్లాట్,ఎప్ సెట్ కు ఫ్రీ ఆన్ లైన్ కోచింగ్ ఇస్తున్నామన్నారు.సదాశివనగర్ ప్రభుత్వ కళాశాలకు అభివృద్ధికి 16 లక్షల రూపాయలు నిధులు మంజూరు కావడం జరిగిందని తెలిపారు.అనంతరం కళాశాల ఆవరణలో మొక్కలు నాటారు.ఈ కార్యక్రమంలో ఇంటర్ నోడల్ ఆఫీసర్ షేక్ సలాం,స్థానిక జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్,డివిజన్ పరిధిలోని వివిధ కళాశాల ప్రిన్సిపాల్ పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్మికులకు వేతనాలు చెల్లించాలి ఏఐటియుసి



కల్లూరు ఆగస్టు 05 (తెలంగాణ పత్రిక)
నూతనంగా ఏర్పడిన కల్లూరు మున్సిపల్ కార్మికులకు మున్సిపల్ చట్టాల ప్రకారం వేతనాలు చెల్లించాలని ఏఐటియుసి ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి తోట రామాంజనేయులు, మున్సిపల్ కమిషనర్ సంపత్ కుమార్ కు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం నూతనంగా కల్లూరు మున్సిపాలిటీని ఏర్పాటు చేయటంతో మున్సిపల్ మేజర్ నందిశెట్టి నాగేశ్వరరావు గ్రామపంచాయతీ తోపాటు తూర్పు పడమర లోకవరములు, పుల్లయ్య బంజారా, కృష్ణయ్య బంజర , హనుమ తండా, కప్పల బంధం, వాచ్య నాయకు తండా తదితర గ్రామపంచాయతీలో పని చేసే పారిశుద్ధ కార్మికులను గ్రామపంచాయతీ రికార్డులనుండి తొలగించారని వారందరూ ప్రస్తుతం మున్సిపల్ కార్మికులుగా కొనసాగుతున్నారన్నారు. ఇదే సందర్భంలో మున్సిపాలిటీలో పనిచేసే కార్మికులకు ఇచ్చే వేతనాలను వీరికి వర్తింపచేసి వీలైనంత త్వరగా అందించాలన్నారు. జీవో నెంబర్ 60 ప్రకారం జీతాలు చెల్లించాలని ఆయన ఈ సందర్భంగా కమిషనర్ ను కోరారు. ప్రస్తుతం సీజనల్ వ్యాధులు ప్రభలే అవకాశం ఉందనున్న కార్మికులకు గ్లౌజులు బూట్లు వంటి సేఫ్టీ కిట్స్ అందించాలన్నారు. కార్మికులందరికీ పిఎఫ్ ఈఎస్ఐ సౌకర్యాన్ని కల్పించేందుకు కృషి చేయాలి అన్నారు. కార్మికులకు హెల్త్ ఇన్సూరెన్స్ తో పాటు లైఫ్ ఇన్సూరెన్స్ ను కల్లూరు మున్సిపాలిటీ చెల్లించే విధంగా కృషి చేయాలని ఆయన ఈ సందర్భంగా కమీషనర్ ను కోరారు. వినతి పత్రం అందించిన వారిలో ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు గాదె లక్ష్మీనారాయణ ఉపాధ్యక్షులు నిమ్మటూరి రామకృష్ణ వేము రాంబాబు జిల్లా నాయకులు దామాల దయాకర్, తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ స్టాఫ్ అండ్ కాంట్రాక్టు ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా నాయకులు ఓడల కృష్ణమూర్తి, షేక్ వజీర్ మియా, వేము చార్లెస్ , శ్రీను, జయమ్మ , సుజాత తదితరులు పాల్గొన్నారు

## విషపూరిత మొక్కలు తిని గొర్రెలు మృతి

మునగాల -ప్రతినిధి, ఆగస్టు 5, (తెలంగాణ పత్రిక)



విషపూరిత మొక్కలు తిని గొర్రెలు మృతిచెందిన సంఘటన ముద్దుల చెరువు సమీపంలో సోమవారం రాత్రి చోటు చేసుకుంది. నారాయణపేట జిల్లా దువ్వాడ మండలం హనుమాన్ పల్లి గ్రామానికి చెందిన గొర్రెల కాపర్లు కొందరు సూర్యాపేట జిల్లా మునగాల మండలం మొద్దులు చెరువు సమీపంలో గొర్రెల మేతకోసం వలస రావడం జరిగింది. వారికి చెందిన సుమారు 150 గొర్రెలు మృతి చెందాయి. సూర్యాపేట జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి శ్రీనివాసరావు మంగళవారం సంఘటన స్థలాన్ని పరిశీలించి మృతిచెందిన గొర్రెలకు పోస్ట్ మార్టం నిర్వహించి, రక్త చంపిల్స్ తీసి పరీక్షలు నిమిత్తం ల్యాబ్ కి పంపించినట్లు తెలిపారు. గాజుల మల్లారం అనే విషపూరిత మొక్కలు తినడం వల్ల మృతిచెంది ఉండవచ్చునని తెలిపారు. లాబ్ రిపోర్ట్ వచ్చాక పూర్తి వివరాలు తెలుస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై బి ప్రవీణ్ కుమార్, జిల్లా గొర్రెల, మేకల పెంపకదారుల సంఘం ప్రధాన కార్యదర్శి ఉప్పుల రమేష్, మాజీ జిల్లా అధ్యక్షుడు వీరబోయిన వెంకన్న, రైతులు గోపాల మిత్ర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పెబ్బేరు పట్టణ కేంద్రంలోని బాల్యవివాహాల నిర్మూలన నూతన కమిటీ

తెలంగాణ పత్రిక వనపర్తి జిల్లా ఆగస్టు 5:



పెబ్బేరు పట్టణ కేంద్రంలోని నూతన బాల్యాల పరిరక్షణ కమిటీ వేయడం జరిగింది. ఈ కమిటీ ముఖ్య ఉద్దేశం బాల్యవివాహాలు అరికట్టడం కోసం కృషి చేస్తామని కమిటీ సభ్యులు అన్నారు. అదేవిధంగా బాల్యవివాహాలు చేసుకున్నట్లయితే బాలికలకు కానీ బాలురక్కని సమాజం పైన సంసారం పైన అవగాహన తక్కువ ఉంటుంది, చిన్న చిన్న మనస్పర్ధాలకే ఆత్మహత్యలో లేక విడాకులు తీసుకుంటున్నారు. అదేవిధంగా బాల్యవివాహంలో పుట్టబోయే సంతానం పై అనారోగ్య కరమైన వ్యాధులు పుట్టుకతోనే వస్తుంటాయి. అంగవైకల్యంతోను, అందులుగానో మరే ఇతర ఇతర సమస్యలతోనైన పుడతారని అన్నారు. బాల్య వివాహాలు చేసే తల్లిదండ్రులకు మా కమిటీ సభ్యులు అవగాహన కల్పించి బాల్య వివాహాలు జరగకుండా చూసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలోని ఆర్డీఎస్ శ్రీలక్ష్మి, ఐసిడిఎస్ సూపర్వైజర్ లక్ష్మి, నారాయణమ్మ, స్కూల్ హెచ్ ఎం భాస్కర్ రెడ్డి, స్కూల్ టీచర్ హబీబ్, స్కూల్ టీచర్, ప్రేమలత, స్వర్ణలత, యాదమ్మ, వెంకటేశ్వరమ్మ, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణం త్వరగా పూర్తి కావాలి

**-కామారెడ్డి జిల్లా కలెక్టర్**

కామారెడ్డి ,ఆగస్టు5, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ0 త్వరగా పూర్తయ్యేలా లబ్ధిదారులను ప్రోత్సహించాలని కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టర్ ఆర్గొండ గ్రామంలో పర్యటించి ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారు శ్యామవ్వ ఇంటి నిర్మాణ ప్రగతిని క్షేత్రస్థాయిలో పరిశీలించారు. కాగా గ్రామములో 27 ఇందిరమ్మ ఇండ్లు మంజూరి కాగా. 16 ఇండ్ల కు మార్కౌట్ ఇవ్వడం జరిగింది. 7 ఇండ్లు బేస్మెంట్ వరకు నిర్మాణం పూర్తయింది,8 మంది లబ్ధిదారులు వివిధ కారణములచే ఇండ్లు నిర్మించుకోవడం లేదని వ్రాత పూర్వకంగా తెలిపారు. అట్టి వారి మంజూరు ఉత్తర్వులు రద్దు కు హౌసింగ్ ఎండి కి తెలపడం జరిగింది. 6గురు లబ్ధిదారులకు లక్ష రూపాయల చొప్పున జమ కావడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఇసుక మరియు మొరం కు ఎలాంటి ప్రాబ్లం లేదని మంజూరి అయిన అన్ని ఇండ్లు ప్రోగ్రెస్ లోనికి తీసుకు వచ్చి తొందరగా పూర్తి చేయించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ పీడీ, ఏఇ, తాసిల్దార్, ఎంపీడీవో పంచాయతీ కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు. ఆర్గొండ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను సందర్శించి మధ్యాహ్నం భోజనం పరిశీలించి మెనూ ప్రకారం చిన్నారులకు ఆహారం అందించాలని అనంతరం విద్యార్థులతో ముచ్చటించి ఆహారం తీసుకునేటప్పుడు ఖచ్చితంగా చేతులను శుభ్రం చేసుకోవాలని, ప్రతిరోజు స్కూలుకు హాజరుకావాలని సూచించారు. వనమహోత్సవ కార్యక్రమం ద్వారా పాఠశాల ఆవరణలో మొక్కలు నాటి ప్రతి ఒక్క విద్యార్థి తల్లి పేరు మీద మొక్క నాటి ప్రతిరోజు నీళ్లు పోసి సంరక్షించాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డీఈవో రాజు, ఎంఈఓ, తహసిల్దార్,ఎంపీడీవో తదితరులు పాల్గొన్నారు



# ప్రభుత్వ నిబంధనల మేరకే నిర్వహిస్తున్నం

**-అధ్యక్షులు దాసరి నరసింహారెడ్డి**
**-ఘనంగా నిర్వహించిన కిరాణా వర్తక సంఘం 60వ వార్షిక దినోత్సవం వేడుకలు.**

నర్సంపేట ఆగస్టు 5 తెలంగాణ పత్రిక

నర్సంపేట పట్టణం యందు మంగళవారం రోజు కిరాణా వర్తక సంఘం నూతన కార్యాలయ భవనం ఏర్పాటు చేసుకోగా పట్టణంలో 69 మంది వ్యాపారస్తులు కుటుంబ సమేతంగా పాల్గొనగా 60వ సంవత్సరపు వార్షికోత్సవం విజయవంతం చేసుకోవడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో అధ్యక్షులు దాసరి నరసింహ రెడ్డి మాట్లాడుతూ గతంలో 1965 సంవత్సరంలో కొనసాగుతున్న వ్యాపారంలో కిరాణం, బట్టల వ్యాపార సంఘాలు కలిసి వ్యాపారం కొనసాగా కొద్ది కాలంలో రెండు విడివిడిగా విభజన చెందగా కిరాణా వ్యాపార వర్తక సంఘం కొనసాగుతూ 2005 సంవత్సరం నుండి 2025 ఇప్పటివరకు ఏకగ్రీవంగా అధ్యక్ష ఉపాధ్యక్ష ప్రధాన కార్యదర్శి పదవిలో కొనసాగుతున్నందు తోటి వ్యాపారస్తులను





అభినందిస్తూ చిట్టీల మాదిరి రూపాయలు జమ చేస్తూ మంగళవారం వ్యాపార సూచనలు క్రమశిక్షణ పద్ధతిలో పాటిస్తూ అట్టి పొదుపు డబ్బులు వచ్చే ప్రతి సభ్యునికి భూమి ప్లాట్లు కొనుగోలు చేస్తూ ప్రతి కిరాణం వ్యాపారస్తుల కుటుంబాల యందు అనేక వసతులలో సంఘం లబ్ధిపరుస్తూ వ్యాపారంలో ప్రభుత్వ సూచన మేరకు చట్టపరమైన విధులు నిర్వహిస్తూ ప్రభుత్వం చే ఎలాంటి కోర్టు శిక్ష లేకుండా 25 సంవత్సరాలుగా సంఘం కొనసాగుతుందని అన్నారు తదుపరి ప్రతి సంఘం సభ్యులు దంపతులకి నూతన వస్త్రాలతో మెమొంటలతో సన్మానించగా మిఠాయిల పంపిణీతో ఆనందం వ్యక్తపరిచారు ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్న వారు దాసరి నరసింహారెడ్డి పుట్టా రామస్వామి సోల్తి చిన్న సాంబయ్య గందె శ్రీనివాస్ గుప్తా వజినేపల్లి లక్ష్మయ్య బుస్సా బిక్షపతి పుల్లూరి లక్ష్మీనారాయణ అడ్వకేట్ లక్ష్మీనారాయణ సోల్తి వెంకట రాజ్ కుమార్ బండి వేణు పుల్లూరి వేణు గాదగోని బిక్షపతి గౌడ్ శ్రీ రాముల పోశెట్టి స్వామి కొడకండ్ల శ్రీధర్ సింగిరికొండ మనోహర్ మల్యాల నవీన్ కుమార్ రాచర్ల నాగరాజు మల్యాల రాజు బీరవెల్లి శంకర్ లింగం కుసుమ సూరయ్య ఆడెపు రవీందర్ చిమ్మని రాజు బూర నరేష్ దుబ్బా రమేష్ శిలగాని సురేష్ కె ఆర్ కపీర్ గౌడ్ బొప్పరాతి సురేందర్

# కాంగ్రెస్ కుట్రను బట్టబయలు చేసిన హరీష్ రావు

కొడకండ్ల ఆగస్టు 5 ( తెలంగాణ పత్రిక):

తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కార్యాలయం, హైదరాబాద్లో మంగళవారం మధ్యాహ్నం 12:00 గంటలకి ప్రపంచంలోనే అతిపెద్ద లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ అయిన కాళేశ్వరంపై వీడియో ప్రజెంటేషన్ నిర్వహించారు . ఈ ప్రెజెంటేషన్ కార్యక్రమాన్ని జనగామ జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో లైవ్ ప్రోగ్రాం నిర్వహించగా ముఖ్య అతిథులుగా మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు, స్టేషన్ ఘనపూర్ మాజీ శాసన సభ్యులు డాక్టర్ రాజయ్య పాల్గొన్నారు. బీఆర్ఎస్ నాయకులతో కలిసి లైవ్ టెలికాస్ట్ ను వారిద్దరూ చూశారు. ఈ సందర్భంగా ఎర్రబెల్లి దయాకర్ రావు మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ఈ 2 యేండ్ల పాలనా గాలి మోటార్లు ఎక్కి గాలి ముచ్చట్లు చెప్పడానికే సరిపోయిందని విమర్శించారు. స్వంత సోషల్ మీడియా వేదికగా అబద్దపు మాటలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం పాలన పక్కకు పెట్టి రాజకీయ కక్ష్య



సాధింపులే లక్ష్యంగా నడుస్తుందన్నారు. ఆనాడు గోదావరి నదిపై అడ్డగోలుగా ప్రాజెక్టులు కట్టి తెలంగాణాకి నీళ్లు రాని పరిస్థితుల్లో కేసీఆర్ ముందుచూపుతో కాళేశ్వరం పూర్తి చేస్తేనే తెలంగాణా సస్యాశ్యామలం అయిందన్న విషయం మర్చిపోవద్దన్నారు. అలాంటి కాళేశ్వరంపై తప్పుడు ప్రచారాలు చేస్తే ప్రజలు ఊరుకోరని తీవ్రంగా హెచ్చరించారు. పోలవరం 3 సార్లు కూలితే ఒక్కసారి కూడా ఎన్ డిఎస్ ఏ రిపోర్ట్ లేదు కానీ ఇంత పెద్ద కాళేశ్వరంలో ఒక్క మేడిగడ్డ బ్యారేజిలో 2 పిల్లర్లు కుంగితే మరమ్మతులు చేసే వెసులుబాటు ఉన్నా దాన్ని వారి రాజకీయ లబ్ధికోసం స్థానిక సంస్థల ఎన్నికల వేళ రాద్ధాంతం చేస్తున్నారని దుయ్యబట్టారు. రేవంత్ పాలన అంత ఒక టీవీ సీరియల్ లా నడుస్తోందని వెక్కిరించారు. మొన్నటివరకు ఫార్ములా 1 కేసు అన్నారు,నిన్న ఫోన్ ట్యాపింగ్ అన్నారు. ఎందులో ఏం లేకపోయేసరికి ఏం చేయాలో తోచక నేడు కాళేశ్వరం మీద పడ్డారని ఎగతాళి చేశారు. తమ్మిడిహట్టి నుండి మేడిగడ్డకు ఎందుకు మార్చారో హరీష్ రావు చాలాచక్కగా వివరించారని అభినందించారు. ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యం కాళేశ్వరంపై కాంగ్రెస్ కుట్రలను, వాస్తవాలను ప్రజల్లోకి తీసుకువెళ్ళటమే అని అన్నారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి, జనగామ, స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గాల బిఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు,కార్యకర్తలు, నాయకులు, విద్యార్థి సంఘ నాయకులు,సోషల్ మీడియా,యూత్ నాయకులు, మీడియా మిత్రులు పాల్గొన్నారు.

## ఖాతాదారులు ప్రభుత్వ బీమా పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

నర్సంపేట ఆగస్టు 5 తెలంగాణ పత్రిక

దుగ్గొండి బ్యాంక్ ఖాతాదారులు కేంద్ర ప్రభుత్వం అందించే బీమా పథకాలను సద్వినియోగం చేసుకోవాలని యూనియన్ బ్యాంక్ మేనేజర్ సర్వేశ్వరరావు తెలిపారు. కొమ్మాల యూనియన్ బ్యాంక్ ఆధ్వర్యంలో మంగళవారం నాచినపల్లి గ్రామంలో బ్యాంకులో జరిగే కార్యక్రమాలపై అవగాహన మీటింగ్ ఏర్పాటు చేయడం



జరిగింది. ఈ సందర్భంగా కొమ్మాల యూనియన్ బ్యాంక్ మేనేజర్ సర్వేశ్వరరావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ ఇన్సూరెన్స్ పథకాలైన ప్రధానమంత్రి జీవన్ జ్యోతి, జీవన్ సురక్ష పథకంలో చేరాలని సూచించారు. ఆడపిల్లలకు జీవన్ సుకన్య పథకం, బ్యాంకులో విద్యా రుణం,ముద్ర లోన్స్ కోసం దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఫైనాన్స్ లిటరసీ కోఆర్డినేటర్ తొగిటి బాస్కర్ మాట్లాడుతూ ఫోన్ లకు ఓటీపీ నెంబర్ వస్తే చెప్పవద్దని, ఓటీపీ నెంబర్ చెప్తే అకౌంట్ లో డబ్బులు సైబర్ నేరగాళ్లు దొంగిలిస్తారని తెలియజేశారు. బ్యాంకు వాళ్లు ఎవరు ఓటీపీ నెంబర్ చెప్పమని అడుగరన బ్యాంకు కస్టమర్లు ఎవరు కూడా ఓటీపీ నెంబర్ చెప్పవద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు గోల్డ్ ఆపరేటర్ తోగిటి బ్రహ్మాచారి, శ్రీకాంత్,గీసుకొండ మండల ఎస్ ఎల్ సి శ్రీకాంత్,బ్యాంకు మిత్ర బానోతు శిరీష, చేనేత కార్మిక సంఘం జిల్లా నాయకులు కొండ్ల ప్రకాష్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## బిబిపేట్ స్టబి స్టేషన్ వద్ద రైతులఆవేదన

కామారెడ్డి ,ఆగస్టు 5,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా బిబిపేట మండలం లోని వ్యవసాయ పొలాలకు కరెంటు సరిగా సరఫరా జరగడం లేదని పేర్కొంటూ ఆయా గ్రామాల రైతులు సబ్ స్టేషన్ వద్ద మంగళవారం ఆవేదన వ్యక్తం చేశారు మన పొలాలకు వచ్చే కరెంటు తక్కువ వస్తుంది కాబట్టి ఈరోజు సబ్ స్టేషన్కు వెళ్లి అక్కడ అడగడం జరిగింది అలాగే మనకు మునుపటికంటే 5 గంటల కరెంటు పైనుంచి తక్కువవస్తుంది అని వారు



చెప్పడం జరిగింది మనకు 18 గంటల కరెంటు యధావిధిగా రైతులకు అందజేయాలని మన రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుకుంటున్నాము ఇట్లు మీ తోటి రైతులు ఆవేదన చెందుతున్న రైతులు ఇప్పటికైనా ప్రభుత్వం రైతులను ఇబ్బందులు పెట్టకుండా ఇచ్చిన మాట ప్రకారం 24 గంటల కరెంటు ఇవ్వాలని ఈరోజు సబ్ స్టేషన్ వద్ద కరెంటు ఎందుకు ఇలా కోతలు విధిస్తున్నారని ప్రశ్నిస్తూ ప్రభుత్వం నుంచే రావడంలేదని స్టెబిస్టేషన్లో తెలిపారు వెంటనే ప్రభుత్వాన్ని ఎట్టి పరిస్థితిలో 24 గంట ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఇట్టి కార్యక్రమంలో రైతులు మల్లేశం ఆయన మాట్లాడుతూతు ఇప్పటికైనా రైతులను ఆదుకోవాలని మీడియాముఖ్యంగా ఆయన తెలపడం ఇతర రైతులు కూడా ఆయన వెంట ఉండి డిమాండ్ చేశారు

# విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదువుకోవాలి

కొడకండ్ల ఆగస్టు 5 ( తెలంగాణ పత్రిక):

మండల కేంద్రంలోని టీజీఆర్ఎస్ గురుకులం జూనియర్ కళాశాలను డైరెక్టర్ ఆఫ్ అడాల్ట్ ఎడ్యుకేషన్ ఉషారాణి తన బృందం తో సందర్శించారు. విద్యార్థినుల అభ్యాసన సామర్థ్యాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఆమె విద్యార్థినులతో మాట్లాడి ప్రభుత్వంఅందిస్తున్న సౌకర్యాలు విద్యార్థినులకు చేరుతున్నాయా లేదా అని తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పాఠశాలలో ఉన్న వసతులు, కావాల్సిన మౌలిక సదుపాయాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. గురుకులాల్లో ప్రభుత్వం అందిస్తున్న నాణ్యమైన విద్యను కష్టపడి కాకుండా ఇష్టపడి చదివి ఉన్నత స్థానాలు చేరుకోవాలని పిలుపునిచ్చారు. తన తో పాటు డీఈవో భోజన్న, ప్రిన్సిపల్ దిలీప్ కుమార్ మరియు ఉపాధ్యాయులు ఉన్నారు.



## ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని ఆగస్టు 9న ఘనంగా నిర్వహించాలి ఆదివాసి నాయకుల పిలుపు.



గుండాల ఆగస్టు 05 తెలంగాణ పత్రిక.

గుండాల మండల కేంద్రంలో గల గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణంలో ఆదివాసి సంక్షేమ పరిషత్ గుండాల మండల అధ్యక్షులు పూనెం రమణబాబు అధ్యక్షతన జరిగిన సమావేశంలో, ఆల్ ఇండియా ట్రైబల్ ఫోరం జాతీయ కన్వీనర్ ముక్తి సత్యం, తుడుం దెబ్బ రాష్ట్ర కార్యదర్శి పూనేం శ్రీను, ఆదివాసి సంక్షేమ పరిషత్ జిల్లా అధ్యక్షులు వాగపోయిన చంద్రయ్య దొర, మాస్ లైన్ ప్రజాపంథ మండల అధ్యక్షులు కొమరం శాంతయ్య పాల్గొని మాట్లాడుతూ, గుండాల మండల కేంద్రంలో ఆదివాసి గ్రామాల్లో ప్రతి గ్రామంలో ప్రపంచ ఆదివాసి దినోత్సవం జరుపుకొని అనంతరం గుండాల మండల కేంద్రంలో అన్ని పార్టీలకు సంఘాలకు అతీతంగా ఘనంగా జరుపుకోవాలని ఆదివాసీలంతా ఐక్యంగా ముందుకు సాగాలని అధిక సంఖ్యలో గ్రామ గ్రామాలనుంచి తరలి రావాలని ఈ కార్యక్రమంలొ ఆదివాసీ పెద్ద మనుషులు, ఉపాధ్యాయులు,విద్యార్థులు, ఆదివాసి ప్రజానీకం,అందరూ పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు, 1982 సంవత్సరంలో జెనీవాలొ ప్రపంచ దేశాల పెద్దదిక్కైనా ఐక్యరాజ్యసమితి వర్కింగ్ గ్రూప్ సమావేశం చేసి ఆమోదించి ఆగస్టు 9 న ఆదివాసీ దినోత్సవం ప్రపంచ వ్యాప్తంగా నిర్వహించాలని తీర్మానం చేసింది ఆదివాసి జాతి మొనగడ కోసం మనమంతా ఐక్యంగా ముందుకు సాగి ఆదివాసి హక్కుల చట్టాల అమలకు కృషి చేయాలని కోరారు, ఈ సమావేశంలో తుడుం దెబ్బ రాష్ట్ర కార్యదర్శి గుంపిడి వెంకటేశ్వర్లు, ఆదివాసి సంక్షేమ పరిషత్ వర్కింగ్ ప్రెసిడెంట్ పూనేం వసంత్, తుడుం దెబ్బ మండల అధ్యక్షులు చింత వెంకటేశ్వర్లు, సి.పి.ఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకులు గడ్డం లాలయ్య, పూనేం లక్ష్మయ్య, జబ్బ సుదర్శన్ పెండకట్ల. మహేందర్,తదితరులు పాల్గొన్నారు.

## యాసంగి సన్నాళ్ల కు 500 రూ.. బోనస్ రైతు ఖాతాలో చేయాలి

**-బిఆర్ఎస్ నాయకులు అలుగునూరి ఈదయ్య**

తెలంగాణ పత్రిక ,మిర్యాలగూడ ఆగస్టు ఆగస్టు 5:



యాసంగి సన్న ధాన్యం అమ్మిన రైతుల ఖాతాలో ప్రభుత్వం ఇచ్చే బోనస్ 500 జమ చేయాలి బిఆర్ఎస్ నాయకులు అలుగునూరి ఈదయ్య అన్నారు.నల్లగొండ జిల్లా మాడ్గులపల్లి మండల పరిధిలోని పలు ఐకెపి సెంటర్లో ,సన్నధాన్యం యాసంగి ఏప్రిల్ నెలలో అమ్మితే , నేటికీ సుమారు ఐదు నెలలు అవుతున్న ఇప్పటికీ బోనస్ 500 రైతుల ఖాతాలో జమ కాలేదు అన్నారు, ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే స్పందించి రైతులకు క్వింటాకు 500 చొప్పున ఇస్తానన్న బోనస్ వారి ఖాతాలో జమ చేయాలని అన్నారు. గతంలో కూడా వానాకాలం అమ్మిన సన్న ధాన్యానికి బోనస్ 500 యాసంగి పొలాలు కోసే సమయంలో రైతుల ఖాతాలో జమ చేశారని , ఈసారైనా సరైన సమయానికి రైతులకు వానాకాలం పెట్టుబడులకు ఇబ్బంది పడకుండా ప్రభుత్వం స్పందించి రైతుల ఖాతాలో బోనస్ 500 జమ చేయాలని రైతు అలుగునూరి ఈదయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## పీఎం శ్రీ జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో రోబోటిక్స్ పై శిక్షణ.

కోదాడ : ఆగస్టు 05 ( తెలంగాణ పత్రిక )




కోదాడలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో 8వ తరగతి విద్యార్థులకు రోబోటిక్స్ తయారీపై ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ శిక్షణను కోదాడ అనురాగ్ ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థులు అందించారు. ఈ కార్యక్రమంలో ఎం.సిందూ (ఫోర్త్ ఇయర్ ఈసీఈ -బి, థర్డ్ ఇయర్ ఈసీఈ కె. సంయుక్తా రెడ్డి లు విద్యార్థులకు రోబోటిక్స్ ప్రాథమిక పరిజ్ఞానాన్ని సాధారణ మోడల్స్ తయారీ విధానాలను నేర్పించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మాట్లాడుతూ. ఇలాంటి సాంకేతికతలను పాఠశాల స్థాయిలోనే పరిచయం చేయడం వల్ల విద్యార్థుల్లో సృజనాత్మకత, సమస్యల పరిష్కార నైపుణ్యాలు పెంపొందితాయని వారి భవిష్యత్తుకు దోహదపడుతుందని అన్నారు. ఇలాంటి కార్యక్రమాలతో పాఠశాల నందు అవగాహన కల్పిస్తూ ప్రోత్సహిస్తున్నందుకు పాఠశాల తరపున ఇంజినీరింగ్ విద్యార్థులకు, మరియు సోహం అకాడమీ వారికి కృతజ్ఞతలు తెలిపారు.

## మద్యం సేవించి వాహనాలు నడిపితే నేరం

**-ఎస్ఐ టివిఅర్ సూరి**

మంగపేట,ఆగస్టు 5 (తెలంగాణ పత్రిక)




మండలంలో పోలీస్ స్టేషన్ పరిధిలో 25 గ్రామ పంచాయతీలలో వివిధ ప్రదేశలాల్లో మందు సేవించి వాహనం నడిపి డ్రంక్ అండ్ డ్రైవ్ లో చిక్కిన 29 మందు బాబులను మంగపేట ఎస్ఐ టివిఅర్ సూరి మంగళవారం కోర్టులో ప్రవేశ పెట్టగా జిల్లా కోర్టు జడ్జి 35000 రూపాయలు జరిమానా విధించిగా అరుగురికి మూడు రోజుల జైలు శిక్ష అమలు చేసారని ఇక నుంచి ఎవ్వరైనా మద్యం సేవించి రోడ్డు పై వాహనాలు నడిపితే సహించిది లేదు అని ఎస్ఐ టీవీఅర్ సూరి ఓ ప్రకటనలో తెలిపారు.

## రాష్ట్రస్థాయిలో సత్తా చాటిన సైమా అకాడమీ క్రీడాకారులు

గంభీరావుపేట తెలంగాణ పత్రిక ఆగస్టు 5



రాజన్న సిరిసిల్ల జిల్లాలోని షాది ఖానా ఆదివారం రోజున జరిగిన రెండవ రాష్ట్ర స్థాయి కరాటే కుంగ్ ఫు ఛాంపియన్ షిప్ లో గంభీరావుపేటకి చెందిన సైమా అకాడమీ క్రీడాకారులు 9మంది పాల్గొని 7 బంగారు పథకాలు 2 వెండి పథకాలు సాధించి ఛాంపియన్ షిప్ కైవసం చేసుకున్నారు అని అకాడమీ కోచ్ విక్రమ్ తెలిపారు పథకాలు సాధించిన క్రీడాకారులను ఉమ్మడి జిల్లా వూషూ అధ్యక్షులు విద్యా సాగర్ యోగా కోచ్ దేవయ్య, అథ్లెటిక్ కోచ్ జంపన్న, వాకర్స్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు, జడ్పీ హెచ్ఎస్ బాలికల పాఠశాల, మోడల్ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అక్స్ ఫర్డ్ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు తల్లిదండ్రులు అభినందించారు

## నరసయ్య గూడెం గ్రామ రైతులకు జీవన ఎరువుల పట్ల
# వ్యవసాయ శాఖ విద్యార్థుల ప్రదర్శన

నేరేడుచర్ల: ఆగస్టు 5 తెలంగాణ పత్రిక



మున్సిపాలిటీ పరిధిలో నరసయ్యగూడ గ్రామంలో రైతులకి జీవన ఎరువుల పట్ల వరి పంటలకు కలిగే లాభాల గురించి వ్యవసాయ శాఖ విద్యార్థులు వివరించడం జరిగింది. ప్రస్తుత మన జీవనశైలిలో రైతులు వినియోగిస్తున్నటువంటి రసాయనిక ఎరువులు వాడకం వలన సారవంతమైన నేల కి ప్రకృతిలో జరిగే పర్యావరణ నష్టానికి రైతులు వినియోగిస్తున్నటువంటి రసాయనిక ఎరువులను ఆపివేసి రైతులందరూ ప్రకృతి సహజసిద్ధమైనటువంటి జీవన ఎరువుల వాడకాన్ని ప్రతి రైతు వినియోగించాలని ఆర్.ఏ. డబ్ల్యూ.ఈ.బి (రూరల్ డెవలప్మెంట్ ఎక్స్పీరియన్స్ ప్రోగ్రాం) ద్వారా అగ్రికల్చర్ శిక్షణకు వచ్చిన సాంస్కృతిక యూనివర్సిటీ విద్యార్థులు తమ విద్యా పరిజ్ఞానంతో రైతులకు జీవన ఎరువుల వాడకం గురించి వివరించడం జరిగింది ఈ కార్యక్రమంలో అగ్రికల్చర్ డిగ్రీ పొందిన విద్యార్థులు బి.కేదార్నాథ్, పి. సంజయ్, కే.ప్రణీత్ కుమార్ ఆర్.మనోజ్, ఆర్.విష్ణు, జే. అరుణ్ కుమార్ మరియు మండల వ్యవసాయ శాఖ సహాయ అధికారి అన్వేష్. రైతులు కే.నారాయణ ఎం. వెంకన్న డి.వంశీ తదితరులు పాల్గొన్నారు...

## పంచాయతీ కార్యదర్శులు పై ఎందుకు ఇంత కోపం

ఇల్లంతకుంట ఆగస్టు 5 తెలంగాణ పత్రిక



పంచాయతీ కార్యదర్శులు పై ఎందుకు ఇంత కోపం అని మాజీ ఎంపిటిసి ఓగ్గు నర్సయ్య ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ పంచాయతీ కార్యదర్శులు గ్రామ పరిసరాల అభివృద్ధి కోసం నిరంతరం కష్టపడుతూ చాలీచాలని జీతాలతో పేద ప్రజల కోసమే కృషి చేస్తున్నారు. ఇలాంటి వారిని ఏ కారణం లేకుండా బదిలీ చేయడం ఏంటి ? స్థానిక సంస్థల ఎన్నికలు జరపడం లేదు గ్రామాలకు మండలాలకు మార్గదర్శక ఉండవలసిన సర్పంచులు గాని ఎంపీపీలు కానీ ఎవరూ లేని ఈ సమయంలో గ్రామ స్థాయి సమస్యలను పరిష్కరించడానికి కార్యదర్శులు ఒంటరిగా పోరాడుతున్నారు. ఇల్లంతకుంట గ్రామ ప్రజల్లో ఎవరైన కానీ కార్యదర్శులపై రాతపూర్వకంగా ఫిర్యాదు చేశారా? వారు ఎవరైనా తప్పు చేశారా? ఇలాంటి ప్రశ్నలకు సమాధానం లేనప్పటికీ, అధికారులపై ఒత్తిడి చేసి వాళ్ళని బదిలీ చేయడం సరికాదు. మీకు నిజంగా అంత పలుకుబడి ఉంటే గ్రామాన్ని మండలాన్ని అభివృద్ధి పథంలో ఎలా ముందుకు తీసుకుపోవాలో అనేదానిపై కృషి చేయండి ఇల్లంతకుంట మండలంలో రోడ్లు అధ్వానంగా మారాయి గత ప్రభుత్వం మంజూరు చేసిన సిద్దిపేట నుండి ఇల్లంతకుంటకు నాలుగు వరుసల రహదారిని, జిల్లాల ఎక్స్ రోడ్ నుండి ఇల్లంతకుంట వరకు డబుల్ రోడ్డు మరియు మండల కేంద్రం నుండి సిరిసిల్ల వరకు డబుల్ రోడ్డును తిరిగి మంజూరు చేయించుకొని వచ్చి మీ యొక్క పలుకుబడిని నిరూపించుకోండి. అంతేకాని ప్రజల కోసం పనిచేస్తున్న కార్యదర్శులను స్వేచ్ఛగా పని చేసుకొనివ్వాలని ప్రజల పక్షాన డిమాండ్ చేస్తున్నాం. ఎవరో చెబితే బదిలీ చేయకుండా పని తీరుపై క్షేత్రస్థాయిలో విచారణ జరిపి నిర్ణయం తీసుకోవాల్సిందిగా జిల్లా మరియు మండల అధికారులను కోరుతున్నాము.

## మండలంలోని పాఠశాలలను సందర్శించిన
## విద్యాశాఖ డిప్యూటీ డైరెక్టర్ దుర్గాప్రసాద్





తెలంగాణ పత్రిక ఆగస్టు 5 ధర్మారం

ధర్మారం మండలంలోని ప్రాథమిక పాఠశాల, ఉన్నత పాఠశాల రచ్చపల్లి, కేజీవిబి విద్యాలయం, మాడల్ స్కూల్స్ ను తెలంగాణ రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ డిప్యూటీ డైరెక్టర్ దుర్గాప్రసాద్ మంగళవారం రోజున సందర్శించారు. రచ్చపల్లి ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులతో తెలుగు, ఇంగ్లీష్ పాఠాలను, లైబ్రరీ పుస్తకాలను చదివించారు. అలాగే గణితంలో చతుర్విధ ప్రక్రియలను పరీక్షించారు. విద్యార్థులు అద్భుత ప్రగతిని చూపించిగా డిప్యూటీ డైరెక్టర్ దుర్గాప్రసాద్ విద్యార్థులతోబాటు ఉపాధ్యాయులను ప్రశంశించారు. తర్వాత ఉన్నత పాఠశాల రచ్చపల్లిలో ఉపాధ్యాయుల బోధనను పరిశీలించారు, పాఠశాల పరిసరాలు పరిశుభ్రత తదితర అంశాలను పరిశీలించారు. తర్వాత కేజీబివి పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసి మధ్యాహ్నభోజనం నాణ్యతను పరీక్షించారు. సందర్శనలో భాగంగా మాడల్ స్కూల్ కు వెళ్లి అక్కడ నిర్వహిస్తున్న ఒకేషనల్ ఫిజికల్ ఏడ్యూకేషన్ కు సంబందించిన పరికరాలను పరిశీలించారు. ఈ సందర్బంగా స్పోర్ట్స్ గ్రూపుగా ఏర్పడ్డ విద్యార్థులకు స్పోర్ట్స్ డ్రస్ లను అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారిని డి.మాధవి, మండల విద్యాధికారి ప్రభాకర్, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు సముద్రాల వంశీ మొహనాచార్యులు, జోగు రామన్న, శోభ, ఈరవేణి రాజు కుమార్, సీఆర్పీలు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తా

**-ఐజేయు జిల్లా అధ్యక్షుడు చీటి శ్రీనివాస్.**

రాయికల్ ఆగస్టు 5 (తెలంగాణ ప్రతిక):

జిల్లాలోని జర్నలిస్టుల సంక్షేమానికి అన్ని విధాలుగా కృషి చేస్తానని ఐజేయు జిల్లా అధ్యక్షుడు చీటి శ్రీనివాస్ హామీ ఇచ్చారు. మంగళవారం జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలోని మార్కండేయ పద్మశాలి సంఘం భవనంలో ప్రెస్ క్లబ్ జేఏసీ ఆధ్వర్యంలో ఐజేయు నూతన జిల్లా కార్యవర్గానికి ఘన సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా చీటి శ్రీనివాస్ మాట్లాడుతూ, "జర్నలిస్టులకు రెండు పడక గదుల ఇళ్ల నిర్మాణం,ఆరోగ్య కార్డులు,బీమా వంటివి అందించేందుకు కృషి చేస్తాను. జర్నలిస్టులు ప్రజల సమస్యలను ప్రభుత్వానికి తెలియజేసే వారధిలా పనిచేస్తున్నారు. కానీ వారి సమస్యలు మాత్రం ఇంకా పరిష్కారం కావడం లేదు. వాటిని అధికారులకు, ప్రజా ప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తాను," అని అన్నారు. రాయికల్‌కి చెందిన జర్నలిస్టులు ఐక్యతతో ఉన్నందుకు అభినందించిన ఆయన, ఇతర ప్రాంతాల్లో కూడా ఇది ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బెజ్జంకి సంపూర్ణ చారి, ఉపాధ్యక్షులు గడ్డల హరికృష్ణ, అల్లె రాము, సంయుక్త కార్యదర్శి గుర్రం చంద్రశేఖర్, కోశాధికారి సిరిసిల్ల వేణుగోపాల్, జిల్లా కార్యవర్గ సభ్యులు నాగిరెడ్డి రఘుపతి, ఇందూరి నరేష్, బూరం లక్ష్మణ్, పెరంబుదూరు శ్రీకాంత్, రాయికల్ ప్రెస్ జేఏసీ అధ్యక్షుడు వాసరి రవి, ప్రధాన కార్యదర్శి కడకుంట్ల జగదీశ్వర్, ఉపాధ్యక్షులు చింతకుంట సాయికుమార్ , సంయుక్త కార్యదర్శి గంగాధరి సురేష్ ,సాంస్కృతిక కార్యదర్శి డాక్టర్ ఏ.ఎం. రాజు రెడ్డి, సీనియర్ పాత్రికేయులు సింగిడి శంకర్, ముజాఫర్, బొంగోని శ్రీనివాస్, ఎనుగంటి రవి,సింగని శ్యాంసుందర్, వాసం లింబాద్రి, జేఏసీ ప్రెస్ క్లబ్ సభ్యులు కళ్లెం శ్రీనివాస్, మాణిక్యం గంగాధర్ , అనుపురం లింబాద్రి గౌడ్ , ఇమ్మడి విజయ్ , దుగ్యల రామ్ పతి రావు, చెలిమెలమల్లేశం , బొమ్మ కంటి అనిల్ , మాలోత్ వెంకటేష్ , కొండ కళ్యాణ్ , గంట్యాల ప్రవీణ్ ,షాకీర్ , రషీద్ , ఎద్దండి జితేందర్ రెడ్డి , కోమటిరెడ్డి కృష్ణారెడ్డి, యాచమనేని కిరణ్ రావు, సంజీవ్ , భీమ్ రాజ్ , శంకర్ , నరేష్ , లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.





# సోషల్ మీడియాలో అల్లరి మూకల పోస్టుల పై నిప్పులు చేరిన కాంగ్రెస్ నాయకులు

**-సిగ్గు శరం ఉండాలి..! పసి పిల్లలపై మాట్లాడడానికి..!**

కల్లూరు ఆగస్టు 05 (తెలంగాణ పత్రిక)

ఎస్టీ గిరిజన ఆశ్రమ పాఠశాలలో జరిగిన విద్యార్థినుల అస్వస్థత సమయంలో హుటా హుటిన సత్తుపల్లి నియోజకవర్గ శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు టైగర్ డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ ఆదేశాలతో సుమారు 40 మంది విద్యార్థినులు స్వస్థతకు గురైన కొన్ని క్షణాల్లో హుటా హుటిన ప్రభుత్వ ఆసుపత్రిలో సొంత వాహనాల్లో ఆసుపత్రిలో చేర్పించిన వెనువెంటనే. ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్, సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ ఎమ్మార్వో పులి సాంబశివుడు, ప్రభుత్వ ఉన్నతాధికారులు ప్రభుత్వ ఆసుపత్రిలో విద్యార్థినుల ను పరామర్శించి మరియు ప్రభుత్వ ఎస్టి గిరిజన ఆశ్రమ పాఠశాల ను తనిఖీలు చేసి సిబ్బందిపై ప్రశ్నల వర్షం కురిపించి అధికారులపై సస్పెన్షన్ వేటుకు సిఫారసు చేశారు,,! అనంతరం విద్యార్థునుల ఆరోగ్య పరిస్థితి మెరుగుపడేదాకా కల్లూరు పట్టణంలోని ఉన్న డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, కల్లూరు మండల కాంగ్రెస్ సీనియర్ నాయకుల పట్ల అనుచితంగా మాట్లాడడం పోస్టు పెట్టడం సిగ్గుచేటు అని అన్నారు. ఎస్టి గిరిజన హాస్టల్లో ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ సుమారు రెండు గంటలపాటు విద్యార్థునులతో వారి సమస్యలు ప్రత్యేకంగా అడిగి తెలుసుకుని పరిస్థితిని అంచనా వేశారు..! ప్రజాస్వామ్యంలో ప్రజలిచ్చిన తీర్పును గౌరవిస్తూ ప్రజల పక్షాన ప్రతిపక్షాలు అండగా ఉండాలి కానీ..' "మంచి ఎవరు చేసినా జీర్ణించుకోలేని ప్రతిపక్ష పార్టీ అల్లరి మూకలు పెట్టే ప్రతి పోస్ట్ కు స్పందించాల్సిన అవసరం లేదని కాంగ్రెస్ పార్టీ క్యాడర్ కు సీనియర్ ముఖ్య నాయకులు విజ్ఞప్తి చేశారు,,! పసిపిల్లలు విద్యార్థునులు 40 మంది ప్రాణాపాయ స్థితిలో ఉంటే సొంత వాహనాల్లో వారి సొంత బిడ్డల ల రక్షించిన కాంగ్రెస్ నాయకులపై అనుచిత పోస్టులు పెట్టడం వారి దిగజారుడు రాజకీయాలకు నిదర్శనమని భావిస్తున్నామని అన్నారు. ప్రతిపక్ష పార్టీల నాయకులు కార్యకర్తలు ఒక్కరైనా సహాయ కార్యక్రమాలలో పాల్గొన్నారా..! సిగ్గు లేకుండా వ్యంగాస్త్రాలతో పోస్ట్ లు పెట్టడం మీ దిగజారుడు నీచమైన ఆలోచనలకు అద్దం పడుతుందని ఇకనైనా బుద్ధి తెచ్చుకోవాలని హితవు పలికారు. విద్యార్థునులకు అస్వస్థత సంఘటన జరిగిన కొన్ని క్షణాల్లో ప్రభుత్వ యంత్రాంగం మొత్తం ప్రభుత్వాసుపత్రిలో కనిపించడం లేదా..! రాజకీయాలు చేయడానికి పసిపిల్లలు విద్యార్థునులు దొరికారా...! పసిపిల్లలు ఘోషిస్తుంటే వారి ఆర్తనాదాలు వినపడలేదా..! మీకు మీ పార్టీకి..! సభ్య సమాజం తలదించుకునే పోస్ట్ పెడితే ప్రజలే మీకు తగిన బుద్ధి మరోసారి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారు...! మీ హయాంలో జరిగిన సంఘటనపై విచారణ చేశారా...! మీ దరిద్రపుగొట్టు ఆలోచనలతో మీ పార్టీ అతల పాతాళంలోకి వెళ్ళింది మరిచిపోయారా...! నీచాతి నీచమైన ఆలోచనలకు పసిపిల్లల ప్రాణాలు తీసే సంస్కృతి మీదని మర్చిపోయారా..! జిల్లా మొత్తం ఉన్నతాధికారుల సైతం ఎస్టి గిరిజన పసిపిల్లల అస్వస్థత పై ఆరా తీస్తుంటే మీరు నిద్రపోతున్నారా...! వ్యంగంగా పోస్ట్ పెట్టి ఇదే రాజకీయం అనుకుంటున్నారా..! ఆపత్కాలంలో విద్యార్థులను రక్షించారు కనుక యుద్ధనౌకలు అని సంబోధించాము..! మంచి పని చేస్తే కీర్తించడం తప్ప,,! విద్యార్థునుల ప్రాణాలు కాపాడిన కాంగ్రెస్ నాయకుల మానవత్వం మీకు గుర్తుకు రాలేదా..! రాజకీయాలు చేసుకోండి....! పసిపిల్లలపై అవాకులు చవాకులు వ్యంగమైన పోస్టు పెట్టడం సత్తుపల్లి నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత పేదోళ్ల ఆపద్బాంధవుడు నిరంతరం ప్రజల్లో ఉండే ఎమ్మెల్యే దంపతులపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే ప్రజలు క్షమించరు, మీకు ఇంకొక పర్యాయం ఘోరమైన ఓటమి తప్పదని కాంగ్రెస్ నాయకులు హెచ్చరిస్తున్నారు..!



# ఆస్పిరేషన్ జిల్లా నుండి ఇన్స్పిరేషన్ జిల్లాగా మారాలి
# జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి ఆగస్టు 5 తెలంగాణ పత్రిక

కొత్తగూడెం : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆస్పిరేషన్ జిల్లాగా కాకుండా దేశానికే ఆదర్శంగా నిలిచే ఇన్స్పిరేషన్ జిల్లాగా రూపాంతరం చెందాలనే లక్ష్యంతో ప్రతి శాఖ సమన్వయంతో కృషి చేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ సూచించారు. మంగళవారం ఐడిఓసి కార్యాలయంలో నిర్వహించిన సంపూర్ణత అభియాన్ సమ్మాన్ సమారోహ్ జిల్లా స్థాయి అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమంలో కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. జిల్లా ప్లానింగ్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి జిల్లా ప్రణాళిక అధికారి (సిపిఓ) సంజీవరావు అధ్యక్షత వహించగా, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యాచందన తో కలిసి కలెక్టర్ జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం సిపిఓ సంజీవరావు మాట్లాడుతూ ఆకాంక్షిత జిల్లాల అభివృద్ధి లో భాగంగా జిల్లాలో వివిధ శాఖలు చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లాను అభివృద్ధి పథంలో నడిపించేందుకు విశేష కృషి చేస్తున్న కలెక్టర్ ను అధికారులు సన్మానించారు అనంతరం, కలెక్టర్ మాట్లాడుతూ.. ఆస్పిరేషనల్ డిస్ట్రిక్ట్‌గా గుర్తింపు పొందిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రాష్ట్ర స్థాయిలో అగ్రస్థానంలో నిలవడం గర్వకారణమని అన్నారు. కేంద్ర ప్రభుత్వం మరియు నీతి అయోగ్ సంయుక్తంగా వెనుకబడిన జిల్లాల అభివృద్ధి చేయడమే లక్ష్యంగా చేపట్టిన ఆస్పిరేషనల్ డిస్ట్రిక్ట్ ప్రోగ్రామ్ ద్వారా జిల్లాలో అనేక రంగాల్లో విస్తృతంగా అభివృద్ధి కార్యక్రమాలు అమలవుతున్నాయని, ప్రతి ఉద్యోగి సమర్థంగా పనిచేయడంతోనే జిల్లా ఈ స్థాయికి చేరుకుందని కలెక్టర్ తెలిపారు. సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా అన్ని విభాగాల సమన్వయంతో కార్యాచరణ చేపడుతున్నామని, దీని ద్వారా జిల్లా దేశవ్యాప్తంగా ఆదర్శ జిల్లాగా నిలవనుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఇంకుడు గుంతలు తవ్వాలి అనే పిలుపుతో జిల్లాలో చేపట్టిన సామూహిక కార్యక్రమం గ్రామీణ ప్రాంతాల నుండి ప్రారంభమై జిల్లావ్యాప్తంగా విస్తరించి, దేశానికి ఆదర్శంగా నిలిచిందని అన్నారు. జిల్లా వ్యాప్తంగా పిల్లలలో పోషకాహార లోపం, ఎనీమియా వంటి సమస్యలను ఎదుర్కొనేందుకు వివిధ చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. మునగాకు వంటివి ఆహారంలో చేర్చడం ద్వారా ఎనీమియా రాకుండా నియంత్రించవచ్చని వివరించారు. వైద్య, మహిళా శిశు సంక్షేమ శాఖల సమన్వయంతో జిల్లాలో అవసరమైన శిక్షణా తరగతులు నిర్వహించి ఆహారపు అలవాట్లను మెరుగుపరిచేలా చర్యలు తీసుకోవాలన్నారు. విద్యా రంగాన్ని మరింత బలోపేతం చేయడానికి స్మార్ట్ అంగన్వాడీలు, డిజిటల్ తరగతులు, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ టెక్నాలజీ వంటివి ఉపయోగపడుతున్నాయని, సిడిపిఓ, సూపర్వైజర్లు మరియు అంగన్వాడీ టీచర్లు సమన్వయంతో అంగన్వాడీ కేంద్రాలను అభివృద్ధి పరచడానికి ప్రణాళికలు రూపొందించాలన్నారు. రేగళ్ల అంగన్వాడీ కేంద్రంలో గతంలో చీకటి, ఉక్క పోత వల్ల పిల్లలు రావడం తగ్గిపోయిందని, ఇప్పుడు విద్యుత్, ఫ్యాన్ వంటివి ఏర్పాటు చేయడం వల్ల పిల్లల హాజరు పెరిగిందని వివరించారు. జిల్లా వ్యాప్తంగా ప్రతి అంగన్వాడీ కేంద్రం మరియు ప్రతి పాఠశాలలో విద్యార్థుల అవసరాలకు అనుగుణంగా మౌలిక వసతులు కల్పించేందుకు ఉన్నటువంటి సమస్యలు మరియు వాటి పరిష్కారాలను నివేదికల సమర్పించడం ద్వారా ఒక్కొక్కటిగా పరిష్కరిస్తామని అన్నారు. దీని ద్వారా విద్యారంగంలో అత్యుత్తమ ఫలితాలను సాధించవచ్చు అని కలెక్టర్ తెలిపారు. జిల్లాను అభివృద్ధి పథంలో నడిపించేందుకు ప్రతి శాఖలో ఉన్నతాధికారులు క్షేత్రస్థాయిలో పనిచేసే సిబ్బందితో సమన్వయంగా ముందుకు సాగాలని, ప్రతి కార్యక్రమాన్ని లక్ష్య ప్రాతిపదికన అమలు చేయాలని సూచించారు. భవిష్యత్తులో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పేరు దేశవ్యాప్తంగా ఆదర్శ అభివృద్ధి జిల్లాగా వినిపించేలా ప్రతి ఒక్కరూ తమ బాధ్యతను నిబద్ధతతో నిర్వర్తించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా జిల్లాలో ఆకాంక్షిత అభివృద్ధి లక్ష్యాల్లో విశేష కృషి చేసిన స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, సిపిఓ సంజీవరావు,జిల్లా వ్యవసాయ శాఖ అధికారి బాబురావు, జిల్లా వైద్య శాఖ అధికారి జయలక్ష్మి, మహిళా శిశు సంక్షేమ మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ అధికారిని స్వర్ణలత లేనినా, జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర చారి ( రిటైర్డ్) మరియు ఉద్యోగులకు, సిబ్బందికి 133 మందికి మెడల్స్, ప్రశంసాపత్రాలు, మెమెంటోలు జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ చేతుల మీదుగా ప్రదానం చేశారు. వారి సేవలను గుర్తించి మెచ్చుకోవడం ద్వారా మరింత ఉత్సాహంతో సేవలందించేందుకు ప్రతి ఉద్యోగి ముందుకు రావాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో విద్య, వైద్య, మహిళా శిశు సంక్షేమ మరియు ప్రణాళిక శాఖ తదితరులు శాఖల ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.




# విషపూరితమైన మేత తిని 150 గొర్రెలు మృత్యువాత

**-సుమారు మృతి చెందిన గొర్రెల విలువ 15 లక్షలు -**

కోదాడ: ఆగస్టు 05 (తెలంగాణ పత్రిక )

విషపూరితమైన మొక్కలు తిని సుమారు150 గొర్రెలు మృతిచెందాయి. ఈ ఘటన మునగాల మండలం మొద్దులచెరువు స్టేజీ సమీపంలో జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం నారాయణపేట జిల్లా దువ్వాడ మండలం హనుమాన్పల్లి గ్రామానికి చెందిన కొర్ల శివకుమార్ కు చెందిన గొర్రెల మంద మేత కోసం కొంతకాలం క్రితం మునగాల మండలం చేరుకుంది. ఈ క్రమంలో సోమవారం ఉదయం మేతకు వెళ్లి వచ్చిన గొర్రెల మందలోని 150 గొర్రెలు రాత్రి ఆకస్మాత్తుగా మృత్యువాత పడ్డాయి. మండలంలో విధులు నిర్వర్తిస్తున్న ఓ పశు వైద్యా ధికారికి సమాచారం ఇవ్వడంతో వారు వచ్చి గొర్రె లను పరిశీలించి విషపూరితమైన మొక్కలు తినడం వలన మృతిచెంది ఉండవచ్చని అనుమానం వ్యక్తం చేశారు. మృతిచెందిన గొర్రెల విలువ 15 లక్షల వరకు ఉంటుందని గొర్రెల కాపరులు తెలిపారు.



# కబ్జా చేసిన ప్రభుత్వ భూమిని పేద ప్రజలకు ఇవ్వాలి

-కాంగ్రెస్ పెద్దలకు ముడుపులు ముట్టినయ?కబ్జా చేసిన వారిపై చర్యలు ఏవి?

-అన్ని మండలాల్లో బీఆర్ఎస్,కాంగ్రెస్ కుస్తీ పడుతుంటే,ముస్తాబాద్ మండలంలో దోస్తీ పడుతున్నారు ఎందుకు?

-భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు సౌళ్ళ క్రాంతి కుమార్

ముస్తాబాద్ ఆగష్టు 05(తెలంగాణ పత్రిక):



ముస్తాబాద్ మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు సౌళ్ళ క్రాంతి కుమార్ పత్రిక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ రాజన్న సిరిసిల్ల జిల్లాలో అన్ని మండలాల్లో బీఆర్ఎస్,కాంగ్రెస్ కుస్తీ పడుతూ ఉంటే ముస్తాబాద్ కేంద్రంలో మాత్రం దోస్తీ పడుతున్నాయి అన్నారు.ఇక్కడ ప్రభుత్వ భూములు కేటీఆర్ గత 2009 నుండి అసైన్మెంట్ కమిటీ మెంబర్ గా ఉన్నప్పటి నుండి కేటీఆర్ అనుచరులు,కుటుంబ సభ్యులు కావచ్చు వారందరూ కూడా ఎక్కడ పరం పోగులు,అసైన్డ్ భూములు ఉంటే అక్కడ కబ్జా చేసి,అక్కడ భూమిని కొనుక్కొని కబ్జా చేయడం మొదలు పెట్టారన్నారు.ఇది ముస్తాబాద్ మండల ప్రజలందరికీ తెలిసిన విషయమే అన్నారు.మరి ఈరోజు దళిత బహుజనులకు,అణగారిన అట్టడుగు వర్గాలకు చెందాల్సిన ప్రభుత్వ అసైన్డ్ భూమిని దొరలు కబ్జా చేయడం ఏంటి? అని భారతీయ జనతా పార్టీ తరఫున ప్రశ్నిస్తున్నాం అన్నారు.వారు కబ్జా చేసిన భూమి అన్నింటిని తిరిగి ప్రభుత్వమే స్వాధీనం చేసుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే అన్నారు.కానీ ముస్తాబాద్ లో ఎందుకు చర్యలు చేపట్టడం లేదన్నారు.సర్వే నంబర్ :410 నామాపూర్, గూడూర్ మధ్యలో పల్లగుట్ట కు సంబంధించింది కావచ్చు, అదేవిధంగా రైస్ మిల్ దగ్గర ఉన్న 608 సర్వే నెంబర్ ఇలా చూసుకుంటే పలు గ్రామాల్లో భూమిని అలాగే కవిత పేరు మీద ఉన్న క్రషర్ ఎంతకు లీజ్ కి తీసుకుందన్నారు.ఎంత భూమి ఆక్రమణకు గురి అవుతుంది అన్నారు.వాళ్ల వ్యాపారం కోసం తీసుకున్న భూములు కాకుండా అదనంగా ఎంత భూమిని కబ్జా చేశారో దాన్ని తిరిగి ప్రభుత్వం స్వాధీనం చేసుకొని పేద ప్రజలకు ఇవ్వాలని భారతీయ జనతా పార్టీ తరఫున డిమాండ్ చేస్తున్నాం అన్నారు.మరి ఈరోజు కాంగ్రెస్ పెద్దలకు ముడుపులు ముట్టినయ?రహస్య మంతనాలు జరిగాయా?ఎందుకోసం వాళ్ల మీద చర్యలు తీసుకుంటలేరు అన్నారు.మండల కేంద్రంలో చాలా ప్రభుత్వ భూములు ఉండగా, ఎక్కడెక్కడ కబ్జాకు గురైనవో ఆ భూములు గుర్తించి,ఎందుకు స్వాధీనం చేస్తలేరు? చర్యలు ఎందుకు తీసుకుంటలేరు అని అన్నారు.ఎంత భూమి ఆక్రమణకు గురి అయిందో,ఎంత భూమి తిరిగి స్వాధీనం చేసుకున్నారో ప్రభుత్వం పత్రికా ముఖంగా నిరూపించాలి అని అన్నారు.లేని పక్షాన మీరు రహస్యంగా ఒప్పంధం ఎక్కడ చేశారో?కాంగ్రెస్ పెద్దలకు ఎంత ముట్టినవి?దానికి మధ్య వర్తులు ఎవరు? రాయబారిగా వ్యవహరించిన వారు ఎవరు?ఇవన్నీ విషయాలు బట్టబయలు చేయడానికి భారతీయ జనతా పార్టీ సిద్ధంగా ఉంది అని అన్నారు.ఆక్రమణకు గురైన ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకొని పేద ప్రజలకు పంచాలని భారతీయ జనతా పార్టీ తరఫున డిమాండ్ చేస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా నాయకులు,మండల నాయకులు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

# పంటలను సందర్శించిన శాస్త్రవేత్తల బృందం

-డాక్టర్. యు. నాగభూషణం.

-ఎరువులు తక్కువ మోతాదులో ఎక్కువసార్లు వెయ్యాలి.

-మండల వ్యవసాయ అధికారి హరి ప్రసాద్.

పరకాల నియోజకవర్గం ఆగస్టు 5 తెలంగాణ పత్రిక



తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం, వరంగల్ శాస్త్రవేత్తల బృందం జిల్లా లోని, గీసుకొండ మండలంలో పలు గ్రామాల్లోని వివిధ పంట పొలాలను సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్. యు. నాగభూషణం మాట్లాడుతూ రైతులు కలుపు యాజమాన్యం పై జాగ్రత్త వహించాలని వరిలో గడ్డి జాతి కలుపు మొక్కల నివారణకు ఫినాక్సి ప్రాప్ ఈథైల్ (రైస్ స్టార్) అనే మందును ఎకరాకి 350 మిల్లీమీటర్ల చొప్పున 200 లీటర్ల నీటిలో కలుపుకొని పిచికారి చేసుకోవాల్సిందిగా సూచించారు. అలాగే వెడల్పాటి ఆకు కలుపు మరియు తుంగ నిర్మూలనకై ట్రై ఫోమో ం ఈత్ ఆక్సీ సల్ఫురాన్(కౌన్సిల్ ఆక్టివ్) మందును ఎకరానికి 90 గ్రాములు చొప్పున 200 లీటర్ల నీటిలో పిచికారి చేసుకోవాల్సిందిగా సూచించారు. అలాగే వరిలో కొన్ని పొలాల్లో మురుగు నీరు అధికంగా ఉండడం వల్ల సల్ఫైడ్ ఇంజురీ గుర్తించి నివారణకు సల్ఫర్ ఎరువులు వాడొద్దని, పొలం అరబెట్టాలని సూచించడం జరిగింది. పత్తి పంటలో ప్రస్తుత వాతావరణ పరిస్థితుల్లో రసం పీల్చేచే పురుగుల నివారణకై వేప నూనె 1500 పిపిఎం ఎకరాకు లీటర్ లేదా అసిఫేట్ ఎకరాకు 300 గ్రాములు చొప్పున పిచికారి చేసుకోవాలని.మొక్కజొన్నలో ఆకుమాడు తెగులును గుర్తించడం జరిగిందని దీనికి నివారణగా ప్రాపికోనజోల్ అనే మందును ఎకరాకి 200 మి.లీ. పిచికారి చేయ్యాలని సూచించారు.వ్యవసాయ అధికారి హరి ప్రసాద్ మాట్లాడుతూ పత్తిలో రసంపీల్చే పురుగుల నివారణకు1:20 నిష్పత్తిలో ఫ్లనికామైడ్ మందును నీటిలో కలుపుకొని బొట్టు పెట్టే పద్ధతి ద్వారా లేత కాండానికి పూసుకోవాలి అని సూచించారు. రసాయనిక ఎరువులైన యూరియా 25 కిలోలు పోటాష్ 10కిలోలు పంట 20, 40, 60 రోజులప్పుడు అంటే (20 రోజుల వ్యవధిలో) వేసుకుంటే పత్తి పంట ఆరోగ్యం గా ఎదిగి మంచి నాణ్యమైన దిగుబడులు వచ్చే అవకాశం ఉందన్నారు. ఈ బృందంలో శాస్త్రవేత్తలు డాక్టర్ ఏ.విజయభాస్కర్, డాక్టర్ ఆర్. విశ్వతేజ లతో పాటు శ్రీ పి.హరి ప్రసాద్ బాబు (గీసుకొండ మండల వ్యవసాయ అధికారి) మరియు ఏఈఓలు సంపత్, రజిని అభ్యుదయ రైతులు పాల్గొన్నారు.

# పేద ప్రజలకు వరం లాంటిది ఉచిత వైద్య శిబిరాలు

-ఆసుపత్రులకు వెళ్లలేక సతమతమయ్యే సామాన్య ప్రజల కోసం ఉచిత వైద్య శిబిరం.

-ప్రతి మహిళ చైతన్యవంతమై వంటిల్లును వైద్యశాల గా మార్చాలి.

-ఇండియన్ మెడికల్ అసోసియేషన్ కార్యదర్శి డాక్టర్ ఉడుగుల సురేష్.

హుజురాబాద్ ఆగస్టు 05 (తెలంగాణ పత్రిక)





వైద్య చికిత్స కోసం ఆసుపత్రులకు వెళ్లలేక సతమతమయ్యే సామాన్య ప్రజల కోసం ఉచిత వైద్య శిబిరాలు దోహదపడతాయని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ కార్యదర్శి ప్రముఖ ఫిజీషియన్ క్రిటికల్ కేర్ వైద్య నిపుణుడు డాక్టర్ ఉడుగుల సురేష్ అన్నారు. మండల కేంద్రమైన ఇల్లంతకుంట ప్రభుత్వ పాఠశాల ఆవరణలో మంగళవారం రోజున జన వికాస ఆధ్వర్యంలో జమ్మికుంట సంజీవని మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి సౌజన్యంతో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో డాక్టర్ సురేష్ మాట్లాడుతూ వైద్య సలహాలు,సూచనలు ఇచ్చారు. తాను పదవ తరగతిలో ప్రతిభావంతంగా మార్కులు వచ్చిన సందర్భంగా బాలవికాస స్వచ్ఛంద సేవా సంస్థ పదివేల రూపాయలు రివార్డును మరియు మెమొంటోను పొందడాన్ని తాను జీవితంలో మర్చిపోలేని ఘట్టంగా పేర్కొన్నాడు. ప్రముఖ కాంగ్రెస్ నాయకుడు మాజీ సర్పంచ్ పెద్ది కుమార్ మాట్లాడుతూ ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని వైద్యులు తరచుగా ప్రభలే ఈ సీజన్లో నిరుపేద ప్రజలను చైతన్యవంతం చేసే కార్యక్రమంలో భాగంగా జన వికాస గ్రామీణ ప్రాంతాలలో ఉచిత వైద్య శిబిరాలను పెద్ద ఎత్తున నిర్వహించడం పట్ల ఆయన అభినందించాడు. ఇటలీ దేశంలోని కేథలిక్ యూనివర్సిటీ ఆఫ్ మిలాన్ కి చెందిన ఆల్బర్తో, ఫ్రాన్సిస్కా లు అనే ఇద్దరు విద్యార్థులు తమ ఇంటర్ షిప్ కోర్సులో భాగంగా ఇల్లంతకుంట లో జరిగిన ఉచిత వైద్య శిబిరాలను సందర్శించి ప్రజల ఆహారపు అలవాట్లను వైద్యుల గురించి సామాజిక ఆర్థిక స్థితిగతుల గురించి అడిగి తెలుసుకున్నారు. బాలవికాస జమ్మికుంట సెంటర్ మేనేజర్ పబ్లిక్ సులోచన మాట్లాడుతూ ప్రతి మహిళ చైతన్యవంతమై వంటిల్లును వైద్యశాల గా మార్చాలని మహిళల సాధికారిక వల్లనే దేశం అభివృద్ధి చెందుతుందని అన్నారు. బాలవికాస సీనియర్ అసోసియేట్ రమ మాట్లాడుతూ మారుమూల గ్రామంలో జరుగుతున్న వైద్య శిబిరాలలో ఎన్నడూ ఆసుపత్రి ముఖం చూడని వాళ్ళు కూడా వైద్య శిబిరాలో వైద్య పరీక్షలు చేయించుకోవడం పట్ల ఆమె హర్షం వెలిబుచ్చారు. ఈ సందర్భంగా ఇటలీ విద్యార్థులను, వైద్యులను పెద్ది కుమార్ శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బాలవికాస కోఆర్డినేటర్ ఆసియా సంజీవని మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ పిఆర్వోలు హరీష్ ,దేవేందర్ స్టాఫ్ మమత ,అనురూప ,అజిత్ ,మహేష్ మరియు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఎన్ హెచ్ గ్రీన్ ఫీల్డ్ హైవే తక్కువ ఎత్తులో బ్రిడ్జి నిర్మాణం

-సుమారు 18 ఫీట్లు ఎత్తులో జరగవలసిన పని.

-అధికారులను నిలదీసిన మాజీ సర్పంచ్ మాదాసు అనంతలక్ష్మి రవి.

నర్సంపేట ఆగస్టు 5 తెలంగాణ పత్రిక





నెక్కొండ మండలం అలంకాని పేట మీదుగా పోవుచున్న గ్రీన్ ఫీల్డ్ నేషనల్ ఎన్ హెచ్ హైవే రోడ్డు బ్రిడ్జి పనులు జరుగుచున్నవి గత వారం క్రితం తక్కువ ఎత్తులో నిర్మాణం పనులు జరుగుతున్నాయని బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా రూపంలో పనులు ఆపించడం జరిగినది అది మీ అందరికీ తెలిసిన విషయమే దానికివారు ఎత్తు పెంచుతామని హామీ ఇవ్వడం జరిగింది కానీ ఈరోజు మళ్లీ ఎత్తు పెంచకుండా పనులు చేస్తున్నారు విషయం తెలుసుకున్న నాయకులు అట్టి బ్రిడ్జి 18 ఫీట్ల హైట్ ఉండవలసిన బ్రిడ్జి నిర్మాణం 14 ఫీట్లతో మాత్రమే పోస్తున్నారు జరుగుతున్న అట్టి పనులను గ్రహించి 18 ఫీట్లు హైటుతో పనులను జరపవలసిందిగా సంబంధిత అధికారులను మరోసారి నిలదీయడం జరిగినది నిత్యం వరంగల్- టూ మహబూబాబాద్ రద్దీగా ఉండే ఈ యొక్క రోడ్డు పెద్ద పెద్ద వాహనాల రాకపోకలకు ఇబ్బంది జరుగుతుంది కాబట్టి ఎత్తు పెంచవలసిందిగా కోరడమైనది దానికి ఎన్ హెచ్ వాళ్ళు రెండు రోజుల లో డ్రాఫ్ట్ చేంజ్ చేసుకొని సరైన ఎత్తులో నిర్మాణం చేపడతామని అన్నారు అయినప్పటికీ అట్టి పనికి అనుమతులు వచ్చే వరకు పనులు ఆపాలని డిమాండ్ చేస్తూ ప్రస్తుతం అట్టి పనులకు 18 ఫీట్లు ఎత్తు అనుమతి వచ్చిన తర్వాతనే పనులు చేయాలని అప్పటివరకు పనులను నిలిపివేయాలని బిఆర్ఎస్ పార్టీ నాయకులు లేక పూర్వకంగా ఫిర్యాదు చేయడం జరిగినది ఈ యొక్క కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ గుంటుక సోమయ్య మాజీ సర్పంచ్ మాదాసు రవి కోరుకొండపల్లె మాజీ సర్పంచ్ శ్రీనివాస్ తోపనపల్లి మాజీ సర్పంచ్ బల్ల వెంకన్న రైతు సమన్వయ కమిటీ మెంబర్ కోలా సారంగపాణి తదితరులు

## ములుగు జిల్లా ఆర్డీవోకి వినతి పత్రం అందజేసిన

# బిఆర్ఎస్ పార్టీ నాయకులు



వెంకటాపురం ( ఆగస్టు 5 తెలంగాణ పత్రిక)

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు సంబంధించిన ఇసుక లారీలను వెంటనే నిలిపివేయాలని బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఆర్డిఓ గారికి వినతిపత్రం అందజేశారు ములుగు జిల్లా మారుమూల ఏజెన్సీ ప్రాంతమైన వెంకటాపురం వాజేడు మండలాలకు ఇసుక లారీల వల్ల త్రీవర నష్టం వాటిల్లుతుందని ఇసుక లారీల వల్ల రోడ్లు గుంతల మాయమై మూడు నెలలుగా భద్రాచలానికి ఆర్టీసీ బస్సు సౌకర్యం లేకుండా పోయిందని వినతి పత్రంలో పేర్కొన్నారు ముఖ్యంగా ఈ ప్రాంత వాసులు గర్భిణీ స్త్రీలు విద్యార్థులు ప్రజలు భద్రాచలానికి రహదారి సౌకర్యం లేక ఇబ్బందులు పడుతున్నారని వెంటనే భద్రాది కొత్తగూడెం జిల్లా నుండి వస్తున్న ఇసుక లారీలను ఈ వైపు రాకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు నిత్యం వందల లాది లారీలు ఈ రహదారి నుండి హైదరాబాద్ పట్టణానికి వెళ్తున్నాయని ఇప్పటికే పాడైపోయిన రోడ్లు పెద్ద పెద్ద గుంతల మాయమై పనికిరాకుండా పోతుందని వంతెనలు సైతం ధ్వంసం అయిపోయాయని చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు గంప రాంబాబు, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ముదుంబా శ్రీనివాస్, అధికార ప్రతినిధి డర్ర దామోదర్, ఉపాధ్యక్షులు జాగర శివాజీ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

# భారీగా సెల్ ఫోన్లు రికవరీ ఎస్సై రామారావు

-లక్ష రూపాయల విలువచేసే సెల్ఫోన్ల ను రికవరీ చేసిన

-ఐదు సెల్ ఫోన్లు బాధితులకి అందజేత.



తెలంగాణ పత్రిక ఆగస్టు 5 ఖమ్మం స్టావర్/వైరా

వైరా మండలంలో గత కొంత కాలంగా చోరీ అవుతున్న అలాగే పోగొట్టుకున్న మొబైల్ ఫోన్లను అతి తక్కువ సమయంలో వైరా పోలీసులు రికవరీ చేశారు.బాధితుల నుంచి వచ్చిన ఫిర్యాదుల నేపథ్యంలో సాంకేతిక పరిజ్ఞానంతో 1లక్షలు విలువ చేసే 5 సెల్ఫోన్లను రికవరీ చేసి,వాటిని బాధితులకు అందించారు. వైరా ఎస్సై రామారావు మాట్లాడుతూ ప్రజలు ఎవరు పాత మొబైల్ ఫోన్ల ను కొనరాదని మొబైల్ ఫోన్లను జాగ్రత్తగా ఉంచుకోవాలని నేరస్తులు దొంగలించిన మొబైల్ ఫోన్లను దుర్వినియోగం చేసే అవకాశం ఉన్నందున అప్రమత్తంగా ఉండాలన్నారు.ఫోన్ లను రికవరీ చేయడంలో కృషి చేసిన పోలీస్ సిబ్బందినీ అభినందించారు.బాధితులు సెల్ ఫోన్లు తీసుకున్న అనంతరం ఎస్సై రామారావుకి పోలీసు సిబ్బందికి కృతజ్ఞతలు చెప్పారు..

# సంగారెడ్డిలో 259 మొబైల్ ఫోన్లు రికవరీ

సంగారెడ్డి ఆగస్టు 05 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి టీ .మాణిక్యం..



%జవఱతీ% పోర్టల్ ద్వారా 259 మొబైల్స్ రికవరీ చేసినట్లు సంగారెడ్డి జిల్లా ఎస్పీ పరతోష్ పంకాజ్ తెలిపారు. సంగారెడ్డి జిల్లా పోలీస్ కార్యాలయంలో బాధితులకు సెల్ ఫోన్ లను మంగళవారం అందించారు. ఎస్పీ మాట్లాడుతూ రాష్ట్రంలోనే కాకుండా పురుగు రాష్ట్రాల్లోని వివిధ ప్రాంతాల నుండి రికవరీ చేయడం జరిగిందని తెలిపారు సెల్ఫోన్ పోతే వెంటనే విరాట్ చేయాలని తెలిపారు. యాప్ ద్వారా సెల్ఫోన్ పోడగొట్టుకున్న వారు మీ సేవలో విరాధిచేసి పోలీస్ స్టేషన్లో ఇస్తే రికవరీ చేసి పెడతారని ఆయన తెలపడం జరిగినది.

## పిండిప్రోలు గ్రామానికి రెండవ దశలో 100% ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తానని హామీ ఇచ్చిన రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి



(తెలంగాణ పత్రిక ఆగస్టు 5 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)

తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ మరియు గృహ నిర్మాణ శాఖ మంత్రి వర్యులు శ్రీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి తిరుమలాయపాలెం మండలంలో రేషన్ కార్డులు, కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పిండిప్రోలు గ్రామంలో గృహ నిర్మాణ ఆశావహులు (L1దశలో) 490 కి పైగా ఉన్న విషయాన్ని వివరిస్తూ మా గ్రామానికి ఎక్కువ మొత్తంలో గృహాల మంజూరు అవశ్యకతను సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ బృందం మంత్రి కి వివరిస్తూ వినతి పత్రం సమర్పించగా దీనికి మంత్రి సానుకూలంగా స్పందిస్తూ ప్రత్యేకంగా మీ గ్రామానికి రెండవ,మూడవ దశలో మీకు అవసరమయిన గృహాలు 100% మంజూరు చేస్తానని స్పష్టమైన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కమ్మకోమటి నాగేశ్వరరావు , పిండిప్రోలు గ్రామ కార్యదర్శి పులుగుజ్జు వెంకట స్వామి , పి ఓ డబ్ల్యు పాలేరు డివిజన్ కార్యదర్శి సరోజినీ , అరెంపుల వెంకన్న జిల్లా నాయకులు పరికపల్లి మధు మీగడ సత్యం, రాయల రాజా,దండబోయిన ఉపేందర్,వడ్లమూడి వెంకయ్య,రాయండ్ల చిరంజీవి,దనియాకుల ఉపేందర్, వినోద్, మెట్టు మధు,ప్రవీణ్,ప్రసన్న పాల్గొన్నారు.

## పెబ్బేరు పట్టణంలో ధూప దీప నైవేద్య అర్చక సంఘం జిల్లా స్థాయి ప్రత్యేక సమావేశం

-చండీయాగంలో పాల్గొన్న అర్చకులకు ప్రశంస పత్రాలు



తెలంగాణ పత్రిక వనపర్తి జిల్లా ఆగస్టు 5

పెబ్బేరు పట్టణ కేంద్రం: వనపర్తి జిల్లా ధూప దీప నైవేద్య అర్చక సంఘం అధ్యక్షులు పీవీ లక్ష్మీకాంతాచార్యులు ఆధ్వర్యంలో మంగళవారం సాయిబాబా ఆలయంలో ధూప దీప నైవేద్య అర్చక సంఘం జిల్లా స్థాయి ప్రత్యేక సమావేశం జరిగింది. అనంతరం జూలై నెలలో హైదరాబాద్ తుల్జా భవన్లో నిర్వహించిన చండీ, కుబేర, పాశువత యాగం, విజయవంతం అయినందుకు జిల్లా అర్చకులకు జిల్లా అధ్యక్షులు ప్రశంసా పత్రాలు అందజేసి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నటరాజ్ ఎం రవీందర్రావు, బాలలింగయ్య, విరాట చార్యులు, శ్రీహరి, దిలీప్, పల్లవిజయ్, కుమార్ శర్మ, స్వామి, మండల ఇన్చార్జులు, తోటి అర్చకులు, తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత

పిఎసిఎస్ చైర్మన్ వెంకట్రామిరెడ్డి

శివంపేట/తెలంగాణ పత్రిక 05



శివంపేట మండలం ఉసిరిక పల్లి (కొట్టాల) గ్రామానికి చెందిన మద్దూరి శ్రీశైలం వారి తల్లి మద్దూరి లక్ష్మీ మరణించడం జరిగింది గ్రామస్తుల ద్వారా తెలుసుకున్న విషయాన్ని ఆ బాధిత కుటుంబానికి పరామర్శించి శివంపేట్ మండల్ పాక్స్ చైర్మన్ చింతల వెంకటరామిరెడ్డి5000 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో పాక్స్ వైస్ ఛైర్మెన్ వేణుగోపాలరెడ్డి, శేఖర్ గౌడ్, సత్యగౌడ్, లక్ష్మి నారాయణ, బిక్షపతి గౌడ్, రాంచేందర్ గౌడ్ ప్రవీణ్,దుర్గ్య నాయక్ తదితరులు పాల్గొనడం జరిగింది...

## అక్రమనకు గురైన నక్షబాట (తెలంగాణ పత్రిక) స్పందనకు రెవెన్యూ అధికారులు నక్షబాట తొలగించారు.



సంగారెడ్డి ఆగస్టు 05 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి టీ .మాణిక్యం..

సంగారెడ్డి జిల్లా కంది మండలం వడ్డేనాగూడ తండాలో అక్రమనకు గురైన నక్షబాటను రెవెన్యూ అధికారులు మంగళవారం జెసిబి సాయంతో తొలగించారు. తెలంగాణ పత్రికకు స్పందనగా రెవెన్యూ అధికారులు లక్షబాటను కాపాడాలంటూ వడ్డెన గూడెం గ్రామస్తులు మూడు రోజుల క్రితం ఆందోళన విషయం చేసింది అందరికీ తెలిసినదే. కావున గ్రామస్తుల ఆందోళనతో స్పందించిన తాసిల్దార్ రవికుమార్ నక్షబాట అక్రమనకు అడ్డంకులు తొలగించారు. ఎన్నో సంవత్సరాల నుంచి ఉన్నటువంటి లక్ష బాటను ఇప్పుడు కబ్జాదారులు కబ్జా చేయడం సరికాదని తాసిల్దార్ తెలిపారు. మరి ఎవరు కూడా ఈ యొక్క నక్ష బాటను మూసి వేయడానికి వీల్లేదని ఎవరైనా మూసివేస్తే వారికి కఠిన చర్యలు తీసుకోబడతాయని తాసిల్దార్ తెలిపారు.

## నూతన రేషన్ కార్డుల పంపిణీ వేగవంతం

-అర్హులకు నిత్యావసర సరుకులు అందేలా ప్రభుత్వం కృషి చేస్తోంది
-ఐటీ మంత్రి శ్రీధర్ బాబు, ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, చీఫ్ విప్ మహేందర్ రెడ్డి పాల్గొన్న కార్యక్రమం



రాజేంద్రనగర్, ఆగస్టు 5 (తెలంగాణ పత్రిక):

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాల్లో భాగంగా రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని ఆరాంఘర్ వద్ద మెట్రో క్లాసిక్ గార్డెన్లో మంగళవారం నిర్వహించిన నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ మాట్లాడుతూ, "అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందేలా ప్రభుత్వం కట్టుబడి ఉంది. రేషన్ కార్డులు లేని వారికి కొత్తగా మంజూరు చేసి, నిత్యావసర వస్తువులు అందించడమే లక్ష్యం" అని అన్నారు.ప్రస్తుతం రాజేంద్రనగర్ నియోజకవర్గంలో 8614 రేషన్ కార్డులకు అప్రూవల్ వచ్చినట్టు పేర్కొన్న ఆయన, మంగళవారం ఒక్కరోజే 537 కార్డులు పంపిణీ జరుగుతున్నాయని వివరించారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని మరింత వేగవంతం చేసినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ నారాయణ రెడ్డి, ఆర్డిఓ వెంకట్ రెడ్డి, రాజేంద్రనగర్, శంషాబాద్, గండిపేట్ మండలాల తహసీల్దార్లు, స్థానిక నాయకులు, అధికారులు, పెద్ద సంఖ్యలో లబ్ధిదారులు పాల్గొన్నారు. ప్రజల్లో ఆనందం నెలకొంది.

## మత సేచ్ఛ స్వప్నమా.. సత్యమా.. అనే అంశంపై జాతీయ సదస్సు

-సిఆర్ఐఐజాతీయ అధ్యక్షులు,మాజీ అదనపు డీజీపీ,డాక్టర్ కె. బాబురావు

సికింద్రాబాద్/కంటోన్మెంట్ఆగస్ట్05 తెలంగాణ పత్రిక :



సివిల్ రైట్స్ ఇనిషియేటివ్ ఇంటర్నేషనల్ (సిఆర్ఐఐ) ఆధ్వర్యంలో క్లాక్ టవర్ వద్ద సెంటీనరీ బాప్టిస్ట్ చర్చ్ లో ఆగస్టు09 భారతదేశంలో మత స్వేచ్ఛపైస్వప్నమా? సత్యమా? అనే అంశంపై జాతీయ సదస్సు నిర్వహిస్తున్నట్లు సివిల్ రైట్స్ ఇనిషియేటివ్ ఇంటర్నేషనల్ (సిఆర్ఐఐ) మాజీ అదనపు డీజీపీ,జాతీయ అధ్యక్షులు డాక్టర్ కె.బాబురావు, డాక్టర్ విద్యా స్రవంతి, డాక్టర్ సురేష్,తహ్మీనా అరోరా,ప్రాంక్లిన్ సీజర్ థామస్, రెవ్.సుధాకర్ మొండితోకా, లియో బి.ఫ్రాంక్లిన్ సుధాకర్,తెనాలి సంజీవ్ కుమార్ తో కలిసి పత్రిక విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ బాబురావు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా క్రైస్తవులపై జరుగుతున్న అణచివేత, హింసాత్మక దాడులు,మత స్వేచ్ఛపై ఆంక్షల నేపథ్యంలో ఈ సదస్సు నిర్వహిస్తున్నామని తెలియజేస్తూ,భారత రాజ్యాంగం 1950లో అమల్లోకి వచ్చాక, దేశ లౌకిక ప్రజాస్వామ్య గణతంత్రంగా మత స్వేచ్ఛకు ఆమె ఇచ్చింది అన్నారు, గత పది సంవత్సరాల కాలంలో ఈ హామీ మతోన్మాద అసహనంతో తీవ్రంగా బలహీన పడిందని,సివిల్ రైట్స్ ఇనిషియేటివ్ ఇంటర్నేషనల్ ఈ చారిత్రక సదస్సులో మతపరమైన సంస్థలు, మానవ హక్కుల ఉద్యమకారులు, పౌర సమాజ ప్రతినిధులు బాధ్యత గల పౌరులు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.భారత రాజ్యాంగం హామీ ఇచ్చిన మత స్వేచ్ఛ, సమానత్వం, న్యాయం వంటి విలువలను పునరుద్ధరించేందుకు ఈ సదస్సు కీలకమైనది అన్ని బాబురావు అన్నారు..ఈ సందర్భంగా 1950 రాష్ట్రపతి ఉత్తర్వు ప్రకారం దళిత, క్రైస్తవులు షెడ్యూల్డ్ కాస్ట్ హక్కులను కోల్పోవడం వల్ల వారు పౌర, విద్యా, వైద్య, ఉపాధి,రాజకీయ అవకాశాల నుంచి బహిష్కృతులయ్యారు అని తెలియజేశారు. భారత రాజ్యాంగం 1950లో అమలులోకి వచ్చాక, దేశం లౌకిక ప్రజాస్వామ్య గణతంత్రంగా మత స్వేచ్ఛను హామీ ఇచ్చింది. అయితే గత దశాబ్ద కాలంగా ఈ హామీ మతోన్మాద అసహనంతో తీవ్రంగా బలహీనమవుతోంది.సమాజంలో అసహన వాతావరణం పెరుగుతుండగా, 2025లో ఇప్పటివరకు 900 కంటే ఎక్కువ దాడుల ఘటనలు నమోదయ్యాయి. పాస్టర్లపై దాడులు, ప్రార్థనా సభల భంగం, క్రైస్తవ సంఘాలపై బెదిరింపులు క్రమంగా మామూలయ్యాయి.మతమార్పిడి నిరోధక చట్టాల దుర్వినియోగం తీవ్రమైన సమస్యగా మారింది. ఈ చట్టాలు దళితులు,ఆదివాసీలు, మైనారిటీ క్రైస్తవులపై లక్ష్యంగా అమలు అవుతున్నాయి. కొన్ని రాష్ట్రాల్లో చర్చిలపై కూల్చివేతల బెదిరింపులు, ఘర్ వాప్సీవంటి ఉద్యమాల ద్వారా బలవంతపు మతమార్పిళ్లు జరుగుతున్నాయి అన్ని డాక్టర్ బాబురావు తెలియజేశారు.రాజ్యాంగంలోని ఆర్టికల్ 14 సమానత్వ హక్కు, ఆర్టికల్ 25 మత స్వేచ్ఛ హక్కులను స్పష్టంగా ఉల్లంఘిస్తోంది.ఈ సదస్సులో మత స్వేచ్ఛను హామీ ఇచ్చే రాజ్యాంగ,చట్టపరమైన నిబంధనల సమీక్ష మైనారిటీ మతాల హక్కులపై సుప్రీంకోర్టు తీర్పుల విశ్లేషణ, మతపరమైన వేధింపులు, చట్టాల దుర్వినియోగానికి సంబంధిత తాజా ఉదాహరణలు,పెరుగుతున్న మత మౌలికవాదానికి వ్యూహాత్మక ప్రతిస్పందనలు రాజ్యాంగ హక్కులు, బహుళత్వాన్ని రక్షించేందుకు జాతీయ న్యాయవాదులు, లౌకికవాదం, మానవ హక్కులు, రాజ్యాంగ విలువలను కాపాడుకొనుటక్తె,ప్రముఖ న్యాయవాదులు,రాజ్యాంగ నిపుణులు, క్రైస్తవ నాయకులు, పాత్రికేయులు, పౌర సమాజ ప్రతినిధులు ఒక వేదిక పైకి వచ్చి మత స్వేచ్ఛను పరిరక్షించేందుకు, హక్కులను పునరుద్ధరించేందుకు,సమానత్వాన్ని నిలబెట్టేందుకు ఈ సదస్సు ఒక ముఖ్యమైన కార్యాచరణ వేదికగా నిలవనుంది అన్ని సివిల్ రైట్స్ ఇనిషియేటివ్ ఇంటర్నేషనల్ (సిఆర్ఐఐ) జాతీయ అధ్యక్షులు డాక్టర్ కె.బాబురావుతెలియజేశారు..

## బీటలు బారిన నేలకు నీళ్లు అందించిన అపర భగీరథుడు కేసీఆర్

-అనుభవం లేని వ్యక్తి తెలంగాణ రాష్ట్రాన్ని పరిపాలించడం మన దురదృష్టకరం.
-డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే ధరం సోత్ రెడ్య నాయక్

డోర్నకల్ ఆగస్టు 05 (తెలంగాణ పత్రిక)



బీటలు బారిన నేలకు నీళ్లు అందించిన అపార భగీరథుడు కేసీఆర్ అని డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే ధరం సోత్ రెడ్య నాయక్ అన్నారు. మంగళవారం మరిపెడ మున్సిపాలిటీ బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం కాళేశ్వరం పై ఏర్పాటు చేసిన కమిషన్ అది కాంగ్రెస్ కమిషన్ అని కాళేశ్వరం తోటి కొన్ని లక్షల ఎకరాల తాగునీరు అందించిన ఘనత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ దేనని గుర్తు చేశారు. ఎన్నికల సమయంలో ఇదే మరిపెడ మున్సిపాలిటీలో ఏర్పాటుచేసిన బహిరంగ సభలో అప్పటి పిసిసి ప్రెసిడెంట్ రేవంత్ రెడ్డి మాట్లాడుతూ ఇప్పుడే మీరు బ్యాంకులోకి వెళ్లి రుణాలు తీసుకోవాలని తీసుకున్న రుణాలను మన ప్రభుత్వం ఏర్పడిన వెంటనే డిసెంబర్ 9వ తారీకు రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడుతుందని మొట్టమొదటి సంతకం 2 లక్షల రుణమాఫీ పైనే పెడతానని కళ్ళుబోలి మాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి ఇప్పటివరకు రెండు లక్షల రుణమాఫీ పూర్తిస్థాయిలో చేయలేదన్నారు. రేవంత్ రెడ్డికి చిత్త శుద్ధి ఉంటే ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి. వికలాంగులకు వెంటనే 6000 పెన్షన్ కామారెడ్డిలో భారీ బహిరంగ పెట్టి బిసి డిక్లరేషన్ సభగా నామకరణం చేసిన ఇప్పటికీ బీసీలకు 42% రిజర్వేషన్ ఊసే ఎత్తకుండా రాజ్యాంగ సవరణ ప్రకారము బీసీ డిక్లరేషన్ జరుగుతుందని తనకు తెలియకుండానే ఎన్నికల్లో ఆమె ఇచ్చారని ఎద్దేవ చేశారు. ఇచ్చిన 42 హామీలను అమలు చేయని అసమర్థత ముఖ్యమంత్రి ఏదో తెలంగాణ రాష్ట్రంలో కోటి మహిళలను కోటీశ్వరులను చేస్తానని స్థానిక ఎన్నికల ముందు పబ్బం గడుపుతూ ప్రజలను మోసం చేస్తున్నారని తీవ్ర స్థాయిలో కాంగ్రెస్ పార్టీపై మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో గ్రంధాలయ సంస్థ మాజీ చైర్మన్ గుడిపూడి నవీన్ రావు, మాజీ వైస్ ఎంపీపీ గాదె అశోక్ రెడ్డి, మాజీ జడ్పిటిసి శారద రవీందర్, గుగులోతు వెంకన్న, హరి నాయక్, కాలు నాయక్, ఎస్టీ సెల్ మాజీ మండల అధ్యక్షులు అజ్మీర రెడ్డి నాయక్, మాజీ కౌన్సిలర్లు, మాజీ వార్డ్ మెంబర్లు, టిఆర్ఎస్ పార్టీ మాజీ గ్రామ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## రాజకీయ లబ్ది కోసమే బిఆర్ఎస్ నాయకులు మేడిగడ్డ సందర్శన

-బిఆర్ఎస్ అధికారంలోకి రావడానికి కాంగ్రెస్ పై బురద చల్లే ప్రయత్నం

బోయినిపల్లి (తెలంగాణ పత్రిక, ఆగస్టు, 05)



రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండల కేంద్రం లో మంగళవారం మీడియా సమావేశం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా మాజీ జడ్పీటీసీ పులి లక్ష్మిపతి గౌడ్, మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి బిఆర్ఎస్ నాయకులు రాజకీయ లబ్ధి కోసమే మేడిగడ్డ ప్రాజెక్టు సందర్శనకు వెళ్లారని తాము చేసిన అవినీతి బయటపడుతుందని ఉద్దేశంతో కాంగ్రెస్ పై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కమిషన్ల కోసమే కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మించారని తన వ్యక్తిగత నిర్ణయంతో ఏ ఇంజనీర్ల ను సంప్రదించకుండా తానే కమిషన్ల కోసం నిర్మించి తెలంగాణ రాష్ట్రాన్ని అప్పులపాలు చేశాడని అన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడే మేడిగడ్డ ప్రాజెక్టు కుంగిందని అప్పుడే ఎందుకు మరమ్మతులు చేయలేదని అన్నారు. మేడిగడ్డ ప్రాజెక్ట్ కుంగడమే కాకుండా సుందిళ్ల ప్రాజెక్టు బుంగ పడడంతో నీళ్లు ఇవ్వలేని పరిస్థితి ఉన్న విషయం తెలిసిందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తో తెలంగాణ తెచ్చుకుంటే బిఆర్ఎస్ అధికారంలోకి వచ్చి తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసిన విషయం నిజం కాదా అని అన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అప్పటి ఎంపీ పొన్నం ప్రభాకర్ పై పెప్పర్ స్ప్రే చేసిన వెనుకడుగు వేయలేదని అలాగే అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం లో ఉన్న జెడ్పిటిసి లం సైతం రాజీనామాలు చేసి తెలంగాణ రాష్ట్రం సిద్ధించుకున్న తర్వాత కేసీఆర్ ప్రభుత్వం కమిషన్ల కోసమే సొంత నిర్ణయం తీసుకొని ప్రాజెక్టు నిర్మించారని మేడిగడ్డ కుంగి సుందెల ప్రాజెక్టు బుంగ పడటంతో అన్నారం ,ఎల్లంపల్లి ప్రాజెక్ట్ లకు నీళ్లు రాని పరిస్థితి నెలకొందని అన్నారు. కేంద్ర ప్రభుత్వ ఆధీనంలో ఉన్న డ్యామ్ సేఫ్టీ అధికారులు మేడిగడ్డలో నీరు నిలువ ఉంచరాదని తెలిపారని వారి సూచనల మేరకే మేడిగడ్డకు ఎల్లంపల్లికి నీళ్లు ఇవ్వడంలేదని ఇస్తే పూర్తిగా కుంగిపోయే ప్రమాదం ఉందని తెలిపినట్లు చెప్పారు. ప్రజలు రైతులు బిఆర్ఎస్ మాటలు నమ్మవద్దని ఈ సందర్భంగా తెలిపారు. కేవలం రైతులను తప్పు దోవ పట్టించేందుకే డ్యామ్ ను బి ఆర్ ఎస్ నాయకులు సందర్శించారని అన్నారు. కెసిఆర్ కు నిజంగా తెలంగాణ ప్రజలపై మమకారం ఉంటే ప్రభుత్వంలో ఉన్నప్పుడు అవినీతిగా సంపాదించిన ఆస్తి ప్రభుత్వానికి అప్పగించి తెలంగాణ ప్రజలకు న్యాయం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సంభలక్ష్మి రాజం, ఏనుగుల కనకయ్య, పొత్తూరి మహేందర్ లు ఉన్నారు

## సంవత్సరిక కార్యక్రమంలో పాల్గొని నివాళ్లులు అర్పించిన - రాణా ప్రతాప్ రెడ్డి

నర్సంపేట ఆగస్టు 5 తెలంగాణ పత్రిక



నర్సంపేట నియోజకవర్గం నెక్కొండ మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్,ప్రముఖ వ్యాపారవేత్త మిత్రుడు దొడ్డ విజయ్ తండ్రి దొడ్డ శ్రీహరి సంవత్సరిక కార్యక్రమంలో పాల్గొని చిత్రా పటానికి పూలమాల వేసి నివాళ్లులు అర్పించిన భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు నాయిని అనూష అశోక్ , సీనియర్ నాయకులు దామచర్ల రామారావు ,తాళ్లూరి లక్ష్మయ్య, శ్రీరంగం సంపత్ ,పసుల అశోక్ ,గుగులోతు నరేష్ ,గుగులోతు మైబు ,అజ్మీర సురేష్ ,రాజేందర్ తదితరులు పాల్గొన్నారు..

## తెల్ల రేషన్ కార్డుదారులకు 14 రకాల నిత్యవసర సరుకులు అందించాలి

-ఇచ్చిన హామీ ప్రకారంగా పెన్షన్లు పెంచాలి

జన్నారం మండల ప్రతినిధి ఆగస్టు 5 (తెలంగాణ పత్రిక )



కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల్లో ప్రజలకు అనేక హామీలు ఇవ్వడం జరిగిందని, అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు కావస్తున్న ఇచ్చిన హామీలను అమలు చేయడం లేదని సిపిఎం మంచిర్యాల జిల్లా కార్యదర్శి సంకే రవి అన్నారు. మంగళవారం సిపిఎం జన్నారం మండల శాఖ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సంకే రవి మాట్లాడుతూ.. ప్రజలకు ఉపాధి అవకాశాలు కల్పించలేదని,నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు ఇవ్వలేదని,పెరుగుతున్న నిత్యవసర సరుకుల ధరలను అరికట్టడంలో ఈ ప్రభుత్వాలు విఫలం చెందాయని ఆయన అన్నారు. ఖర్చులు పెరగడంతో అరకొర ఆదాయంతో ప్రజలు జీవనం సాగిస్తున్నారన్నారు . వీరిని ఆదుకోవడం కోసం ప్రభుత్వాలు ఎలాంటి చర్యలు చేపట్టడం లేదన్నారు.తెల్ల రేషన్ కార్డుదారులందరికీ కేరళలో సిపిఎం,కమ్యూనిస్టు పార్టీ ప్రభుత్వం ఇస్తున్న విధంగా 14 రకాల నిత్యవసర సరుకులను ప్రతి కార్డుదారులకు అందించాలని ప్రభుత్వాలను సిపిఎం డిమాండ్ చేస్తుందన్నారు. అదే విధంగా వృద్ధులకు, వితంతువులకు, చేతివృత్తిదారులకు, వికలాంగులకు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే రూ.4000/ ,రూ.6000/ పెన్షన్ ఇస్తామని హామీ ఇచ్చిందన్నారు. రెండు సంవత్సరాలు కావస్తున్న ఇచ్చిన హామీని అమలు జరపలేదన్నారు. గడిచిన రెండు సంవత్సరాల బకాయిలను పెన్షన్ దారులకు చెల్లిస్తూ, తక్షణమే ఇచ్చిన హామీ ప్రకారంగా పెన్షన్ చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ రెండు విషయాలపైన రాబోయే కాలంలో పోరాటాలు చేయాలని ఈ సమావేశం నిర్ణయించడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో కనికరం అశోక్, సిపిఎం జన్నారం మండల కార్యదర్శి,సీనియర్ నాయకులు కే బుచ్చన్న మరియు సిపిఎం నాయకులు దాసండ్ల రాజన్న,అంబటి లక్ష్మణ్, పోతు విజయ,కె యశోద, ఆత్రం రవి,గుడ్ల రాజన్న, పర్ల కనకయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఇమామ్ మోజం లకు. గౌరవ వేతనం ఇవ్వాలి

శివంపేట/తెలంగాణ పత్రిక 05



శివంపేట మండల పరిషత్ మాజీ కోఆప్షన్ సభ్యులు భారత రాష్ట్ర సమితి పార్టీ మైనార్టీ సీనియర్ నాయకులు ఎండి లాయక్ మాట్లాడుతూ కెసిఆర్ ప్రభుత్వం ఇచ్చినట్టుగా గౌరవ వేతనం ఇవ్వాలి దేశంలో ఎక్కడా లేనివిధంగా మరి తెలంగాణ రాష్ట్రంలో కెసిఆర్ గారి ప్రభుత్వం ఇమామ్ మోజంలను గౌరవ వేతనం ఇలాంటి నిబంధనలు లేకుండా ఇచ్చారు మరి ఇప్పుడున్న తెలంగాణ ప్రభుత్వం ఇన్కమ్ సర్టిఫికెట్ అడుగుతా ఉన్నారు మరి దేశంలోని వివిధ ప్రాంతాలకు చెందిన వారు తెలంగాణ రాష్ట్రంలోని మసీదులలో పనిచేస్తా ఉన్నారు మరి వారికి ఇన్కమ్ సర్టిఫికెట్లు ఎలా వస్తాయి అని ఆలోచించాల్సిందిగా ప్రభుత్వంలో ఉన్న పెద్దలను కోరుతా ఉన్నాను ఇప్పుడు ఆదయాద్వీకరణ పత్రం. అడగడం సమాజం కాదు మరి వాళ్లు ఎక్కడి నుంచి తీసుకొస్తారు వాళ్ల దగ్గర సమయం కూడా ఉండదు ఆధార్ కార్డు పాన్ కార్డు ప్రతిపాదికన గత ప్రభుత్వం మంజూరు చేయడం జరిగింది మరి ఇప్పటి వరకు కూడా అలాగే ఇచ్చారు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినంక కూడా అదే ప్రకారం ఇచ్చారు ఇప్పుడు కొత్త నిబంధన పెట్టడం వలన ఇమామ్ మౌజం లు ఇబ్బంది పడతారు అని నిబంధనను ఎత్తివేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తా ఉన్నాను.

## నత్త నడకన రోడ్డు విస్తరణ పనులు

- నరకయాతనంగా మారిన నర్కుడ రోడ్డు.

రాజేంద్రనగర్ ప్రతినిధి, ఆగస్టు 05తెలంగాణ పత్రిక.



రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం లోని శంషాబాద్ నుండి షాబాద్ వరకు రోడ్డు విస్తరణ పనులు నత్తనడకగా కొనసాగుతున్నాయి. వేల సంఖ్యలో వాహన రాకపోకలకు ఇబ్బందిగా రోడ్డు మారింది. ఈ దారిలో వెళ్తున్న వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కొంతమంది ప్రమాదాలకు లోనై కాళ్లు చేతులు విరగొట్టుకున్న సంఘటన కూడ చోటు చేసుకుంది. రోడ్డుపై కంకర వేసి వదిలేయడంతో వర్షాలకు గుంతల మయంగా మారి వాహనదారులు వెళ్లడానికి ఈ రోడ్డు నరకయాతనంగ మారింది. ఓవైపు గుంతల మయంగా మారిన రోడ్డుపై వెళ్లడమే కష్టం అనుకుంటే మరోవైపు భారీ వాహనాలు, వర్ధమాన్ కళాశాల బస్సుల వల్ల వచ్చే దుమ్ము ఇసుక రేణువులు వాహనదారుకు తీవ్ర ఇబ్బందికరంగా మారింది. మరోవైపు రోడ్డుపైన స్తంభాలు వాహనదారుల రాకపోకలకు ఇబ్బందికరంగా మారాయి. నర్కుడ వద్ద ఏర్పాటు చేస్తున్న బ్రిడ్జి వద్ద వర్షం పడితే వాహన రాకపోకలకు ప్రమాదకరంగ రోడ్డు మారింది. అధికారులు స్పందించి రోడ్డు విస్తరణ పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేయాలని వాహనదారులు తీవ్రంగా మండిపడుతున్నారు.